13-11Pg1exHMNWJQE.qxdo/p:13-11Pg1exHMNWJQE.qxd 1/1/02 6:47 AM Page 1

మాలతి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం

కపిల్ చిట్స్‌తో బంధం ఆనందాల అనుబంధం
KAPIL GROUP కపిల్ చిట్స్ 45
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

13-11-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 282 పేజీలు: 16 వెల: 6.50


బుధవారం న్యూఢిల్లీలో బాంబు పేలుడు సంఘటనలో గాయపడిన వ్యక్తిని పరామర్శిస్తున్న ప్రధాని మోడీ

# అది ఉగ్ర ఘాతుకమే

## అధికారికంగా ప్రకటించిన కేంద్ర కేబినెట్

### నిందితులెవరినీ వదిలే ప్రసక్తే లేదు..

### బాధితులు, క్షతగాత్రులకు అండగా ఉంటాం

### ప్రధాని అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి భద్రతా సమీక్ష

### భూటాన్ నుంచి రాగానే ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 12:** దేశరాజధానిలో కల్లోలం సృష్టించి కారుబాంబు పేలుడు ఘటన ఉగ్రవాదుల చర్యలేనని కేబినెట్ నిర్ధారించింది. ఈసంఘటన ఖచ్చితంగా కిరాతక ఉగ్ర ఘాతుకమేనని ప్రకటించింది. ఉగ్రవాదంపై పోరును కొనసాగించాలని కేబినెట్‌లో ఏకగ్రీవ నిర్ణయం జరిగింది. ఘటనకు కారకులైనవారిని చట్టంముందు నిలబెట్టి తీరాలని చేసినతీర్మానాన్ని కేంద్ర కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. కేబినెట్ భేటీ వివరాలను సమాచార మంత్రి అశ్వినివైష్ణవ్ మీడియాకు వివరించారు. తొలుత సమావేశంలో ఈ పేలుడు ఘటనలో మృతిచెందినవారికి సంతాప సూచకంగా రెండునిమిషాలు మౌనం పాటించారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని, అమాయక పౌరులను బలితీసుకున్న ఉగ్రఘాతుకంలో ఎవ్వరినీ ఉపేక్షించేదిలేదని ప్రధానిమోడీ స్వయంగా కేబినెట్‌లోప్రస్తావించారు. దర్యాప్తుసంస్థలు శర వేగంగా దర్యాప్తును కొనసాగించాలని, >>2

## ఎన్ఐఎ డైరెక్టర్ జనరల్ ఆధ్వర్యంలో 'సిట్' 2లో


# పేదల సొంతింటి కల సాకారం

## రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం చంద్రబాబు

### వచ్చే ఉగాదికి మరో 5.9 లక్షల గృహప్రవేశాలు

### నిర్మాణంకోసం ముస్లింలకు అదనంగా రూ. 50 వేలు

### దేవగుడిపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి


బుధవారం దేవగుడిపల్లిలో లబ్ధిదారులకు గృహ అనుమతిపత్రాలు అందజేస్తున్న సిఎం చంద్రబాబు


బుధవారం దేవగుడిపల్లిలో గృహ అనుమతిపత్రాలు, ఇంటి తాళాలు చూపుతున్న లబ్ధిదారులు

**రాయచోటి, నవంబరు12 ప్రభాతవార్త:** 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఉగాది రోజున మరో 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తామని ప్రకటించారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో బుధవారం నిర్వహించిన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3లక్షల ఇళ్లను దేవగుడిపల్లె సభా ప్రాంగణం నుంచే వర్చువల్‌గా ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి స్వయంగా ఇంటి తాళాలు అందజేశారు. సొంత స్థలాలున్న పలువురికి ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతి పత్రాలు అందజేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "మంగళవారం నాడు కనిగిరిలో ఎంఎస్ఎంఇ పార్కు ప్రారంభించాం. ఆ మరుసటి రోజే పేదలకు ఇళ్లు ఇవ్వడం ఆనందంగా ఉంది. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ఇల్లంటే కేవలం నాలుగు గోడలు కాదు... ఒక కుటుంబానికి గౌరవం, సంతోషం, భద్రత, భరోసా. 1984లో ఎన్టీఆర్ దేశంలోనే మొదటిసారిగా పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించడంతో అడుగడుగునా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అయినా అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో 3 >>2

# మరో భారీ పెట్టుబడి!

## నేటి ఉదయం వింటారన్న మంత్రి లోకేష్

**అమరావతి, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముందుకెళుతున్న కూటమి ప్రభుత్వం, మరో కీలక ప్రకటనకు సిద్ధమైంది. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు రాష్ట్ర రాజకీయ, పారిశ్రామిక వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఐదేళ్ల క్రితం రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన ఓ ప్రముఖ కంపెనీ తిరిగి రాబోతోందని ఆయన ప్రకటించారు. '2019లో కొత్త ప్రాజెక్టులను నిలిపివేసిన ఒక కంపెనీ, రేపు తుపానులా ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వస్తోంది. పూర్తి వివరాల కోసం ఉదయం 9 గంటలకు వేచి ఉండండి' అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. 'బిగ్ అన్ వీల్' అంటూ చేసిన ఈ పోస్టుకు ఇన్‌వెస్ట్ఇన్‌ఎపి, చూజ్‌స్పీడ్ చూజ్‌ఎపిఅనే హ్యాష్‌ట్యాగ్‌లను జతచేశారు. రాష్ట్రంలో పరిశ్రమ లకు వేగంగా అనుమతులు ఇస్తూ, పెట్టుబడులకు స్వర్గధామంగా ఎపిని తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని ఈ హ్యాష్‌ట్యాగ్‌లు ప్రతిబింబిస్తున్నాయి. కాగా, 2019లో రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత పలు కంపెనీలు తమ కార్యకలాపాలను నిలిపివేయడం లేదా ఇతర రాష్ట్రాలకు >>2

# 'నమో' అంటే నాయుడు, మోడీ

### ● ఎపిలో డబులింజన్ సర్కార్ పరుగులు ● అద్భుతమైన అమరావతిని నిర్మిస్తున్నాం ● భారీ పెట్టుబడుల ఆకర్షణలో కొత్త చరిత్ర ● న్యూఢిల్లీలో యుఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్


బుధవారం న్యూఢిల్లీలో జరిగిన యుఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో మంత్రి నారా లోకేష్

**అమరావతి, నవంబరు 12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ఇకపై నమోఅంటే నరేంద్ర మోడీ కాదు.. నాయుడు అండ్ మోడీ. ఇద్దరు సమర్థ నేతల నేతృత్వాన ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఢిల్లీలో నిర్వహించిన యుఎస్ - ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ సమ్మిట్‌లో మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అడోబ్ ఛైర్మన్ శంతను నారాయణ్ సంధానకర్తగా వ్యవహరించారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ వంటి భారీ పెట్టుబడులతో మేం చరిత్ర సృష్టిస్తున్నాం. నేను 180 బిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధిని. మా లక్ష్యం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ. ఎపిలో మేం అధికారంలోకి వచ్చిన కేవలం 17నెలల్లో ఇప్పటివరకు 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాం.

మా రాష్ట్రంలో గూగుల 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టబోతోంది. ఆర్సెలర్స్ మిట్టల్ సంస్థ భారత్ లో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ను విశాఖపట్నం సమీపంలో నిర్మించబోతోంది. ఎపిలో భారీ పెట్టుబడులు రావడానికి 3 కారణాలు ఉన్నాయి. ఒకటి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. రెండోది మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లీడర్ షిప్ ట్రాక్ రికార్డు. 3వది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు. మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి నాలుగు దశాబ్దాల సుదీర్ఘమైన ట్రాక్ రికార్డు ఉంది. ఒకసారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందంకుదుర్చుకున్న తర్వాత ప్రాజెక్టును >>2

# ఇమామ్‌లు, మోజన్ల వేతనాలకు 90 కోట్లు

## సిఎం హామీ ఇచ్చిన 24 గంటల్లోనే జీవో

**అమరావతి, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం,సాధికారిత కోసం ఎన్డీఎ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మైనార్టీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన 24 గంటల్లోపే ఇమాములు, మోజన్లకు వేతనాల చెల్లింపుకు రూ.90 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగింది. బుధవారం ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి వాడ్రేవు వినయ్ చంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్డీఎ ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు జగన్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన 2024 ఏప్రిల్, మే, జూన్‌నెలకు సంబంధించిన వేతనాలు చెల్లించేందుకు కూడా నిధులు విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. 2024 జులై నుంచి డిసెంబర్ వరకు ఇమాములు, మోజన్‌లకు రూ.45 కోట్లు ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో విడుదల చేసి వారి వారి అకౌంటులకు జమ చేసిన విషయం మంత్రి గుర్తు చేశారు. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరువరకు 9 నెలల వేతనాలతోపాటు, గత ప్రభుత్వం చెల్లించకుండా >>2

# ఆర్జీయుకెటి శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థి ఆత్మహత్య


సృజన్ (ఫైల్)

**శ్రీకాకుళం, నవంబరు 12 ప్రభాతవార్త:** ఆర్జీయు కెటి, శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థి ప్రత్తిపాటి సృజన్ (20) బుధవారం హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరి పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గుంటూరు జిల్లా పాత గుంటూరు పట్టణంలో ఎటి అగ్రహారం నాలుగో లైన్‌కు చెందిన సృజన్ 2021-22 విద్యా సంవత్సరంలో ఈ క్యాంపస్‌లో చేరాడు. ప్రస్తుతం ఈ విద్యార్థి ఇంజనీరింగ్ ఇఇఇ బ్రాంచ్‌లో తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. ప్రస్తుతం క్యాంపస్‌లో ఇంజనీరింగ్ విద్యార్థులకు మిడ్ ఎగ్జామ్స్ జరుగుతున్నాయి. తోటి విద్యార్థులంతా మిడ్ పరీక్షలు రాసేందుకు వెళ్లగా సృజన్ మాత్రం బాలుర హాస్టల్ తాను ఉంటున్న నాలుగో అంతస్తు నుంచి మొదటి అంతస్తుకు దిగి తన స్నేహితుని గదిలో ఫ్యాన్‌కు తాడు బిగించి ఉరిపోసుకున్నాడు. ఉదయం 11 గంటల సమయంలో హాస్టల్ గదికి వచ్చి తోటి విద్యార్థులు చూసేసరికి తలుపులు మూసి ఉండగా, కిటికిలోంచి చూడగా సృజన్ ఫ్యాన్‌కు వ్రేలాడి ఉన్నట్టు విద్యార్థులు గుర్తించారు. ఈ విషయాన్ని విద్యార్థులు క్యాంపస్ అధికారులకు సమాచారం ఇవ్వగా, తలుపులు పగలుగొట్టి చూశారు. సృజన్‌ను క్యాంపస్‌కు చెందిన అంబులెన్స్‌లో శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. ఎస్ఐ వి.సందీప్ కుమార్, పోలీసు సిబ్బంది సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. అనుమానస్పద మృతిగా పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు >>2

# అప్రూవర్‌గా ధర్మారెడ్డి

## కల్తీ నెయ్యి కేసులో పెద్ద ట్విస్ట్

### తాజా ఇఒ సింఘాల్‌ను కేసులోకి లాగే యత్నం!

### గత బోర్డు సభ్యులు ఇక తెరపైకి!



**తిరుపతి,నవంబరు 12ప్రభాతవార్త ప్రతినిధి:** హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో ధర్మకర్తలమండలి(బోర్డు)నే కీలకమన్న (సుప్రీమ్ అని) వ్యాఖ్యలు చేసిన, కల్తీనెయ్యికేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఇఒ ఎవి ధర్మారెడ్డి బుధవారం అప్రూవర్‌గా మారడం సంచలనం కలిగించింది. కల్తీనెయ్యిసరఫరా, కాంట్రాక్టు టెండర్లు అప్పగించడం, నెయ్యి వినియోగం వంటి విషయాలు కూడా గత టిటిడి బోర్డు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఇష్టప్రకారమే జరిగిందని సిబిఐ సిట్‌కు వివరాలు వెల్లడించడంతో పెద్దట్విస్ట్ నెలకొంది. అంతేగాక 2019 జూన్‌నెల నుండి 2020 అక్టోబర్ నెల వరకు టిటిడి ఇఒగా (ప్రస్తుతం విధుల్లోఉన్న ఇఒ) అనిల్‌కుమార్ సింఘాల్ వ్యవహరించారని సిట్‌కు ధర్మారెడ్డిచెప్పడం మరోప్రత్యేకమైన అంశం. 2019 జూన్‌నెలనుండి 2020 అక్టోబర్‌నెల వరకు టిటిడికి అవసరమైన నెయ్యి సరఫరాచేయడానికి టెండర్లు పిలిచారా?పిలిస్తే ఎక్కడెక్కడ నుండి టెండర్లు దాఖలుచేశారు, ఏఏ డెయిరీ యాజమాన్యాలు పాల్గొన్నాయి, ఎలా టెండర్లు నిర్వహించి నెయ్యి సరఫరాకు అంగీకరించారనేది ఇప్పుడు సిట్ అధికారుల ముందు తేల్చాల్సిన పెద్ద ప్రశ్న. 2020వ సంవత్సరం నుండి 2024 మేనెల వరకు సరఫరా అయిన కల్తీనెయ్యి వెనుక ఇఒగా తన పాత్ర కేవలం నిమిత్తమాత్రమేనని ధర్మారెడ్డి రెండవ రోజు బుధవారంకూడా విచారణలో అదే విషయాన్ని వెల్లడించడం ఎంతవరకు నమ్మశక్యమనేది సిట్ తేల్చేపనిలో నిమగ్నంకానుంది. రాష్ట్రంలో 2019 మే 23న వైఎస్సార్సీ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత నెలరోజులకు 2019 జూన్ 22న టిటిడి నూతన ధర్మకర్తలమండలి (బోర్డు) ఏర్పాటు చేశారు. అప్పటి సిఎం >>2


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆటో

# అచ్యుతాపురం వద్ద ఘోర ప్రమాదం

## ఆటోను ఢీకొన్న బొలెరో.. ఇద్దరు మహిళలు మృతి

**జలుమూరు (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 12 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలంలోని అచ్యుతాపురం హైస్కూల్ వద్ద బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం టెక్కలిమండలం రావివలస ఎండల మల్లిఖార్జునస్వామిని దర్శించుకుని ఆటోలో శ్రీముఖలింగం దర్శనం చేసుకోవడానికి వస్తున్నప్పుడు ఈ ప్రమాదం జరిగినది. ప్రయాణం చేస్తున్న ఆటోను >>2


విశాఖలో సిఐఐ సదస్సుకు ముస్తాబవుతున్న ప్రాంగణం

# భాగస్వామ్య సదస్సుకు విశాఖ రెడీ

## రేపటినుండి పెద్ద ఎత్తున భేటీలు

### దేశ, విదేశాలనుంచి హాజరవుతున్న ప్రతినిధులు

### ప్రారంభించనున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

**సచివాలయం,నవంబరు12,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా నిర్వహిస్తున్న 30వ సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ 2025 కోసం విశాఖ సన్నద్ధం అయింది.సదస్సును విజయవంతంగా నిర్వహించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.పార్టనర్ ఇన్ ప్రొగ్రెస్ ఇండియన్ రోడ్ మ్యాప్ టు వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు.100కి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొనే అవకాశంతోపాటు పెట్టుబడులకు సంబంధించి 30కి పైగా అవగాహన ఒప్పందాలు జరగనున్నాయి. బుధవారం నుంచి సదస్సు ముగిసే శనివారం వరకు వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అవుతారు.

**నవంబర్ 13 గురువారం**

గురువారం విశాఖలో నోవటెల్‌లో పార్టనర్స్ ఇన్ ప్రొగ్రెస్ -ఇండియా-యూరప్ కోపరేషన్ ఫర్ సస్టెయిన బుల్ గ్రోత్ అంశంపై జరిగే ఇండియా - యూరప్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొంటారు. గ్రీన్ షిఫ్ట్,సస్టైనబుల్ ఇన్నోవేషన్,యూరోపియన్ పెట్టుబడుపై >>2

13-11pg2exHMNWJQE.qxd:13-11pg2exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1





బుధవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన మంత్రి నారాయణ

# అమృత్ పథకం నిధులు విడుదల చేయండి

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన మంత్రి నారాయణ

**విజయవాడ,నవంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపిలో నగర,పురపాలక సంస్థల అభివృద్ధికి రావాల్సిన నిధులన్నింటిని కేంద్రీకరించాలని ఏపి పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేసారు. ఏపిలో మున్సిపాలిటీల్లో జరుగుతున్న అభివృద్ధితో పాటు స్వచ్ఛత, మంచి నీటి వ్యవస్థ,అంతర్గత రహదారుల వ్యవస్థ పటిష్టకు సహకరించాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి నారాయణ..ఉన్నతాధికారులతో కలిసి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. మున్సిపల్ శాఖకు సంబంధించి కేంద్ర పథకాల ద్వారా రావాల్సిన నిధుల కేటాయింపు,విడుదలపై ఆయన కేంద్రమంత్రితో చర్చించారు. అమృత్ పథకం నిధులు,15వ ఆర్థిక సంఘం పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరారు. అమరావతి నగర నిర్మాణానికి మరిన్ని నిధులు అవసరం వివరించారు. ఏపిలో నగరాల అభివృద్ధికి సహకరించాలని కోరారు, మంత్రి నారాయణ విజ్ఞప్తిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు.

# 'నమో' అంటే నాయుడు, మోడీ

>> మాదిగా భావించి పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. పూర్తి పారదర్శకమైన విధానాలు అనుసరిస్తుండటంతో ఒకరివెంట మరొకరు ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. ఎఐ, క్వాంటమ్ వంటి అధునాతన సాంకేతికలను అందిపుచ్చుకుంటూ క్లస్టర్ బేస్డ్ అభివృద్ధికి మేం ప్రాధాన్యతనిస్తున్నాం. హైదరాబాద్ ఐఎస్‌బి నమూనాలో ఆంధ్రప్రదేశ్‌లో ఎఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. మా ముఖ్యమంత్రి చంద్రబాబుకు కొత్త నగరాలు నిర్మించిన ట్రాక్ రికార్డు ఉంది. ఇప్పుడు అమరావతి మాదిరిగానే గతంలో సైబరాబాద్ నిర్మించారు. సింగపూర్ ఆర్కిటెక్టుల ద్వారా కృష్ణానది పరీవాహకంలో గుంటూరు - విజయవాడల నడుమ సుందరమైన అమరావతి నగర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సమయం నడుస్తోంది. గూగుల్, మెటా, ఆర్సెలర్ మిట్టల్ వంటి భారీ పెట్టుబడుల ఆకర్షణ ద్వారా మీ కళ్లముందే చరిత్ర సృష్టించబోతున్నాం. మీరు మా రాష్ట్రాన్ని సందర్శించి మేం అమలు చేస్తున్న విధానాలను పరిశీలించండి. 2047 నాటికి భారత్ ప్రపంచంలో నెం.1గా ఉండాలన్నదే మా ఆకాంక్ష. పరిశ్రమల ఆకర్షణకు హాస్పిటాలిటీ కూడా చాలా ముఖ్యం. ఇందుకోసం రాబోయే అయిదేళ్లలో 50వేల హోటల్ రూమ్‌లను సిద్ధం చేయాలని నిర్ణయించాం. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమల అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఐటి శాఖ ద్వారా భవిష్యత్ సాంకేతికలను యువతకు అందించేం దుకు ఆశాఖను చేపట్టాను. దేశంలో హెచ్‌ఆర్‌డి, ఐటి శాఖల కలసి నిర్వహించిన మంత్రిని తాను మాత్రమే నని మంత్రి లోకేష్ చెప్పారు.

# అది ఉగ్ర ఘాతుకమే

>> సమగ్ర దర్యాప్తుతో నిందితులను ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేకుండా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీలకు సూచించింది. అలాగే సంఘటనకు సంబంధించి దర్యాప్తు సంస్థలు స్పందించిన తీరును కేబినెట్ ప్రశంసించింది. సకాలంలో వారికి వైద్యసేవలు అందించిన వైద్యులు, ఇతర సిబ్బంది కృషి ప్రశంసనీయమని పేర్కొంది. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం కొనసాగించాల్సిందేనని అభిప్రాయపడింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌కు మద్దతుగా వచ్చిన వివిధ దేశాధినేతల సందేశాలను స్వాగతిస్తూ వారికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానించారు. నగరంలోని ఎర్రకోటవద్ద జరిగిన కారుబాంబు పేలుడుకు సంబంధించి ప్రధానిమోడీ అత్యున్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అంతకుముందు జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్‌కమిటీ సమావేశం కూడా ప్రధాని మోడీ తన నివాసంలో జరిగింది. సాయంత్రం 5.30 గంటలకు జరిగిన ఈ సమావేశంలో మొత్తం పరిస్థితికి సంబంధించిన నివేదికలను కోరారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న దర్యాప్తు వివరాలను కూడా ఈసందర్భంగా అధికారులు ప్రధానికి వివరించారు. 12 మంది చనిపోయారని, 25 మందికిపైగా గాయపడ్డారని, కారును పదిరోజులముందే కొనుగోలుచేయడం, రెండేళ్లుగానే కుట్రలుచేస్తూ రిపబ్లిక్‌డే రోజున ఏకకాలంలో పలు చోట్ల పేలుళ్లకు కుట్రలుచేసినట్లుగా దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన అంశాలను ప్రధాని మోడీకి వివరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, దర్యాప్తు ఏజెన్సీల సీనియర్ అధికారులు ఇంటెలిజెన్స్ అధికారులు, ఎన్‌ఎస్ఎ అజిత్‌దోభాల్ తదితరులు హాజరయి ప్రస్తుత పరిస్థితులను సమీక్షించారు. నిందితులు ఎట్టిపరిస్థితుల్లోను ఉపేక్షించబోమని ఉగ్రవాదా నికి తావులేదని, చట్టంముందుకు తీసుకురావాల్సిందేనని అధికారులకు మోడీ స్పష్టంచేసినట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఎగుమతుల ప్రోత్సాహక మిషన్‌కు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్‌సమావేశంలో చర్చించి ఆరేళ్లపాటు కొనసాగే ఈప్రాజెక్టుకు రూ.25,060 కోట్లు కేటాయించారు. ఎగుమతుల ఎకో సిస్టమ్‌ను మరింత బలోపేతంచేసేందుకే ఈ మిషన్‌ను తెచ్చినట్లు మోడీ వివరించారు.ఎగుమతిదారులకోసం క్రెడిట్ గ్యారంటీ పథకం విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

**ఎల్ఎన్‌జె ఆసుపత్రిలో బాధితులకు పరామర్శ**

అంతకుముందు భూటాన్ పర్యటనను ముగించుకుని భారత్‌కు వచ్చిన ప్రధాని మోడీ ఎయిర్‌పోర్టునుంచే నేరుగా లోక్‌నాయక్ జయప్రకాష్‌నారాయణ్ ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. సంఘటన జరిగిన తీరు, నెలకొన్నపరిస్థితులను వారినుంచే అడిగి తెలుసుకున్న ప్రధానిమోడీ బాంబుపేలుడు కుట్రదారులను న్యాయస్థానం ముందు నిలబెడతామని, మీకు అండగా మేం ఉన్నామంటూ బాధితులకు భరోసా ఇచ్చారు. బాధితులు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. అక్కడే ఉన్న అధికారులు, వైద్య నిపుణులనుంచి వివరాలు తీసుకున్నారు. చికిత్స అందుతున్న తీరుపై ఆరాతీసారు. ఆసుపత్రి సందర్శించిన తర్వాత ప్రధానిమోడీ తన ఎక్స్ ఖాతాలో స్పందించారు. ఢిల్లీ పేలుడులో గాయపడిన వారిని ఎల్ఎన్‌జె ఆసుపత్రిలో కలిసానని, వారంతా సత్వరమే కోలుకోవాలనిప్రార్థిస్తున్నానని తెలిపారు. హేయమైన కుట్రకు పాల్పడినవారిని తప్పక న్యాయస్థానంముందు నిలబెడతామని ఆయన అన్నారు.

# భారీ పెట్టుబడి!

>> తరలివెళ్లడం జరిగిందనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆగిపోయిన ప్రాజెక్టులను పునఃప్రారంభించడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది.ఈ నేపథ్యంలో, లోకేష్ ప్రకటించిన ఆ సంస్థ ఏది? ఎంత పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టబో తోంది? అనే అంశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సస్పెన్స్‌కు తెరపడాలంటే గురువారం ఉదయం 9 గంటల వరకు వేచి చూడాల్సిందే.

# అప్రూవర్‌గా ధర్మారెడ్డి

>> వైఎస్ జగన్మోహన్ రెడ్డికి స్వయాన బాబాయి వైవి సుబ్బారెడ్డిని ఛైర్మన్‌గా నియమించారు. ఆయన నేతృత్వంలో 38మంది వరకు జంబో పాలకమండలి ఏర్పాటైంది. ఆ సభ్యుల్లో కొందరు కీలకంగా కొనుగోళ్ల కమిటీలో సభ్యులుగా కూడా వ్యవహరించారు. మరీవారందరినీ ఇక సిట్ విచారణకు పిలుస్తుందా? లేక రేపోమాపో మాజీఛైర్మన్ వైవి సుబ్బా రెడ్డిని,మరోమాజీఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని విచారణ పేరుతో పిలిచి అరెస్ట్ చేస్తారా అనేది సర్వత్రా ఉత్కంఠ కలిగించే విషయంగా మారింది. 2020వ సంవత్సరం నుండి 2024మేనెల వరకు తిరుమలకు నెయ్యిసరఫరాలో కీలకంగా వున్న డెయిరీ యాజయాన్యం, నిర్వాహకులతోబాటు కాంట్రాక్టర్లను ఇప్పటికే సిట్ పలు కోణాల్లో విచారణ చేసి ఆధారాలు రాబట్టి అరెస్ట్ చేసేసింది. వారంతా రిమాండ్‌లో కటాకటాల్లో ఉన్నారు. ఇద్దరుముగ్గురు బెయిల్‌పై బయట వున్నారనేది సమాచారం. ఇప్పుడు గత ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఎ చిన్నఅప్పన్న,కల్తీలో రసాయనాలు సరఫరా చేసిన అజయకుమార్‌ను కస్టడీకితీసుకునేందుకు సిట్ అధికారులు ఎసిబి కోర్టును ఆశ్రయించారు. 14న ఈ విషయంపై న్యాయమూర్తి తీర్పువెలువడించనున్నారు.

**అప్రూవర్‌గా మారినా...వైవి సాక్ష్యాధారాలే కీలకం:**

టిటిడిలో గత నాలుగేళ్లలో కర్త,కర్మ,క్రియగా సర్వంతానై అప్పటి టిటిడి అదనపు ఇఒ, ఆతరువాత ఇఒగా పాలనబాధ్యతలు నిర్వహించిన ఎవి ధర్మారెడ్డి కల్తీనెయ్యి కేసులో సులభంగా అప్రూవర్‌గా మారినా ఆయన వ్యవహారంపై సిట్ అధికారులు మరోసారి లోతుగా విచారణ చేసే అవకాశం లేకపోలేదనేది కీలకంగా మారింది.2019లో వైఎస్సార్సీ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాది కాలం తరూవాత కేంద్ర రక్షణశాఖ విభాగంలో ఉన్న ఎవి ధర్మారెడ్డిని టిటిడికి డిప్యూటేషన్‌పై అప్పటి సిఎం జగన్మోహన్‌రెడ్డి తీసుకువచ్చారు. 2020 అక్టోబర్‌లో ఇఒ సింఘాల్ బదిలీతో ఆ స్థానంలో ఇఒగా డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, అదనపు ఇఒ హోదాలో ఎవి ధర్మారెడ్డికి బాధ్యతలు అప్పగించారు.అప్పటినుండి అదనపు ఇఒ హోదాలో ధర్మారెడ్డి సర్వంతానై వ్యవహరించారనే విమర్శలు పెద్దదుమారం రేపాయి. టిటిడిలో మరీ తిరుమలలో కర్త,కర్మ,క్రియ అన్నీ ధర్మారెడ్డి కనుసైగల్లోనే నడిచిందనే విషయాన్ని అప్పటి టిటిడి బోర్డు వాదనలు. అప్పటి బోర్డు ఛైర్మన్‌గా ఉన్న వైవి సుబ్బారెడ్డి చెప్పే కొన్ని విషయాలను ధర్మారెడ్డి అంగీకరించలేదని, దర్శన కోటా పెంపు, వసతి సౌకర్యం, ప్రతిశుక్రవారం అభిషేక సేవలో హాజరయ్యే విషయంపై మాటామాటా వాదనలు జరిగాయనేది గుప్పుమంది. అయితే ఈ విషయాలపై సిఎంగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి వరకు వెళ్ళినా అప్పటి బోర్డునే మందలించిన సందర్భాలు లేకపోలేదనేది ఆ రోజుల్లో తిరుమలలో వినిపించిన ప్రధాన విమర్శలు. ఇదే బాటలో రెండవసారి ఛైర్మన్‌గా కూడా సుబ్బారెడ్డి బాధ్యతలు చేపట్టడానికి విముఖత చూపడం కూడా అప్పట్లో పెద్ద చర్చసాగింది. తమతో అన్ని విధాలా విబేధించే ధర్మారెడ్డితో కలసి పనిచేయలేనని కూడా జగన్‌కు వివరించినట్లు గతంలోనే వైసిపి వర్గాల కథనం. అయినా 2020 అక్టోబర్‌నుండి 2024 మేనెలాఖరు వరకు టిటిడిలో అదనపు ఇఒగా, ఇఒగా కూడా ధర్మారెడ్డి బాధ్యతలు నిర్వహించడం ప్రత్యేక చర్చనీయాంశమే. 2024 జూన్ 16న టిటిడి ఇఒగా శ్యామలరావు బాధ్యతలు చేపట్టిన తరువాత లడ్డూల నాణ్యత, రుచిపై లోతుగా అన్ని కోణాల్లో అధ్యయనం చేశారు. అటు కొనుగోళ్ళ కమిటీనుండి ఇటు మార్కెటింగ్ చివరకు పోటు విభాగంలో వైష్ణవ బ్రాహ్మణులతో మాట్లాడి ఎక్కడ లోపం ఉందనే విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చారు. వైష్ణవ బ్రాహ్మణులు కూడా ప్రధానంగా నెయ్యి నాణ్యత లేకపోవడమేనని మౌఖికంగా అభిప్రాయాలు తెలిపారు. ఈ నేపథ్యంలో తిరుమలకు వచ్చిన నెయ్యికల్తీ జరిగిందనేది ఎన్‌డిడిబి కూడా తేల్చిన ప్రధాన అంశం. గత ఏడాది జూలై,ఆగస్ట్ నుండి ఇప్పటికీ కల్తీనెయ్యి బాగోతం దర్యాప్తు, విచారణలు సాగుతుండటం ప్రధానంగా మారింది. తాజాగా బుధవారం మాజీ ఇఒ ధర్మారెడ్డి అప్రూవర్‌గా మారి టిటిడిలో లోపాలు, గత బోర్డు పెద్దల తప్పిదాలు సిట్‌కు వెల్లడించడంతో మరీ ఇక జరగబోయే తతంగం మరింత వేడిపుట్టించేలా ఉంది.

# పేదల సొంతింటి కల సాకారం

>> లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేశాం. పీఎంఏవై బీఎల్సీ కింద 2,28,034 ఇళ్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ కింద 6,866 ఇళ్లు మొత్తం కలిపి 3,00,192 ఇళ్లు నిర్మించాం" అని సిఎం చంద్రబాబు తెలిపారు.

**గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను కూల్చేసింది**

"2014-2019 మధ్య రూ.16 వేల కోట్ల వ్యయంతో 8లక్షల ఇళ్లు పూర్తి చేశాం. గత ప్రభుత్వం పేదల సొంతింటి కలను చిదిమేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేయడమే కాకుండా... 2.73 లక్షల మంది లబ్ధి దారు లకు చెల్లించాల్సిన రూ.900 కోట్లు బకాయిలు పెట్టింది. ఆ బకాయిలను చెల్లించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. గత పాలకులు గృహ నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారు. నివాస యోగ్యం కాని చోట్ల పేదలకు స్థలాలు ఇచ్చారు... ఇళ్లు నిర్మించకుండా వదిలేశారు. ఇళ్ల స్థలాల స్కీం పేరుతో స్కాం చేశారు. చదును చేసే పేరుతో అవినీతికి పాల్పడ్డారు. చివరకు ఇసుకలోనూ కోట్లు దోచుకున్నారు. ఐదేళ్లలో కేంద్రం డబ్బులిచ్చినా రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకుండా అభివృద్ధిని అడ్డుకున్నారు. ఇది పేదల ప్రభుత్వం. పేదలకు న్యాయం చేయడం కోసం అనునిత్యం పని చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం ఇచ్చే డబ్బే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇస్తోంది. పట్టణ ప్రాంతాల్లో రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతంలో రూ.2 లక్షలు ఆర్థిక సాయం చేస్తోంది. దీనికి అదనంగా ఎస్సీ, బీసీలకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000, పీవీటీజీలకు రూ.1,00,000 చొప్పున ఇస్తున్నాం. ఇకపై ముస్లింలకు కూడా రూ.50 వేలు అదనంగా అందజేస్తాం. దాదాపు 6 లక్షల మంది ఇళ్లు కట్టుకునే స్థోమత లేక నిలిపేశారు. వీటిని పూర్తి చేసేందుకు మేం సహకరిస్తాం. ఈ నిర్ణయంతో 3.73 లక్షల మంది బిసిలకు, 1.57 ఎస్సీలకు, 46 వేల మంది ఎస్టీలకు, 22 వేల మంది గిరిజనులకు మేలు జరుగుతుంది. ఈ అదనపు సాయం వల్ల ప్రభుత్వానికి రూ.3,220 కోట్లు ఖర్చవుతుంది. ఇంటి నిర్మాణాలు చేపట్టడంతోపాటు... తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, గ్యాస్ కనెక్షన్, సోలార్ విద్యుత్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాం." అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**అన్ని వర్గాలకు న్యాయం చేస్తాం**

"సుస్థిర ప్రభుత్వంతోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యం. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త తయారు కావాలి. డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేస్తాం. రూ.50 వేల కోట్ల బ్యాంకు రుణాలు తీసుకున్న పొదుపు మహిళలు సకాలంలో చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంటిపైనే కరెంటు తయారు చేసుకునేలా సోలార్ ఏర్పాట్లు చేస్తాం. ఒకప్పుడు పొలంలో పంటలు పండేవి. ఇప్పుడు కరెంటు ఉత్పత్తి చేసే పరిస్థితి వచ్చింది. గత ప్రభుత్వం తాగునీటి పథకాలను కూడా నిర్వీర్యం చేసింది. జల్ జీవన్ మిషన్ ద్వారా కేంద్రం ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు ఇవ్వాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం పులివెందులకు కూడా నీరివ్వలేదు. త్వరలో పులివెందులకూ తాగునీరు అందిస్తాం. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేశాం. మహిళలకు దీపం పథకం కింద ఉచితగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అర్హులకు పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. రైతులకు మూడు విడతలుగా ఆర్థిక సాయం అందించేలా అన్నదాత సుఖీభవ పథకాన్నీ అమలు చేస్తున్నాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మందిని ఉపాధ్యాయులుగా భర్తీ చేశాం. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల కాలంలో రూ. 10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలను కుదుర్చుకున్నాం. విశాఖ సిఐఐ సదస్సులో మరో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుంటాం. 20లక్షల మందికి ఉద్యోగాల కల్పన హామీకి కట్టుబడి ఉన్నాం. ఐదేళ్లలో కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేకపోయారు. కూటమి ప్రభుత్వం రాగానే రూ.500 కోట్లు విడుదలచేసి రోడ్లన్నీ మరమ్మతులు చేస్తున్నాం. ప్రజలుకూడా తమ ఆలోచన విధానాన్ని మార్చుకో వాలి. కులం, మతం, ప్రాంతం అని చూడకుండా... మంచి చేసే వారిని ఆశీర్వదించాలి." అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**నదుల అనుసంధానంతో కరువుకు చెక్**

"నదుల అనుసంధానం నా జీవిత ఆశయం. గంగా-కావేరి అనుసంధానం జరిగితే దేశంలో కరువు అనే మాట వినపడదు. సాగునీటి ప్రాజెక్టులను నేను ఎన్నడూ నిరక్ష్యం చేయలేదు. కరువు రహిత రాష్ట్రంగా ఎపిని తయారు చేస్తాం. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో తాగు, సాగు నీటి కొరత లేకుండా అన్నిచర్యలు తీసుకుంటున్నాం. వెనిగల్లు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండింది. మరో రూ.22 కోట్లు ఇస్తే మరిన్ని చెరువులకు నీరు అందే అవకాశం ఉండటంతో వెంటనే మంజూరు చేస్తున్నాం. వచ్చే ఏడాదికి శ్రీనివాసపురం రిజర్వాయర్ పూర్తి చేస్తాం. ఇక్కడ నుంచి చిత్తూరుకు హంద్రీనీవా నీరు మళ్లిస్తాం. అలాగే మొదటి ఫేజ్ లో నల్లమల సాగర్ ద్వారా వెలుగొండకు నీళ్లు తెస్తాం. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నాం. 2029 నాటికి స్వర్ణాంధ్ర సాకారం దిశగా అడుగులు వేస్తున్నాం." అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొలుసు పార్థసారధి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వేతనాలకు 90 కోట్లు

>> పెండింగ్‌లో పెట్టిన మూడు నెలల వేతనాలను కూడా కూటమి ప్రభుత్వం ఒకేసారి చెల్లించేందుకు రూ.90 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. మైనారిటీల పక్షపాతి చంద్రబాబు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి వరకు మైనారిటీల సంక్షేమానికి చంద్రబాబు ఒక విజయంతో చేస్తున్న కృషి రాష్ట్రంలోని మైనార్టీలు ఎప్పటికీ మరువలేరని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మైనారిటీ ల సంక్షేమాన్ని పూర్తిగా అణగదొక్కే ప్రయత్నం చేశారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కార్యాచరణ బద్ధంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఇమాములకు, మోజాన్లకు గౌరవ వేతనం చెల్లింపుకు టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు శ్రీకారం చుట్టారని, అయితే వైసిపి ప్రభుత్వ హయాంలో ఒక పక్క చెల్లింపుల్లో జాప్యం, మరోపక్క నెలల తరబడి చెల్లింపులు నిలిపివేశారని విమర్శించారు. మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ఇచ్చిన హామీని కేవలం 24 గంటల లోపే నెరవేర్చి, రూ.90 కోట్లు విడుదల చేస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి ముస్లిం సమాజం తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# విద్యార్థి ఆత్మహత్య

>> చేస్తున్నారు. గుంటూరుకు చెందిన సృజన్ తండ్రి కృష్ణప్రసాద్ ఆటో డ్రైవర్ కాగా, తల్లి జ్యోతి గృహిణి. ఈ దంపతులకు ఇద్దరు సంతానం, కాగా, వీరిలో సృజన్‌తో పాటు సోదరి ఉన్నారు. విద్యార్థి సృజన్ మృతిపై పలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. తృతీయ సంవత్సరం చదువు తున్న ఈ ఫిల్మ్ మేకింగ్ పట్ల ఆసక్తి చూపేవాడని తోటి విద్యార్థులు చెబుతున్నారు.అయితే ఆత్మ హత్యకు గల కారణాలపై పూర్తిస్థాయి పోలీసులు దర్యాప్తు చేస్తే వాస్తవాలు వెల్లడవు తాయి.

ఆర్జీయూకేటీ, శ్రీకాకుళం క్యాంపస్‌లో విద్యార్థి సృజన్ ఆత్మహత్యకు పాల్పడ్డాడన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు క్యాంపస్‌ను సందర్శించారు. విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న గదిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వివరాలను ఆరా తీశారు. విద్యార్థుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని పర్యవేక్షణ పెంచాలని అధికారులకు సూచించారు.

## వారం - వర్జ్యం

13-11-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
నవమి రా.11.38
మఖ రా.7.42, విశాఖ కార్తె
వర్జ్యం : తె.4.16-5.59
దు.ఉ.9.59-10.45, 2) మ.2.32-3.18
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఇంటా బయటా మీదే పై చేయిగా వుంటుంది. భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**వృషభం:** కీలక విషయాలలో ఆప్తుల సలహాలు తీసుకుంటారు. భాగస్వామ్య వ్యాపారాలలో అధిక లాభాలు పొందుతారు.

**మిథునం:** నూతన పెట్టుబడులకు అనుకూలంగా వుంటుంది. ప్రముఖులతో పరిచయాలు.ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**కర్కాటకం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. సహాయం కోసం ప్రత్యర్థులు మీ దగ్గరకు రావడం విశేషం.

**సింహం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. విదేశీయాన అవకాశాలు కలిసివస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా పూర్తి చేస్తారు, వాహనసౌఖ్యం. సహాయం కోసం ప్రత్యర్థులు మీ దగ్గరకు రావడం విశేషం.

**తుల :** నూతన వ్యక్తులు పరిచయమై చేయూతనందిస్తారు. వివాహయత్నాలు. బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలు నుండి బయట పడతారు. సెల్ఫ్ డ్రైవింగ్ పట్ల జాగ్రత్త అవసరం. సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వస్తు సేకరణ.ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు పొందుతారు.

**మకరం:** స్వగృహం ఏర్పరచుకోవడానికి ఎంతగానో శ్రమించి కొంత పురోభివృద్ధి సాధిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కుంభం:** సౌందర్య చిట్కాల పట్ల ఆకర్షితులవుతారు. స్వల్ప ధనలాభం. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**మీనం :** ఋణాలు సకాలంలో చెల్లించరు. దీనికి ప్రత్యేకమైన కారణం ఏమీ ఉండదు. సంతానం నుండి కీలక సమాచారం అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బుధవారం దేవగుడిపల్లిలో జరిగిన బహిరంగ సభకు అసంఖ్యాకంగా హాజరైన ప్రజలు

# రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి రాష్ట్ర పర్యటన ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష

**అమరావతి, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి :** ఈనెల 20న తిరుపతి,22న పుట్టపర్తిలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన,ఈనెల 14న భారత ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ విశాఖపట్నం పర్యటన, ఈనెల 19న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టపర్తి పర్యటన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి వివిధ శాఖల అధికారులతో వీడియో సమావేశం ద్వారా చేయాల్సిన ఏర్పాట్లపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ దేశ అత్యున్నత ప్రముఖులైన వారి వారి పర్యటనలకు సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల విషయంలో ఏలాంటి లోపాలకు ఆస్కారం లేని రీతిలో విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను సిఎస్ విజయానంద్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా పర్యటనల పర్యవేక్షణ రాష్ట్ర నోడలు అధికారైన టిఆర్ అండ్బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యంటి కృష్ణబాబు, జిఏడి ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, శాంతి భద్రతల అదనపు డిజి మధుసూదన రెడ్డి, వర్చువల్ గా తిరుపతి,సత్యసాయి జిల్లాల కలక్టర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


# ఎన్ఐఎ డైరెక్టర్ జనరల్ ఆధ్వర్యంలో 'సిట్'

**న్యూఢిల్లీ, నవంబరు 12:** ఢిల్లీ పేలుడు కేసును దర్యాప్తు చేసేందుకు సీనియర్ ఐపీఎస్ అధికారి, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ విజయ్ సఖారే నేతృత్వంలో స్పెషల్ టీమ్ ఏర్పాటు చేశారు. ఈ టీమ్‌లో ఒక ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఇద్దరు డిప్యూటీ జనరల్ ఆఫ్ పోలీస్‌లు, ముగ్గురు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌లు, మిగతా ముగ్గురు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారు. ఈ కేసు విచారణ కోసం ఎన్ఐఏ జమ్ముకశ్మీర్ పోలీసుల నుంచి, ఢిల్లీ పోలీసుల నుంచి, హర్యానా పోలీసుల నుంచి జైష్ ఏ మహ్మద్‌కు సంబంధించిన అన్ని కేసుల డైరీలను సేకరించనుందని అధికారులు తెలిపారు. తద్వారా జైష్ ఎ ఉగ్రవాద కార్యకలాపాల నిర్వహణకు, ఆర్థికపరంగా ఎవరు సహకరిస్తున్నారనే విషయాన్ని గుర్తించే పనిలో ఉంది. ఉగ్రవాదుల కదలికలను తెలుసుకునేందుకు ఎన్ఐఎ ఇప్పటికే 1000కి పైగా సీసీ ఫుటేజ్‌లను స్కాన్ చేసింది. అదేవిధంగా సోషల్ మీడియా యాక్టివిటీస్‌ను కూడా పర్యవేక్షిస్తోంది. ఢిల్లీలోని వివిధ ప్రదేశాల నుంచి మొబైల్ డాటాను కూడా సేకరిస్తోంది. కాగా విజయ్ శేఖర్ కేరళ క్యాడర్‌కు చెందిన 1996 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. గతంలో ఆయన ఎన్ఐఏలో ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా సేవలు అందించారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో సఖారే ఎన్ఐఎ డిజిగా నియమితులయ్యారు. కేసు దర్యాప్తులో భాగంగా సఖారే ఇవాళ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్‌తో సమావేశమయ్యారు.

# సిఎం చంద్రబాబుతో భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ భేటీ

## రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించిన ముఖ్యమంత్రి

## షిప్ బిల్డింగ్, ఎలక్ట్రానిక్స్, పర్యాటక రంగాల్లో పెట్టుబడులకు భారత్ ఫోర్జ్ ఆసక్తి




**విశాఖ, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి:** సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో నౌకా నిర్మాణంతో పాటు పర్యాటక ప్రాజెక్టులు చేపట్టేందుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడుల సదస్సు కోసం విశాఖ చేరుకున్న సిఎంతో ప్రముఖ పారిశ్రామిక దిగ్గజ కంపెనీ భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కల్యాణి భేటీ అయ్యారు. రాష్ట్రంలో షిప్ బిల్డింగ్‌తో పాటు అడ్వాన్స్డ్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిపై ఆసక్తిగా ఉన్నామని అమిత్ కల్యాణి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వెల్లడించారు. ఎపిలో నౌకా నిర్మాణంతో పాటు ఎలక్ట్రానిక్స్ రంగంలో అడ్వాన్స్డ్ ఉత్పత్తుల తయారీకి సంబంధించి పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమని అమిత్ కల్యాణి సిఎంకు వివరించారు. తిరుపతి సమీపంలో అడ్వాన్స్డ్ ఎలక్ట్రానిక్ సెన్సార్ల ఉత్పత్తిని చేపట్టాలని భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. అలాగే పర్యాటక రంగంలోనూ కొన్ని ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్టు అమిత్ కల్యాణి సిఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి వాణిజ్య నౌకలతో పాటు డిఫెన్సు నౌకల నిర్మాణానికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని.. ప్రస్తుతం ఈ రంగంలో భారత్‌లో తయారీ అతి తక్కువగా ఉందని దీనిని దేశంలోని కంపెనీలు వినియోగించుకోవాల్సి ఉందని అన్నారు. భారత్‌ఫోర్జ్ సంస్థ చేపట్టే ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఎపి ప్రభుత్వం పూర్తిసహకారం అందిస్తుందని సిఎం స్పష్టం చేశారు.

# భాగస్వామ్య సదస్సుకు విశాఖ రెడీ

>> చర్చలు జరుపుతారు.మధ్యాహ్నం తైవాన్,ఇటలీ,స్వీడన్,నెదర్లాండ్స్ ప్రతినిధులతో బేటీలు ఉన్నాయి. ఎస్పీపి పంప్స్ లిమిటెడ్,రెన్యూ పవర్.,బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్,మురుగప్ప గ్రూప్,జూల్ గ్రూప్,హీరో ఫ్యూచర్ ఇంజనీర్స్ ప్రతినిధిలతో సిఎం సమావేశమై చర్చిస్తారు.సాయంత్రం వైజాగ్ ఎకనామిక్ రీజియన్ కార్యక్రమంలో పాల్గొంటారు.

**నవంబర్ 14 శుక్రవారం**

30వ సిఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ప్రారంభించనున్నారు.ఏపి పెవిలియన్ ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ కూడా పాల్గొంటారు. యూసుఫ్‌ఆలీ, బాబా కళ్యాణి,కరణ్ అధాని వంటి విశిష్ట అతిథులు దీనికి హాజరుకానున్నారు.సదస్సు ప్రారంభ కార్యక్రమం తర్వాత టెక్నాలజీ,ట్రస్ట్,ట్రైట్ సెషన్ జరగనుంది.మధ్యాహ్నం జరిగే ఏఐ ఫర్ వికసిత్ భారత్ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సింగపూర్ నుంచి విజయవాడకు నేరుగా విమాన సర్వీసులు నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులతో ఒప్పందం చేసుకోనుంది.సాయంత్రం రాష్ట్ర ఆర్థికశాఖ నిర్వహించే రీఇమేజింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్ లో సీఎం పాల్గొంటారు.సంజీవ్ గోయంగా గ్రూప్ వైస్ చైర్మన్‌తో సమావేశమై అనంతరం విశాఖలో లులూ నిర్మించే నూతన మాల్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు.రాత్రికి వివిధ కంపెనీలు ప్రభుత్వ ప్రతినిధులు,ఆహ్వానితుల గౌరవార్థం ఇచ్చే గాలా డిన్నర్‌లో పాల్గొంటారు.

**నవంబర్ 15 శనివారం**

సదస్సు రెండో రోజు శనివారం,ఉదయం బ్లూమ్‌బెర్గ్ మీడియాతో ఇంటరాక్షన్‌లో సీఎం పాల్గొంటారు.తర్వాత రేమాండ్,శ్రీసిటి,ఇండోసోల్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.అలాగే బహ్రెయిన్,న్యూజిలాండ్,కెనడా, జపాన్ ప్రతినిధులతో భేటీ అవుతారు.మధ్యాహ్నం వరల్డ్ ఎకనామిక్ ఫోరానికి చెందిన సెంటర్ ఫర్ ఫ్రంటయిర్ టెక్నాలజీను ప్రారంభిస్తారు.అనంతరం గూగుల్‌సంస్థ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఏంవోయుల మార్పిడి కార్యక్రమం నిర్వహించనున్నారు.చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీడియా సమావేశం నిర్వహిస్తారు.భాగస్వామ్య సదస్సుతో సాధించిన ఫలితాలను వివరిస్తారు.

# అచ్యుతాపురం వద్ద ఘోర ప్రమాదం

>> బొలెరో వాహనం ఢీకొట్టడంతో ఇద్దరు మహిళలు చనిపోయినట్లు ఎస్సై అశోక్ బాబు తెలిపారు. లావేరు మండలం గుర్రాలపాలెంనకు చెందినవారని తెలిపారు. చనిపోయిన మహిళలు అచ్చయ్యమ్మ (50), పద్మావతి(40)లను నరసన్నపేట ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపినట్లు ఎస్సై అశోక్ బాబు పేర్కొన్నారు. ఆటోలో ఉన్న మిగిలిన వారికి చిన్నచిన్న గాయాలయ్యాయని వీరికి శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి పంపినట్లు తెలిపారు. ముందుగా ప్రథమ చికిత్స అచ్యుతాపురం వైద్యాధికారి ప్రసన్నలక్ష్మి, వైద్య సిబ్బంది నిర్వహించారు. ప్రమాదం సంభవించిన వెంటనే స్థానిక ఎమ్మార్వో జె.రామారావు, పోలీస్ సిబ్బంది సహాయక చర్యలు అందించారు. ఈ కేసును స్థానిక ఎస్సై అశోక్ బాబు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



వేదికపై ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

# సమాజం రుణం తీర్చుకోవడం మన బాధ్యత : గవర్నర్ అబ్దుల్ నజీర్

**కర్నూలు నవంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి**
అందరినీ ఉన్నతంగా తీర్చిదిద్దిన విద్యాసంస్థకు, సమాజానికి ఋణం తీర్చుకోవడం మీ అందరి ప్రాథమిక కర్తవ్యం, బాధ్యత, అది మీకుకూడా ఎంతో సంతృప్తిని ఇస్తుందంటూ రాయలసీమ విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ మరియు విశ్వ విద్యాలయ ఛాన్సలర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ తెలుగుభాషలో ఆకాంక్షించారు. వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించి డిగ్రీలు స్వీకరిస్తున్న విద్యార్థులంతా తాము ఎంచుకున్న రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయానికి చేరుకున్న వెంటనే ఎన్ సి సి విద్యార్థులనుండి గవర్నర్ గౌరవందనం స్వీకరించారు. అనంతరం స్నాతకోత్సవ వేడుకలను ప్రారంభించారు. ముందుగా వర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య వి. వెంకట బసవరావు వర్సిటీ ప్రగతి నివేదికను వివరించారు. వర్సిటీలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను, జరుగుతున్న పరిశోధనలను తెలియజేశారు. రాయలసీమ విశ్వవిద్యాలయం ఏర్పాటైన తర్వాత తొలిసారిగా విశ్వ విద్యాలయానికి గవర్నర్ స్వయంగా రావడం వర్సిటీకి, విద్యార్థిలోకానికి ఎంతో సంతోష దాయకమని హర్షం వ్యక్తంచేశారు. అనంతరం ఎ.ఎం. గ్రీన్ ఛీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మరియు ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి. రామకుమార్కు గవర్నర్ గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రదానంచేశారు. అనంతరం స్నాతకోపన్యాసం చేసిన డాక్టర్ యస్ యస్ వి రామ్ కుమార్, శాస్త్ర సాంకేతిక రంగాలతోపాటు విద్యుత్ రంగంలో తాను చేస్తున్న కృషికి గుర్తింపుగా తనను గౌరవించిన రాయలసీమ విశ్వవిద్యాల యానికి ధన్యవాదాలు తెలియజేశారు. స్టార్టప్స్ రంగంలో దేశం ప్రగతిపథంలో దూసుకుపోతోందన్నారు. దేశ ప్రగతి రథానికి విద్యార్థులంతా చోదకశక్తిగా మారాల్సి న అవసరముందని ఆయ నసూ చించారు. అనంతరం వర్సిటీలో వివిధ కోర్సులు పూర్తిచేసుకున్న విద్యార్థులకు గవర్నర్ బంగారు పతకాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రసంగించిన గవర్నర్ నాణ్యమైన బోధన, పరిశోధనలద్వారా రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థుల భవితకు బాటలు వేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా బంగారు పతకాలతోపాటు వివిధ పీజీ పి హెచ్ డి కోర్సులు పూర్తిచేసుకున్న విద్యార్థులకు డిగ్రీ ప్రదానం చేయడం సంతోషకరమన్నారు. ఆయా డిగ్రీలద్వారా సంపాదించుకున్న జ్ఞానంతో సార్థకమైన జీవితాన్ని గడపవలసినదిగా ఆయన హితబోధ చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక విషయాల్లో కూడా విద్యార్థులు తమతమ నైపుణ్యాలకు మెరుగులు దిద్దుకున్నపుడు భవితకు ఢోకా ఉండదన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి దేశాన్ని ప్రగతిపథంలో నిలపాలన్న దేశప్రధాని నరేంద్ర మోడీ ఆశిస్తున్న ఆశయాలకు నూతన విద్యా విధానం తోడ్పాటు నందిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ వికసిత్ భారత్ లక్ష్యాలతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వికసిత్ ఆంధ్ర లక్ష్యాలను చేరుకోవడానికి విద్యార్థిలోకం కృషి చేయాలన్నారు. ఉన్నతవిద్యవరకు సమాజం నుండి ఎన్నో పొందిన ప్రతి ఒక్క విద్యార్థి తనదైన బాధ్యతగా సమాజానికి ఉపకరించే పనులు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రాయలసీమ యూనివర్సిటీ పక్షాన వి.సి. ఆచార్య వి. వెంకట బసవరావు, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మెన్ ఆచార్య మధుమూర్తి, వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎన్.టి.కె. నాయక్, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి. విజయ కుమార్ నాయుడు గవర్నర్ను సన్మానించారు. తర్వాత వివిధ కోర్సుల్లో పి.జి. మరియు పి హెచ్ డి పూర్తిచేసుకున్న విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. జాతీయ గీతాలాపనతో స్నాతకోత్సవం ముగిసింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, కర్నూలు కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి, ఎస్.పి. విక్రాంత్ పాటిల్, కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి, ఎ పి ఎస్ హెచ్ సి ఛైర్మన్ ఆచార్య మధుమూర్తి, వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎన్.టి.కె. నాయక్ ఉన్నారు.



## పద్మావతి వర్సిటీలో అంతర్జాతీయ సాంస్కృతిక సంభాషణ

### విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ

**తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** విద్యాకేంద్రాల నిలయం తిరుపతిలోని పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో నేటి నుండి మూడురోజులు అంతర్జాతీయ సాంస్కృతిక సంభాషణ జరుగుతోంది. ఇందుకు వర్సిటీలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపట్టినట్లు పద్మావతి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ తెలిపారు. బుధవారం మీడియాప్రతినిధులకు అంతర్జాతీయ నృత్యోత్సవాలు నిర్వహణ వివరాలు తెలిపారు. శ్రీలంక, థాయ్ లాండ్, ఆంధ్రప్రదేశ్లకు చెందిన నృత్య కళాకారులతో పలు రకాల ప్రదర్శనలు, సదస్సులు ఉంటాయన్నారు. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నృత్యవాహిని అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడి, నృత్య మహోత్సవం జరుగుతుంది. థాయ్లాండ్, శ్రీలంక, మహారాష్ట్ర నుండి 87మంది కళాకారులు అంతర్జాతీయ నృత్యోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. నేడు ప్రారంభో పన్యాసంతో కార్యక్రమాలు మొదలవుతాయి. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, మైసూర్ విశ్వవిద్యాలయం ఆచార్య శీలశ్రీధర్ తెలిపారు.

# తిరుమల సమాచారం

## ఇ ఆఫీస్ ద్వారా ఎస్వీబిసి కార్యక్రమాల నిర్వహాణ

### - ఒకే సమగ్రసాఫ్ట్వేర్లో సమన్వయం - టిటిడి ఇఒ సింఘాల్



**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిధార్మిక కార్యక్రమాలు, తిరుమల శ్రీవారి ఆలయంతోబాటు ఇతర ఆలయాల్లో జరిగే అన్ని కార్యక్రమాలను ప్రసారం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఎస్వీబిసిని ఈ ఆఫీస్ద్వారా నిర్వహించాలని టిటిడి ఇఒ అనిల్కుమార్సింఘాల్ ఆదే శించారు. ఎస్వీబిసిలోని మానవవనరులు, ఆర్థిక వ్యవ హారాలు, ఉత్పత్తి, సరఫరా, నిల్వలు తదితర విభాగాల అంశాలను ఒకే సమగ్ర సాఫ్ట్వేర్లో సమన్వయం చేసేందుకు సంస్థ వనరుల సమగ్ర ప్రణాళికా వ్యవస్థను తీసుకురావాలన్నారు. బుధవారం సాయంత్రం టిటిడి పరిపాలనభవనంలో ఎస్వీబిసి సిఇఒ ఫణికుమార్నాయుడు, ఎఫ్ఎసిఎఒ బాలాజీతో కలసి ఇఒ సింఘాల్ సమీక్షించారు. ఎస్వీబిసి ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు మరింత నాణ్యతతో ప్రసారాలు అందించేందుకు, ఉద్యోగులు ప్రణాళికా బద్ధంగా విధులు నిర్వహించేందుకు వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. ఎస్వీబిసిలో ఆర్థిక అంశాలను ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ప్రభుత్వం నుండి ,అటానమస్ సంస్థ నుండి ప్రత్యేకంగా అకౌంట్స్ ఆఫీసర్ను నియమించాలన్నారు.

## కపిలతీర్థంలో అయ్యప్పస్వాముల శరణుఘోష

### - స్నానాలకు అనుమతించాలని నిరసన



**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసంలో దీక్షచేపట్టిన అయ్యప్ప స్వాములు కపిలతీర్థం పుష్కరిణిలో పుణ్యస్నానాలాచరించడం పరిపాటి. వేకువజామున చన్నీటి స్నానంతో అయ్యప్పదీక్ష భక్తులు తమ భక్తిని చాటు కుంటారు. కొండల్లోంచి జలాపాతాలు దుముకుతుండటంతో ముందు జాగ్రత్తగా టిటిడి అధికారులు కపిలతీర్థంలో స్నానాలకు అనుమతించడంలేదు. బుధవారం ఉదయం అయ్యప్పమాలలు ధరించిన భక్తులు, యాత్రికులు అక్కడకు చేరుకుని పుణ్యస్నానాలాచరించాలని చేసిన ప్రయత్నం ఫలించకపోవడంతో అయ్యప్పస్వాములు శరణంఅయ్యప్ప ఘోషతో నిరసన తెలిపారు. అయితే భద్రత కారణాల దృష్ట్యా భక్తులను అనుమతించడంలేదని ఆలయభద్రత సిబ్బంది తెలిపారు.

## త్వరలో ప్రేక్షకుల ముందుకు 'టైసన్నాయుడు' చిత్రం

### -శ్రీవారి ఆశీస్సులతో కిష్కింధపురి విజయవంతం



**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో అద్భుతంగా అన్ని రకాలుగా చిత్రీకరించిన "టైసన్నాయుడు"చిత్రంతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సినీనటుడు బెల్లంకొండ శ్రీనివాస్ తెలిపారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో కిష్కింధపురి చిత్రం విజయవంతమైందన్నారు. ఆ చిత్రం తరువాత స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో నటుడు శ్రీనివాస్ ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనానంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 20 అంశాల కార్యక్రమం అమలుపై సమీక్ష

### కమిటీ ఛైర్మన్ లంకా దినకర్



**సచివాలయం,నవంబర్ 12,ప్రభాతవార్త :** డబుల్ ఇంజన్ సర్కార్ లక్ష్యం రాష్ట్రంలో ప్రపంచస్థాయి పెట్టుబడులు ఆకర్షణ-గ్రామస్థాయి పెట్టుబడుల సాధికారతకు ప్రోత్సాహం దిశగా ఏపిలో జరుగుతుందని 20సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంక దినకర్ తెలిపారు.బుదవారం ఆయన పేషీలో విలేకర్లుతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయం స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారంతో ప్రధాని మోడీ సంకల్పం వికసిత్ భారత్ సాధనకు పెట్టుబడుల ఆకర్షణ కీలకం.ముఖ్యమంత్రి దార్శనికత మరియు ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహకారంతో విశాఖలో పెట్టుబడుల సదస్సుకు ముందే 11లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షణ జరిగిందన్నారు.15బిలియిన్ డాలర్ల గూగుల్ పెట్టుబడులు నుంచి రూ.15వేలు పెట్టుబడుల వరకు ప్రతి ఒక్కరిని ఒకే స్ఫూర్తితో ప్రోత్సహిస్తున్నారు. చరిత్రలో లక్షల కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు చేసుకోబోతున్న అతిపెద్ద పారిశ్రామిక వేత్తల సదస్సు విశాఖలో జరగడానికి మూడు రోజులు ముందు కనిగిరి వంటి వెనుకబడిన ప్రాంతం నుండి 17జిల్లాల్లో ని 49చిన్న మరియు మద్యతరహా పరిశ్రమల పార్కులను వర్చువల్ గా ప్రారంభోత్సవం చేయడం అంటే పారిశ్రామిక సదస్సు నిర్వహిస్తున్న సమయంలో సాధారణంగా పెద్ద పరిశ్రమలపైన చర్చ జరగాల్సిన తరుణంలో చిన్న పరిశ్రమల పైన అంతే ప్రాధాన్యతతో కార్యక్రమం చేయడం ఆయనకు సాధ్యం అని నిరూపించారు.ఎంఎస్ఎంఈల సభలో కనిగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ డ్వాక్ర మహిళల సాధికారత ద్వారా ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామిక వేత్తను తయారుచేయడానికి డబుల్ఇంజన్ సర్కార్ పనిచేస్తుందన్నారు. దేశంలో 30శాతం జిడిపి,40శాతం ఎగు మతులు ఎంఎస్ఎంఈ ద్వారా సమకూరు తున్నాయి,ఈ శాతం ఆంధ్రప్రదేశ్ లో పెంచాలనే లక్ష్యంతో డబుల్ ఇంజన్ సర్కార్ పనిచేస్తుంది.రాష్ట్రంలోని మూడు పారిశ్రామిక కారిడార్లు మరియు కొప్పర్తి,ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు ప్రధాని మోడీ సహకారం మరువలేనిది.

2019-24మద్య పెట్టుబడుల ఆకర్షణలో ప్రతికూల వాతావరణం ఉండడానికి కారణం నాటి ప్రభుత్వ పాలన వైఫల్యం.ఆయ పెట్టుబడుల ద్వారా 20లక్షల ఉద్యోగాలు రాబట్టడం లక్ష్యంగా ఐటి మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ సంపూర్ణ సహాయ సహకారాలు గ్రామాల్లో మహిళల లక్పతి దీదీలు ద్వారా డబుల్ ఇంజన్ సర్కార్ సహకారంతో పెట్టుబడుల ఆకర్షణకు ఊతం ఇస్తుంది.

# సిబిఐ కోర్టు విచారణకు హాజరవుతా: మాజీ సిఎం జగన్



**విజయవాడ, నవంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** యూరప్ పర్యటనకు వెళ్లి వచ్చాక కోర్టు ముందు హాజరు కావాలన్న ఉత్తర్వుల నేపథ్యంలో ఈనెల 21లోగా హాజరవుతానని అక్రమాస్తుల కేసులో ప్రధాన నిందితునిగా అభియోగాలు ఎదుర్కొంటున్న ఏపీ మాజీ సీఎం వైఎస జగన్ సీబీఐ కోర్టుకు నివేదించారు. వాస్తవానికి హైదరాబాద్లోని సీబీఐ కోర్టుకు ఈనెల 14న హాజరుకావాల్సి ఉండగా మెమో దాఖలు చేస్తూ మినహాయింపు కోరినా దాన్ని ఉపసంహరించుకున్నారు.ఈ మేరకు జగన్ న్యాయవాది సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. అక్టోబరులో జగన్ యూరప్ పర్యటనకు వెళ్లే ముందు సీబీఐ కోర్టు అనుమతి కోరారు. కోర్టు అనుమతి మంజూరు చేస్తూ పర్యటన ముగించుకుని వచ్చాక నవంబరు 14న వ్యక్తిగతంగా హాజరుకావాలని షరతు విధించింది. పర్యటన ముగించుకొని వచ్చిన జగన్ కోర్టు ఎదుట హాజరు కాలేదు. కోర్టు విధించిన గడువు సమీపిస్తున్న నేపథ్యంలో తన వ్యక్తిగత హాజరును మినహాయించాలని కోరుతూ ఈనెల 6న మెమో దాఖలు చేశారు. దీనిపై సీబీఐ ప్రధాన కోర్టు న్యాయమూర్తి డాక్టర్ టి. రఘురాం మంగళవారం విచారణ చేపట్టారు. ఈ మెమోను వ్యతిరేకిస్తూ సీబీఐ కౌంటరు దాఖలు చేసింది. బెయిలు షరతుల ప్రకారం ప్రతి విచారణకు జగన్ హాజరు కావాల్సి ఉందని పేర్కొంది. జగన్ తరఫు న్యాయవాది జి. అశోక్రెడ్డి స్పందిస్తూ హాజరు మినహాయిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. జగన్ తరఫున ఆయన న్యాయవాది హాజరుకావడానికి అనుమతించిందని పేర్కొన్నారు. కోర్టు ముందు హాజరుకావడానికి అభ్యంతరం లేదని, ప్రత్యేక భద్రతా ఏర్పాట్లకు అధికార యంత్రాంగానికి ఇబ్బంది అన్న ఉద్దేశంతో మినహాయింపు కోరినట్లు పేర్కొన్నారు. యూరప్ పర్యటనకు వెళ్లి వచ్చాక కోర్టులో హాజరుకావాలన్న ఉత్తర్వును ఉపసంహరించుకోవాలని కోరుతూ అక్రమాస్తుల కేసులో ప్రధాన నిందితుడైన జగన్ హైదరాబాద్ సీబీఐ కోర్టులో మెమో దాఖలు చేశారు. అక్టోబరు 1 నుంచి 30లోగా 15 రోజులపాటు జగన్ యూరప్ పర్యటన నిమిత్తం సీబీఐ కోర్టు అనుమతి ఇస్తూ వెళ్లే ముందు పర్యటన వివరాలు, ఫోన్ నంబరు, ఈ మెయిల్ వివరాలు సమర్పించాలని, వచ్చాక నవంబరు 14లోపు కోర్టు ఎదుట వ్యక్తిగతంగా హాజరుకావాలని షరతులు విధించింది. విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన జగన్ కోర్టు ఎదుట ఇంకా హాజరుకాలేదు. అయితే తాజాగా 21లోగా జగన్ హాజరవుతారని మెమో దాఖలు చేసినట్లు తెలిపారు. వాదనలను విన్న న్యాయమూర్తి గతంలో దాఖలు చేసిన మెమోను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# పరకామణి కేసు రాజీలో టిటిడి పెద్దలు!

### - మాజీలపై దృష్టి పెట్టిన సిఐడి - విచారణకు పిలిచే అవకాశం

**తిరుమల,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు కానుకలు లెక్కించే పరకామణి నుండి విదేశీ కరెన్సీ చోరీ కేసు, తదనంతరం లోక్అదాలత్లో రాజీజరగడం వంటి కీలక పరిణామాల వెనుక గత టిటిడి పెద్దలు ఉన్నారనే విషయం సిఐడి దృష్టికి వచ్చిందని తెలుస్తోంది. ఈ బాగోతంలో రానున్న రెండుమూడురోజుల్లో మాజీ టిటిడి పెద్దలతోబాటు మాజీ పోలీస్ అధికారిని విచారణకు పిలిచే అవకాశం ఉందని కీలక సమాచారం. పరకామణిలో చోరీ కేసు విషయంపై హైకోర్టు ఆదేశాలతో గత ఏడెనిమిదిరోజులుగా తిరుపతిలోనే మకాం వేసిన సిఐడి డిజి రవిశంకర్అయ్యన్నార్, ఎస్పీలు, డిఎస్పీలు ఐదు బృందాలు క్షేత్రస్థాయిలో సమాచారం రాబట్టారు. నిందితుడైన సివి రవికుమార్ వ్యవహారంపైకూడా దాదాపు కీలక సమాచారం సేకరించింది. ఆయనకు సంబంధించిన ఆస్తులు ,వాటి అంచనాలు వంటి విషయాలను రాబట్టింది. ఇప్పుడు కీలకంగా మారిన రాజీధోరణి వ్యవహారంలో కొందరు మాజీ పెద్దలపై దృష్టి సారించారు. ఇదేగాక తాజాగా బుధవారం సాయంత్రం టిడిపి నాయకులు సిఐడిడిజి రవిశంకర్అయ్యన్నార్ను తిరుపతిలో కలసి పరకామణి దొంగతనం కేసులో ముగ్గురుపై అనుమానాలు వ్యక్తం చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కేసులో గత టిటిడి ఛైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్రెడ్డి, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఓ పోలీస్ ఉన్నతాధికారి కలసి కుమ్మక్కై వాటాలు పంచుకున్నారని ఆరోపించారు. వీళ్ళే కేసు నీరుగార్చే ప్రయత్నం చేసి రాజీచేశారని విన్నవించారు. దీంతో ఇప్పుడు పరకామణి కేసులో కొత్త మలుపుతిరగనుంది. తిరుమల పరకామణిలో 2023 ఏప్రిల్లో జరిగిన చోరీ ఘటన,తదనంతరం చోటుచేసుకున్న పరిణామాలపై హైకోర్టు న్యాయమూర్తి ఆదేశాలతో సిఐడి బృందం దర్యాప్తు వేగవంతంగా కొనసాగిస్తోంది. పూర్తి విషయాలు డిసెంబర్ 2కి హైకోర్టుకు సమర్పించాల్సి ఉంది. తిరుమలలో పరకామణి భవనం, కమాండ్ కంట్రోల్రూమ్, సిసిటివి దృశ్యాలు పరిశీలించారు. రవికుమార్ పాత్ర, 2023 ఏప్రిల్లో చోరీ జరిగిన ప్రాంతం, ఎలా పట్టుబడ్డాడు అనే వివరాల ఆధారాలు సేకరించి కొందరు అధికారులను విచారణ చేశారు. రవికుమార్కు సంబంధించి రికార్డుల మేరకు తిరుపతి,హైదరాబాద్, తమిళనాడు,కర్నాటకలో 50కోట్లరూపాయలకుపైగా విలువైన ఆస్తులున్నట్లు కూడా గుర్తించారు.

# కల్తీనెయ్యి వ్యవహారం - మాజీ ఛైర్మన్ వైవి నోరువిప్పితే ఏం జరుగుతుందో?



**తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల లడ్డూప్రసాదాల తయారీకి 2020నుండి 2024వరకు కల్తీనెయ్యి సరఫరా చేయడం, అదే నెయ్యిని పోటులో వినియోగించారనే కేసులో సిబిఐ సిట్ అధికారుల దర్యాప్తులో గత బోర్డు పెద్దలు, గత అధికారులు ఎరక్కపోయి ఇరుక్కోబోతున్నారా?అనే అనుమానాలు ఇప్పుడు రసవత్తరంగా మారాయి. కల్తీనెయ్యి బాగోతంలో తనప్రమేయం ఏమీ లేదని, ఇఒగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని తాజాగా బుధవారం మాజీ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సిట్ డిఐజి మురళీరాంభా, తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు విచారణలో అప్రూవర్గా మారడం ఎక్కడకు దారితీస్తుందోననేది మాత్రం విస్మయం కలిగిస్తోంది. ఇప్పుడు కల్తీనెయ్యి కేసులో ప్రధాన ఆరోపణలు ఎదర్కొంటున్న గత ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సిట్ ఎదుట హాజరై నోరు విప్పితే ఎలాంటి పరిణామాలు జరగబోతాయో అనేది కూడా ఉత్కంఠగా మారింది. అప్రూవర్గా మారిన ధర్మారెడ్డి ఈ బాగోతంలో మొత్తం సుబ్బారెడ్డిదే నేరం అన్నట్లు వెల్లడించారనేది తెలుస్తోంది. కల్తీనెయ్యి వ్యవహారంలో బుధవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇదీ సిట్ అధికారులను కూడా విస్మయం కలిగించేలా మారింది. కల్తీనెయ్యి విషయంలో 2020-24వరకు ఏం జరిగిందనేది మాజీ ఇఒ సమగ్రంగా ఆధారాలతో సిట్కు వాంగ్మూలం ఇచ్చారని తెలిసింది. అప్పటి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఒత్తిడి ,ప్రోద్భలం వల్లే ఇవన్నీ జరిగినట్లు సిట్ముందు వెల్లడించారనేది సమాచారం. అవసరమైన సమాచారం కూడా అందించినట్లు తెలుస్తోంది. కల్తీనెయ్యి వ్యవహారంలో రెండవరోజు బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు సాగిన విచారణలో మాజీ ఇఒ ధర్మారెడ్డి ,బోలేబాబా డెయిరీ విపిన్జైన్,పామిల్జైన్లను విచారణ చేశారు. కల్తీనెయ్యి సరఫరాలో ఇప్పుడు సుబ్బారెడ్డి రేపోమాపో తిరుపతిలోని సిట్ కార్యాలయానికి హాజరై విచారణలో నోరువిప్పితే జరిగే పరిణామాలు ఎలా ఉంటాయనేది కూడా ఊహించలేని ఉత్కంఠగా నెలకొంది. రెండవరోజు కొన్ని ప్రశ్నలకు సమాధానం దాటవేశారనేది తెలుస్తోంది. గత ఐదేళ్ళలో 215కోట్లరూపాయలకుపైగా విలువైన 68.17 లక్షల కిలోల కల్తీనెయ్యి సరఫరా చేసినట్లు తేలిందని డిఐజి మురళీరాంభా తెలిపినా దానిపై సుబ్బారెడ్డి పాత్రపై ఇప్పుడు విచారణ చేయనున్నారు. ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందనేది తెలుస్తోంది. 2019నుండి 2024 వరకు మధ్యకాలంలో తిరుమల లడ్డూల తయారీకి అవసరమైన నెయ్యిసరఫరా టెండర్లు దక్కించుకుని కల్తీనెయ్యి పంపినా ఎందుకు నోరుమెదపలేదనే కోణంలో వైవి విచారణ సాగనుందనేది తెలుస్తోంది. కల్తీనెయ్యి పాపంలో ఎవరున్నారనే అంశంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టిన సిబిఐ సిట్ అధికారులు ఇప్పటికే పాత్రధారులైన పలువురు డెయిరీ ప్రతినిధులను అరెస్టుచేసింది. ఇప్పుడు మరింతగా లోతుగా దర్యాప్తుకు మాజీ ఛైర్మన్ వైవి పిఏ చిన్నఅప్పన్నను, కాంట్రాక్టర్ అజయకుమార్ను మూడురోజుల కస్టడీకి సిట్ ఏసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. 14వతేదీ (రేపు)తీర్పు వస్తే వైవి సుబ్బారెడ్డి విచారణకు హాజరయ్యే సమయానికి వీరందరినీ కలిపి విచారణ చేసే అవకాశం ఉంది. సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్ప్రభు, డిఐజి మురళీరాంభాలు ఆధారాలతో కొన్ని ప్రశ్నలను సిద్ధం చేసుకున్నారనేది తెలుస్తోంది. ఇప్పటికే డెయిరీ ప్రతినిధులను విచారణ చేసిన సిట్ అధికారులు నెయ్యి సరఫరా టెండర్ల దాఖలు, ఆ తరువాత పరిణామాలను రాబట్టారు.

## కళాదర్శకుడు తోటతరణికి ఫ్రాన్స్ విశిష్ట పురస్కారం

**చెన్నై,నవంబరు 12:** భారతీయ చలనచిత్ర పరిశ్రమ గర్వించదగ్గ ఆర్ట్ డైరెక్టర్, పద్మశ్రీ తోట తరణికి మరో అరుదైన గౌరవం లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం అందించే అత్యున్నత పౌర పురస్కారం "చెవాలియం" అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. నవంబర్ 13న చెన్నైలోని అలయన్స్ ఫ్రాంకైస్లో జరిగే కార్యక్రమంలో ఫ్రెంచ్ రాయబారి చేతుల మీదుగా తోట తరణి ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ అరుదైన గౌరవం పొందిన ఆరో భారతీయుడిగా తోట తరణి నిలవనున్నారు. గతంలో దిగ్గజ దర్శకుడు సత్యజిత్ రే, నటులు శివాజీ గణేశన్, అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్, కమల్ హాసన్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రెండు జాతీయ అవార్డులు, మూడు నంది అవార్డులు, నాలుగు తమిళనాడు రాష్ట్ర అవార్డులతో పాటు 2001లో భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీతో సత్కరించింది. 1978లో దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు తెరకెక్కించిన తెలుగు చిత్రం సొమ్మొకడిది సోకొకడిదితో తోట తరణి తన కెరీర్ను ప్రారంభించారు. మణిరత్నం, శంకర్ వంటి అగ్ర దర్శకులతో కలిసి పనిచేసిన ఆయన నాయకుడు, సాగర సంగమం, గీతాంజలి , దళపతి, శివాజీ, దశావతారం, పొన్నియిన్ సెల్వన్ వంటి ఎన్నో క్లాసిక్ చిత్రాలకు ఆర్ట్ డైరెక్టర్గా పనిచేసి భారతీయ సినిమాపై తనదైన ముద్ర వేశారు. చెవాలియర్ అవార్డు విషయాన్ని ప్రకటించగానే తోట తరణిపై అభినందనలు వెల్లువెత్తాయి. తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, ప్రముఖ నటుడు, దర్శకుడు ప్రభుదేవా బుధవారం సోషల్ మీడియా వేదికగా తోట తరణిని ప్రశంసించారు. ఉదయనిధి స్టాలిన్ తన ఎక్స్ ఖాతాలో తమిళంలో స్పందిస్తూ, "తన అద్భుతమైన నైపుణ్యంతో ఊహాలకు ప్రాణం పోసే ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం చెవాలియర్ అవార్డు ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఇటీవల ఆవిష్కరించిన పెరియార్ చిత్రాన్ని తోట తరణి ఎంతో నైపుణ్యంతో రూపొందించారని ఆయన గుర్తుచేశారు. "తన కళతో ఖండాంతరాలు దాటి గుర్తింపు పొందిన తోట తరణి గారికి నాప్రేమ, అభినందనలు" అని తెలిపారు.

# పోలీసుల అదుపులో కిడ్నీ రాకెట్ సూత్రధారి డాక్టర్ ఆంజనేయులు

### గ్లోబల్ ఆసుపత్రిని సీజ్ చేసిన డిఎంఅండ్హెచ్ఒ దేవ శిరోమణి

**మదనపల్లెక్రైమ్, నవంబర్ 12 ప్రభాతవార్త.** మదనపల్లె కిడ్నీ రాకెట్ సూత్రధారి అన్నమయ్య జిల్లా వైద్యశాలల సమన్వయకర్త (డీసిహెచ్ఎస్)డాక్టర్ ఆంజినేయులు అని ప్రాథమిక విచారణలో తెలియటంతో అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మత్తు మందు డాక్టర్గా సుధీర్ఘ అనుభవం గడించిన డాక్టర్ ఆంజినేయులుకు మదనపల్లెతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా, అనంతపురం, కడప జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులతో పరిచయాలు ఉన్నాయి. ప్రస్తుతం జిల్లా స్థాయి అధికారిగా ఉన్న ఆంజనేయులు మదనపల్లె ఎస్బీఐ కాలనీలో నివాసాల మధ్య అనుమతి లేని ప్రదేశంలో గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని నిర్వహిస్తున్నారు. ఇందులో తన కుమారుడు అవినాష్ ఆర్థో సర్జన్గా, కోడలు శాశ్వతి ఆప్తాలమిక్ సర్జన్గా ఉండగా, డాక్టర్ ఆంజినేయులు థైరాయిడ్, చక్కెర వ్యాధి తదితర వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నారు. మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో పిపిపి విధానం ద్వారా అపోలో పర్యవేక్షణలో నిర్వహిస్తున్న డయాలసిస్ సెంటర్లో డాక్టర్ ఆంజినేయులు కోడలు డాక్టర్ శాశ్వతికి మెడికల్ ఆఫీసర్గా పనిచేస్తున్నది. మదనపల్లె డయాలసిస్ సెంటర్ ఇంచార్జ్గా ఉన్న బాలరంగడు, కదిరి డయాలసిస్ టెక్నీషియన్గా ఉన్న మెహరాజ్లు అక్కడికి వచ్చే డయాలసిస్ పేషంట్లలో ఆర్థికంగా బలంగా ఉన్న వారిని ఎంపిక చేసి, వారికి కిడ్నీలను ఏర్పాటు చేసేవారని తెలిసింది.

యాక్సిస్ ఇంచార్జ్ డాక్టర్ ఆంజనేయులు కోడలు ఉండడంతో, నామ ద్వారా గ్లోబల్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడికి ఏర్పాటు చేసుకున్నారు. బాలరంగడు, మెహరాజ్ లకు వైజాగ్ జిల్లా గాజువాకకు చెందిన బ్రోకర్లు పద్మ, సత్య, సూరిబాబు లతో పరిచయం ఉండడంతో వారి ద్వారా ఒంటరిగా ఉన్న మహిళలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చెప్పి కిడ్నీలు తీసుకునేవారని తెలిసింది. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఒంటరి మహిళ అయిన యమునను ఎంపిక చేసుకున్నారు.

## స్వర్ణముఖి నది ప్రక్షాళనకు సిద్ధం :తుడ ఛైర్మన్ దివాకర్రెడ్డి

**తిరుపతి,నవంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచపుణ్యక్షేత్రం, యాత్రాస్థలం తిరుపతి నగరం అన్ని విధాలా అభివృద్ధి దిశగా అడుగులుపడుతున్నాయని తుడ ఛైర్మన్ సి.దివాకర్రెడ్డి తెలిపారు. ఆపరేషన్ స్వర్ణలో భాగంగా స్వర్ణముఖీ నదీపరివాహక సరిహద్దులు నిర్ణయించి అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యాచరణపై ముందుకు వెళుతున్నామన్నారు. బుధవారం ఉదయం తుడ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పలు అంశాలపై తుడ ఛైర్మన్ దివాకర్రెడ్డి వివరించారు. సిఎం చంద్రబాబునాయుడు సూచనలతో ఆపరేషన్ స్వర్ణ తమకు అప్పగించడం, పనులు కార్యాచరణ రూపొందంచడం జరిగిందన్నారు. స్వర్ణముఖినది ఆక్రమణలు తొలగింపు, ప్రక్షాళనలో బాగంగా త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా ఆపరేషన్ స్వర్ణ ముందుకు వెళుతుందన్నారు. తిరుపతి నగరాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. శెట్టిపల్లి 68 ఎకరాలు తుడ అభివృద్ధి చేస్తుందని, సుమారు 48 ఎకరాల భూమిలో 1,800 ఇళ్ళు నిర్మాణం చేస్తామని చెప్పారు.

ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 320మంది రైతులకు లాటరీ పద్దతిలో స్థలాల కేటాయింపు చేస్తామని, ఎలాంటి పక్షపాతం లేకుండా పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. వినాయకసాగర్లో అవిలాల చెరువును అభివృద్ధిచేస్తామని ,తిరుపతిలో 70-80తాగునీటి వనరులను సుస్థిరంగా తయారుచేస్తున్నామన్నారు.

13-11P□g7exHMNWJQE:13-11P□g7exHMNWJQE.qxd 11/12/2025 11:47 PM Page 1





## కొత్త వాహనాలను కొనుగోలు చేసే వారికి
# శాశ్వత రిజిస్ట్రేషన్ నంబరు

విజయవాడ, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: కొత్త వాహనాలను కొనుగోలు చేసే వారికి శాశ్వత రిజిస్ట్రేషన్ నంబరు వెంటనే కేటాయించకుండా రవాణాశాఖ అధికారులు చేస్తున్న జాప్యానికి చెక్ పెట్టేలా ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. వారంలో అధికారి శాశ్వత రిజిస్ట్రేషన్ నంబరు కేటాయించకపోతే, ఆటోమెటిక్‌గా ఆ నంబరు కేటాయింపు జరిగిపోయేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పు చేయనున్నారు. నిబంధనల ప్రకారం కొత్త వాహనం కొనుగోలు చేస్తే వాహన డీలరు షోరూమ్‌లోనే తొలుత తాత్కాలిక రిజిస్ట్రేషన్ నంబరు కేటాయిస్తారు. ఆ తర్వాత వాహన్ పోర్టల్‌కు ఈ వివరాలు వెళ్లగానే రెండు, మూడు రోజుల్లో సంబంధిత రవాణా శాఖ అధికారి ఆ వాహనానికి శాశ్వత రిజిస్ట్రేషన్ నంబరు కేటాయించాలి. ఒకవేళ వాహనదారు ఫ్యాన్సీ నంబరు పొందాలనుకుంటే మాత్రం నెల రోజుల వరకు తాత్కాలిక రిజిస్ట్రేషన్ నంబరుతో వాహనం నడపవచ్చు. ఫ్యాన్సీ నంబర్లు అవసరం లేని వాహనాలకు వెంటనే శాశ్వత రిజిస్ట్రేషన్ నంబరును కేటాయించాలి. కానీ అనేక చోట్ల రవాణాశాఖ అధికారులు నెల నుంచి రెండు నెలల పాటు నంబరు కేటాయించకుండా అక్కడి జాప్యం చేస్తున్నారు. సంబంధిత వాహన డీలర్ తమను కలిసి, వాహనానికి రూ.5001,000 చొప్పున ఇస్తేనే నంబరు కేటాయిస్తామంటూ బేరాలు పెడుతున్నారంటూ ఫిర్యాదులు వస్తున్నాయి. జీఎస్టీ తగ్గింపు తర్వాత రాష్ట్రంలో వాహనాల అమ్మకాలు పెరగగా, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో పెద్ద ఎత్తున వాహనాల విక్రయాలు జరిగాయి. అయితే అనేక చోట్ల ఇప్పటికీ వాటికి శాశ్వత రిజిస్ట్రేషన్ నంబర్లు కేటాయించకుండా రవాణా అధికారులు సతాయిస్తున్నారు. దీంతో వీరికి చెక్ పెట్టేలా కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హా తాజాగా లేఖ రాశారు. సంబంధిత అధికారి వారంలోగా నంబరు కేటాయించకపోతే, ఆటోమేటిక్‌గా శాశ్వత రిజిస్ట్రేషన్ నంబరు వచ్చేలా వాహన్ సాఫ్ట్‌వేర్‌లో వెంటనే మార్పులు చేయాలంటూ సాఫ్ట్‌వేర్ నిర్వాహకులైన నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ (ఎన్ఐసీ) ఉన్నత అధికారులకు లేఖ పంపారు.

# పారదర్శకంగా రెవెన్యూ సేవలు



విజయవాడ, నవంబరు 12 ప్రభాత వార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తోందని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ స్పష్టం చేశారు. అత్యంత పారదర్శకంగా, నిర్దేశ గడువులోగా ప్రజల సమస్యలను పరిష్కరించాలని, విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. బుధవారం ఆర్డీవోలు, తహసీల్దార్లకు మార్గదర్శకాలు జారీచేశారు. పట్టాదారు పాస్ పుస్తకం, మ్యుటేషన్ సేవలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారంలో వివిధ దశలను క్షుణ్ణంగా వివరిస్తూ లిఖిత పూర్వక ఆదేశాలిచ్చారు. గ్రామ సచివాలయం స్థాయిలో డిజిటల్ అసిస్టెంట్ వద్ద దరఖాస్తుదారుని ఓటీపీ/ బయోమెట్రిక్ ప్రామాణీకరణ ప్రక్రియ దగ్గరి నుంచి తహసీల్దార్ కార్యాలయంలో బయోమెట్రిక్, డిజిటల్ సిగ్నేచర్‌తో తుది ఆమోదం వరకు మొత్తం 30 రోజుల్లో ఏ దశకు ఎన్ని రోజులు కేటాయించడం జరిగిందనే దాన్ని వివరించే ఫ్లో చార్టులను సైతం ఈ ఆదేశాలకు జతచేశారు. దరఖాస్తుదారులకు సరైన సమాచారాన్ని ఇవ్వడంతో పాటు సమస్య పరిష్కారమయ్యే వరకు నిబద్ధతతో సేవలందించాలన్నారు. దరఖాస్తు ప్రక్రియతో పాటు మొత్తం ప్రక్రియపైనా అవగాహన కల్పించాలని, గ్రామ, మండల స్థాయిలో కీలక ప్రదేశాల్లో పట్టాదారు పాస్ పుస్తకం, మ్యుటేషన్ ప్రక్రియ సమాచారాన్ని ప్రదర్శించా లన్నారు. అందుబాటులో ఉన్న ఆన్లైన్ సేవలపైనా అవగాహన పెంపొం దించాలన్నారు. క్షతస్థాయిలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేయడం జరుగు తుందని, రికార్డులను పరిశీలించనున్నట్లు తెలిపారు. నిర్దిష్ట గడువు (ఎస్ఎల్ఏ)లోగా పారదర్శకంగా, జవాబుదారీతనంతో సమస్యను పరిష్కరించడంలో ఎక్కడైనా అలసత్వం కనిపిస్తే చర్యలు తప్పవని జేసీ ఇలక్కియ స్పష్టం చేశారు. ఎవరైనా ఫిర్యాదు చేయాలనుకుంటే 91549 70454/ 08662 953344 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు.




# క్షమించాలని అడిగా
## బెట్టింగ్ యాప్‌ల కేసు విచారణలో నటుడు ప్రకాష్ రాజ్

హైదరాబాద్, నవంబరు 12, ప్రభాతవార్త: బెట్టింగ్ యాప్‌ల అక్రమాలపై విచారణ చేస్తున్న సిఐడి సిట్ అధికారుల ఎదుట సినీ నటుడు ప్రకాష్ రాజ్ బుధవారం హాజరయ్యారు. సిట్ విచారణకు మంగళవారం మరో నటుడు విజయ్ దేవరకొండ హాజరవడం తెలిసిందే. బుధవారం బహుభాష నటుడు ప్రకాష్ రాజ్‌ను భిన్నకోణాల్లో సిట్ అధికారులు విచారించారు. అయితే విచారణ సందర్భంగా ప్రకాష్ రాజ్ బెట్టింగ్ యాప్‌లకు తాను ప్రమోట్ చేసి పెద్ద తప్పుచేసినట్లు అంగీకరించినట్లు తెలిసింది. 2016లో ఓ బెట్టింగ్ యాప్‌కు ప్రమోషన్ చేశానని, అయితే ఈ యాప్ 2017లో గేమింగ్ యాప్‌గా మారిందని, దీంతో తాను చేసిన ఒప్పందాన్ని రద్దు చేసుకున్నానని ఆయన వెల్లడించినట్లు తెలిసింది. బెట్టింగ్ యాప్‌లను మీలాంటి సెలబ్రిటీలు ప్రమోట్ చేయడంవల్ల అనేక మంది అమాయకులు ఇందులో భారీగా డబ్బులు పెడుతూ నష్టపోతూ చివరకు ఆత్మహత్యలకు పాల్పడిన ఉదంతాలను సిట్ అధికారులు ప్రకాష్ రాజ్‌కు ఉదాహరణలతో సహా వివరించినట్లు తెలిసింది. సమాజంలో ఒక హోదాలో వున్న మీరు ఇలా చేయడం ఎంతవరకు సరైందని సిట్ అధికా రులు ప్రశ్నించినట్లు తెలిసింది. దీనిపై ప్రకాష్‌రాజ్ తాను తప్పు చేసినట్లు అం గీకరించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటివి పునరావృత్తం కాకుండా జాగ్రత్త పడతానని చెప్పినట్లు తెలిసింది. కాగా బెట్టింగ్ యాప్‌లకు ప్రమోట్ చేసిన స మయం నుంచి ఆ తరువాత వరకు తన బ్యాంక్ స్టేట్‌మెంట్లతో పాటు ఇతరత్రా డాక్యుమెంట్లను ఆయన అందజేసినట్లు సమాచారం. కాగా సిట్ వి చారణ తరువాత బయటకు వచ్చిన ప్రకాష్ రాజ్ మీడియాతో మాట్లాడుతూ బెట్టింగ్ యాప్‌లకు తాను ప్రమోట్ చేసి పెద్ద తప్పు చేసినట్లు తెలిపారు. ఇందుకుగానూ అందరిని క్షమాపణ కోరుతున్నానని ఆయన వెల్లడించారు. కాగా సిట్ విచారణ గురువారం కూడా కొనసాగే వీలుందని తెలిసింది. ఈ విచారణకు మరికొందరు సినీ తారలు హాజరయ్యే వీలుంది.

# వేగవంతంగా రూఫ్‌టాప్ సోలార్ అమలు

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్
- పాఠశాలలు, ప్రభుత్వ రంగ భవనాలపై దృష్టి
- పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనలో కీలకం
- డిస్కమ్‌లు, ఎడిబి అధికారులతో సిఎస్ సమీక్ష




విజయవాడ, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ విద్యుత్ పంపిణి సంస్థలతో పాటు నాబార్డ్-ఏడీబీ (ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్) సహకారం తో రాష్ట్రంలో అమలవుతున్న సోలార్ రూఫ్‌టాప్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎస్ఆర్ఐపీ)ను నిర్ణిత సమాయానికి సమర్థవంతంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. ఏపీ సచివాలయం నుండి డిస్కమ్‌ల సిఎండీలు ఎల్. శివశంకర్ (ఏపీఎస్పీడీసిఎల్), ఐ.పృధ్వీతేజ్ (ఏపీ ఈపీడీసిఎల్), పి.పుల్లారెడ్డి (ఏపీసిపీడీసిఎల్)తో పాటు ఏడీబీ, నాబార్డ్ ప్రతినిధులతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థిరమైన, హరిత ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహించే లక్ష ్యంతో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను వేగంగా ఏర్పాటుచేసేందుకు కట్టుబడి ఉందని, దీనికి ఏడీబీ, నాబార్డ్ ఆర్థిక సహకారం అంది స్తున్నాయని తెలిపారు. సౌర రూఫ్‌టాప్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎస్ఆర్ఐపీ) పురోగతిని సిఎస్ సమీక్షి ంచారు. రూఫ్ టాప్ సోలార్ కార్యక్రమం ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన (పీఎంఎస్జీఎంబీవై) కింద యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ (యుఎల్ఏ) మోడల్ ద్వారా అమలవుతోందని , నాబార్డ్ రాష్ట్ర డిస్కమ్‌లకు సబ్సిడీ రుణం అందించడానికి ఫైనాన్షియల్ ఇంటర్మీ డియరీగా నియమించబడినట్లు సిఎస్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన రంగానికి అత్య ధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వ మార్గదర్శకత్వంలో ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో గృహ, సంస్థాగత, ప్రభుత్వ రంగాలలో సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. రూఫ్‌టాప్ సోలార్ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనలో కీలక భాగ మని, సాంప్రదాయ విద్యుత్‌పై ఆధారాన్ని తగ్గించి వినియోగదారులను స్వతంత్రంగా విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా ఇది దోహదపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిస్కమ్‌లకు అన్ని విధాల సహకారం అంది స్తుందని, ఏడీబీ, నాబార్డ్ వంటి అభివృద్ధి భాగస్వాములతో కలిసి పనిచేసి దేశంలోనే రూఫ్‌టాప్ సోలార్ అమలులో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెడుతుందని సీఎస్ కె.విజయానంద్ పేర్కొన్నారు.ప్రభుత్వం కుప్పం నియోజకవర్గాన్ని 100 శాతం రూఫ్ టాప్ సోలార్, నెట్ జీరో నియోజకవర్గంగా మార్చడమే లక్ష ్యంగా పనిచేస్తున్నామని సిఎస్ కె.విజయానంద్ తెలిపారు. ఈ కార్యక్రమం భాగంగా అన్ని పాఠశాలలు, ప్రభుత్వ సంస్థలు, వ్యవసాయ ఫీడర్లు, ప్రభుత్వ భవనాలు సౌర రూఫ్‌టాప్ వ్యవస్థలు ఏర్పాటు చేయటం జరుగుతుందని, 50/100 మెగా వాట్ అవర్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్) ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాల కోసం సుమారు 4 మెగావాట్ల సౌర సామర్థ్యం కేటాయించబడనుందని సిఎస్ తెలిపారు. ప్రభుత్వం లబ్ధిదారుల నుండి అధిక సౌర విద్యుత్‌ను యూనిట్‌కు రూ.2.09 రేటుకు కొనుగోలు చేస్తుందని, దీనికి తగిన రీపేమెంట్ మెకానిజం రూపొందించేందుకు డిస్కమ్‌లు, ఏడీబీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మోడల్‌గా చేపట్టనున్న కుప్పం నియోజకవర్గ సౌర శక్తీకరణ కార్యక్రమాన్ని నిర్ణిత గడువులో పూర్తి చేయడానికి ప్రత్యేక రుణ సౌకర్యం ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా అధి కారులను సీఎస్ ఆదేశించారు.

కేంద్ర ప్రభుత్వ పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ) ఇప్పటికే 3.88 లక్షల రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటుకు మొదటి విడతగా ఆమోదం తెలిపిందని, ఈపీసి కాంట్రాక్టర్ల ఎంపికకు టెండర్లు విడుద లైనట్లు సీఎస్ తెలిపారు. 804 మెగావాట్ల సామర్థ్యానికి లెటర్స్ ఆఫ్ అవార్డ్ (లిఓఏ) జారీ అయ్యాయని, మరో 200 మెగావాట్లు తుది దశలో ఉన్నాయని తెలిపారు.యులా(యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్) మోడల్ అమలుకు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రభుత్వ గ్యారంటీని ఆమోదించినట్లు పేర్కొన్నారు. నాబార్డ్-ఏడీబీ అందచేసే రుణాన్ని అంగీకరించి ఎన్ఐడీఏ (నేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ అసిస్టెన్స్) రుణ ధర పునఃసమీక్ష కోరినట్లు ఏపీఈపీడీసిఎల్ అధికారులు తెలిపారు. డిస్కమ్‌లు, నాబార్డ్ మధ్య అన్ని పత్రాలు, రుణ ఒప్పందాలు సమయానుసారంగా పూర్తిచేయాలని, ఏడీబీ నిధుల విడుదలను వేగవంతం చేయాలని సీఎస్ ఆదేశించారు. ఏడీబీ, నాబార్డ్ అందిస్తున్న సహకారాన్ని సిఎస్ అభినందిస్తూ, పునరుత్పాదక ఇంధన కార్యక్రమాల అమలులో రాష్ట్ర డిస్కమ్‌లు వేగం పెంచాలని, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే సౌర రూఫ్‌టాప్ రంగంలో అగ్రగామిగా నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలాని సూచించారు. ఏడీబీ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, సౌర రూఫ్‌టాప్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రోగ్రామ్ కింద స్థిరమైన, పునరుత్పాదక విద్యుత్ ను ప్రోత్సహించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఏడీబీ సౌత్ ఏషియా ఎనర్జీ సెక్టార్ ఆఫీస్ డైరెక్టర్ డా. సుజాతా గుప్తా ఈ సమావేశంలో ప్రెజెంటేషన్ ఇస్తూ రాష్ట్రంలో ఎస్ఆర్ఐపీ ప్రోగ్రామ్ పురోగతి, ఆర్థిక అంశాల పై వివరించారు. వికాస్ మర్మత్, ఐఏఎస్ (ప్రాజెక్ట్ డైరెక్టర్, కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ-కెఏడీఏ), డా. సుజాతా గుప్తా (డైరెక్టర్, ఎనర్జీ, ఏడీబీ), జేమ్స్ కోలంతరాజ్ (ప్రిన్సిపల్ ఎనర్జీ స్పెషలిస్ట్, ఏడీబీ), జిగర్ భట్ (సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్, ఎనర్జీ, ఏడీబీ), ఉపేంద్ర భట్, శంకర్ ఎన్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

# వర్సిటీలన్నింటికీ ఒకటే చట్టం

- రాష్ట్ర ప్రభుత్వం యోచన
- ఉన్నత విద్యాశాఖ కసరత్తు




విజయవాడ, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలన్నింటికీ కలిపి ఒకటే చట్టాన్ని ఉన్నత విద్యాశాఖ తీసుకురాబోతోంది. ఏకీకృత చట్టం రూపకల్పనకు ఏర్పాటు చేసిన కమిటీ నూతన మార్పులను కొలిక్కి తీసుకువచ్చింది. త్వరలో మరోసారి సమావేశం నిర్వహించిన అనంతరం ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. ఏపీ విశ్వవిద్యాలయాల చట్టానికి భారీగా సవరణలు తీసుకురానున్నారు. ఆర్జీయూకేటీ,పద్మావతి మహిళ, జేఎన్‌టీయూలు, క్లస్టర్, ఉర్దూ విశ్వవిద్యాలయాలకు వేర్వేరు చట్టాలున్నాయి. మిగతా సాధారణ విశ్వవిద్యాలయాలకు ఒక చట్టం అమల్లో ఉంది. వీటన్నింటికీ కలిసి ఏపీ విశ్వవిద్యాలయాల చట్టంగా తీసుకురానున్నారు. ఒకే చట్టంలో ఆయా వర్సిటీల ప్రాధాన్యాన్ని గుర్తించేలా అధికారాలు,పరిపాలన నిబంధనలు ఉంటాయి. రాజీవ్‌గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయానికి ప్రత్యేక చట్టం ఉంది. అన్ని వర్సిటీలకు కులపతిగా గవర్నర్ ఉండగా, దీనికి కులపతిగా సీఎం ఉండేలా వైకాపా ప్రభుత్వంలో చట్టానికి సవరణ చేశారు. ఈ సవరణ చట్టం అమల్లోకి రాకుండానే గత ఎన్నికల్లో వైకాపా ఓడిపోయింది. దీంతో ప్రభుత్వం ఇన్‌ఛార్జి కులపతిగా ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తిని నియమించింది. గత ప్రభుత్వంలో చట్టానికి సవరణ చేసే వరకు కులపతిని ప్రభుత్వమే నియమించేది. ఆర్డీయూ కేటీకి సైతం కులపతిగా గవర్నర్ ఉండేలా చట్టానికి సవరణ తీసుకురానున్నారు. ఈ అంశాన్ని కొత్తగా రూపొందిస్తున్న ఏకీకృత చట్టంలో పెడతారు. ప్రస్తుత ఆర్టీయూకేటీ చట్టం ప్రకారం ఉపకులపతికి ఎక్కువ అధికారాలు లేవు. కులపతికే ఎక్కువ అధికారాలున్నాయి. ఇందులోనూ మార్పు తీసుకువస్తారు.ప్రస్తుతం విశ్వవిద్యాలయాలకు ఉన్న పాలకవర్గాన్ని ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్(ఈసీ)గా పిలుస్తున్నారు. ఈసీ స్థానంలో విదేశాల్లో ఉండే విధానంలో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌ను తీసుకువస్తారు. విద్యా సంస్థలను పరిశ్రమలతో అనుసంధానించి,ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు దీన్ని అమలు చేస్తారు. బోర్డు ఆఫ్ గవర్నర్స్‌లో పారిశ్రామికవేత్తలను సైతం నియమించుకునే అవకాశం ఉంటుంది. దీంతో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిలబస్‌లో మార్పు నైపుణ్య శిక్షణ, కొత్త కోర్సులు, ప్రవేశపెట్టేందుకు ఇది ఉపయోగపడుతుందని ఉన్నత విద్యాశాఖ భావిస్తోంది.ప్రస్తుతం ఈసీలో వీసీ, ప్రిన్సిపాల్, ప్రొఫెసర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకుడు, వివిధ రంగాలకు చెందిన ప్రభుత్వం నియమించిన వ్యక్తులు సభ్యులుగా ఉంటున్నారు. సిలబస్‌లో మార్పు, విద్యార్థులకు ఉద్యోగావకాశాలు మెరుగుపర్చడం లాంటి వాటిపై వీటిల్లో చర్చిస్తున్న దాఖలాలు లేవు. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుతో విశ్వవిద్యాలయాల పరిధులపై కొంత అస్పష్టత నెలకొంది. గత ప్రభుత్వంలో ఒక వర్సిటీ పరిధి లోని కొన్ని డివిజన్లు వేరే జిల్లాలో కలపడం,రెండు జిల్లాల్లోని ప్రాంతాలలో కొత్త జిల్లా ఏర్పాటు చేశారు. ఏ జిల్లాను ఏ వర్సిటీ పరిధి లోకి తీసుకురావాలనే దానిపై అప్పట్లో స్పష్టత ఇవ్వలేదు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలో ఉంది. ఈ జిల్లాలో కలిపిన రంపచోడవం ఆదికవి నన్నయ వర్సిటీలో ఉంది.మన్యం జిల్లాలోని పార్వతీపురం ఆంధ్ర వర్సిటీ పరిధిలో ఉండగా... పాలకొండ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్సిటీలో ఉంది. ప్రకాశం జిల్లా లోని చీరాల డివిజన్‌ను బాపట్ల జిల్లాలో కలిపారు.బాపట్ల డివిజన్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఉండగా, చీరాల డివిజన్ లోని మండలాలు ఆంధ్రకేసరి వర్సిటీలో ఉన్నాయి. ప్రకాశం జిల్లా లోని కందుకూరు డివిజన్‌ను నెల్లూరు జిల్లాలో కలిపారు. కందుకూరు డివిజన్ లోని ఐదు మండలాలు ఆంధ్రకేసరిలో ఉన్నాయి. రాయలసీమ జిల్లాలు, నెల్లూరు శ్రీవెంకటేశ్వర రీజియన్ పరిధిలో ఉన్నాయి. ప్రకాశం జిల్లా ఆంధ్ర వర్సిటీ రీజియన్‌లో ఉంది. స్థానిక రిజర్వేషన్‌లోనూ మార్పు ఏర్పడింది. దీనిపైనా ఉన్నత విద్యాశాఖ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

# నాగార్జున కుటుంబాన్ని బాధ పెట్టాలని కాదు

## నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా: మంత్రి సురేఖ






**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబరు 12:** నటుడు నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని అన్నారు. ఈ మేరకు బుధవారం ఆమె ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధపెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలుచేయలేదు.ఆ వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా అని మంత్రి కొండా సురేఖ ఆ పోస్టులో పేర్కొన్నారు. 2024 అక్టోబరు 2 హైదరాబాద్‌లోని లంగర్‌హౌస్‌లో మంత్రి కొండా సురేఖ మీడియాతో మాట్లా డుతూ, బీఆర్ఎస్ నేత కేటీఆర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అనేక మంది సినిమా హీరోయిన్ల జీవితాలతో ఆడుకున్నారని ఆరోపించారు. సమంత,నాగ చైతన్య విడిపోవడానికి కారణం కేటీఆర్ అని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గతంలో ఫోన్‌ట్యాపింగ్ ద్వారా అందరినీ ఇబ్బందులకు గురి చేశారన్నారు. హీరోయిన్స్ తొందరగా పెళ్లిళ్లు చేసుకుని, సినిమాలు విడిచి వెళ్లిపోవడానికి కెటిఆరే కారణమని ఆరోపణలు చేశారు. ఈ విషయంపై స్పందించిన సినీ నటి సమంత అప్పుడు ఎక్స్ వేదికగా స్పందించి తన విడాకులు వ్యక్తిగత విషయమని చెప్పారు.ఈ మాటలపై నటి సమంతకి మంత్రి కొండా సురేఖ క్షమాణలు చెప్పారు. మంత్రి కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలపై సినీ హీరో నాగార్జున గతంలో నాంపల్లి కోర్టును ఆశ్రయించి మంత్రిపై క్రిమినల్ కేసు, పరువునష్టం దావావేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. తాజాగా నాగార్జున, ఆయన కుటుంబంపై చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ ఉపసహరించుకుంటున్నానని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# జల్ జీవన్ మిషన్ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు

- ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ సమస్యల పరిష్కరించాలి
- జల్ జీవన్ లక్ష్యాలు పూర్తి చేయాలి: డి.సిఎం పవన్‌కల్యాణ్



అమరావతి, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: జల్ జీవన్ మిషన్ పనుల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలని, అన్ని శాఖల సమన్వయంతో పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశిం చారు. కలెక్టర్ల నేతృత్వంలో గ్రామీణ నీటి సరఫరా శాఖతో పాటు పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, రెవెన్యూ, అటవీ శాఖలను సమన్వయం చేసుకునే విధంగా ఈ పర్యవేక్షణ బృందాన్ని ఏర్పాటు చేసుకొనే ప్రక్రియను ముందుకు తీసుకు వెళ్ళాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి సూచించారు. ప్రతి రోజు పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం, పనులకు ఏమైనా అడ్డంకులు ఉంటే జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకునేలా ఈ పర్యవేక్షణ బృందాలు పని చేయాలని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ సురక్షి తమైన తాగు నీరు అందించాలన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కలల సాకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారులంతా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. నిర్దేశిత గడువు లోపు పనులు పూర్తి చేసి స్వచ్ఛమైన, శుద్ధ జలాలు ప్రజలకు అందించేందుకు కంకణబద్ధులై పని చేయాలన్నారు. అదే సమయంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. జల్ జీవన్ మిషన్ పనుల పురోగతిపై గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఐదు జిల్లాల్లో చేపట్టిన ప్రాజెక్టులకు అవసరం అయిన నిధుల సమీకరణ, పనులు వేగవంతం చేసేందుకు అవసరమైన ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ “పల్లె పల్లెకు శుద్ధ జలాలు అందించాలన్న కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. జల్ జీవన్ మిషన్ పరిధిలో ఇప్పటికే 5 జిల్లాల్లో ఇంటింటికీ తాగునీరు అందించే లక్ష ్యంతో మెగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. ప్రకాశం జిల్లా, మార్కాపురంలో ఈ బృహత్తర పథకాన్ని స్వయంగా ప్రారంభించాం. రూ.1,290 కోట్లతో మొదలు పెట్టిన ప్రాజెక్టు పూర్తి అయితే ప్రకాశం పశ్చిమ ప్రాంతంలో 21 లక్షల మందికి పైగా తాగు నీరు అందించవచ్చు. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతంగా పేరున్న ప్రకాశం పశ్చిమ భాగానికి ఈ ప్రాజెక్టు సంజీవని వంటిది. ఉభయ గోదావరి జిల్లాల్లో జల్ జీవన్ పనుల పురోగతిజల్ జీవన్ మిషన్ పనుల పురోగతిలో ఉభయ గోదావరి జిల్లాలు ముందంజలో ఉన్నట్టు అధికారులు తెలిపిన గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని 10 నియోజకవర్గాల్లో 15.21 లక్షల మందికి తాగు నీరు అందించాలన్న లక్ష ్యంతో పనులు మొదలుపెట్టాం. రూ. 1,650 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనుల్లో భాగంగా ఇప్పటికే రెండు నీటి ట్రీట్మెంట్ ప్లాంటులు, 36 నీటి సంపులు, 24 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణంలో ఉన్నాయి. లక్ష 50 వేలకుపైగా ఇళ్లకు కుళాయిల కనెక్షన్లు ఇస్తాం. పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో కూడా పనులు సంతృప్తికరంగానే ముందుకు సాగుతున్నట్టు తెలుస్తోంది. మిగిలిన జిల్లాల్లో కొంత వేగం పుంజుకోవాల్సి ఉంది. పనుల పురోగతికి శాఖల సమన్వయం ముఖ్యం. అయితే ఈ ఐదు జిల్లాల పరిధిలో పలు చోట్ల సర్వీస్ రిజర్వాయర్ల నిర్మాణం కోసం భూములు అప్పగించాల్సి ఉన్న విషయాన్ని అధికారులు మా దృష్టికి తీసుకువచ్చారు. పశ్చిమ గోదావరి, చిత్తూరు జిల్లాల్లో రోడ్ల వెంట పైప్ లైన్లు వేసేందుకు రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖల నుంచి అనుమతులు పొందాల్సి ఉంది. కొన్ని చోట్ల ప్రైవేటు భూములు సేకరించాల్సి ఉంది. ప్రకాశం జిల్లా పరిధిలో అటవీ శాఖ అనుమతులు కూడా పొందాల్సి ఉందని అధికారులు చెప్పారు.

జల్ జీవన్ మిషన్ పనులకు మన ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుంది. చిన్న చిన్న సమస్యల కారణంగా పనులకు ఆటంకాలు ఉంటే సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ జిల్లా కలెక్టర్లు వాటిని తొలగించే దిశగా ప్రయత్నాలు చేయాలి. జల్ జీవన్ మిషన్ పనుల పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేసుకోవాలి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, రోడ్లు భవనాల శాఖ, అటవీశాఖ, రెవెన్యూ తదితర శాఖలకు నుంచి అధికారులు ఇందులో సభ్యులుగా ఎంపిక చేసుకోవాలి. జిల్లా కలెక్టర్లు ప్రతి వారం పనుల పురోగతిపై సమీక్షలు నిర్వహించి పనులు వేగవంతంగా ముందుకు తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకోవాలి. కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కాని జటిలమైన సమస్యలు ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. అదే సమయంలో పనుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదు. కూటమి ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పనులకు నిధుల కొరత లేకుండా ఏర్పాట్లు చేస్తోంది. ఐదు జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులు 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష ్యంగా పెట్టుకున్నాం“ అని పవన్ కల్యాణ్ అన్నారు.



# ఎస్సీ, ఎస్టీ యువతకు ఉచితంగా యుపిఎస్సి సివిల్స్ కోచింగ్

అమరావతి, నవంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి: ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతకు యూపీఎస్సీ సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 340 మంది నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు యూపీఎస్సి సివిల్స్ ప్రిలిమినరీ ఎగ్జామ్ కి ఉచిత శిక్షణ ఇవ్వనున్నాం. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 4 నెలల శిక్షణా కాలంలో (10.12.2024 నుంచి 10.04.2026 వరకు) అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తాం. ఈ నెల 13 నుంచి 16 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడతాయి. అభ్యర్థులకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తాం, మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తాం. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, మరిన్ని వివరాలకు హెచ్‌టిటిపిఎస్:// ఎపిస్టడీసర్కిల్. ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్ సైట్‌ని సంప్రదించాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి తెలిపారు.

# ఢిల్లీలో తీవ్రస్థాయికి వాయుకాలుష్యం



**న్యూఢిల్లీ, నవంబరు 12:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రస్థాయిలోనే కొనసాగుతోంది. వరుసగా మూడో రోజు బుధవారం కూడా గాలి నాణ్యత సూచీ (ఎక్యూఐ) 400 పైన తీవ్ర కేటగిరీలోనే నమోదైంది. నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేయడంతో చాలా ప్రాంతాల్లో దృశ్యవీక్షణం గణనీయంగా పడిపోయింది. దీంతో ప్రజలు స్వచ్ఛమైన గాలి కోసం అల్లాడిపోతున్నారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన డేటా ప్రకారం బుధవారం ఉదయం గీతా కాలనీలక్ష్మీ నగర్ రోడ్ ప్రాంతంలో గాలి నాణ్యత సూచీ 413గా నమోదైంది. ఇండియా గేట్, కర్తవ్య పథ్ పరిసరాలను సైతం విషపూరిత పొగమంచు కప్పేయగా, అక్కడ ఎక్యూఐ 408గా ఉంది. నగరంలోని ఇతర ప్రాంతాలైన ఆనంద్‌విహార్‌లో 438, అశోక్‌విహార్‌లో 439, చాందినీ చౌక్‌లో 449, ద్వారకా సెక్టార్8లో 422, ఐటీఓలో 433, జహంగీర్‌పురిలో 446, ఆర్‌కే పురంలో 432, రోహిణిలో 442గా గాలి నాణ్యత నమోదైంది. ఇంతటి కాలుష్యానికి ఎక్కువసేపు గురైతే తీవ్రమైన శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గాలి నాణ్యత క్షీణిస్తున్న నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ 3 చర్యలను అమలు చేయడంలో భాగంగా 5వ తరగతి వరకు విద్యార్థులకు బుధవారం నుంచి హైబ్రిడ్ విధానంలో తరగతులు నిర్వహించాలని నిర్ణయించింది. జీఆర్‌ఏపీ ఫేజ్3 కింద భద్రతా చర్యలు వేగంగా అమలు చేస్తున్నాం. బుధవారం నుంచి 5వ తరగతి వరకు క్లాసులు ఆన్‌లైన్‌లో జరుగుతాయి. పాఠశాలల్లో హైబ్రిడ్ విధానం అమల్లో ఉంటుందని ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తెలిపారు. ఈ మేరకు ఢిల్లీ విద్యాశాఖ ఒక సర్క్యులర్ జారీ చేసింది. విద్యాశాఖ, ఎన్‌డీఎంసీ, ఎంసీడీ, ఢిల్లీ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు తక్షణమే 5వ తరగతి వరకు విద్యార్థులకు హైబ్రిడ్ (ఫిజికల్, ఆన్‌లైన్) విధానంలో తరగతులు నిర్వహించాలి. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఈ విధానం కొనసాగుతుంది" అని ఆ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఈ కొత్త ఏర్పాట్ల గురించి తల్లిదండ్రులకు వెంటనే తెలియజేయాలని పాఠశాలల యాజమాన్యాలను విద్యాశాఖ డైరెక్టర్ వేదితా రెడ్డి ఆదేశించారు. కేంద్ర పర్యావరణ మంత్రి భూపేందర్ యాదవ్ మంగళవారం ఢిల్లీఎన్‌సీఆర్‌లోని పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కాలుష్య నియంత్రణకు తీసుకున్న చర్యలపై వివరణాత్మక నివేదికలు సమర్పించాలని ఢిల్లీఎన్‌సీఆర్ పరిధిలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అధికారులనుఆదేశించారు.

# ఎన్నికల్లో అన్ని పార్టీలను ప్రభావితంచేసిన 'జన్‌సురాజ్'



**పాట్నా, నవంబరు 12:** ఎన్నికల వ్యూహకర్తగా దేశవ్యాప్తంగా పేరొందిన ప్రశాంత్ కిశోర్ రాజకీయ పార్టీ పెట్టి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి రాజకీయ పార్టీలనుప్రభావితంచేసారు. సీట్లు రాకపోవచ్చన ఎగ్జిట్‌పోల్ అంచనాల్లో వెల్లడి అయితే గణనీయంగా ఓట్లను మాత్రం చీల్చిందని తేలింది. ఇది మహాఘట్‌బంధన్‌కే నష్టం కలిగించినట్లు నిపుణల అంచనా. జన్ సురాజ్ తరఫున పలువురు అభ్యర్థులను బరిలోకి దించారు. ఎగ్జిట్ పోల్స్ లో జన్ సురాజ్ పార్టీ గరిష్ఠంగా ఐదు సీట్లు గెల్చుకోవచ్చని అంచనా వేశాయి. అయితే, సీట్ల విషయం పక్కన పెడితే ఈ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ భారీగా ప్రభావం చూపిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సింగిల్ సీటు గెల్చుకోకున్నా సరే జన్ సురాజ్ పార్టీ పలు సీట్లలో అభ్యర్థుల తలరాతను మార్చేసిందని చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ ఖాతా తెరిచే పరిస్థితే లేదు కానీ ఓట్ షేర్ లో మాత్రం ఆ పార్టీ ప్రభావం భారీగా పడిందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను, ఎన్డీయే కూటమి వ్యతిరేక ఓట్లను జన్ సురాజ్ పార్టీ చీల్చిందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చడం వల్ల ప్రతిపక్ష మహాగఠ్ బంధన్ కూటమి తీవ్రంగా నష్టపోయిందని పేర్కొన్నారు. దీనివల్ల అంతిమంగా అధికార ఎన్డీయే కూటమికే ప్రయోజనం కలిగిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తన పార్టీ ప్రభావం ఎలా ఉండబోతోందనే దానిపై ప్రశాంత్ కిశోర్ కూడా పలు సందర్భాల్లో వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు మీడియా సంస్థలతో మాట్లాడుతూ 'అయితే ఆకాశాన్ని అందుకుంటాం, లేదంటే పాతాళానికి పడిపోతాం' అని పేర్కొన్నారు. ఏదేమైనా సరే తమ పార్టీ పొత్తులకు వ్యతిరేకమని, ఫలితాల్లో కింగ్ మేకర్ గా అవతరించినా సరే తాము ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు.



# పేలుడుకు పదిరోజుల ముందే ఐ20 కారు కొనుగోలు

**న్యూఢిల్లీ, నవంబరు 12:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో పేలిన ఐ20 కారును డాక్టర్ ఉమర్ నబీ పేలుడుకు పది రోజుల ముందు కొనుగోలు చేసినట్లు విచారణలో తేలింది. అక్టోబర్ 29న కారును కొనుగోలు చేసిన వెంటనే కాలుష్య నియంత్రణ ధృవపత్రాన్ని తీసుకున్నాడు. ఆ తర్వాత ఉమర్ నబీ అండర్ గ్రౌండ్‌కు వెళ్లిపోగా, కారు ఎక్కడ ఉందో కచ్చితంగా తెలియడం లేదు. ఈ కారు పేలుడుకు ముందు పది రోజులుగా అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయం వద్ద ఉన్నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతున్నప్పటికీ, పోలీసులు మాత్రం అక్కడ లేదని చెబుతున్నారు. కాలుష్య నియంత్రణ ధృవీకరణ పత్రం తీసుకునే సమయంలో ముగ్గురు వ్యక్తులు కారు నుంచి బయటకు వచ్చారు. వారు ఎవరు అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు, గత కొన్ని రోజులుగా పోలీసులు తన సహచరులను వరుసగా అదుపులోకి తీసుకుంటుండటంతో ఆందోళనకు గురైన ఉమర్ నబీ నవంబర్ 10న కారును తీసుకుని ఢిల్లీ వైపు వెళ్లినట్లు దర్యాప్తుతో సంబంధం ఉన్న వర్గాలు వెల్లడించాయి. ఉమర్ నబీ కారును కొనుగోలు చేసినప్పటికీ యజమానిగా సల్మాన్ పేరు ఉంది. దీంతో పోలీసులు గురుగ్రామ్‌లో అతనిని అదుపులోకి తీసుకున్నారు.

2014 మార్చి 18న సల్మాన్ పేరిట ఈ కారును కొనుగోలు చేశారు. ఆ తర్వాత కారును దేవేంద్ర అనే వ్యక్తికి అమ్మేశాడు. ఆ తర్వాత సోనూ అనే వ్యక్తి చేతికి చేరిన కారు, అనంతరం పుల్వామాకు చెందిన తారిఖ్ వద్దకు చేరింది. ఈ వాహనం పలు మార్లు చేతులు మారినప్పటికీ యాజమాన్య బదిలీకి సంబంధించి ప్రభుత్వం వద్ద ఎలాంటి రిజిస్ట్రేషన్లు లేవు.




# దేశంలో ఉగ్ర కుట్రలకు రెండేళ్లు కష్టపడ్డాం

## ఇంటరాగేషన్‌లో డాక్టర్ షాహీన్

**న్యూఢిల్లీ, నవంబరు 12:** దేశంలో ఉగ్రవాద కుట్రలకు పాల్పడేందుకు డాక్టర్లు, నిపుణులతో ఏర్పడిన వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ వెనుక ఉన్న లోతైన కుట్రలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఫరీదాబాద్ ఉగ్ర మాడ్యూల్‌లో భాగస్వామి అయిన డాక్టర్ షహీన్‌ను అధికారులు విచారించగా ఆమె విస్తుపోయే విషయాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా కుట్రల కోసం తాము రెండేళ్లుగా కష్టపడుతున్నట్లు వివరించింది. డాక్టర్ షహీన్ విచారణలో వెల్లడించిన ప్రకారం పాకిస్థాన్‌కు చెందిన ఉగ్ర సంస్థ జైషే మహమ్మద్ కోసం దాదాపు రెండేళ్ల నుంచి దేశవ్యాప్తంగా పలుచోట్ల ఉగ్రదాడులు జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మాడ్యూల్‌లో కీలక వ్యక్తి అయిన ఉమర్ ప్రతిసారీ బహుళ ఉగ్ర దాడులు చేయడం గురించి ఉద్రేకంగా మాట్లాడేవాడని షాహిన్ తెలిపినట్లు సమాచారం. డాక్టర్ షహీన్ డాక్టర్ ముజమ్మిల్, ఆదిల్‌తో కలిసి రెండేళ్లుగా అమ్మోనియం నైట్రేట్ వంటి ప్రమాదకరమైన పేలుడు పదార్థాలను సేకరిస్తున్నట్లు అంగీకరించింది. ఈ సేకరించిన పేలుడు పదార్థాలను ఉపయోగించేందుకు జైషే సంస్థ కోసం దేశవ్యాప్తంగా దాడులు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు ఆమె బయటపెట్టింది. ఈ మాడ్యూల్‌తో తన సోదరుడు పర్వేజ్ సయీద్‌కు కూడా భాగస్వామ్యం ఉందని షహీన్ పేర్కొనడంతో జమ్మూ కాశ్మీర్ పోలీసులు వెంటనే అతడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. అయినప్పటికీ పర్వేజ్ వద్ద ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అరెస్ట్ అవుతాననే భయంతో వాటిని దాచి ఉంచొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే దర్యాప్తు అధికారులు గురుగ్రామ్‌కు చెందిన అమ్మోనియం నైట్రేట్ సరఫరాదారుడిని గుర్తించినట్లు సమాచారం. త్వరలోనే అతడిని కూడా అరెస్టు చేస్తామని అధికార వర్గాలు తెలిపాయి. మరోవైపు డాక్టర్ షహీన్‌ను అధికారులు తదుపరి విచారణ కోసం శ్రీనగర్‌కు తరలించారు. ఈ అరెస్ట్ వెనుక జైషే మహమ్మద్ విస్తృత నెట్‌వర్క్ ఉన్నట్లు అధికారులు బలమైన అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. జైషే చీఫ్ మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నేతృత్వం వహిస్తున్న జమాత్ ఉల్ మొమినాత్ అనే విభాగంలో షహీన్ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో మహిళా విభాగాలు స్థాపించి వారిని ఉగ్ర కార్యకలాపాలకు నియామకాలు చేపట్టడం వంటి పనులను షాహిన్ నిర్వహిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడి అయింది. ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు తీవ్రతను, దాని ప్రభావాన్ని పరిశీలిస్తే అందులో మిలిటరీ గ్రేడ్ పేలుడు పదార్థాలు ఉపయోగించినట్లు దర్యాప్తు వర్గాలు బలంగా అనుమానిస్తున్నాయి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తదుపరి విచారణలో తెలుస్తాయని అధికారులు వెల్లడించారు.

# ప్రజాస్వామ్యపునరుద్ధరణ జరిగితేనే తిరిగి వస్తా!

## బంగ్లాదేశ్‌కు షేక్ హసీనా అల్టిమేటమ్



**న్యూఢిల్లీ, నవంబరు 12:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా స్వదేశానికి రావాలంటే ఒక షరతును విధించారు భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా. అది బంగ్లాదేశ్ భాగస్వామ్య ప్రజాస్వామ్యం పునరుద్ధరణ జరిగితేనే తిరిగి వస్తానని తేల్చి చెప్పారు. బంగ్లాలో అవామీ లీగ్ పార్టీపై నిషేధం ఎత్తివేత, స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికల నిర్వహరణపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. మీడియా సంస్థకు ఇచ్చిన ఈ మెయిల్ ఇంటర్వ్యూలో షేక్ హసీనా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న తాత్కాలిక ప్రభుత్వం, బంగ్లాదేశ్‌కు భారత్‌తో ఉన్న సంబంధాలను ప్రమాదంలో పడేస్తోందని అన్నారు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో బలమైన సంబంధాలు కొనసాగించాం. యూనస్ తన మూర్ఖత్వంతో వాటిని బలహీనపరుస్తున్నారు. కష్ట సమయంలో నాకు ఆశ్రయం కల్పించినందుకు మోడీ ప్రభుత్వానికి, భారత ప్రజలకు కృతజ్ఞతలు. నేను అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనలను పరిష్కరించడంలో మా ప్రభుత్వం విఫలమయ్యింది. అటువంటి భయంకరమైన ఘటనల నుంచి పాఠాలు నేర్చుకున్నా. కానీ ఆ సమయంలో విద్యార్థి నాయకులు కూడా బాధ్యత తీసుకొని ఉండాల్సిందని షేక్ హసీనా తెలిపారు. ఇక యూనస్ తాత్కాలిక ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను హసీనా ఖండించారు. అవన్నీ రాజకీయంగా నన్ను బలహీనపరచడానికే చేసిన కుట్రలు. వచ్చే ఫిబ్రవరిలో జరగబోయే ఎన్నికలను బహిష్కరించమని నేను పిలుపు ఇవ్వలేదు. అవామీ లీగ్‌ను మినహాయించి ఏ ఎన్నిక జరిగినా దానికి చట్టబద్ధత ఉండదు. కోట్లాది మంది మాకు మద్దతు ఇస్తున్నారు. దేశానికి ప్రజల అనుమతి ఆధారంగా నడిచే ప్రభుత్వం అవసరం. ఈ నిషేధాన్ని తొలగిస్తారని నేను ఆశిస్తున్నా. నాకు, అవామీ లీగ్‌కు వ్యతిరేకంగా యూనస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ప్రజాస్వామ్యానికి గౌరవం లేకుండా, మరణదండన బెదిరింపులతో ప్రతిపక్షాన్ని అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారు. నేను అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు పర్యవేక్షణలో విచారణకు సిద్ధంగా ఉన్నా. యూనస్ నిజంగా నా మీద ఆధారాలు ఉన్నాయని భావిస్తే, ఐసీసీలో కేసు వేయాలి. కానీ ఐసీసీ నన్ను నిర్దోషిగా విడుదల చేస్తుందని యూనస్‌కు తెలుసు. అందుకే ఆయన ఈ సవాలును స్వీకరించడంలేదు అని షేక్ హసీనా ఆరోపించారు. భారత్ ఎల్లప్పుడూ బంగ్లాదేశ్‌కు అత్యంత ముఖ్యమైన అంతర్జాతీయ మిత్రదేశమని షేక్ హసీనా తెలిపారు. కానీ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం భారత్‌తో ఉన్న సంబంధాలను ప్రమాదంలోకి పడేస్తోందని అన్నారు.



# ఉల్లి కిలో రూ.1

## కన్నీరు తెప్పిస్తున్న ధర

### పొలంలోనే పంట ధ్వంసం

### మధ్యప్రదేశ్‌లో రైతుల ఆందోళన

**భోపాల్, నవంబరు 12:** దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు పతనమయ్యాయి. మధ్యప్రదేశ్‌లో అయితే ఉల్లి ధరలు అకస్మాత్తుగా భారీగా పడిపోయాయి. మధ్యప్రదేశ్‌లోని ప్రధాన వ్యవసాయ మార్కెట్లలో ఉల్లి ధరలు అనూహ్యంగా పడిపోయాయి. దీంతో పంట సాగు, కోత, రవాణా ఖర్చులను కూడా రైతులు సంపాదించలేక తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. గత కొన్నిరోజులుగా ఉల్లిధర బాగా పడిపోతుండగా.. తాజాగా మాండ్‌సౌర్‌లో కిలో ఉల్లి కేవలం ఒకే ఒక్క రూపాయి పలకడం గమనార్హం. కొన్ని మార్కెట్లలో ఉల్లి ధర కిలోకు రూ.2, రూ.3 వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. కేవలం రూపాయి, రెండు రూపాయలకు కొనుగోలు చేస్తుండటంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఉల్లి పంట పండించిన రైతులు లబోదిబోమంటున్నారు. పంట పెట్టుబడి ఖర్చులు కాదు కదా రవాణా ఖర్చులు కూడా రావడం లేదని వాపోతున్నారు. దీంతో కొందరు రైతులు ఉల్లిని పొలాల్లోనే ధ్వంసం చేస్తున్నారు. రత్లాం వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్ కమిటీలో కనీస ధర క్వింటాల్‌కు రూ.200 వద్ద రికార్డయింది. అంటే కిలో రూ.2 మాత్రమే పలికింది. ఇక సగటు ధర క్వింటాల్‌కు రూ.600గా పలుకుతోంది. ఇక ఉల్లి పంటను పండించేందుకు.. ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకు రైతులు పెట్టుబడి పెడుతున్నారు. ప్రస్తుత మార్కెట్ ధరలకు తాము పెట్టిన కనీస ఖర్చులను కూడా రాబట్టలేకపోతున్నామని రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. దీంతో మధ్యప్రదేశ్‌లో అధికంగా ఉల్లి పంట పండించే మాల్వా ప్రాంతంలోని రైతులు..

తమ జీవనోపాధిని కాపాడుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. తమకు ఉల్లి, వెల్లుల్లి పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ని అమలు చేయాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు.

# సంక్షిప్తంగా..

## కుప్పకూలిన టర్కీ విమానం - 20 మంది దుర్మరణం



**అంకారా, నవంబరు 12:** అజర్‌బైజాన్ నుంచి స్వదేశానికి తిరిగి వస్తున్న టర్కీకు చెందిన సైనిక కార్గో విమానం మంగళవారం అర్ధ రాత్రి తూర్పు జార్జియాలో కుప్పకూలింది. ఈ ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న సిబ్బంది సహా 20 మంది మరణించినట్లు టర్కీ రక్షణ మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. టర్కీ రక్షణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం, "అజర్‌బైజాన్ నుంచి బయలుదేరిన సీ130 సైనిక కార్గో విమానం జార్జియా- అజర్‌బైజాన్ సరిహద్దు సమీపంలో కూలిపోయింది. విమాన సిబ్బందితో కలిపి మొత్తం 20 మంది ఈ విమానంలో ఉన్నారు" అని తెలిపింది. ప్రమాదానికి ముందు విమానం గాల్లోనే గింగిరాలు కొడుతూ వేగంగా నేల వైపు దూసుకొచ్చి, భూమిని ఢీకొట్టగానే మంటల్లో చిక్కుకున్న దృశ్యాలు అజర్‌బైజాన్ మీడియాలో ప్రసారమయ్యాయి.

## సరిహద్దులకు 10 కి.మీ.పరిధిలో ఉండొద్దు:యుకె ట్రావెల్ అడ్వైజరీ



**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ఢిల్లీలో పేలుడుతో దేశ ప్రజలు ఉలిక్కి పడ్డారు. ఈ నేపథ్యంలో పలు దేశాలు ట్రావెల్ అడ్వైజరీలు జారీ చేస్తున్నాయి. భారత్, పాకిస్థాన్ సరిహద్దుకు 10 కిలోమీటర్ల పరిధిలో ఉండవద్దని యుకె తన పౌరులను హెచ్చరించింది. అలాగే జమ్ముకశ్మీర్‌లో కొన్ని ప్రాంతాల్లో పర్యటించవద్దని సూచించింది. అక్కడ ప్రముఖ ప్రాంతాలైన శ్రీనగర్, పహల్గామ్, గుల్‌మార్గ్, సోన్‌మార్గ్‌లో పర్యటించేటప్పుడు స్థానిక అధికారులు ఇచ్చే సూచనలు పాటించాలని అప్రమత్తం చేసింది. జమ్మూ నుంచి మాత్రం విమానంలో రాకపోకలు చేయొచ్చని పేర్కొంది. అటారీ - వాఘా సరిహద్దు మూసివేసి ఉందని, అక్కడికి వెళ్లవద్దని సూచించింది. ఈ అడ్వైజరీకి విరుద్ధంగా వ్యవహరిస్తే ట్రావెల్ ఇన్సూరెన్స్ కూడా పనిచేయకపోవచ్చని హెచ్చరించింది.

## ఆసుపత్రి నుంచి ధర్మేంద్ర డిశ్చార్జి.. ఇంటివద్దనే చికిత్స



**ముంబయి, నవంబరు 12:** బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర (89) ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కారణంగా గత నెల 31న ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరిన ఆయన, బుధవారం ఉదయం ఇంటికి చేరుకున్నారు. ఆయనకు ఇంట్లోనే చికిత్స కొనసాగుతుందని వైద్యులు తెలిపారు. బుధవారం ఉదయం 7:30 గంటల ప్రాంతంలో ధర్మేంద్రను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు ఆయనకు చికిత్స అందించిన డాక్టర్ ప్రతీత్ సందానీ వెల్లడించారు. కుటుంబ సభ్యుల నిర్ణయం మేరకు ఆయనకు ఇంట్లోనే వైద్య సేవలు కొనసాగిస్తామని వివరించారు. ఇదిలా ఉండగా, నిన్న ధర్మేంద్ర మరణించారంటూ పలు వెబ్ సైట్లలో తప్పుడు వార్తలు ప్రచారమయ్యాయి. ఈ వదంతులపై ఆయన కుటుంబ సభ్యులు తీవ్రంగా స్పందించారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని స్పష్టం చేశారు.

## జిపిఎస్ స్పూఫింగ్‌పై డిజిసిఎ తక్షణ ఆదేశాలు

**న్యూఢిల్లీ,నవంబరు 12:** విమానయాన రంగంలో జీపీఎస్ స్పూఫింగ్ ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) అప్రమత్తమైంది. జీపీఎస్‌కు సంబంధించి ఏదైనా అసాధారణ సమస్య తలెత్తితే, సంబంధిత విభాగానికి కేవలం 10 నిమిషాల్లోగా తెలియజేయాలని విమానయాన సంస్థలు, పైలట్లు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లకు (ఏటీసీ) కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో (ఐజీఐఏ) ఇటీవల జీపీఎస్ స్పూఫింగ్ కారణంగా రెండు రోజుల పాటు వందలాది విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డీజీసీఏ ఈ కఠిన చర్యలకు ఉపక్రమించింది.

## ప్రధాని మోడీ డిగ్రీ వివాదం - ఢిల్లీ వర్సిటీకి 3 వారాలు గడువిచ్చిన హైకోర్టు


**న్యూఢిల్లీ, నవంబరు 12:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ డిగ్రీ వివాదానికి సంబంధించి వివరాలు అందజేయడానికి ఇంకెంత కాలం కావాలంటూ ఢిల్లీ యూనివర్శిటీ తీరుపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తక్షణమే ప్రధాని మోడీ డిగ్రీ వివరాలను వెల్లడించే అంశంలో ఫైలింగ్ అయిన అభ్యర్థనలకు స్పందించాలని హైకోర్టు పేర్కొన్నది. అయితే ఈ కేసులో తన అభ్యంతరాలను దాఖలు చేసేందుకు ఢిల్లీ యూనివర్సిటీకి మూడు వారాల సమయాన్ని ఇచ్చింది. ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ దేవేందర్ కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావులతో కూడిన ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది.

# ఆర్థికమంత్రి సంతకం ఫోర్జరీతో అరెస్టు వారంట్!

## డిజిటల్ అరెస్టు పేరుతో ఎల్ఐసి మాజీ అధికారికి రూ.99 లక్షలు టోకరా

**న్యూఢిల్లీ, నవంబరు 12:** సైబర్ నేరస్థులు రోజురోజుకూ తెలివిమీరిపోతున్నారు. సరికొత్త ఎత్తులతో ఉన్నత విద్యావంతులనూ మోసం చేస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెరగడంతో మరో కొత్త వ్యూహంతో మోసాలకు పాల్పడుతున్నారు. తాజాగా పుణేకు చెందిన ఓ వృద్ధురాలిని డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించి రూ.99 లక్షలు కాజేశారు. ఇందుకోసం కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఓ అరెస్ట్ వారెంట్ ను సృష్టించారు. దీంతో ఉన్నతవిద్యావంతురాలు, ఎల్ఐసీ మాజీ ఉన్నతాధికారి అయిన ఆ వృద్ధురాలు నమ్మి మోసపోయారు. పుణే పోలీసులు వివరాల ప్రకారం పుణేకు చెందిన 62 ఏళ్ల మహిళ ఎల్ఐసీలో ఉన్నతోద్యోగం చేసి పదవీ విరమణ చేశారు. ఇటీవల ఆమెకు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఆమె ఆధార్ కార్డ్ తో లింక్ అయిన ఓ ఫోన్ నెంబర్ తో దుండగులు ఆర్థిక మోసాలకు పాల్పడ్డారని అవతలి వ్యక్తి బెదిరింపులకు గురిచేశాడు. ఈ విషయంపై సీనియర్ ఆఫీసర్ వీడియో కాల్ లో మాట్లాడతారంటూ ఫోన్ పెట్టేశాడు. కాసేపటి తర్వాత సీనియర్ పోలీస్ ఆఫీసర్ జార్జ్ మాథ్యూ పేరుతో మరో దుండగుడు వాట్సాప్ వీడియో కాల్ చేశాడు. ఆమె ఆధార్ కార్డ్ తో లింక్ అయిన ఫోన్ నెంబర్ తో ఆర్థిక మోసాలు జరిగాయని, ఈ కారణంగా మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేశామని చెప్పాడు. ఇందుకు సంబంధించి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సంతకంతో జారీ అయిన ఓ నకిలీ అరెస్ట్ వారెంట్ ను వాట్సాప్ చేశాడు. మనీలాండరింగ్ కేసు కావడంతో దర్యాప్తు కోసం బ్యాంకులో ఉన్న నగదు మొత్తం తాము సూచించిన ఖాతాకు బదిలీ చేయాలని, ఆర్బీఐ తనిఖీ తర్వాత ఆ మొత్తం తిరిగి ఆమె ఖాతాలో జమ అవుతుందని నమ్మబలికాడు. నిధులు బదిలీ చేయకుంటే జైలుకు వెళ్లాల్సి వస్తుందని బెదిరించడంతో భయాందోళనకు గురైన బాధితురాలు దుండగుడు చెప్పిన బ్యాంకు ఖాతాలకు రూ.99 లక్షలు బదిలీ చేసింది. ఆ తర్వాత దుండగుడికి ఫోన్ చేసేందుకు ప్రయత్నించగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు వెంటనే పోలీసులను ఆశ్రయించింది. పుణే సైబర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# రూ.58 కోట్ల డిజిటల్ అరెస్టు స్కామ్‌లో విదేశీ నెట్‌వర్క్!



**ముంబయి, నవంబరు 12:** ముంబయిలో సంచలనం రేపిన రూ.58 కోట్ల డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లో అంతర్జాతీయ సంబంధాలున్నట్టు మహారాష్ట్ర సైబర్ పోలీసులు గుర్తించారు. హాంకాంగ్, చైనా, ఇండోనేషియాలో లావాదేవీలు జరిగినట్టు కనుగొన్నారు. ముంబయికి చెందిన 72 ఏళ్ల వ్యాపారవేత్తను సైబర్ కేటుగాళ్లు ఈడీ, సీబీఐ అధికారులమని డిజిటల్ అరెస్ట్ పేరుతో బోల్తా కొట్టించి కోట్లు కాజేశారు. ఓ నేరంలో నిందితుడిగా ఉన్నారని, విచారణకు సహకరించాలని డిమాండ్ చేస్తూ ఆయన బ్యాంకు ఖాతాలో నగదును ఊడ్చేశారు. ఆయనను గంటలకొద్దీ వీడియో కాల్‌లో ఉంచి, బెదిరించి, మానసికంగా ప్రభావితం చేస్తూ డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తీసుకొచ్చారు. కాల్ ముగిసే సరికి, అతడి ఖాతా నుంచి రూ.58 కోట్లు బదిలీ చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన మహారాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులు... ఆయన వద్ద కాజేసిన మొత్తాన్ని క్రిప్టోకరెన్సీ లావాదేవీలతో దేశం వెలుపలి ఖాతాలకు బదిలీ చేశారని దర్యాప్తులో గుర్తించారు. దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం ఈ వ్యవహారంలో ఒక్కరు కాదు గత ఏడాది నుంచీ దేశవ్యాప్తంగా ప్రజలను మోసం చేస్తున్న ఒక అంతర్జాతీయ సైబర్ మోసగాళ్ల సిండికేట్‌లో భాగం. ఈ కేసు దాదాపు రూ.2,000 కోట్లు విలువైన భారీ ఆన్‌లైన్ మోసాలతో ముడిపడి ఉన్నట్టు అధికారులు అనుమానిస్తున్నారు.

ఈ మొత్తం వ్యవహారాన్ని కమిషన్ కోసం బ్యాంకు ఖాతాలు నడిపిన ఒక గ్యాంగ్ నిర్వహించింది. సాధారణంగా తమ సహచరుల నియంత్రణలో ఉండే అకౌంట్‌లను నగదు సేకరణ కేంద్రాలుగా ఉపయోగించినట్టు పేర్కొన్నారు. ప్రతి డిజిటల్ అరెస్ట్ కేసులో బాధితుడ్ని ఆన్‌లైన్‌లో చెల్లించాలని కోరేవారు. తొలుత అది భారతీయ బ్యాంకు ఖాతాలకు చేరి, వెంటనే క్రిప్టోకరెన్సీగా మార్చి విదేశీ వాలెట్లకు తరలించేవారు. దీంతో మోసగాళ్లు డబ్బును దేశం బయటకు తక్షణమే తరలించే అవకాశం కలిగింది.

ఈ నెట్‌వర్క్ దాదాపు ఏడాది నుంచి చురుకుగా పనిచేస్తోంది. ప్రతి లావాదేవీ అనంతరం క్రిప్టోను అనేక వాలెట్లకు తరలించడం వల్ల డబ్బు జాడను తెలుసుకోవడం చాలా కష్టంగా మారుతున్నదని అధికారులు తెలిపారు. దర్యాప్తులో ఇప్పటివరకు బయటపడిన ఐపి అడ్రస్‌లు, ఎక్స్ఛేంజ్ వివరాలలో చాలా వరకు చైనా, హాంకాంగ్, ఇండోనేషియాతో సంబంధమున్నట్లు తేలింది. ఈ కేసులో పలు బ్యాంకు ఖాతాలు, డిజిటల్ వాలెట్లను సైబర్ పోలీసులు గుర్తించారు.

13-11pg6exHMNWJQE.qxd:13-11pg6exHMNWJQE.qxd 1/1/02 6:12 AM Page 1



## బుల్లెట్‌పై కలెక్టర్, ఎస్పీ తిరుగుతూ
### సత్యసాయి ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన



శ్రీ సత్యసాయి జిల్లా, నవంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి: ఒకరేమో జిల్లా పరిపాలన యంత్రంగానికి రథసారథి, మరొకరు శాంతి భద్రతలను పరిరక్షించే రథసారథి.. ఈ ఇరువురు భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవ ఏర్పాట్లలో "బుల్లెట్ స్పీడ్" పెంచారు. రాష్ట్ర మంత్రుల కమిటీ పర్యటించిన నేపథ్యంలో అధికార యంత్రాంగానికి కొత్త జోష్ నింపాలన్న సంకల్పంతో బుల్లెట్ బండి ఎక్కి వినూత్న పర్యటనతో ఆకట్టుకున్నారు. జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్‌లు బుధవారం భగవాన్ సత్యసాయి శత జయంతి ఉత్సవాల పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడమే లక్ష్యంగా, తమ హోదాలను ప్రక్కన పెట్టి ఒకే బుల్లెట్ ద్విచక్ర వాహనంపై ఇరువురు పుట్టపర్తిలో గల్లి గల్లీ తిరుగుతూ విస్తృతంగా పర్యటించి ఏర్పాట్లపై జరుగుతున్న అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా రాష్ట్రపతి ప్రధానమంత్రి ముఖ్యమంత్రి లతోపాటు ఎంతోమంది దేశ విదేశాల నుండి ప్రముఖులు విచ్చేస్తుండడం, లక్షలాదిమంది భక్తులు రానున్న దృష్ట్యా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టారు. రెండు రోజుల క్రితం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాంబ్ బ్లాస్ట్ దృష్ట్యా భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక నిఘాను ఉంచారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా గట్టి భద్రత చర్యలు తీసుకుంటున్నారు. పుట్టపర్తిలోని పెట్రోల్ బంక్ వద్ద నుంచి మొదలుపెట్టి, పరేడ్ గ్రౌండ్ దారిలో ఎడమవైపు పార్కింగ్ ఏరియా, పోలీస్ పరేడ్ గ్రౌండ్, వెస్ట్ గేట్ వద్ద చింత తోపు, చిన్నపల్లి స్కూల్ వద్ద పార్కింగ్ ఏరియాలలో చేస్తున్న ఏర్పాట్లను, భద్రతాపరంగా తీసుకోవాల్సిన చర్యలను కలెక్టర్, ఎస్పీలు పరిశీలించారు. అనంతరం హిల్ యు స్టేడియంలో జరుగుతున్న పనులను కలెక్టర్, ఎస్పీలు పరిశీలించి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు సువర్ణ, మహేష్, ఆర్టీఓ కరుణసాగర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, పబ్లిక్ హెల్త్ డిఈ నరసింహా, డిపిఓ సమత, తహసీల్దార్ కళ్యాణ్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ మహోన్నతుడు

విజయవాడ, నవంబరు 12, ప్రభాతవార్త ప్రతినిధి: సర్దార్ వల్లభాయ్ పటేల్ మహోన్నతుడని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం "సర్దార్ 150 యూనిటీ మార్చ్" ర్యాలీలో మైలవరం శాసనసభ్యులు పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ (జాతీయ సమైక్య దినోత్సవం)లో భాగంగా ర్యాలీని లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల గ్రౌండ్స్ నుండి కెయల్ రావు విగ్రహం మైలవరం వరకు పెద్ద ఎత్తున సాగింది. శాసన సభ్యులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు స్వర్ణాక్షరాలతో లిఖించవచ్చని అన్నారు. వల్లభాయ్ పటేల్‌ను ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా కీర్తించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎ.రాజేంద్రప్రసాద్, మై భారత్ జిల్లా యువ అధికారి సుంకర రాము, మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు, డా. లక్కిరెడ్డి హనిమరెడ్డి, ఎల్బిఆర్‌సి ట్రస్ట్ బోర్డ్ మెంబర్, జిల్లా యువజన సంక్షేమ శాఖ మేనేజర్ సుబ్బారావు, కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శివహరిప్రసాద్, బిజెపి నాయకులు కొల్లి రాజేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పిఓలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి
## సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి ముఖ్యం

విజయవాడ, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి ముఖ్యమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్షీ ‌ ‌ ‌ ‌ ‌ ‌ ‌ శ అన్నారు. ఈ ప్రగతికి పర్యాటక రంగ అభివృద్ధి చోదక శక్తి అని.. జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలతో కృషిచేస్తున్నట్లు వివరించారు. ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో శిక్షణ పొందుతున్న 20 మంది ట్రెయినీ ఐఏఎస్ అధికారులు ఫీల్డ్ స్టడీ అండ్ రీసెర్చ్ ప్రోగ్రామ్ కింద జిల్లాలో పర్యటిస్తున్నారు. కలెక్టర్ లక్షీ ‌ ‌ ‌ ‌ ‌ శ బుధవారం ట్రెయినీ ఐఏఎస్ అధికారులతో కలిసి కొండపల్లి ఖిల్లాకు ట్రెక్కింగ్ చేశారు. ఖిల్లా చారిత్రక వైభవాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, ఏపీ అడ్వెంచర్ అసోసియేషన్ (ఏపీఏఏ) ప్రెసిడెంట్ డా. తరుణ్ కాకాని, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఏబీ వెంకటేశ్వరరావు, కృష్ణకిశోర్‌లకు
## సారీ చెప్పిన ప్రవీణ్ ప్రకాష్

విజయవాడ, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ విధి నిర్వహణలో ఉన్నప్పుడు చేసిన కొన్ని పొరపాట్లు పట్ల పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన తప్పులకు సారీ చెబుతూ సోషల్ మీడియాలో ప్రవీణ్ ప్రకాష్ ఓ వీడియో విడుదల చేశారు. ఐఆర్ఎస్ అధికారి జాస్తి కృష్ణకిషోర్, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. సర్వీసులో ఉండగా వారిపట్ల తాను అనుచితంగా ప్రవర్తించానని, అందుకు చింతిస్తున్నానని వీడియోలో పేర్కొన్నారు. "ఏబీ వెంకటేశ్వరరావు, కృష్ణకిషోర్‌లకు ఫోన్ చేసి సారీ చెప్పాను. కానీ మనిషి సామాజిక జీవి కాబట్టి, పబ్లిక్‌గా కూడా క్షమాపణలు చెబుతున్నాను. మీరు మీ మనసులో నన్ను క్షమించండి" అని భావోద్వేగంగా అన్నారు. ఢిల్లీలోని స్నేహితులు ఈ అపాలజీపై ప్రశ్నించగా, "ఇది నా స్వార్థపరమైన చర్య కాదు. వారి బాధలను తిరిగి తీసుకురాలేను, కానీ నా మనసు శుభ్రం చేసుకోవాలి. భవిష్యత్తులో నా కెరీర్ 2.0లో ఎథిక్స్, మొరాలిటీ లెన్స్‌తోనే నిర్ణయాలు తీసుకుంటాను" అని సమాధానమిచ్చారు.

# ఈఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ భేష్!

### ఆంధ్రా కో ఈఈటీ ఏర్పాటును ప్రశంసించిన బీఈఈ



విజయవాడ, నవంబర్ 12 ప్రభాతవార్త ప్రతినిధి: విశాఖపట్నంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (కో ఈఈటీ)ను ఏర్పాటు చేసినందుకు రాష్ట్రాన్ని బ్యూరో ఎనర్జీ ఆఫ్ ఎఫిషియన్సీ (బీఈఈ) ప్రశంసించింది. ఇది ఏపీఈపీడీసీఎల్ పరిధిలో ఒక మైలురాయిగా నిలిచింది. దేశంలో 2070 నాటికి నికర జీరో కార్బన్ ఉద్గారాల తగ్గింపు లక్ష ‌ ‌ ‌ ‌ ‌ ‌ యంలో ఒక ప్రధాన ప్రోత్సాహకంగా బీఈఈ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఎనర్జీ ఎఫిషియెన్సీ (ఈఈ) టెక్నాలజీల అమలును వేగవంతం చేయాలని కోరింది. ఇది దేశ వాతావరణ మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించ డంలో కీలకంగా మారనుంది. అదే సమయం లో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టి స్తుంది. ఈ కార్యక్రమాలను అమలు చేయడం లో మిషన్ మోడ్ విధానాన్ని అవలంబించాలని బీఈఈ అన్ని రాష్ట్రాల ఎస్‌డీఏలను కోరింది. ఈక్రమంలోనే అనేక రాష్ట్రాల చురుకైన విధానాలను బీఈఈ అభినందిస్తూ, విశాఖ పట్నంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (కో ఈఈటీ) గురించి ప్రత్యేకంగా ప్రస్తావించింది. పునరుత్పాదక ఇంధన స్వీకరణ, క్లీన్ టెక్నాలజీ ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలలో ఒక ముఖ్యమైన మైలురాయిగా బీఈఈ అభివర్ణించింది.

**పెద్ద ఎత్తున పెట్టుబడుల ఆకర్షణే లక్ష ‌ ‌ ‌ ‌ ‌ యం**

రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే ప్రధాన లక్ష ‌ ‌ ‌ యమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తెలిపారు. బీఈఈ, ఈఈఎస్ఎల్, విద్యుత్ మంత్రిత్వ శాఖ సాంకేతిక మరియు ఆర్థిక సహాయానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ ప్రమాణాలతో కూడిన 24/7 విద్యుత్ సరఫరాను అందించాలన్న లక్ష ‌ ‌ ‌ యంతో ముందుకు సాగుతోందన్నారు. తద్వారా రాష్ట్రంలో గణనీయమైన పెట్టుబడులను ఆకర్షించాలని నిశ్చయించు కుందని స్పష్టంచేశారు.

**గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటుకు ఒప్పందం**

సుస్థిర, కాలుష్య రహిత భవిష్యత్తుకు రాష్ట్రం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అందులో భాగంగా న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (నెడ్‌క్యాప్) ద్వారా విశాఖపట్నం సమీపంలో అత్యాధునిక గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ను ఏర్పాటు చేయడానికి ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎన్‌జీఈఎల్)తో ఒప్పందం కుదుర్చుకుందని విజయానంద్ వెల్లడించారు. సుమారు రూ.1.85 లక్షల కోట్ల ప్రతిపాదిత పెట్టుబడితో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. విశాఖపట్నంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (కో ఈఈటీ) ఏర్పాటు అనేది దేశ జాతీయ ఇంధన సామర్థ్యం మరియు స్వచ్ఛ ఇంధన పరివర్తన లక్ష్యాలకు సంపూర్ణంగా అనుగుణంగా ఉండే ప్రశంసనీయమైన చొరవ అని బీఈఈ కార్యదర్శి మిలింద్ డియోర్ ప్రశంసించారు. అన్ని రాష్ట్రాల ఎస్‌డీఏలతో సమన్వయంతో ఇంధన సామర్థ్య లక్ష్యాలను సాధించడానికి బీఈఈ సమగ్ర రోడ్‌మ్యాప్‌ను అభివృద్ధి చేస్తోందని తెలిపారు. ఇది వాతావరణ మార్పులను పరిష్కరించడంలో కీలకమైన అంశమని పేర్కొన్నారు. ఇంధన సామర్థ్య పద్ధతులలో వెయ్యి మందికి పైగా నిపుణులు మరియు యుటిలిటీ ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చినందుకు ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్‌ను ఆయన



## జిఓ 590 రద్దు చేయాల్సిందే
### మాజీ మంత్రి ఆర్.కె.రోజా డిమాండ్

పుత్తూరు, నవంబరు 12 ప్రభాతవార్త: మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైసిపికి చెందిన మాజీ మంత్రి ఆర్.కె.రోజా నేతృత్వంలో బుధవారం పట్టణంలో విష్ణుమహల్ నుంచి వందలాది మంది పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు ధారాధత్తం చేసే జిఓ 590 రద్దు చేసే వరకూ తమ పోరాటం సాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం నిర్ణయం వల్ల భవిష్యత్‌లో పేద విద్యార్థులు కోట్లాది రూపాయలు పెట్టి మెడికల్ సీట్లు కొనలేని దుస్థితి ఏర్పడుతుందన్నారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే పేద విద్యార్థుల కోసం 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారని తెలిపారు. నాలుగు సార్లు సిఎంగా వున్న చంద్రబాబునాయుడు ఒక్క మెడికల్ కాలేజీ కూడా మంజూరు చేయలేదన్నారు. జగనన్న మంజూరు చేసిన కాలేజీల భవనాల నిర్మాణానికి నిధులు లేవని చెబుతున్నారని అయితే చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ ప్రజల సొమ్ముతో ప్రైవేటు విమానాల్లో తిరగడానికి నిధులు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. వైద్య విద్యను తన బినామీలకు కట్టబెట్టాలనే దురాలోచనతోనే మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం తహశీల్దారు వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు. ర్యాలీలో వైసిపి జిల్లా అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ ఎ.హరి, వైస్‌ఛైర్మన్లు డి.జయప్రకాశ్ (చిట్టి), డి.శంకర్, పలువురు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## 14న మీ డబ్బు మీ హక్కు ప్రత్యేక శిబిరం

విజయవాడ, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: "మీ డబ్బుమీ హక్కు నినాదం"తో భారత ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ ఏడాది అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోందని జిల్లా ఎల్‌డీఎం కె.ప్రియాంక బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మీ డబ్బు మీ హక్కు కార్యక్రమం ద్వారా పదేళ్లు, అంతకు మించి లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును బ్యాంకులు అర్హులకు తిరిగి ఇచ్చేయడం జరుగుతుందన్నారు. ఖాతాదారుల మరణం, చిరునామా మార్పు లేదా నామిని వివరాల్లో లోపాలు, మరచిపోవడం వంటి కారణాలతో కొన్ని ఖాతాల్లోని డబ్బు లబ్ధిదారులకు చేరడం లేదన్నారు. ఇలా ఎన్‌టీఆర్ జిల్లాలో మొత్తం 5,50,778 బ్యాంకు ఖాతాల్లో రూ.145.47 కోట్లు ఉన్నట్లు వివరించారు. వీటికి సంబంధించిన వ్యక్తులు, సంస్థల ప్రతినిధులు సరైన ధ్రువపత్రాలతో ఈకేవైసీ పూర్తిచేసి తమ సొమ్మును తిరిగి పొందవచ్చన్నారు.

## మస్కట్‌లో ఆముదాలవలస వాసి మృతి



ఆముదాలవలస (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 12 ప్రభాతవార్త: ఉపాధి కోసం మస్కట్ వెళ్లిన శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మండలం వెదుళ్లవలస గ్రామానికి చెందిన సవలాపురపు నాగమణి(28) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. తమ కుమార్తె నాగమణి గతంలో నాలుగేళ్లు అక్కడ పనిచేసి డబ్బులు పంపించేదని ఇటీవల ఇంటికి వచ్చి కొంతకాలం ఉండి మళ్లీ పని కోసం వెళ్లి నాలుగు నెలలు అయిందని మృతురాలు తల్లి సరోజిని బుధవారం తెలిపారు. ఒక ఏజెంట్ ద్వారా అక్కడికి పనికి వెళ్లారని చెప్పారు. నాగమణి మూడు రోజుల క్రితం ఫోన్ చేసి తనకు ఇక్కడ చాలా తీవ్ర ఇబ్బంది పెడుతూ, వేధిస్తున్నారు... స్వగ్రామం వచ్చేస్తానని చెప్పిందని, ఇబ్బందిగా ఉంటే వచ్చేమని తాము చెప్పామని వివరించారు. కానీ ఏం జరిగిందో తెలియదు అక్కడ ఏజెంట్ ఫోన్ చేసి మీ అమ్మాయి ఇక్కడ మస్కిట్లో ఆత్మహత్య చేసుకుందని చెప్పారని కన్నీరు మున్నీరయ్యారు. ఆత్మహత్య చేసుకున్న ఫోటోలు పెట్టమని అడిగితే వాళ్ళు పెట్టట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుమార్తె నాగమణి మృతి చెందిన విషయాన్ని ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లి అక్కడ నుంచి తమ కుమార్తె మృతదేహం వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నారని తెలిపారని పేర్కొన్నారు. ఈ విషయంలో మాకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుచున్నారు.

### కల్తీ నెయ్యితో వెంకన్న భక్తుల మనోభావాలను
## మంటగలిపిన వైసీపీ ముఠా
### మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



గుంటూరు, నవంబరు 12 ప్రభాత వార్త ప్రతినిధి: కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైసీపీ ఐదేళ్ల పాలనలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా ప్రసాదంలో కల్తీ జరిగిందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జరుగుతున్న సిట్ దర్యాప్తులో కీలక విషయాలు బయట పడ్డాయని ఐదేళ్లలో దాదాపు 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యిని బోలేబాబా ఓర్గానిక్స్, ఏఆర్ శ్రీ వైష్ణవి, మాల్ గంగా డెయిరీల ద్వారా సరఫరా చేసినట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. మాజీ ఈవో ధర్మారెడ్డిని సుమారు 10 గంటల పాటు విచారించగా, హైకమాండ్ ఒత్తిడి మేరకే కల్తీ నెయ్యి కొనుగోలు చేశానని అంగీకరించినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని, అయితే ఆ హైకమాండ్ ఎవరనేది మాత్రం వెల్లడి కాలేదని తెలిపారు. ఈ విషయంలో నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, తాడేపల్లి ప్యాలెస్ (జగన్మోహన్ రెడ్డి) అందరూ సిట్ ముందు సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. అన్నదానం కార్యక్రమంలో కూడా దుర్మార్గులు రేషన్ బియ్యం, నాణ్యత లేని కూరగాయలు ఉపయోగించి పవిత్రతను దెబ్బతీశారని ఆరోపించారు. గత ఐదేళ్లలో లడ్డూలు త్వరగా వాసన రావడం, పాడైపోవడం జరిగిందని, భయం భక్తి లేనివారు ఇలా చేశారని విమర్శించారు. దోపిడీ చేసిన వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి సహా అందరిని శిక్షించాలని, వారి ఆస్తులను రికవరీ ఆఫ్ రెవెన్యూ యాక్ట్ కింద స్వాధీనం చేసుకుని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



కోవూరు (నెల్లూరు), నవంబర్ 12, ప్రభాతవార్త: పేదల సొంతి కల నెరవేరడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ రైల్వే ట్రాక్ వద్ద నున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణాల లేఅవుట్‌లో నూతనంగా పూర్తి చేసిన పేదల ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్‌తో పాటు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 19678 ఇళ్లను బుధవారం ప్రారంభించడం జరిగిందని, ఇందులో భాగంగా ఈ లేఅవుట్‌లో 38 గృహాలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. అదేవిధంగా పీఎంఏవై 2.0 ద్వారా అర్హులైన పేదలందరికీ నూతనంగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్, నెల్లూరు ఆర్డీవో నాగ సంతోష్ అనూష, గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి డీఈ వెంకటేశ్వర్లు రెడ్డి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, జెట్టి మదన్‌రెడ్డి, సీహెచ్ పెంచలయ్య, రమేష్ యాదవ్, ఆవుల వాసు, గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి ఏఈ దిలీప్‌కుమార్, తదితరులు ఉన్నారు.

### పేదలకు సెంటు స్థలమే ఇచ్చి..
## జగన్ మాత్రం ప్యాలెస్‌లో



విజయవాడ, నవంబరు 12 పభాతవార్త ప్రతినిధి: పేదల సొంతింటి కల సాకారమ వుతున్న చారిత్రాత్మక రోజు నేడు అని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అందరికీ సొంతిల్లు ఉండాలన్న ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని చెప్పారు. సిఎం చంద్రబాబు దూరదృష్టి వల్ల 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్ళు పూర్తి చేసి అందిస్తున్నట్లు వివరించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా నిర్మాణంలో జాప్యం లేకుండా పూర్తి చేసినట్లు చెప్పారు. సొంత స్థలం ఉండి ఇళ్ళు నిర్మించుకోలేని వారికి కూడా ఏపీ ప్రభుత్వం సాయం అందచేస్తుందని పేర్కొన్నారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం తమ లక్ష్యమని చెప్పారు. పేదలందరికీ ఇళ్ళని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్ భారీ దోపిడీకి తెరలేపారని విమర్శించారు. పేదవాడి ఇంటికి సెంటు స్థలమే ఇచ్చి ఆయన మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌లో సేదతీరారని దుయ్యబట్టారు.

## అసత్యాలతో మాజీ సీఎం రాజకీయం



సచివాలయం, నవంబరు 12 ప్రభాత వార్త: కనీవినీ ఎరుగని రీతిలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో వార్షిక ఫీజు సగం సీట్లకు రూ.12లక్షలు, రూ.20 లక్షలుగా నిర్ణయించిన మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విద్యార్థుల పట్ల మొసలి కన్నీరు కారుస్తూ కార్యకర్తల్ని రోడ్లపైకి ఉసిగొలు ్పతున్నారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకమార్ యాదవ్ ధ్వజమెత్తారు. కల్తీ మద్యం, కల్తీ నెయ్యి, భారీ అవినీతి ఆరోపణలతో నిండా మునిగిన జగన్‌రెడ్డి తన రాజకీయ ఉనికి కోసం పిపిపి వైద్య కళాశాలలపై దిగజారుడు రాజకీయాలకు పాల ్పడు తున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. సిఎంగా ఉన ్న కాలంలో ఐదేళ్ళూ అసత్య ప్రచారాలతో పబ్బం గడుపుకోవాలని సర్వశక్తులూ ఒడ్డినా... 2024ఎన్నికల్లో ప్రజలు జగన్‌రెడ్డి మాడు పగిలేలా తీర్పిచ్చినా మాజీ సీఎంకు జ్ఞానోదయం కలగలేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. పిపిపి విధానాన్ని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ కోటి సంతకాలంటూ నానా యాగీ చేస్తున్నారని ధ్వజమెత్తారు.



## ప్రైవేటీకరణ చేతగానితనానికి నిదర్శనం

పుంగనూరు, నవంబర్ 12 ప్రభాతవార్త: రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం పాలకుల చేతకానితనానికి నిదర్శనమని, చంద్రబాబుకు చేతకాకపోతే తామే మెడికల్ కాలేజీలు నిర్మిస్తామని మాజీ మంత్రి పెద్దిరెడ్డి సవాల్ చేశారు. పుంగనూరులో బుధవారం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలపై మండిపడ్డారు. మెడికల్ కాలేజీల భూములను వంద రూపాయలకు విక్రయించడం రాష్ట్ర ప్రజలపై చేసిన పెద్ద ద్రోహమని అన్నారు. విలువైన భూముల ద్వారా రాష్ట్రానికి లక్షల కోట్ల ఆదాయం వస్తుందని, పేద విద్యార్థులు డాక్టర్లు అవ్వడానికి అవకాశం ఉంటుందని, దీనిని చంద్రబాబు అడ్డుకొని ప్రైవేటీకరణ చేస్తున్నాడని ఆరోపించారు. ప్రైవేటీకరణ వల్ల పేదలకు లభించాల్సిన 2150 సీట్లు కోల్పోతున్నామని వివరించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నాడు నేడు కార్యక్రమాల కింద వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఆసుపత్రులు, పాఠశాలలు అభివృద్ధి చేసిందని గుర్తు చేశారు. 17 మెడికల్ కాలేజీలు వస్తే ప్రతి సంవత్సరం 4500 అదనపు సీట్లు లభిస్తాయని తెలిపారు. పేదలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో జగన్ పని చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకోవాలి

విజయవాడ, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: మొంథా తుపానులో నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకోవాలని వైసిపి ప్రధాన కార్యదర్శి ఎంవిఎస్ నాగిరెడ్డి కోరారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ తప్పిదంతోనే రైతులకు పంటల బీమా పరిహారం రాలేదని అన్నారు. ఇన్సూరెన్స్ చేసుంటే ఎంతో కొంత పరిహారం వచ్చేదని తెలిపారు. వైసిపి హయాంలో ఇన్సూరెన్స్ చేయడం వల్ల రూ.99,734 కోట్ల లబ్ధి కలిగిందని పేర్కొన్నారు. ఈక్రాప్ నమోదు చేసుకున్న వారికే తుఫాన్ సహాయం అందించాలనే ప్రభుత్వ నిర్ణయం వల్ల అత్యధిక మంది కౌలుదారులు నష్టపోతున్నారని పేర్కొన్నారు.

## విశాఖ సమ్మిట్‌లో కార్మిక సంక్షేమంపైనా చర్చించాలి

విజయవాడ, నవంబరు 12 ప్రభాతవార్త ప్రతినిధి: విశాఖ సిఐఐ సమ్మిట్‌లో ఉపాధి, ఉద్యోగాల కల్పన, కార్మిక సంక్షేమంపైనా ప్రత్యేకంగా చర్చ జరగాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. పెట్టుబడులు సదస్సులో పేరుతో జరిగేవన్నీ ప్రభుత్వం, కార్పొరేట్ల భాగస్వామ్యంగా ఉంటున్నాయి తప్ప ప్రజల భాగస్వామ్యానికి చోటు ఉండటం లేదని అన్నారు. గతంలోనూ అనేక సదస్సులు జరిగాయని, వాటిద్వారా ఉపాధి ఎంత వచ్చిందో బయటపెట్టాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం వచ్చే పెట్టుబడులను సిపిఎం ఆహ్వానిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ అమలును నిలిపివేయాలని కోరుతూ ఈ నెల 16న విజయవాడలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వి.శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రంలో కలిసొచ్చే పార్టీలతో పాటు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ఈ సమావేశంలో భాగస్వాములవుతారని తెలిపారు.



## పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలి

గుంతకల్లు రైల్వే, నవంబరు 12 ప్రభాతవార్త: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాడుతునే ఉంటామని అఖిల భారత గార్డ్స్ కౌన్సిల్ దక్షి ‌ ‌ ‌ ణ మధ్య రైల్వే జోనల్ కార్యదర్శి రాతేష్ కుమార్ అన్నారు. అఖిల భారత గార్డ్స్ కౌన్సిల్ (ఏఐజీసి) కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ట్రైన్ మేనేజర్‌లకు పే లెవెల్‌లలో న్యాయం చేయాలని, 2024 జనవరి నుంచి రన్నింగ్ అలవెన్సు 25 శాతానికి పెంచాలని, ఎంఏసిపిలో న్యాయం చేయాలని, ఖాళీలను భర్తీ చేయాలని, ఎన్‌పిఎస్, యూపిఎస్‌లను రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మెమోరాండం పంపారు. కార్యక్రమంలో కౌన్సిల్ డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.థామస్, కెఆర్ బాబు, సలహాదారు ఎన్ఎం బాషా, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ యం.ధన్‌రాజ్‌తో పాటు అధికసంఖ్యలో ట్రైన్ మేనేజర్‌లు పాల్గొన్నారు.

**ప్రత్యేక రైళ్లు జనవరి వరకు పొడిగింపు**

తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు ప్రత్యేక రైళ్లను ప్రయాణికుల సౌకర్యార్థం జనవరి వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ- మదురై- కాచిగూడ మధ్య తిరిగే నంబర్ 07191/92 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 21 వరకు పొడిగించారు. అలాగే హైదరాబాద్ - కొల్లాం- హైదరాబాద్ మధ్య తిరిగే నంబర్ 07193/94 ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 19 వరకు, హైదరాబాద్- కన్యాకుమారి- హైదరాబాద్ మధ్య తిరిగే నంబర్ 07230/29 ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 23 వరకు, నర్సాపూర్ - తిరువణ్ణామలై- నర్సాపూర్ మధ్య తిరిగే నంబర్ 07219/20 రైళ్లను జనవరి 22 వరకు పొడిగించామన్నారు.

13-11 pg 9.qxd:13-11 pg 9.qxd 1/1/02 6:01 AM Page 1



# అపజయాన్ని మెట్టుగా చేసుకోవాలి



**వైఫల్యం ఎదురైనప్పుడు జీవితం ఆగిపోయింది అనుకోకూడదు. ఆ అపజయాన్ని మెట్టుగా చేసుకోవాలి. అప్పుడే ముందుకు సాగుతాం అంటారు ప్రతిభా శేఖర్. కాబట్టే... నాలుగేళ్ల వైఫల్యాలను దాటగలిగారు. గ్రూప్ 1, 2, 3, 4 ఉద్యోగాలు సాధించారు. తాజాగా డెప్యూటీ కలెక్టర్‌గా శిక్షణ పొందుతున్నారు.**

ప్రతిభది హైదరాబాద్. తండ్రి శేఖర్ బీమా సంస్థలో ఉద్యోగి. తల్లి సుజాత ప్రభుత్వోద్యోగిని. వరంగల్ ఎన్ఐటీలో ఇంజినీరింగ్ చేశారు ప్రతిభ తల్లిని చూస్తే ప్రభుత్వోద్యోగం సాధించాలన్న లక్ష్యం పెట్టుకున్నారు. సివిల్స్, గ్రూప్‌ల కోసం సిద్ధమయ్యారు. తొలి నాలుగేళ్లూ వరుస వైఫల్యాలు.. కానీ ఆమె కుంగిపోలేదు. ఎలాగైనా ప్రభుత్వ కొలువు సాధించాలని పట్టుదలగా శ్రమించారు. కష్టంగా కాదు, ఇష్టంగా చదివా. నువ్వు తప్పక సాధిస్తావంటూ ప్రోత్సహించేవారు. అది నాకు సాయపడింది. కోచింగ్ లేకుండానే సొంతంగా నోట్స్ తయారుచేసుకుని, సిద్ధమయ్యా. మోడల్ పరీక్షలను ఎక్కువగా రాసేదాన్ని అవి నాకు కలిసొచ్చాయి అంటారు ప్రతిభ. గంటల కొద్దీ చదవడం కాదు. చదివింది ఎక్కువ కాలం గుర్తుండేలా సాధన చేయాలంటారీమె. ఒత్తిడి నుంచి తప్పించుకోవడానికి సంగీతం వినడం, ఆటలు ఆడటం చేశారట. తన క ఫలించి నాలుగు ఉద్యోగాలు... గ్రూప్4 జూనియర్ అసిస్టెంట్, గ్రూప్3లో 160వ ర్యాంకు, గ్రూప్2 డెప్యూటీ తహసీల్దార్, తాజా గ్రూప్1 పరీక్షల్లో డెప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం సంగారెడ్డిలో శిక్షణ పొందుతున్నారు. ఖిసామాజిక మాధ్యమాలను కాలక్షేపానికే ఉపయోగించొద్దు. కరెంట్ అఫైర్స్, జనరల్ స్టడీసన్ను అందించే పేజీలు చాలానే, పుస్తకాలకు విరామం ఇచ్చినప్పుడు వీటిని చూసుకుంటే సమయం వృథా కాదు, సన్నద్ధత పూర్తవుతుంది. నేను అనుసరించిన మార్గమిది అని చెబుతారు ప్రతిభ.

# వ్యథ: మీ కోడల్ని తిరిగి చికిత్స చేయించండి !



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న : మా కోడలు విచిత్రంగా ప్రవర్తిస్తోంది. లేనిపోని అనుమానాలు వ్యక్తం చేస్తోంది. అనవసరంగా నా కొడుకును నిందిస్తోంది. కొద్ది రోజుల క్రితం గుడిలో తెలిసిన ఒక మహిళతో నవ్వుతూ మాట్లాడినందుకు నానా రభసా చేసింది. తాళి తీసి భర్త ముఖం మీద కొట్టి ఆత్మహత్య చేసుకుంటానని గదిలోకి వెళ్ళి తలుపులు వేసుకున్నది. బలవంతంగా తలుపులు తీసి ఆమెను ఆత్మహత్య చేసుకోకుండా ఆపాడు. ఆమె ప్రవర్తన చూసి సైకియాట్రిస్టు వద్దకు తీసుకుని వెళ్ళాము. ఆయన పరీక్షలు చేసి మాత్రలు రాసిచ్చారు. అయితే ఒక రోజు మాత్రమే మాత్రలు వేసుకుని మానేసింది. అవి వేసుకుంటే నిద్ర వస్తోందని, ఇక వేసుకోను అంటూ మొండికేసింది. కౌన్సెలింగ్ చేయిద్దామని సైకాలజిస్ట్ వద్దకు తీసుకుని వెళ్ళాము. ఆయన కూడా మందులు వాడమని కొన్ని సలహాలు ఇచ్చి, సైకో థెరపీ చేశారు. మరుసటి రోజు ఆయన వద్దకు రాలేదు. పోనీ అని చెప్పి హోమియో డాక్టర్ వద్దకు తీసుకుని వెళ్ళాము. ఆయన కొన్ని మాత్రలు ఇచ్చారు. అవి ఒక రోజు వాడి మానేసింది. గత ఆరు నెలల నుంచి ఆమె సరిగా నిద్ర పోవడం లేదు. ఇంటర్ వరకు చదువుకున్నది. వయసు 30 ఏళ్ళు, ఎత్తు ఐదు అడుగుల రెండు అంగుళాలు, బరువు 70 కిలోలు ఉంది. ఐదేళ్ల క్రితం పెళ్లయింది, నాలుగేళ్ల బాబు ఉన్నాడు. మా అబ్బాయి బి టెక్ చదివి ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ పరిస్థితులలో మా కోడల్ని బాగు చేసే మార్గం చెప్పండి.**

**- ఒక సోదరి , మహబూబ్ నగర్**



**జవాబు :** అమ్మా మీ కోడలిలో పోస్ట్‌పార్టం డిజార్డర్, డిప్రెషన్, ప్యారనాయిడ్ సైకోసిస్ లక్షణాలు కనిపిస్తున్నాయి. వాటిని మరింత పరిశీలించవలసి ఉంది. అయితే అన్నింటికంటే సైకియాట్రిస్ట్ ద్వారా చికిత్స చేయించడం తప్పని సరి. కౌన్సెలింగ్ సహాయకారిగా పని చేస్తుంది. ఆమెది ఒక రోజు మందులు వేసుకుంటే తగ్గే సమస్య కాదు. కనీసం ఆరు నెలలు అయినా మందులు వాడాలి. కాబట్టి మానసిక వైద్యుడిని (సైకియాట్రిస్ట్ ) తిరిగి సంప్రదించండి. అలాంటి రుగ్మతలు ఉన్నవారిలో వివేకం ఉండదు, దీనివల్ల తాము అనారోగ్యంగా ఉన్నామన్న వాస్తవాన్ని అంగీకరించరు. కాబట్టి మీరు, మీ కొడుకు ఆమెతో వాదించడం మాని, డాక్టర్ సూచనలతో మందులు వాడటం మళ్ళీ ప్రారంభించడం మంచిది. అవసర మైతే డాక్టర్ మందులు మారు స్తారు. ఒక వేళ ఆమె మీ మాట వినక పోతే వారం లేదా 10 రోజులు ఆసుపత్రిలో ఉంచి చికిత్స చేయించండి. డాక్టర్ సలహా తీసుకుని సైకో థెరపీ చేయించండి .సైకాలజిస్ట్ వద్ద వారానికి ఒకసారి కౌన్సెలింగ్ కొనసాగాలి. ఆమె అనుమానాలు, భయాలు తగ్గించేం దుకు కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ చాలా ఉపయోగపడుతుంది. మీరు ఆమెను అర్థం చేసుకుని ఆదరించండి. అనవసర వాదనలు, విమర్శలు చేయడం మానేయండి. ఆమె జీవన శైలిలో మార్పు కోసం ప్రయత్నం చేయండి.

# పడనీయను



ఒకసారి రామచంద్ర ఆత్మారాం తర్కడ్ కుమారుడు జ్యోతీంద్ర దర్కడ్ బాబా వద్దకు వచ్చి 'నీవు మానవ మాత్రుడవని, దైవానివి కావు అని ఇతరులు పలుకుచున్నారు. అన్నాడు. సాయి అందులకు 'అవును. దానిలో అసత్యము ఏమి కలదు? ఆహా! నేనెవరును? ఒక పేద ఫకీరును. నేను దైవమును కాను, దేవుడెంతో గొపనపవాడు! దైవముతో నెవరూ పోల్చుకొన దగరు అన్నాడు. జ్యోతీంద్ర 'సాయిబాబా! నీవు అల్లు పలుకుచు మమ్మలను మోసపుచ్చుతునానవు. నీవు దేవుడవనే మేము సంపూర్ణముగా విశ్వసింతుము అన్నాడు సాయితో. అదే సమయంలో ద్వారకామాయిలోనికి ఇరువురు వచ్చి సాయి బాబా పాదములకు మొక్కిరి. వచ్చిన ఆ ఇరువురితో సాయిబా 'నా భక్తులను గూర్చి నేను జాగ్రతనత పడవలయును. నా భక్తుడు ఎవడైనను కూలుచున్న, నా నాలుగు చేతులు చాచి వానిని లేవనెత్తి వానిని నేను ఆదుకొన వలయును. నా వానిన ఎందునూ పడనీయను, చెడనీయను'అన్నారు. జ్యోతీంద్ర 'బాబా ఇప్పుడే నేను దేవుడను కాను నేను ఒక పేద పకీరును అంటివే! అట్టి ఎడల నీ వెట్లు నాలుగు చేతులు కలిగి యున్నావుః అని చనువుగా ప్రశ్నించాడు. సాయి సమాధానము చెప్పక చిరునవ్వు నవ్వాడు. సాయి దైవమే. సందేహం లేదు. అయితే తానే పడువాడిని పట్టుకొనడు! పడనీయడు!! సపత్నేకర్ దంపతులకు సంతానం లేదు. ఆ దంపతులు సాయిని శరణు జొచ్చారు. సాయి సపత్నేకర్ భార్యతో 'తీసుకో ఒకటి, రెండు, మూడు, నాలుగు నీకెన్ని కావాలో అన్ని' అన్నాడు భావగర్భితంగా. అంటే సాయి వారిని కరుణించాడు. పుట్టిన పసి బిడ్డలతో సాయిని దర్శించేవారు ఆ దంపతులు. 14 జూలై 1918న వారికి దినకర్ పుట్టాడు. రెండు, మూడు నెలల వయసున్నప్పుడు సాయి దర్శనానికి పిల్లవానిని షిరిడి తీసుకువెళ్లారు. దినకర్‌ను సాయి పాదాలచెంత ఉంచారు. సాయి ఆ పిసి వాడిని ఎత్తుకుని పైకెగర వేశారు. పట్టుకోవటానికి ప్రయత్నించలేదు. ఎవరో భక్తుడు పట్టుకునాననడు. ఆ తల్లి కూడా నిశ్చింతగా ఉంది. సాయి సన్నిధిలో ఎటువంటి ఆపద కూడా జరగదని ఆ తల్లే అన్నది. ఒక భక్తుడు పసివాడిని పట్టుకుంటాడని సాయిబాబాకు ముందే తెలుసు అందుకే ఆయన ప్రయత్నించలేదు! సాయిపై ఎంతటి భక్తి, విశ్వాసం. అట్టి నమ్మకము మనకు కూడా అలవడునుగాక!

# పాల అప్పం

**కావలసినవి..** తాజా కొబ్బరి తురుము అర కప్పు, పంచదార అర కప్పు 2 టేబుల్ స్పూన్లు, కొబ్బరి పాలు కప్పు, డ్రై యీస్ట్ అర చెంచా, ఉప్పు చిటికెడు, బియ్యం కప్పు, అన్నం అర కప్పు

**తయారీ..** బియ్యాన్ని ముందు రోజు రాత్రి నానబెట్టాలి. రెండు టేబుల్స్పూన్ల గోరువెచ్చని నీటిలో పంచదార వేయాలి. అది పూర్తిగా కరిగాక డ్రై ఈస్ట్ వేసి పది నిమిషాలు ఉంచితే.. అందులో బుడగలు, నురగలు వస్తాయి. బియ్యాన్ని వడకట్టి జార్లో వేయాలి. అందులో యీస్ట్, కొబ్బరి తురుము, వండిన అన్నం, కొబ్బరిపాలు, పంచదార జోడించి గ్రైండ్ చేయాలి. అది దోశల పిండిలా కొంచెం జారుగా ఉండాలి. ఒకవేళ గట్టిగా ఉంటే కొన్ని నీళ్లు, పల్చగా ఉంటే కాస్త బియ్యప్పిండి జతచేయాలి. ఈ పిండిని బాగా కలిపి.. ఓ పావుగంట పక్కనుంచితే చక్కగా పులిసి, పొంగుతుంది. ఇందులో పావు కప్పు నీళ్లు కలపాలి.



ప్యాన్ వేడయ్యాక ముప్పావు కప్పు పిండి వేసి.. హ్యాండిల్ పట్టుకుని వలయంలా కదిలించాలి. పిండి పాన్ అంతటా పరచుకున్నాక మూత పెట్టాలి. నిమిషం తర్వాత అప్పమ్ము తీసేయాలి. మిగిలిన పిండితోనూ ఇలాగే చేయాలి.

# జీవనసారాన్ని పెంచే మొక్కలు



మొక్కలు, చెట్లు కేవలం అలంకరణ, పర్యావరణం కోసమే కాదు, జీవనసారాన్ని పెంచేందుకూ ఉపయోగపడతాయి. ఆరోగ్యాన్ని పెంచి ప్రశాంతతను తెస్తాయి. మొక్కలు, చెట్లు ఇంటి ఆవరణలో పెంచుకోదగ్గవి కొన్ని మాత్రమేనంటారు నిపుణులు. వాటిలో ముఖ్యమైనవి... **తులసి:** దీన్లోని సహజ ఔషధ లక్షణాలు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పెంచుతాయి. సంతోషాన్ని, ఆధ్యాత్మిక భావనల్ని ఇస్తుంది.

**అలోవెరా:** ఔషధ గుణాలెన్నో. నెగెటివ్ ఆలోచనల్ని దూరం పెడుతుంది. ఇంట్లో, బయట పెంచుకోవచ్చు.

**మనీ ప్లాంట్:** అదృష్టానికి చిహ్నాంగా భావించే మొక్కల్లో ఒకటి.

**సువాసనలిచ్చే మొక్కలు:** లావెండర్ లాంటి మొక్కలు భావోద్వేగాల నియంత్రణలో ఉంచి, మానసిక ఆరోగ్యాన్ని పెంచుతాయి.

**పసుపు:** ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వేప: గాలిని శుద్ధి చేసే సహజ గుణం దీనికి ఉంది. పండ్ల చెట్లు: మామిడి, ఉసిరి, పనస,

**దానిమ్మ...** సంపదకూ, సమృద్ధికీ చిహ్నాలు. ఏ ప్రయత్నం చేసినా మంచి ఫలితం ఉంటుంది.

**వెదురు:** ఎదుగుదలకూ, దృఢత్వానికీ సూచిక.

**అశోక చెట్టు:** మానసిక ఉల్లాసాన్ని తెస్తుంది. సానుకూలతను పెంచుతుంది.

# 'కాంత' అలరిస్తుంది: - భాగ్యశ్రీ



**ఈ షూటింగ్ ఎక్స్పీరియన్స్ ఎలా అనిపించింది?**
షూటింగ్ అంతా చాలా పాజిటివ్‌గా జరిగింది. అందరం ఫ్రెండ్స్‌లా ఉండేవాళ్ళం. ఇది నేను 2023లో విన్న కథ అప్పటి నుంచి మాకు జర్నీ ఉంది.

**డైరెక్టర్ సెల్వ గారి గురించి?**
డైరెక్టర్ సెల్వ గారు చాలా టాలెంటెడ్. చాలా మంచి మనిషి. ఆయన మంచితనం ఆయన రైటింగ్ లో కూడా కనిపిస్తుంది.

**రవితేజ విజయ్ దేవరకొండ గారు ఇప్పుడు దుల్కర్ సల్మాన్ గారితో వర్క్ చేశారు .కాంత, ఆంధ్ర కింగ్ వరుసగా వస్తున్నాయి కదా ఎలా అనిపిస్తుంది?**
చాలా ఎక్సయిట్ గా వుంది.. అదే టైంలో నెర్వస్ గా కూడా ఉంది. నా వరకు 100 ఇచ్చాను . తప్పకుండా మంచి రిజల్ట్ ఉంటుందని నమ్ముతున్నాను

**కాంత సినిమా నుంచి ఒక యాక్టర్‌గా మీరు ఏమి ఆశిస్తున్నారు?**
ఇప్పటివరకు ఒక కమర్షియల్ పెర్ఫార్మర్ అన్నారు. ఈ సినిమా తర్వాత భాగ్యశ్రీని ఒక పర్ఫార్మర్ కూడా అంటారని ఆశిస్తున్నాను. ఈ సినిమా నాకు నటించే అవకాశాన్ని ఇచ్చింది.

**నిర్మాతలు గురించి ?**
రానా గారు, దుల్కర్ గారు అద్భుతమైన నటులే కాదు.. సినిమా అంటే పాషన్ వున్న నిర్మాతలు కూడా. మంచి కథలు ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే తపనతో వుంటారు.

**సినిమాలో మ్యూజిక్ ఎలా ఉండబోతుంది?**
ఇందులో డాన్సింగ్ సాంగ్ నాకు చాలా ఇష్టం. మ్యూజిక్ కి చాలా మంచి స్కోప్ ఉన్న సినిమా ఇది.

**మీకు ఇష్టమైన జానర్?** నాకు యాక్షన్ రొమాన్స్ అన్ని జోన్స్ ఇష్టమే. అన్ని రకాల పాత్రలు చేయాలనే ఉంటుంది.

**తమిళ్‌లో భవిష్యత్తులో అక్కడ కూడా కంటిన్యూ చేసే అవకాశం ఉందా?** ఒక ఆర్టిస్ట్ కి లాంగ్వేజ్ బ్యారియర్ ఉండదు. మంచి స్క్రిప్ట్ ఉంటే చేస్తాను. అయితే నా ఫస్ట్ ప్రిఫరెన్స్ తెలుగు సినిమాకే.

**కొత్త సినిమాలు గురించి?**
తెలుగు సినిమాలు, అలాగే హిందీ సినిమాలు ఉన్నాయి. ప్రాజెక్ట్స్ గురించి మేకర్స్ అనౌన్స్ చేస్తారు.

# 14న 'రోలుగుంట సూరి' విడుదల



తెలుగు తెరపైకి విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రియలిస్టిక్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన మూవీ 'రోలుగుంట సూరి'. అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన నీలప్ హీరోహీరో యిన్లుగా తపస్వీ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై సౌమ్య చాందిని పల్లా నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ హైదరాబాద్ తెలుగు ఫిలింఛాంబర్‌లో ప్రీ రిలీజ్ కార్యకమాన్ని నిర్వహించింది. దర్శకుడు అనిల్ కుమార్ పల్లా మాట్లాడుతూ - 'ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ సినిమాపై ప్రశంసలు కురిపించారు. రియల్ స్టిక్ విలేజ్ బ్యాక్ గ్రౌండ్ లో సినిమాను అద్భుతంగా చేశారని అభినందించడం మా చిత్ర యూనిట్‌కు కొత్త ఎనర్జీ వచ్చింది.

# తెర

## "రాజా సాబ్" నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్



భారతీయ సినిమా కీర్తిని కొత్త శిఖరాలకు చేరుస్తున్న రెబల్ స్టార్ ప్రభాస్ నట ప్రస్థానం నేటికి 23 ఏళ్లకు చేరుకుంది. ఈశ్వర్ సినిమాతో మొదలైన ప్రభాస్ సిల్వర్ స్క్రీన్ జర్నీ బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు క్రియేట్ చేస్తూ సక్సెస్ ఫుల్ గా కొనసాగుతోంది. ఈశ్వర్ తర్వాత వరుసగా 'రాఘవేంద్ర', 'వర్షం', 'అడవిరాముడు', 'చక్రం', 'ఛత్రపతి', 'పౌర్ణమి', 'యోగి', 'మున్నా' 'బుజ్జిగాడు' 'బిల్లా', 'ఏక్‌నిరంజన్', 'డార్లింగ్', 'మిస్టర్ పర్‌ఫెక్ట్', 'రెబల్', 'మిర్చి' వరకు ప్రభాస్ జర్నీ ఒక ఫేజ్ అయితే బాహుబలితో ఆయన పాన్ ఇండియా జర్నీ బిగిన్ అయ్యింది. బాహుబలి రెండు చిత్రాల తర్వాత సాహో, సలార్, కల్కి 2898ఎడి సినిమాలతో దిగ్విజయంగా వరుస బ్లాక్ బస్టర్స్ అందుకుంటు న్నాడు. ప్రభాస్ రెండు సార్లు (బాహుబలి 2, కల్కి 2898 ఎడి) వెయ్యి కోట్ల రూపాయల గ్రాస్ సినిమాలను ఖాతాలో వేసుకోవడం ఒక రేర్ రికార్డ్. ఓవర్‌సీస్ మార్కెట్‌లో పది మిలియన్లకుపైగా వసూళ్లను సాధించిన తొలి హీరోగా ప్రభాస్ నిలిచారు.ప్రభాస్ తొలి సినిమా "ఈశ్వర్" 2022, నవంబర్ 11న ప్రేక్షకుల ముందు కొచ్చింది. ఈ రోజును రెబల్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌కు స్పెషల్ డేగా గుర్తుంచు కుంటారు. రెబల్ స్టార్ నట ప్రస్థానం 23 ఏళ్లకు చేరుకున్న సందర్భాన్ని సెలబ్రేట్ చేస్తూ ఆయన కొత్త సినిమా "రాజా సాబ్" నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. .మరోవైపు రెబల్ స్టార్ ప్రభాస్ భారీ పాన్ ఇండియా సినిమాలు లైనప్ చేసుకున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హోంబలే ఫిలింస్ నిర్మిస్తున్న సలార్ 2, సందీప్ వంగా దర్శకత్వంలో టీ సిరీస్ నిర్మిస్తున్న స్పిరిట్, హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు.

## '12A రైల్వే కాలనీ' ట్రైలర్ లాంచ్



అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ "12A రైల్వే కాలనీ' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్ కుమార్ సమర్పణలో పొలిమేర సిరీస్‌తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు.దర్శకుడు నాని కాసరగడ్డ, డా.విశ్వనాథ్ రాసిన థ్రిల్లింగ్ కథను తెరపై సస్పెన్స్‌తో ప్రజెంట్ చేశారు. అల్లరి నరేష్ ఈసారి తన కామెడీ ఇమేజ్‌కి భిన్నంగా, ఇంటెన్స్ ఎమోషన్స్ తో అదరగొట్టారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. నా సామి రంగ సక్సెస్ తర్వాత నిర్మాత శ్రీనివాస్ గారు నాతో మరో సినిమా చేయాలని అన్నారు. నచ్చిన కథ ఉంటే చూడమని చెప్పారు.

## 'గత వైభవవం విజువల్స్' అద్భుతం

**- నాగార్జున**



ఎస్ఎస్ దుష్యంత్, ఆషికా రంగనాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఎపిక్ ఫాంటసీ డ్రామా గత వైభవవం. సింపుల్ సుని దర్శకత్వంలో సర్వేగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బ్యానర్స్ పై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం ఈ నెల 14న విడుదలకు సిద్ధమవుతోంది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో, ఉత్తర అమెరికా, కెనడాలో విడుదల చేయనున్నారు. ఈ రోజు మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. కింగ్ నాగార్జున ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో కింగ్ నాగార్జున మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. గత వైభవం సినిమా గురించి ఆషికా చెబుతూనే ఉంది. తను ఈవెంట్‌కి రావాలని అడగడం, నేను వచ్చేయడం వెంటనే జరిగిపోయాయి. నాకు గత జన్మల సినిమాలంటే చాలా ఇష్టం. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. హీరో దుష్యంత్ మాట్లాడుతూ.. కొంతమందిని దూరం నుంచి చూసినప్పుడు అభిమానం కలుగుతుంది. పర్సనల్ గా మీట్ అయి వాళ్ల గురించి తెలుసుకున్నప్పుడు అభిమానం ఇంకా పెరుగుతుంది. నాగార్జున గారు అలాంటి స్టార్. నాగార్జున గారి ఐకానిక్ సినిమా శివ నవంబర్ 14న రి రిలీజ్ అవుతుంది. మా సినిమా కూడా వస్తుంది. ఈ సమయంలో కూడా ఆయన మా సినిమాకి ప్రమోట్ చేయడానికి రావడం అనేది ఆయన గొప్పతనాన్ని తెలియజేస్తుంది. హీరోయిన్ ఆషికా రంగనాథ్ అ తెలుగు ప్రేక్షకులందరికీ నమస్కారం. చాలా ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతూ చాలా ప్రేమతో ఈ సినిమా చేశాం. డైరెక్టర్ సింపుల్‌సుని మాట్లాడుతూ.. అందరికి నమస్కారం గత వైభవం. అంటే ఒక సామ్రాజ్యం గుర్తుకొస్తుంది. ఆ సామ్రాజ్యానికి రాజులా నాగార్జున గారు వచ్చారు. చైతన్యరెడ్డి మాట్లాడుతూ.. ఈ అవకాశం ఇచ్చిన దీపక్ కి థాంక్యూ.

## 'సీత ప్రయాణం కృష్ణతో' 14న రిలీజ్



ఖుషి టాకీస్ పై నిర్మించిన 'సీత ప్రయాణం కృష్ణతో' నవంబర్ 14న గ్రాండ్‌గా రిలీజ్ అవబోతుంది. ఈ సినిమాలో రోజా భారతి, దినేష్, సుమంత్, అనుపమ నటించారు. ఈ చిత్రానికి దర్శకుడిగా దేవేందర్. ఈస్ట్ వెస్ట్ ఎంటర్టైన్మెంట్స్ ప్రెజెంటర్‌గా డా. రాజీవ్, డా.రోజా భారతి ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. శరవణ వాసుదేవన్ మ్యూజిక్ అందించిన ఈ చిత్రం ప్రెస్ మీట్ గ్రాండ్‌గా హైదరాబాద్‌లో నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో..హీరోయిన్ డా.రోజా భారతి మాట్లాడుతూ .. ముందు గా ఈ సినిమాకి పని చేసిన ప్రతి ఒక్కరికి థాంక్స్ చెప్తున్నా. నన్ను నమ్మి అందరు ఈ సినిమా నాది అని అనుకుని అందరూ పనిచేసారు కాబట్టే ఇవాళ రిలీజ్ వరకు రాగలిగాం. హీరో దినేష్ మాట్లాడుతూ ... నాకు సినిమాలో అవకాశం ఇచ్చిన రోజాగారికి, రాజీవ్‌గారికి చాల థాంక్స్. హీరోయిన్ రాఖి శర్మ మాట్లాడుతూ.... నాకు ఈ మూవీలో ఛాన్స్ ఇచ్చిన రాజీవ్ గారికి, రోజా భారతి గారికి చాలా థాంక్స్. ..డా.రాజీవ్ మాట్లాడుతూ.... ఇక్కడకి వచ్చిన మీడియా మిత్రులకి, నా సినిమా ఫామిలీకి చాలా థాంక్స్.

13-11pg10.qxd:13-11pg10.qxd 1/1/02 6:08 AM Page 1



## వరల్డ్ టెస్టు ఛాంపియన్:

# భారత్‌కు అగ్ని పరీక్ష

### ఫైనల్స్‌కు కీలకం.. పాయింట్ల పట్టికలో బిగ్ ఛేంజింగ్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా, టీమిండియా మధ్య జరిగే సిరీస్ తర్వాత డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో పెద్ద మార్పు ఉంటుంది. ఈ రెండు టెస్ట్‌ల సిరీస్ 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఒక మలుపు కానుంది. డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో రెండు జట్ల స్థానాలను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. దీంతో ఈ సిరీస్‌ను కైవసం చేసుకుని ఫైనల్స్‌కు చేరే విషయమై రెండు జట్లుకూ అగ్ని పరీక్ష లాంటిదే. ఈనెల 14న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ప్రారంభమయ్యే భారత్, దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ సిరీస్ రెండు జట్లకు కీలకం. గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరుకోవడం సులభం అవుతుంది. ప్రస్తుతం భారత్ 61.90 పాయింట్లతో డబ్ల్యూటిసి స్టాండింగ్స్‌లో మూడవ స్థానంలో ఉంది. ఇంగ్లాండ్‌తో సిరీస్‌ను డ్రా చేసుకుని వెస్టిండీస్‌ను ఓడించిన తర్వాత,



దక్షిణాఫ్రికాతో జరిగే ఈ సిరీస్ భారత్‌కు నిజమైన పరీక్ష అవుతుంది. బ్యాటింగ్‌లో శుభ్‌మాన్ గిల్ (946), బౌలింగ్‌లో మహమ్మద్ సిరాజ్ (33 వికెట్లు) భారత జట్టు కీలక ఆటగాళ్లలో ఉన్నారు. వచ్చే ఏడాది ఆస్ట్రేలియాతో జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు స్పిన్ స్నేహపూర్వక పిచ్‌లపై స్వదేశంలో ఆధిపత్యం చెలాయించడం ద్వారా భారత జట్టు తన స్థానాన్ని పదిలం చేసుకోవాలని చూస్తుంది.గతఫైనల్ విజేతలైన దక్షిణాఫ్రికా50 పాయింట్లతో నాల్గవస్థానంలో ఉంది. పాకిస్తాన్‌తో జరిగిన సిరీస్‌ను 1-1తో సమంచేసిన తర్వాత, టోనీ డి జోర్జీ (175), సైమన్ హార్మర్ (13 వికెట్లు) నేతృత్వంలోని జట్టు వరుసగా రెండోసారి ఫైనల్‌కు చేరుకోవడానికి ఈ చక్రంలో బలమైన ఆరంభం చేయాలని చూస్తోంది. ముఖ్యంగా, దక్షిణాఫ్రికా 2019 తర్వాత తొలిసారిగా భారతదేశంలో టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. కోల్‌కతా, గౌహతిపిచ్‌లు స్పిన్ బౌలర్లకు అనుకూలమైనప్పటికీ, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్ వంటి ఫాస్ట్ బౌలర్లతో కూడిన భారత పేస్ బ్యాటరీ కూడా చాలా ప్రమాదకరమైనది. ఈ మ్యాచ్ స్టాండింగ్స్‌లో మొదటి నాలుగు జట్లలో స్థానం కోసం పోటీని మరింత తీవ్రతరం చేస్తుంది. ఈ సిరీస్‌లో భారత్ రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే, టీమిండియా పాయింట్ల పట్టికలో రెండవ స్థానానికి చేరుకుంటుంది. ఇదేసమయంలో దక్షిణాఫ్రికా గణనీయమైన ఓటమిని చవిచూస్తుంది. వారు నాల్గవ స్థానం నుండి ఆరో స్థానానికి పడిపోతారు. దక్షిణాఫ్రికా రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే, టీమిండియా ఐదవ స్థానానికి చేరుకుంటుంది.



## జాతీయ స్విమ్మింగ్‌లో యు జిది కి కాంస్యం

**న్యూఢిల్లీ:** చైనాకు చెందిన 13 ఏళ్ల యు జిది జాతీయ క్రీడలలో సంచలనం సృష్టించింది. తన 13వ పుట్టినరోజు తర్వాత ఒక నెల లోపే, చైనా సంచలనం యు జిది షెన్‌జెన్‌లో జరిగిన జాతీయ క్రీడల ఈతలో 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లీలో విజయం సాధించి తన తొలి ఆసియా రికార్డును సృష్టించింది. యు 2:07.41 సమయంతో 2012 లండన్ క్రీడల్లో 16 సంవత్సరాల వయసులో 2:07.57 సమయంలో ఒలింపిక్ స్వర్ణం గెలుచుకున్న యే షివెన్ ఆసియా రికార్డును అధిగమించింది. గత సంవత్సరం చైనా ఒలింపిక్ ట్రయల్స్‌లో యు చాలా ప్రదర్శన నిరాశాజనకంగా సాగింది. అక్కడ ఆమె 11 సంవత్సరాల వయసులో పారిస్ క్రీడలకు అర్హత సాధించలేకపోయింది. అయితే మే నెలలో, ఆమె 400 ఐఎమ్, 200 బటర్‌ఫ్లైలలో జాతీయ టైటిళ్లను గెలుచుకుంది. అలాగే సింగపూర్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లకు అర్హత సాధించడానికి 200 ఐఎమ్‌లో రన్నరప్‌గా నిలిచింది. అక్కడ ఆమె చైనా 4+200 ఫ్రీస్టైల్ రిలే జట్టులో కాంస్య పతకంతో అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. ఆమె సింగపూర్ మీట్‌లో తన మూడు వ్యక్తిగత ఈవెంట్లు, 200 మరియు 400, 200 బటర్ ఫ్లైలలో నాల్గవ స్థానంలో నిలిచింది. 2022 ఆసియా క్రీడల ఛాంపియన్, 20 ఏళ్ల రన్నరప్ యు యిటింగ్ కంటే యు దాదాపు సెకను వేగంగా పూర్తి చేసింది. ఈ ఈవెంట్‌లో ఇప్పటివరకు ఎనిమిది మంది ఈతగాళ్ళు మాత్రమే వేగంగా దూసుకెళ్లారు.

# వన్డేలో రోహిత్ నం.1

### నాలుగు, ఐదో స్థానాల్లో గిల్, కోహ్లీ



**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్ ప్లేయర్ల హవా కొనసాగుతోంది. బుధవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, ప్రస్తుత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలోను, విరాట్





కోహ్లీ ఐదో స్థానంలో ఉన్నారు. గత ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానంలో ఉండిన విరాట్ ఒక స్థానం మెరుగుపరుచుకుని ఐదో స్థానానికి ఎగబాకాడు. దక్షిణాఫ్రికా సిరీస్‌లో ఘోరంగా విఫలమైన బాబర్ రెండు స్థానాలు కోల్పోయి ఏడుకు పడిపోయాడు. టాప్-10లో మరో టీమిండియా స్టార్ ప్లేయర్ శ్రేయస్ అయ్యర్ ఆస్ట్రేలియా సిరీస్‌లో హాఫ్ సెంచరీతో రాణించి తొమ్మిదో స్థానాన్ని కాపాడుకున్నాడు. ఈ ర్యాకింగ్స్‌లో ఇద్దరు పాకిస్తాన్ ఆటగాళ్ల భారీ లబ్ది పొందారు. దక్షిణాఫ్రికా సిరీస్‌లో రాణించినందుకు యువ ఆల్‌రౌండర్ సైమ్ అయూబ్ ఏకంగా 18 స్థానాలు మెరుగుపరచుకుని 36కు చేరుకున్నాడు. అదే దక్షిణాఫ్రికా సిరీస్‌లో పర్వాలేనిపించి, ఈ నెల 11న శ్రీలంకతో జరిగిన వన్డేల్లో శతక్కొట్టిన పాక్ టీ20 కెప్టెన్ సల్మాన్ అఘా 14 స్థానాలు మెరుగుపరచుకుని 16కు చేరాడు. ఇక బౌలర్ల విషయానికి వస్తే ఆఫ్ఘనిస్తాన్ స్టార్ రషీద్ ఖాన్ టాప్ ప్లేస్‌లో కొనసాగుతుండగా, ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా అర్చర్ 2 స్థానాలు మెరుగుపర్చుకుని మూడో ప్లేస్‌కు చేరాడు. దక్షిణాఫ్రికా స్పిన్నర్ కేశవ్ మహరాజ్ రెండో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.



## ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో పతకాల వేటలో అభిషేక్, దీపిక

**న్యూఢిల్లీ:** ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్ 2025లో భారత్ ఆర్చలు పతకాల కోసం పోరు కొనసాగిస్తూ ముందుకు దూసుకు వెళుతున్నారు. బంగ్లాదేశ్‌లోని ఢాకాలో బుధవారం జరిగిన ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత ఆర్చర్లు ఎలిమినేషన్ రౌండ్ చివరి రోజున తమ ఘన విజయాన్ని కొనసాగించి మరో రెండు పతకాల మ్యాచ్‌లకు చేరుకున్నారు. ఇందులో భాగంగా భారత్ ఆర్చర్లు అభిషేక్ వర్మ, దీపిక కుమారి కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఫైనల్‌కు చేరుకుంది. మరోపక్క రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ద్వయం అన్షిక కుమారి, యశ్దీప్ భోగే ద్వయం కాంస్య పతకం కోసం పోరాడనుంది. భారత రికర్వ్ మిక్స్‌డ్ జట్టు తమ సెమీఫైనల్ మ్యాచ్‌లో చైనీస్ తైపీ చేతిలో ఓడిపోయినా కానీ ఈ నెల 14న దక్షిణ కొరియాతో జరిగే కాంస్య పతక మ్యాచ్‌లో పోరాడనుంది. అదేవిధంగా భారత కాంపౌండ్ జట్టు ఎలిమినేషన్ రౌండ్ అంతటా ఆధిపత్యం ప్రదర్శించి, ఫైనల్‌కు చేరుకునే మార్గంలో యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్, వియత్నాం, కజకిస్తాన్‌లను ఓడించింది. ఇక ఫైనల్లో, భారత జంట ఇప్పుడు బంగ్లాదేశ్‌తో తలపడనుంది, బంగ్లాదేశ్ కూడా సెమీఫైనల్‌లో టాప్ సీడ్ దక్షిణ కొరియాను ఓడించి భారీ విజయాన్ని సాధించింది. దీనితో, భారత్ ఇప్పుడు మూడు కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌ల ఫైనల్‌లో ప్రాతినిధ్యం వహిస్తోంది. ఇదే సమయంలో ఈ నెల 13న బంగారు పతకాల కోసం పోరాడుతుంది. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో సెమీఫైనల్లో వారికి ఇద్దరు ఆర్చర్లు కూడా ఉన్నారు.

## జపాన్ మాస్టర్స్‌లో రెండో రౌండ్‌కు లక్ష్య



**న్యూఢిల్లీ:** జపాన్ మాస్టర్స్ 2025లో భారత్ షట్లర్ లక్ష్య సేన్ రెండో రౌండ్ కు చేరుకోగా, కిరణ్ జార్జ్, ఆయుష్ శెట్టి ఓటమి పాలయ్యారు. కుమామోటో నగరంలో బుధవారం జరిగిన బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 500 ఈవెంట్ అయిన జపాన్ మాస్టర్స్‌లో భారత క్రీడాకారుడు ల8క్ష్య మరో రౌండ్‌కు దూసుకెళ్లాడు. ఏడో సీడ్ లక్ష్య 39 నిమిషాల్లో ప్రపంచ 26వ ర్యాంకర్ కోకి వటనాబేను 21-12, 21-16 తేడాతో ఓడించాడు. క్వార్టర్ ఫైనల్స్‌లో స్థానం కోసం అతడు సింగపూర్‌కు చెందిన జియా హెంగ్ జాసన్ టెహ్‌తో తలపడతాడు. అయితే, కిరణ్, ఆయుష్ ఇద్దరూ వరుస గేమ్‌లలో ఓడిపోయారు. మలేషియాకు చెందిన కోక్ జింగ్ హాంగ్ కిరణ్‌ను 22-20, 21-10 తేడాతో ఓడించగా, నాల్గవ సీడ్ జపనీస్ కోడై నరోకా 21-16, 21-11 తేడాతో శెట్టిని ఓడించాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్ మరియు రుత్విక గద్దె నాలుగు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుని చివరికి అమెరికన్ల ప్రెస్లీ స్మిత్ మరియు జెన్నీ గై చేతిలో 12-21, 21-19, 20-22 తేడాతో ఓడిపోయారు. ఈ నెల 13న పురుషుల సింగిల్స్ ప్రారంభ రౌండ్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ మరియు తరుణ్ మన్నెపల్లి కూడా పోటీ పడతారు

# వచ్చే ఐదేళ్లలో రూ. 99 లక్షల కోట్లకు 'ప్రైవేటు' సంపద




**ముంబయి, నవంబరు 12:** ఆసియాలోని ప్రైవేటు వ్యక్తులు కుటుంబ బిజినెస్ చూసుకుంటున్న బిలియనీర్లలో వారసులు ముందుకురాకపోవడం, మరికొందరు శ్రద్ధ, ఆసక్తిచూపించకపోవడంవల్ల వారి బిలియన్ ఆస్తుల సామ్రాజ్యాలు వారసులకు ఇవ్వలేకపోతున్నారు. మరికొన్ని కుటుంబాల్లో అయితే వారసులకు సరైన అవగాహన, శ్రద్ధ లేకపోవడం కూడా కారణం అవుతోంది. యుఒబి ప్రైవేట్‌బ్యాంకు,బోస్టన్ కన్సల్టింగ్‌గ్రూప్, నేషనల్‌యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్‌లు సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో ఎంతో ఒత్తిడి వస్తే తప్ప ఫ్యామిలీ బిజినెస్‌లు విస్తరణపరంగా లేవని వెల్లడించాయి. కొన్ని కుటుంబాల్లో అయితే న్యాయపరమైన చిక్కుల్లో ఉన్నాయి. ఆస్తులు స్తంభనకు గురవుతున్నాయి.ప్రైవేటు సంపద మొత్తం 2029 నాటికి 99 లక్షలకోట్ల డాలర్లకు చేరుకోగలదని అంచనా. మొత్తం 228 హెచ్‌ఎన్‌ఐలను ఏడు ఆసియన్ మార్కెట్లలో సర్వేచేస్తే మొత్తం 46 కుటుంబ బిజినెస్‌లలో 91శాతం మంది తమ కుటుంబంలోనే లీడర్‌షిప్ ఉండాలని కోరుకుంటున్నారు. 28శాతం మంది వారసులకు ఆసక్తిలేదని, 24 శాతం మంది వారసులు బిజినెస్ నిర్వహణకు సిద్ధం కాలేదని తేలింది.

28శాతం మంది బిజినెస్ లీడర్లుమాత్రం తాము ఎవరికి ఇవ్వాలనేది కూడా చెప్పలేదు. బోస్టన్‌గ్రూప్ సర్వేప్రకారం ప్రైవేటు సంపద భారీగానే పెరుగుతూ వస్తోంది. సింగపూర్‌కు 765 బిలియన్ డాలర్లు వస్తే హాంకాంగ్ 975 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఈ మొత్తంలో 80శాతం ఇతర ఆసియా దేశాలనుంచే వస్తోంది. వారసులపై సరైన నిర్ణయాలుతీసుకోక పోవడంవల్ల ఎక్కువ కుటుంబ బిజినెస్‌లు న్యాయవివాదాల్లోను, అతితక్కువ పరివర్తన దశలోను ఉన్నాయి. ఈతరుణంలో ఫ్యామిలీ బిజినెస్ బిలియనీర్లు అప్రమత్తం కావాల్సిన అవసరం ఎంతో ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

బిజినెస్ వ్యవహారాలను అప్పగించడంలో కొన్ని ఫ్యామిలీ గ్రూప్‌లు ఆరోగ్యసంక్షోభంకారణంగాను అప్పగించలేదు. 43శాతం మంది మాత్రం పరిస్థితులు డిమాండ్‌చేస్తే బిజినెస్‌బాధ్యతలు తమ వారసులకు అప్పగించాల్సి ఉంటుందని వెల్లడించారు.

# టాటాట్రస్టుల్లో నెవెల్లీటాటా, భాస్కర్‌భట్‌ల నియామకం

### నియామక విధానంపై నిరసన తెలిపిన వేణుశ్రీనివాసన్



**ముంబయి, నవంబరు 12:** టాటాట్రస్టుల్లో బోర్డు సభ్యుల నియామకాల్లో వివాదాలు తారస్థాయికి చేరుతున్నాయి. మెహ్లీమిస్త్రీకి శాశ్వత నియామకం రద్దయిన తర్వాత మళ్లీట్రస్టులో నియామకాలు వివాదం అవుతున్నాయి. ఇపుడు రతన్‌టాటా ట్రస్టులో వేణుశ్రీనివాసన్‌కూడా ట్రస్టుసభ్యులుగా ఉన్నారు. ట్రస్టు వైస్‌ఛైర్మన్‌కూడా అయిన ఆయన నెవెల్లీ టాటా, భాస్కర్‌భట్‌ల నియామకానికి అనుసరించిన విధానాన్ని వ్యతిరేకించారు. అజెండాల్లో ఈ అంశాలు లేవని, నెవెల్లీ, భట్‌లు సర్ దొరాబ్జీ టాటాట్రస్టుల్లో బోర్డు సభ్యుల్లో నియమితులు కావడం నిబంధనలకు విరుద్ధమనిఅన్నారు. సర్‌రతన్‌టాటా ట్రస్టు, సర్ దొరాబ్జీ టాటా ట్రస్టులు టాటాట్రస్టుల్లో రెండు అతిపెద్ద కుటుంబ ట్రస్టులని చెప్పాలి. టాటాసన్స్‌లో ఈ రెండు ట్రస్టులు 51శాతం వాటాలతో ఉన్నాయి. అజెండాలోలేని అంశాన్ని తీర్మానించే సమయంలో సమగ్రచర్చలు జరగాల్సి ఉంటుందని, ఏకపక్షంగా తీర్మానాలు చెల్లుబాటుకావని సమావేశంలో వాదించినట్లు సమాచారం. ముందు ఎస్‌డిటిటి సమావేశంతర్వాత ఎస్ఆర్‌టిటి సమావేశాలు జరిగాయి. మహారాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన సెప్టెంబరు ఒకటవ తేదీ ఆర్డినెన్స్ ప్రకారం ట్రస్టీల కాలపరిమితి 3ఏళ్లవరకూ ఉంటుంది. జీవితకాల ట్రస్టీల సంఖ్యమాత్రం పరిమితంగానే ఉంటుంది. ఎస్‌డిటి సమావేశంలో న్యాయవాది ట్రస్టీ డేరియస్ ఖంబాట్టా, ప్రమిత్‌ఝవేరీలు నెవిల్లీ టాటా, భాస్కర్ భట్‌ల నియామకాలను ప్రతిపాదించారు. సభ ట్రస్టు సభ్యుడు విజయ్‌సింగ్ ముందు మౌనంగానే ఉన్నా తర్వాత అంగీకరించారని సమాచారం. ఎగ్జిక్యూటివ్ కమిటీని రద్దుచేసి ఛైర్మన్ నోయిల్‌టాటాకే మొత్తం అధికారాలను కట్టబెడుతూ తీర్మానించారు. ఈ కమిటీలో వేణుశ్రీనివాసన్, విజయ్‌సింగ్, నోయల్ టాటా, మెహ్లిమిస్త్రీలు సభ్యులుగాఉన్నారు. ఇక రతన్‌టాటా ట్రస్టు సమావేశంలో డారియస్ ఖంబాట్టా, జెహంగీర్, వీరిద్దరి నియామకాలు ప్రతిపాదించారు. దీనితో వేణుశ్రీనివాసన్ వ్యతిరేకించినట్లు అజెండాలోలేని అంశమని స్పష్టం చేసినటస్లు సమాచారం. ఈ తీర్మానం 'ఇతరత్రా ఏ అంశం అయినా' అన్న ప్రాతిపదికన ప్రవేశపెట్టారని ఆయన నిరసన తెలిపినట్లు సమాచారం.

# మూడోరోజూ లాభాల్లో స్టాక్ సూచీల ర్యాలీ

### బీహార్ ఎగ్జిట్‌పోల్స్ సెంటిమెంట్ మద్దతు



**ముంబయి, నవంబరు 12:** దేశీయ ఈక్విటీ సూచీలు మూడోరోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. నిఫ్టీ 25,850 మార్కు ఎగువన స్థిరపడింది. అమెరికా భారత్‌లమధ్య వాణిజ్య డీల్‌పై సానుకూల స్పందనలు రావడంతో ఇన్వెస్టర్ సెంటిమెంట్ బలపడింది. దీనికితోడు బీహార్ ఎగ్జిట్‌పోల్స్‌లో ఎన్డీయే దూకుడు ఉన్నట్లు రావడంతో స్టాక్‌సూచీలు మరింతగాపెరిగాయి. ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 595.19 పాయింట్లుపెరిగి 84,466.51 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 180.85 పాయింట్లుగెలిచి 25,875.80 పాయింట్లవద్ద స్థిరపడింది సెన్సెక్స నిఫ్టీలు రెండూ కూడా 1.50 శాతంచొప్పున పెరిగాయి. ఇక బిఎస్ఇమిడ్‌క్యాప్‌సూచీ 0.44శాతంపెరిగితే స్మాల్‌క్యాప్‌సూచీ కూడా 0.76శాతం పెరిగింది. మార్కెట్ సెంటిమెంట్ బలంగా కనిపించింది. సూచీలపరంగా చూస్తే నిఫ్టీ ఐటి సూచీ 2.04శాతం, ఆటో సూచీ 1.24శాతం, ఫార్మాసూచీ 1శాతంచొప్పున నిఫ్టీలో ర్యాలీతీసాయి. ఇక రియాల్టీ సూచీ 0.49శాతం, మెటల్‌సూచీ 0.16శాతం చొప్పున క్షీణించాయి. 10ఏళ్ల యుఎస్ బాండ్ లు 0.32శాతం క్షీణించి 6.478శాతంగామాత్రమే ఉంది. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 88.50వద్ద ముగిసాయి. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ డిసెంబరు 5 నాటికి 1,24,307 రూపాయలుగా ఉంది. కమోడిటీ పరంగాచూస్తే బ్రెంట్‌ముడిచమురు 57 సెంట్లు తగ్గి 65.59 డాలర్లుగా నడిచాయి. ఇక గ్లోబల్ మార్కెట్లలోయూరోపియన్ ఎగువన ముగిసాయి. అమెరికా ప్రభుత్వషట్‌డౌన్‌కు తెరపడటంతో యూరో సూచీలన్ని లాభాల్లోనే ముగిసాయి. జర్మనీ ద్రవ్యోల్బణం 2.3శాతంగా అక్టోబరులో ఉంది. వినియోగరంగ ధరలప్రకారంచూస్తే యూరోపియన్ యూనియన్ దేశాల్లో 2.4శాతంగా రిటైల్‌ద్రవ్యోల్బణం నమోదయింది. ఇసిబి వడ్డీరేట్లను స్థిరంగానే కొనసాగించింది. ఆసియా మార్కెట్లు ఎగువన ముగిసాయి. ఆసియా దేశం అమెరికా షట్‌డౌన్‌కు తెరపడుతుండటంతో సూచీలు వడివడిగా కదిలాయి. ఇక అమెరికా డౌజోన్స్ సూచీ ర్యాలీ తీసింది. నాస్‌డాక్ కాంపోజిట్‌లో మాత్రం ఇన్వెస్టర్లు టెక్నాలజీ స్టాక్స్ నుంచి విత్‌డ్రాచేసారు. 30స్టాక్ డౌజన్స్ 559.33 పాయింట్లుపెరిగింది. ఎస్‌అండ్‌పి500 కూడా 0.21శాతంపెరిగింది. టెక్నాలజీ హెవీస్టాక్స్ ఉన్న నాస్‌డాక్ 0.25శాతం నష్టపోయింది.

## దిగివచ్చిన రిటైల్‌ద్రవ్యోల్బణం

### ఆహారద్రవ్యోల్బణం మరింతగా తగ్గుదల

**న్యూఢిల్లీ, నవంబరు 12:** రిటైల్ ద్రవ్యోల్బణం అక్టోబరునెలలో 0.25శాతంగా నమోదయింది. గతనెలలో 1.54శాతం ఉన్న ద్రవ్యోల్బణం సానుకూల గణాంకాలతో దిగివచ్చిందని కేంద్ర అర్థగణాంకశాఖ పథక నిర్వహణశాఖ వెల్లడించింది. ఆహార ధరలు రికార్డుస్థాయిలో తగ్గాయి. ఇటీవలి జిఎస్టీ సేవల తగ్గింపు, హేతుబద్ధీకరణతో విభిన్నరంగాల్లో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆహారద్రవ్యోల్బణం అక్టోబరులో మైనస్ 5.02శాతంకు వచ్చింది. గ్రామీణప్రాంతాల్లో మనస్ 4.85శాతం, పట్టణప్రాంతాల్లో మైనస్ 5.18శాతం చొప్పున నమోదయింది. ప్రస్తుత కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ సిరీస్‌లో అక్టోబరులోనే ఆహార ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గింది. ఇక హౌసింగ్ ద్రవ్యోల్బణం 2.96శాతంగా ఉంది. ఇక విద్యారంగపరంగా గ్రామీణ పట్టణప్రాంతాల్లో స్వల్పంగా తగ్గాయి. 3.49శాతం నమోదయింది. అదే సెప్టెంబరులో 3.44 శాతంగా ఉంది. ఆరోగ్యరంగపరంగా ద్రవ్యోల్బణం 3.86శాతంగా ఉంది.

సెప్టెంబరులో ఉన్న 4.39శాతంనుంచి గణనీయంగా తగ్గింది. రవాణా, కమ్యూనికేషన్ రంగంలో 0.94 శాతంగా ఉంది. ఖర్చులు తగ్గడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఇంధనం, విద్యుత్ పరంగా స్థిరంగా 1.98శాతంవద్దనే ఉంది. ఇక రాష్ట్రాలపరంగాచూస్తే కేరళలో అత్యధికంగా 8.56శాతంగా ఉంది. జమ్ముకాశ్మీర్‌లో 2.95శాతం, కర్ణాటకలో 2.34 శాతంగా ఉంది. ఇక ఢిల్లీ, అస్సాం, జార్ఖండ్, బీహార్‌లలో తక్కువ స్థాయిలోనే రిటైల్‌ద్రవ్యోల్బణం నమోదయింది. మైనస్ 1.97శాతంగా ఉంది. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్‌లో మైనస్ 1.71శాతం, మధ్యప్రదేశ్‌లో మైనస్ 1.62శాతంగా నడిచింది.

## దలాల్‌స్ట్రీట్‌లోకి భారీ డిమాండ్‌తో 'గ్రో' ఎంట్రీ!




**ముంబయి, నవంబరు 12:** 'గ్రో' కంపెనీ ఐపిఒ బుధవారం దలాల్‌స్ట్రీట్‌లోకి వచ్చింది. ఇప్పటికే అంచనాలకు మించి 17.60 రెట్లు అధిక బిడ్లను అందుకున్న కంపెనీ ఇష్యూధరను రూ.100గా నిర్ణయించింది. గ్రో మార్కెట్‌ప్రీమియం ట్రేడింగ్‌లో స్టాకును 4శాతం ప్రీమియంకకు లిస్టింగ్‌చేసింది. ఐపిఒ 6632.30 కోట్లుగా ఉంది. మొత్తంగా 6,41,87,00400 షేర్లకు బిడ్లు వచ్చాయి. అయితే కేవలం 36,47,76,528 షేర్లకు మాత్రమే ఐపిఒ ఉంటుంది. సంస్థాగత ఇన్వెస్టర్లు 22.02 రెట్లు కొనుగోళ్లు జరిపితే ఇతర ఇన్వెస్టర్లు 14.20 రెట్లు ఇన్వెస్ట్‌మెంట్ చేసారు.

రిటైల్ ఇన్వెస్టర్లుకూడా 9.43రెట్లు కొనుగోళ్లు జరిపినట్లు అంచనా. తాజా ఈక్విటీ మొత్తం రూ.1060 కోట్లుగా ఉంది. ఆఫర్‌ఫర్ సేల్‌కింద 5572.30 కోట్లు ఉంటుందని కంపెనీ చెపుతోంది. పీక్ 15 భాగస్వాములు రిబ్బిట్ క్యాపిటల్ ఫైవ్, సీక్వోయా క్యాపిటల్ గ్లోబల్ గ్రోత్‌ఫండ్-3 ఇతర సంస్థలు ఇప్పటికే ఇన్వెస్టర్లుగా ఉన్నాయి. గ్రోబిజినెస్ విస్తరణకు ఈ నిధులు వెచ్చిస్తారు. రూ.225 కోట్లు బ్రాండ్ బిల్డింగ్, మార్కెట్ పనితీరు పెంచుకోడానికి ఖర్చవుతుంది. 205కోట్ల ఎన్‌బిఎఫ్‌సికి కేటాయిస్తారు. గ్రో క్రెడిట్‌సెర్వ్ టెక్నాలజీకి ఈనిధులు వెచ్చిస్తారు. మరో 167.5కోట్లు ఫండ్ మార్జిన్ ట్రేడింగ్ ఆపరేషన్స్‌లో ఉంటాయి. గ్రో ఇన్వెస్ట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఖర్చవుతాయి. ఇక 152.5 కోట్లు క్లౌడ్, మౌలికవసరుల అప్‌గ్రేడేషన్ కోసం కేటాయించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

# విఎంఆర్‌డిఏ చైర్మన్‌ను కలిసిన మాదిగ కార్పొరేషన్ చైర్మన్



విశాఖపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త
విఎంఆర్‌డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్‌ని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. నగర పర్యటనలో భాగంగా విశాఖకి వచ్చిన ఈమె విఎంఆర్ డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్‌ని కలిసి, 10వ పేజిలో



రూ.6 కోట్ల వ్యయంతో

# బాలికల వసతి గృహం

శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త
మహారాణిపేటలో 6 కోట్ల రూపాయల వ్యయంతో సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహ నిర్మాణం కొరకు స్థానిక ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ 10వ పేజిలో

# భాగస్వామ్య సదస్సుకు విశాఖ సన్నద్ధం



10లో

## సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం



10లో

ఈనెల 14, 15 తేదీల్లో ఏపీ ప్రభుత్వం సీఐఐ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహణ .. దేశ, విదేశాల నుంచి హాజరు కానున్న వివిధ సంస్థల ప్రతినిధులు ..పెట్టుబడిదారులతో భేటీ కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు .. నాలుగు రోజుల పాటు విశాఖలోనే సీఎం చంద్రబాబు.. ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరిగేలా సదస్సుకు భారీ ఏర్పాట్లు ..ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల మీదుగా 14న ప్రారంభం కానున్న సదస్సు

# సీఎం చంద్రబాబుతో భారత్ ఫోర్జ్ వైస్‌చైర్మన్ అమిత్ కల్యాణి భేటీ

షిప్ బిల్డింగ్, ఎలక్ట్రానిక్స్, పర్యాటక రంగాల్లో పెట్టుబడులకు ఆసక్తి.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించిన సీఎం





విశాఖపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త
సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో నౌకా నిర్మాణంతో పాటు పర్యాటక ప్రాజెక్టులు చేపట్టేందుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడుల సదస్సు కోసం విశాఖ చేరుకున్న సీఎంతో ప్రముఖ పారిశ్రామిక దిగ్గజ కంపెనీ భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కల్యాణి భేటీ అయ్యారు. రాష్ట్రంలో షిప్ బిల్డింగ్ తో పాటు అడ్వాన్స్డ్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిపై ఆసక్తి గా ఉన్నామని భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కల్యాణి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వెల్లడించారు. ఏపీలో నౌకా నిర్మాణంతో పాటు ఎలక్ట్రానిక్స్ రంగంలో అడ్వాన్స్డ్ ఉత్పత్తుల తయారీకి సంబంధించి పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నామని అమిత్ కల్యాణి సీఎంకు వివరించారు. తిరుపతి సమీపంలో అడ్వాన్స్డ్ ఎలక్ట్రానిక్ సెన్సార్ల ఉత్పత్తిని చేపట్టాలని భావిస్తున్నట్టు ఆయన తెలిపారు. అలాగే పర్యాటక రంగంలోనూ కొన్ని ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్టు అమిత్ కల్యాణి సీఎంకు తెలిపారు. గండికోట వద్ద రివర్ క్రూయిజ్ ప్రాజెక్టును చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామని ముఖ్యమంత్రికి స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన 10వ పేజిలో

తాండవ రిజర్వాయర్‌లో

# 10 లక్షల చేప పిల్లల విడుదల

తాండవ రిజర్వాయర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం : స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



10లో

పార్ట్‌నర్ షిప్ సమ్మిట్‌కు ముందే

# విశాఖలో ఐటి కంపెనీల జాతర



10లో

నేడు 4 ఐటి కంపెనీలకు మంత్రి లోకేష్ చేతులమీదుగా భూమిపూజ.. రహేజా గ్రూప్ ఐటి స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టుకూ నేడు శ్రీకారం
వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్

# పేదవారి సొంత ఇంటి కళ నెరవేర్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం



11లో

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ



10లో



రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

అగనంపూడి, ప్రభాతవార్త
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే తల్లా రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. లుపిన్ ఫార్మా సిఎస్ఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రోగులు వెయిటింగ్ హాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమం ముఖ్యగదిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ. గాజువాక నియోజవర్గానికి ఎంతో విశిష్ట సేవలు అందిస్తున్న అగనంపూడి ఆసుపత్రి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి నాయకత్వం, ఆరోగ్యశాఖ మంత్రి సత్యదేవ్, యువ నాయకుల లోకేష్ బాబు ప్రజలకు మరిగిన వైద్య సేవలు అందించే ఉద్దేశంతో సీఎం రిలీఫ్ ఫండ్, ఎన్టీఆర్ వైద్య శాఖ అనేక నిధులు కేటాయిస్తున్నారని, తెలిపారు. వచ్చే సంవత్సరం జనవరి లో హాస్పిటల్ న్యూ బిల్డింగ్ ఓపెనింగ్ అయ్యేటట్లుగా అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా డాక్టర్స్ విధులు నిర్వహించాలని సూచించారు. సేవ భావంతో పనిచేస్తే ప్రజలకు 10వ పేజిలో

# సిఐఐ సమ్మిట్‌కు గ్రేటర్ సర్వం సిద్ధం..

దేశ,విదేశాల అతిథులను ఆకర్షించేలా నగరాభివృద్ధి, సుందరీకరణ.. దేశంలోనే మొట్టమొదటి జీరో వేస్ట్ మోడల్ కార్యక్రమానికి శ్రీకారం : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్




విశాఖపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త
విశాఖ వేదికగా ఈ నెల 14,15 తేదీల్లో జరుగనున్న 30వ సిఐఐ భాగస్వామ్య సదస్సుకు జీవీఎంసీ చేపట్టిన ఏర్పాట్లను సర్వం సిద్ధం చేయడమైనదని, పరిశుభ్రత ప్రాధాన్యత దిశగా దేశంలోనే మొట్టమొదటి జీరో వేస్ట్ మోడల్ కార్యక్రమంగా ఈ సదస్సు నిర్వహించబడుతుందని, దేశ, విదేశాల నుండి పారిశ్రామికవేత్తలు, అతిథులు, ప్రతినిధులు ఈ పెట్టుబడుల సదస్సుకు 10వ పేజిలో

# 14న ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ విశాఖ రాక

విశాఖపట్నం, నవంబరు 12, ప్రభాతవార్త
ఈ నెల 14న ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ విశాఖపట్నం రానున్నారు. ఈ నెల 14వ తేదీన ఉదయం 8.30 గంటలకు విశాఖపట్నం చేరుకొని అక్కడ నుండి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌కు చేరుకుంటారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలసి ఇంజనీరింగ్ గ్రౌండ్‌లో అల్పాహార విందులో పాల్గొంటారు. అనంతరం ఉదయం 8.55 గంటలకు 30వ సిఐఐ పార్ట్ నర్షిప్‌లో పాల్గొంటారు. అదే రోజున ఉదయం 11.15 గంటలకు బయలుదేరి ఐఎన్ఎస్ డేగ చేరుకొని అక్కడ నుండి ఢిల్లీ బయలుదేరి వెళతారు. 10వ పేజిలో

# పెన్‌స్టేట్ వర్సిటి బృందం గీతం సందర్శన



(ప్రభాతవార్త విశాఖపట్నం)
అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఒక్కటైన పెన్‌స్టేట్ విశ్వ విద్యాలయం అకడమిక్ నిపుణుల బృందం బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. పెన్‌స్టేట్ విశ్వవిద్యాలయం అడ్మిషన్ల అసోసియేట్ డైరెక్టర్ అమందాఎల్ మోర్, గ్లోబల్ ఎంగేజ్‌మెంట్ కోఆర్డినేటర్ ఎండీ మొనిహన్, మార్కెటింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రే.వెంకటరామన్‌లు గీతంలోని పలు విభాగాలను సందర్శించారు. అనంతరం గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావుతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలను అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. బోధన, పరిశోధన అంశాలలో పరస్పర సహకారంతో పాటు ఉమ్మడిగా పిజి,యుజి కోర్సులను ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ విభాగాలలో అందించడానికి రెండు విశ్వవిద్యాలయాల మధ్య సంబంధాలు ఉపయోగపడగలవని 10వ పేజిలో

# తాండవ రిజర్వాయర్‌లో..

నర్సీపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త

మత్స్యశాఖ ఆధ్వర్యంలో తాండవ రిజర్వాయర్‌లో చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత గంగమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించి, అనంతరం స్పీకర్ అయ్యన్న, కలెక్టర్ విజయకృష్ణన్ కలిసి తాండవ నీటిలో 10 లక్షల చేప పిల్లలను (ఫింగర్లింగ్స్) వదిలారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, తాండవ రిజర్వాయర్‌ను అన్ని విధాల అభివృద్ధి చేసి, రైతులు మరియు మత్స్యకారులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. మన పూర్వీకులు ఎంతో దూరదృష్టితో నిర్మించిన ఈ రిజర్వాయర్ ద్వారా సుమారు 53 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గంతో పాటు పాయకరావుపేట, కోటవురట్ల, కోటనందూరు, తుని వరకు రైతాంగం ఈ రిజర్వాయర్‌పై ఆధారపడి ఉన్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రిజర్వాయర్ నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, కనీసం గేట్లకు పడిన కన్నాన్ని కూడా పూడ్చలేని దుస్థితిలో గత పాలన సాగిందని ఆయన విమర్శించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఎన్నికైన రిజర్వాయర్ కమిటీ సభ్యులు (324 మంది) రిజర్వాయర్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. నాతవరం నుండి తాండవ జంక్షన్ వరకు ఉన్న జెర్రిమేన్ రోడ్డును గతంలో పట్టించుకోలేదన్నారు. తాను ప్రత్యేక చొరవ తీసుకుని ఆ రోడ్డును ఆర్‌అండ్‌బి శాఖకు బదిలీ చేయించానని, రూ. 6.36 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఒకటి రెండు నెలల్లో నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, జంక్షన్ నుండి ప్రాజెక్ట్ స్పిల్‌వే వరకు ఉన్న రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్లు అవసరమని అధికారులు చెప్పారని, ఈ నిధులను సీఎస్ఆర్ (గ్రాంట్) ద్వారా సమీప ఫ్యాక్టరీల నుండి సేకరించి, రోడ్డు నిర్మాణం పూర్తి చేయడానికి సంపూర్ణంగా కృషి చేస్తానని స్పీకర్ తెలిపారు. రిజర్వాయర్‌పై ఆధారపడి 14 గ్రామాల మత్స్యకారులు జీవిస్తున్నారని, వారికి లబ్ది చేకూర్చేందుకే 10 లక్షల చేప పిల్లలను వదిలామన్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే 62 మంది లబ్ధిదారులు ఈ పెన్షన్ పొందుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, ఆర్డీవో వివి రమణ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, తాండవ డి ఈ అనూరాధ, ఎఫ్ డి ఓ నాగమణి, నాతవరం ఇన్చార్జి ఎమ్మార్వో మహేష్, ఉమ్మడి విశాఖ జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు పి.లక్ష్మణరావు, అనకాపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి పి విజయ, స్థానిక నాయకులు, అధికారులు, రిజర్వాయర్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ

(ప్రభాతవార్త గాజువాక)



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా బుధవారం పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ ఎదురుగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం కార్యాలయం నుంచి బైక్ ర్యాలీతో ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకొని... ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి బీసీ రోడ్డు, కొత్త గాజువాక, పాత గాజువాక, చినగంట్యాడ మీదగా ఎమ్మార్వో కార్యాలయం వరకు బైక్ ర్యాలీగా వెళ్లి తిప్పల నాగిరెడ్డి, తైనాల విజయకుమార్, ఉరుకూటి అప్పారావుతో కలిసి ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్లు మొహమ్మద్ ఇమ్రాన్, ఉరుకూటి చందు, గుడివాడ లతీష్, మార్టుపూడి పరదేశి, పల్లా చిన్నతల్లి, రాజాన వెంకటరావు, గొర్లె, ధర్మాల శ్రీను, మద్దాల అప్పారావు, పెదిరెడ్ల ఈశ్వరరావు, పల్లా సురేష్, సంఘాని నూకరాజు, పోతిన అలీ, గొందేసి శ్రీనివాస రెడ్డి, మంత్రి శంకర్ నారాయణ, రావాడ శివ, పూర్ణానంద శర్మ, చేగొండి శ్రీనివాస రావు, బొడ్డ గోవింద్, జీలకర్ర నాగేంద్ర, సిరట్ల వాసు, గొందేసి మహేష్ రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసరాజు, పిట్టా రెడ్డి, సుమన్, వెంకటేష్, అవినాష్, కృష్ణ, యువకులు పాల్గొన్నారు.

## సిఐఐ సమ్మిట్‌కు గ్రేటర్ సర్వం సిద్ధం..

9వ పేజీ తరువాయి

విచ్చేయుచున్నందున వారిని ఆకట్టుకునేలా విశాఖ నగరాన్ని దీర్ఘకాలిక పద్ధతిలో మరింత అభివృద్ధి పరుస్తూ, సుందరీకరణ పనులతో తీర్చిదిద్దడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిత్యం స్వచ్ఛతకు, పరిశుభ్రతకు ప్రాధాన్యతని స్తున్నారని, ఆ దిశగా ఆయన ఆదేశాల మేరకు విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ సదస్సును "జీరో వేస్ట్ మోడల్ "కార్యక్రమంగా శ్రీకారం చుట్టి దేశంలోనే మొట్టమొదటి కార్యక్రమంగా చేపడుతున్నామని, ఉత్పత్తి అయ్యే అన్ని రకాల వ్యర్థాలను 100 శాతం రీసైకిల్ చేసి పునర్వినియోగం చేయనున్నామని, అలాగే ప్రాంగణం సమీపంలో ఆన్ సైట్ కంపోస్ట్ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని అలాగే ఈ కార్యక్రమం దేశంలో మొట్టమొదటి కార్యక్రమంగా విశాఖ నగరంలో జరుపుతున్నందున, ఇకపై విశాఖ నగరంలో జరుపుకోబోయే అన్ని కార్యక్రమాలు జీరో వేస్ట్ కార్యక్రమాలుగా ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. విశాఖ నగర అభివృద్ధి, సుందరీకరణ పనులను జీవీఎంసీ చేపట్టి పూర్తిచేసిన పనులను కేవలం సిఐఐ భాగస్వామ్య సదస్సు కొరకు మాత్రమే కాకుండా త్వరలో విశాఖలో జరుగనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, మిలాన్, నేవీ డే, తదితర కార్యక్రమాల కొరకు విశాఖ నగరం సుందరీకరణతో సిద్ధంగా ఉండేలా దీర్ఘకాలిక కార్యాచరణ చేపట్టి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడమైనదన్నారు. ముఖ్యంగా విశాఖ నగరానికి విచ్చేస్తున్న సందర్శకులు, విహారయాత్రికులు, అతిథులు బీచ్ ను సందర్శిస్తున్నందున బీచ్ రోడ్డు, ఫుట్ పాత్ లను, అందమైన మొక్కలతో పచ్చదనంతో సెంటర్ మీడియన్ లను, విద్యుత్ కాంతులను, రాత్రిపూట కూడా ఎక్కువ కాంతినిచ్చేలా ఆర్కే బీచ్ లో నాలుగు అతిపెద్ద బీచ్ సాండ్ పోల్స్‌లను ఏర్పాటుచేసి రంగు రంగుల విద్యుత్ దీపాలతో బీచ్ ని సుందరంగా తీర్చిదిద్దడమైనదన్నారు.



### రెండో రోజు పోస్టల్ టేబుల్ టెన్నిస్ క్రీడలు

విశాఖపట్నం, నవంబర్ 12 ప్రభాతవార్త

పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో 40వ అఖిలభారత తపాలా టెన్నిస్ టోర్నమెంట్ మూడవ రోజు పోటా పోటీగా జరిగాయి. మంగళవారం ఎంవిపి కాలనీ ఎస్ 3 స్పోర్ట్స్ రెనాలో ఈనెల 10న తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. మిక్సిడ్ డబుల్ ఈవెంట్, ఉమెన్స్ డబుల్ ఈవెంట్ నిర్వహించారు.


### రేపు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా వ్యవసాయ రుణ అవగాహన

(ప్రభాతవార్త విశాఖపట్నం)

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయంలో ఈ నెల 14న విశాఖ పట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, పార్వతీపురం జిల్లాల్లో ఉన్న అన్ని శాఖల్లో మెగా వ్యవసాయ రుణ అవగాహన కార్యక్రమం నిర్వహించనుంది. రైతులు, వ్యవసాయాధారిత వ్యాపారులకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న వివిధ రుణ ఉత్పత్తులపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం. వీటిలో సెంట్ కోల్డ్ స్టోరేజ్, సెంట్ కిసాన్ కుసుమ, సెంట్ పోల్ట్రీ, సెంట్ ఎస్ హెచ్ జి/జెఎల్ జి ఎల్ ఎల్ ఎ, ఎఐఎఫ్, సెంట్ ఫుడ్ ప్రాసెసింగ్, సీకేసీసీ తదితర పథకాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ప్రధాన రుణ మంజూర్లు చేసి, అవసరమైన రుణ పెట్టుబడులను కూడా చేస్తుంది. అన్ని రైతులు, వ్యవసాయ వ్యాపారులు, స్వయంసహాయక సంఘాలు, ఇతర భాగస్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొని, బ్యాంకు అందించే సదుపాయాల నుండి గరిష్ట లాభం పొందాలని సాదరంగా ఆహ్వానించబడుతున్నారు. మరిన్ని వివరాల కోసం, దయచేసి మీ సమీప సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను సందర్శించండి. కాకినాడ జిల్లా రౌతులపూడి శాఖ !! సమీపంలోని శాఖను సంప్రదించవచ్చును లేదా మా టోల్ ఫ్రీ నంబర్ 1800 3030 ను సంప్రదించవచ్చునని బ్యాంకు అధికారులు తెలిపారు.

### దక్షిణ నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్, వార్డ్ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం

విశాఖపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గంలో ఆయా వార్డులకు సంబంధించి క్లస్టర్ ఇన్చార్జ్, వార్డు అధ్యక్షుల పదవులకు ప్రమాణ స్వీకార కార్యక్రమం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగింది. టీడీపీ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్, ఆర్గనైజ్ కోఆర్డినేటర్ సీతంరాజు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో పలు వార్డుల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులకు ప్రమాణ స్వీకారం చేశారు. ఒకటో నెంబర్ క్లస్టర్ ఇన్చార్జిగా షేక్ జుబేర్, కో క్లస్టర్ ఓంకార్ సాయి విశాల్, రెండో నెంబర్ క్లస్టర్ దాసన్న సత్యనారాయణ, కో క్లస్టర్ మండపాటి వెంకట సత్య భవాని, మూడో నెంబర్ క్లస్టర్ పుక్కళ్ల రాజేశ్వరి, కో క్లస్టర్ వేణు యానగి, నాలుగో నెంబర్ క్లస్టర్‌గా విల్లూరి తిరుమల, కో క్లస్టర్ బంటుపల్లి శ్రీనివాస రావు, ఐదో నెంబర్ క్లస్టర్ విల్లూరి భాస్కరరావు, కో క్లస్టర్ ముస్నం బాలాజీ, ఆరో నెంబర్ క్లస్టర్ వాసు పల్లి దానయ్య, కో క్లస్టర్ ఎం సునీత, ఏడో నెం బర్ క్లస్టర్‌గా కేదారి లక్ష్మి, కో క్లస్టర్‌గా పెనుమల్ల వెంకట రామారెడ్డి, 8 నెంబర్ క్లస్టర్ బంగారు రవిశంకర్ కో క్లస్టర్ కొండ చిన్న, తొమ్మిదవ నంబర్ క్లస్టర్ పోలిపల్లి జ్యోతి, కో క్లస్టర్ పెంటపల్లి సత్యనారాయణ, పదో నెంబర్ క్లస్టర్ ఉరికిటి నారాయణ రావు, వెంకటేశ్వర్లు కో క్లస్టర్ రావి వెంకటేశ్వర్లు, 11 నెంబర్ క్లస్టర్ వానపల్లి గాయత్రి ఫణి కుమారి, కో క్లస్టర్ పల్లా నగేష్, 12వ నెంబర్ క్లస్టర్ గొలగాని వీరారావు, కో క్లస్టర్ పీతల పోల రావులు ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించారు. వార్డు అధ్యక్షులుగా...27వ వార్డ్ అధ్యక్షుడిగా అల్లూరి సత్యనారాయణ రెడ్డి, 29వ వార్డు అధ్యక్షుడిగా కందిపిల్లి సతీష్ కుమార్, 30 అధ్యక్షుడిగా దోకర రమణ, 31వ వార్డ్ అధ్యక్షుడిగా బత్తిన వెంకట సత్య నవీన్ కుమార్, 32వ వార్డు అధ్యక్షుడిగా దాసరి దుర్గారెడ్డి, 33 వ వార్డు అధ్యక్షుడిగా కర్రి నీలకంఠం రావు, 34వ వార్డు అధ్యక్షుడిగా వాసుపల్లి రామ్ కుమార్, 35 వ వార్డు అధ్యక్షుడిగా, బొత్స రాముదెడ్డి, 36వ అధ్యక్షుడిగా, కోడూరు శివయ్య, 37వ అధ్యక్షుడిగా పిల్ల తాతయ్యలు, 38వ వార్డు అధ్యక్షుడిగా మజ్జి త్రినాధరావు, 39వ వార్డు అధ్యక్షుడిగా మైలపల్లి శ్రీనివాసరావు, 41 వార్డ్ అధ్యక్షుడిగా ఐతి మధుబాబులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. దక్షిణ నియోజకవర్గం బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జులు ప్రమాణస్వీకారం చేశారు.

# సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం



విశాఖపట్నం, నవంబరు 12, ప్రభాతవార్త

విశాఖ జిల్లాలో సిఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ 2025 కార్యక్రమాలలో భాగంగా బుధవారం సాయంత్రం నగరానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి స్థానిక నేతలు, అధికారుల నుంచి ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన వారిలో జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హోం శాఖామంత్రి వంగలపూడి అనిత, ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర, పార్లమెంట్ సభ్యులు ఎమ్.శ్రీ భరత్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, వంశీకృష్ణ శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణ బాబు, గంటా శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, మరియు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, వియంఆర్డీఏ చైర్మన్ ప్రణవ గోపాల్ ఇతర అధికారులు. పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

# పార్టనర్ షిప్ సమ్మిట్‌కు ముందే..

(ప్రభాతవార్త విశాఖపట్నం)

విశాఖపట్నంలో ఈనెల 1415 తేదీల్లో పార్టనర్ షిప్ సమ్మిట్ - 2025ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో అంతకు ఒకరోజు ముందే అక్కడ పలు ఐటి కంపెనీలకు మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేయనున్నారు. భాగస్వామ్య సదస్సులో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో భారీఎత్తున పెట్టుబడులు రానుండగా, 13వ తేదీన నాలుగు ఐటి కంపెనీలతో పాటు రహేజా ఐటి స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్టు, వరల్డ్ ట్రేడ్ సెంటర్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో తమ డెవలప్ మెంట్ సెంటర్లను నెలకొల్పేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. టిసిఎస్ ద్వారా 12వేల ఉద్యోగాలు, కాగ్నిజెంట్ ద్వారా 8వేల ఉద్యోగాలు లభించనున్నాయి. మంత్రి లోకేష్ కృషితో గూగుల్ సంస్థ అమెరికా వెలుపల ప్రపంచంలోనే అతిపెద్ద ఎఐ హబ్ ను రూ.1.35లక్షల కోట్లతో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విశాఖపట్నంపై జాతీయ, అంతర్జాతీయ ఐటి సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. సెయిల్స్ సాఫ్ట్ వేర్‌కు.. విశాఖపట్నం ఐటి హిల్ నెం.3లో సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ ఏర్పాటుచేయనున్న అడ్వాన్స్ సాఫ్ట్ వేర్ ఇన్నొవేషన్ అండ్ ఎఐ ఎక్సలెన్స్ సెంటర్ కు మంత్రి లోకేష్ భూమి పూజ చేయనున్నారు. దీనిద్వారా 300కు పైగా ఐటి నిపుణులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఎఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఎఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్‌పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ దృష్టి సారిస్తుంది. భారత్‌తో పాటు యుఎస్, యుకెలలో క్లయింట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ భారత్ లో క్లౌడ్ డెలివరీ కేంద్రాలు, ఆర్ అండ్ డి హబ్ లను నిర్వహిస్తోంది.ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్‌కు..విశాఖ ఐటి హిల్ నెం.2లో ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ యూనిట్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు. భారత్, యుఎస్ఎ, యుకె, యుఎఇలలో టెక్ తమ్మిన తమ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రాంతీయ, జాతీయ అభివృద్ధికి దోహదపడే పరిశ్రమలకు విశాఖ వరల్డ్ ట్రేడ్ సెంటర్ మద్దతునిస్తుంది. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పెట్టుబడుల ఆకర్షణ, హైవాల్యూ జాబ్ క్రియేషన్ లక్ష్యాలుగా ఏర్పాటవుతున్న ఈ సంస్థ రాష్ట్రంలో ఆర్థిక వృద్ధిని గణనీయంగా ప్రభావితం చేస్తుంది.

# భాగస్వామ్య సదస్సుకు..

విశాఖపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త

ఏపీ ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్న 30వ 'సి.ఐ.ఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్2025' కోసం విశాఖ సన్నద్ధం అయ్యింది. సదస్సు ను విజయవంతంగా నిర్వహించేలా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తునారు. అందుకు తగినట్టుగా అధికార యంత్రాగాన్ని సన్నద్ధం చేశారు. 'ఇన్వెస్ట్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే సందేశాన్ని ఈ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. గ్రీన్ ఎనర్జీ, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం రంగాల్లో భారీగా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు విశాఖ పట్నంను భారత తూర్పు తీరంలో గ్లోబల్ ట్రేడ్ గేట్‌వే గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ - ఇండియాస్ రోడ్ మ్యాప్ టు వికసిత్ భారత్2047' థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తు న్నారు. 100కి పైగా విదేశీ ప్రతినిధులు పాల్గొనే అవకాశంతో పాటు పెట్టుబడులకు సంబంధించి 30కి పైగా అవగాహనా ఒప్పందాలు జరగనున్నాయి. బుధవారం నుంచి సదస్సు ముగిసే శనివారం వరకు వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్య మంత్రి చంద్రబాబు భేటీ అవుతారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వివిధ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి ఈ వేదిక నుంచి వారికి వివరించనున్నారు. అలాగే రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్రధాన థీమ్ సెషన్లు నిర్వహిస్తారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

### నేడు జరిగే ఇండియా-యూరోప్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో చంద్రబాబు

విశాఖలోని నొవటెల్‌లో గురువారం 'పార్టనర్స్ ఇన్ ప్రోగ్రెస్ - ఇండియా - యూరప్ కోపరేషన్ ఫర్ సస్టెయినబుల్ గ్రోత్' అంశంపై జరిగే ఇండియా-యూరోప్ బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గ్రీన్ షిఫ్ట్, సస్టైనబుల్ ఇన్నోవేషన్, యూరోపియన్ పెట్టుబడులపై చర్చలు జరుపుతారు. మధ్యాహ్నం తైవాన్, ఇటలీ, స్వీడన్, నెద ర్లాండ్స్ ప్రతినిధులతో ముఖ్య భేటీలు ఉన్నాయి. ఎస్పీపీ పంప్స్ లిమిటెడ్, రెన్యూ పవర్, బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, మురు గప్ప గ్రూప్, జూల్ గ్రూప్, హీరో ఫ్యూచర్ ఇంజినీర్స్ ప్రతినిధులతో సీఎం సమావేశమై చర్చిస్తారు. సాయంత్రం 'వైజాగ్ ఎకనమిక్ రీజియన్' కార్యక్రమంలో పాల్గొంటారు. 'స్పెషల్ మీటింగ్ ఆఫ్ సీఐఐ నేషనల్ కౌన్సిల్'కు హాజరవుతారు.

### 14న భారత ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభం

శుక్రవారం 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించనున్నారు. ఏపీ పెవిలి యన్ ప్రారంభోత్సవంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కూడా పాల్గొంటారు. యూసుఫ్ అలీ, బాబా కళ్యాణి, కరణ్ అదానీ వంటి విశిష్ట అతిథులు దీనికి హాజరు కానున్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమం తర్వాత 'టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్' సెషన్ జరగనుంది. మధ్యాహ్నం జరిగే 'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఆర్టిఫిషి యల్ ఇంటిజెన్స్ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఏ విధంగా దోహద పడుతుందో సీఎం తన ప్రసంగంలో వివరిస్తారు. సింగపూర్ నుంచి విజయవాడకు నేరుగా విమాన సర్వీసులు నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం సింగపూర్ ప్రతినిధులతోఒప్పందం చేసుకోనుంది. సాయంత్రం రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహించే 'రీఇమేజినింగ్ పబ్లిక్ ఫైనాన్స్ సమ్మిట్'లో సీఎం పాల్గొంటారు. సంజీవ్ గోయింకా గ్రూప్ వైస్ చైర్మన్‌తో సమావేశమై అనంతరం విశాఖలో లులూ నిర్మించే నూతన మాల్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. రాత్రికి వివిధ కంపెనీలు ప్రభుత్వ ప్రతినిధులు, ఆహ్వానితుల గౌరవార్థం ఇచ్చే గాలా డిన్నర్‌లో పాల్గొంటారు.

### 15న బ్లూమ్‌బెర్గ్ మీడియా ఇంటరాక్షన్‌లో సీఎం


సదస్సు రెండో రోజు శనివారం... ఉదయం బ్లూమ్‌బెర్గ్ మీడియా ఇంటరాక్షన్‌లో సీఎం పాల్గొంటారు. తర్వాత రేమండ్, శ్రీసిటీ, ఇండోసోల్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. అలాగే... బహ్రెయిన్, న్యూజిలాండ్, కెనడా, జపాన్ ప్రతినిధులతో భేటీ అవుతారు. మధ్యాహ్నం వరల్డ్ ఎకనమిక్ ఫోరానికి చెందిన 'సెంటర్ ఫర్ ఫ్రంటియర్ టెక్నాలజీస్'ను ప్రారంభిస్తారు. అనంతరం గూగుల్ సంస్థ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం ఎవోయూల మార్పిడి కార్యక్రమం నిర్వహిం చనున్నారు. సదస్సు చివరిగా ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహిస్తారు. భాగస్వామ్య సదస్సుతో సాధించిన ఫలితాలను వివరిస్తారు.

# సిఐఐ పార్ట్నర్షిప్ సమ్మిట్ కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**విశాఖ మొత్తం జల్లెడ పడుతున్న పోలీసులు.. హోటల్స్, లాడ్జీకు, రిసార్టులు, గెస్ట్ హౌస్‌లలో నిరంతరం తనిఖీలు.. విఐపిలు ప్రయాణించు రహదారులూ, సదస్సు వద్ద పూర్తి నిఘా**


**ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



విశాఖ నగరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సుకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు ఈ నెల 14,15 తేదీలలో నగరంలో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా జరగనున్న సిఐఐ పార్ట్నర్ షిప్ సమ్మిట్ భద్రతా ఏర్పాట్లను, కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌ను ఆయన బుధవారం పర్యవేక్షించారు. నగరానికి విచ్చేయనున్న దేశ విదేశాల ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, ప్రముఖుల కోసం ఇప్పటికే పోలీసు అధికారులు, సిబ్బందితో నిరంతర నిఘాతో, నగర ప్రజల భద్రతతో పాటుగా నగరానికి వచ్చు విదేశీ ప్రతినిధులకు, వి.ఐ.పిలకు, సదస్సులకు పూర్తి భద్రతా చర్యలు చేపట్టారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని హోటల్స్‌లో, లాడ్జీలలో,రిసార్టులలో,గెస్ట్ హౌస్‌లలో నగర పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం, ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్స్ వద్ద గల సదస్సు ప్రాంగణం వద్దా, హెలిపాడ్‌ల వద్దా మరియు సదస్సుకు హాజరగు ప్రతినిధులకు వసతి కల్పించే హోటళ్ల వద్దా స్నిఫర్ డాగ్ స్క్వాడ్లతో, బాంబు స్క్వాడ్లతో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సదస్సుకు వచ్చే ప్రతినిధులు, వి.ఐ.పిలు ప్రయాణించు రహదారులూ, సదస్సు వద్దా పూర్తి నిఘాతో ఏ.ఎస్.సి ,ఆర్.ఓ.పి లను నిర్వహిస్తున్నారు.బందోబస్తును పలు కేటగిరిలుగా విభజించి, పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టి, ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క పోలీసు ఉన్నతాధికారిని పర్యవేక్షణాధికారిగా నియమించారు. నగర కమిషనర్ పలు శాఖల నగర అధికారులతో పాటూ, రాష్ట్రఅధికారులతో సమావేశాలు నిర్వహిస్తూ భద్రతా, ఇతర ఏర్పాట్లను చర్చిస్తున్నారు.ప్రత్యేక కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలతో సదస్సు చుట్టూ ప్రత్యేక నిఘా పెట్టారు.ఆర్.ఓ.పి లు,ఏ.ఎస్.సి టీంలతో నగరంలో వి.ఐ.పిలు, సదస్సుకు వస్తున్న ప్రతినిధులు ప్రయాణిస్తున్న రహదారులను అనుక్షణం తనిఖీలు చేస్తున్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ



గాజువాక, నవంబర్ 12, ప్రభాతవార్త

జీవీఎంసీ 76వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయము నుండి పెద గంట్యాడ మండల కార్యాలయం వరకు వైఎస్ఆర్సిపి 76వ వార్డు అధ్యక్షులు మంత్రి శంకర్నారాయణ ఆధ్వర్యంలో బుధవారం బైక్ ర్యాలీ జరిగింది. మంత్రి శంకర నారాయణ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటికరణను పూనుకుందని దానిని వ్యతిరేకిస్తూ గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల దేవన్ సూచనలు మేరకు బైక్ ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో 76వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బ్రహ్మానందరెడ్డి, కాకినాడపెంటరావు,అండిబోయిన సన్నీ, తలారి నాగేశ్వరరావు, శీర చిన్నారావు,మిరియాల కామేష్, కేతాతాతారావు, గొంప రామ జ్యోతి, మురళి రావు,వంగలశ్రీనివాసు, రమేష్. చిట్టిబోయన అప్పలస్వామి, అనపర్తిరమణ, శ్రీకాంత్. మంతెనకుమార్,ఎండాకృష్ణ,బాలాజీ,వెంకటేష్,ములకలపల్లి అశోక్, బత్తిన రమణ, అయోధ్య రామరాజు, విజయ్ కుమార్,కేరమణ తదితరులు పాల్గొన్నారు.

## వియంఆర్‌డిఏ చైర్మన్‌ను కలిసిన మాదిగ కార్పొరేషన్ చైర్మన్

9వ పేజీ తరువాయి

పుష్ప గుచ్ఛం అందజేసి, సత్కరించారు. ఈ సందర్భంగా వీఎంఆర్ డిఎ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించి వీఎంఆర్‌డిఎ చేపడుతున్న పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్లు ఈతలపాక సుజాత, నాగ భూషణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి సత్య పద్మ, సిబ్బంది భాస్కర్ పాల్గొన్నారు.

## రూ.6 కోట్ల వ్యయంతో ..

9వ పేజీ తరువాయి

శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేపట్టా రు. అదేవిధంగా నిర్మాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిలాఫలకం ప్రారంభిం చారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా, ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిం దని తెలిపారు. బాలికల ఉన్నత చదువులు కొరకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అనేక సదుపాయాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కి ఈ సందర్భం గా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అనురాధ, స్థానిక కూటమి వార్డు అధ్యక్షులు శ్రావణ్ కుమార్, శేఖర్, 29 వార్డు జనసేన సీనియర్ నాయకులు మాన్యాల వాసు, కూటమి నాయకులు మురళీ, చిన్ని, భార్గవ, కూటమి వార్డు ఇంచార్జ్ రవీశ్వర రావు, డిఈ, ఎఈ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

9వ పేజీ తరువాయి

మెరుగైన వైద్య సేవలు అందించని అన్నారు. హాస్పిటల్ సంబంధించి ఏ సమస్యని నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో లుపిన్ ప్రతినిధులు, జిల్లా వైద్యాధికారి శివశంకర ప్రసాదు, హాస్పిటల్ సూపర్డెంట్ గోపికృష్ణ, వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాదు, కార్పొరేటర్ రౌతు శ్రీను, 85వ టిడిపి వార్డు అధ్యక్షుడు కర్రి దశంద్ర, మాజీ కార్పొరేటర్ గొల్ల మాజీ కార్పొరేటర్ దుల్ల రామనాయుడు, మాజీ హాస్పిటల్ చైర్మన్ లు, కర్ణ సత్యరావు, కొర్రయి జగదీష్, బలిరెడ్డి సత్యనారాయణ, చందు రమేష్, కల్లపల్లి శ్రీనివాసు, పలక అచ్చుతూ, మేడిశెట్టి విజయ్, హాస్పిటల్ డైరెక్టర్లు డొక్కా రమేషు, కోసూరు తాతారావు, కూటమ నాయకులు పాల్గొన్నారు.

## పెన్‌స్టేట్ వర్సిటి బృందం గీతం సందర్శన

9వ పేజీ తరువాయి

పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లలో విద్యార్థులతో జరిగిన ముఖాముఖి సమావేశంలో పెన్‌స్టేట్ విశ్వవిద్యాలయ నిపుణులు తమ విద్యాలయంలో అందిస్తున్న కోర్సుల వివరాలను తెలియజేస్తు 140కి పైగా దేశాల విద్యార్థులు తమ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో గీతం అదర్ కెరీర్ ఆప్షన్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రవికాంత్ పాల్గొని రెండు విశ్వవిద్యాలయాల మధ్య గతంలో కుదిరిన అవగాహన ఒప్పందంలోని అంశాలను విద్యార్థులకు వివరించారు.

## సీఎం చంద్రబాబుతో భారత్ ఫోర్జ్ వైస్‌చైర్మన్ అమిత్ కల్యాణి భేటీ

9వ పేజీ తరువాయి

ముఖ్యమంత్రి వాణిజ్య నౌకలతో పాటు డిఫెన్సు నౌకల నిర్మాణానికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని... ప్రస్తుతం ఈ రంగంలో భారత్ లో తయారీ అతి తక్కువగా ఉందని దీనిని దేశంలోని కంపెనీలు వినియోగించు కోవాల్సి ఉందని అన్నారు. భారత్ ఫోర్జ్ సంస్థ చేపట్టే ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టులు చేపట్టేందుకు వీలుగా గండికోట, పాపికొండలు, అరకు వ్యాలీ లాంటి ప్రాంతాలు ఉన్నాయని అన్నారు. అలాగే వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటుకూ విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో హోటళ్ల నిర్మాణాన్ని కూడా ప్రోత్సహిస్తున్నామని.. వచ్చే రెండేళ్లలో పెద్ద ఎత్తున హోటల్ రూమ్ లు అందుబాటులోకి వస్తాయన్నారు. అరకు కాఫీ లాంటి ఉత్పత్తులను కూడా గ్లోబల్ బ్రాండ్లుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ కు తెలిపారు. హైదరాబాద్ అమరావతి చెన్నై బెంగుళూరు నగరాలను కలుపుతూ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కూడా రానున్నట్టు సీఎం వివరించారు. సమావేశం అనంతరం భారత్ ఫోర్జ్ వైస్ చైర్మన్ అమిత్ కల్యాణిని శాలువాతో సీఎం సత్కరించారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, ఈడీబీకి చెందిన అధికారులు, భారత్ ఫోర్జ్ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC-1 (05251), పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.**

టు,

**ఋణగ్రహీత చిరునామా: 1. శ్రీ రామ్ శంకర్ సదాశివుని,** తండ్రి: శ్రీ నాగభూషణ రావు సదాశివుని, డోర్ నెం.9-28-6/5, వసంత నిలయం, ట్రైకూన్ హోటల్ దగ్గర, బాలాజీ నగర్, సిరిపురం, ధనలక్ష్మి బ్యాంకుకు ఎదురు వీధి, విశాఖపట్నం. **2. శ్రీమతి బాల శంకర్ సదాశివుని,** భర్త : శ్రీ రామ్ శంకర్ సదాశివుని, డోర్ నెం.9-28-6/5, వసంత నిలయం, ట్రైకూన్ హోటల్ దగ్గర, బాలాజీ నగర్, సిరిపురం, ధనలక్ష్మి బ్యాంకుకు ఎదురు వీధి, విశాఖపట్నం **(HOME LOAN A/C NO: 37052627051)**

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (54 ఆఫ్ 2002) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.11-08-2025**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.11-08-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,20,25,629/-** (అక్షరాల ఒక కోటి ఇరవై లక్షల ఇరవై ఐదు వేల ఆరు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది.12.08.2025** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.29.10.2025**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 30-10-2025న (వార్త : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు)** మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

**తేది.11-08-2025** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**ఐటమ్ నెం.1:** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో, వాల్తేరు వార్డు, టి.ఎస్.నెం.5/2, బ్లాక్ నెం.1, టి.పి.నెం.30/48 ప్రకారం టౌన్ ప్లానింగ్ మద్రాస్ యొక్క జాయింట్ డైరెక్టర్ ద్వారా ఆమోదించబడిన లే అవుట్ ప్లాట్ నెం.25లోని 740 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 370 చ॥గ॥లలోని 74 చ॥గ॥లు లేదా 61.87 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల ప్రశాంతి ధామ్ నాల్గవ అంతస్తు నందు 1668 చ॥అ॥లు (కామన్ ఏరియాతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో, ఎలక్ట్రిసిటీ కనెక్షన్, మున్సిపల్ అసెస్మెంట్ నెం. 100002/71985, డోర్ నెం.9-28-1/1(7) 4ఎఫ్-501తో గల ఫ్లాట్ నెం.501. **మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు** : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఖాళీ భూమి, **దక్షిణం** : బ్లాక్ నెం.7 లోని టి.ఎస్.నెం.68/2 కోసం గల లే అవుట్ ప్లాన్ లోని ప్లాట్ నెం.లు 10 & 11, **పడమర** : బ్లాక్ నెం.1 లోని టి.ఎస్.నెం.5 కోసం గల సంబంధిత లే అవుట్ లోని ప్లాట్ నెం.24, **ఉత్తరం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు. **కొలతలు : తూర్పు వైపు** : 90 ½ అ॥లు లేదా 27.58 మీ॥లు, **దక్షిణం వైపు** : 78 అ॥లు లేదా 23.77 మీ॥లు. **పడమర వైపు** : 90 అ॥లు లేదా 27.43 మీ॥లు, **ఉత్తరం వైపు** : 70 అ॥లు లేదా 21.34 మీ॥లు., **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.501కు హద్దులు: తూర్పు** : మెట్లు మరియు కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **పడమర** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **ఉత్తరం** : లిఫ్ట్ మరియు ఓపెన్ స్పేస్.

**ఐటమ్ నెం.2:** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో, వాల్తేరు వార్డు, టి.ఎస్.నెం.5/2, బ్లాక్ నెం.1, టి.పి.నెం.30/48 ప్రకారం టౌన్ ప్లానింగ్ మద్రాస్ యొక్క జాయింట్ డైరెక్టర్ ద్వారా ఆమోదించబడిన లే అవుట్ ప్లాట్ నెం.25లోని 740 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 370 చ॥గ॥లలోని 74 చ॥గ॥లు లేదా 61.87 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల ప్రశాంతి ధామ్ నాల్గవ అంతస్తు నందు 1668 చ॥అ॥లు (కామన్ ఏరియాతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో, ఎలక్ట్రిసిటీ కనెక్షన్, మున్సిపల్ అసెస్మెంట్ నెం. 100002/71986, డోర్ నెం.9-28-1/1(8) 4ఎఫ్-502తో గల ఫ్లాట్ నెం.502. **మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు** : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క ఖాళీ భూమి, **దక్షిణం** : బ్లాక్ నెం.7 లోని టి.ఎస్.నెం.68/2 కోసం గల లే అవుట్ ప్లాన్ లోని ప్లాట్ నెం.లు 10 & 11, **పడమర** : బ్లాక్ నెం.1 లోని టి.ఎస్.నెం.5 కోసం గల సంబంధిత లే అవుట్ లోని ప్లాట్ నెం.24, **ఉత్తరం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు. **కొలతలు: తూర్పు వైపు**: 90 ½ అ॥లు లేదా 27.58 మీ॥లు, **దక్షిణం వైపు** : 78 అ॥లు లేదా 23.77 మీ॥లు, **పడమర వైపు** : 90 అ॥లు లేదా 27.43 మీ॥లు, **ఉత్తరం వైపు** : 70 అ॥లు లేదా 21.34 మీ॥లు., **నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.502కు హద్దులు: తూర్పు** : కామన్ కారిడార్, **దక్షిణం** : లిఫ్ట్, ఓపెన్ స్పేస్ మరియు ఫ్లాట్ నెం.501, **పడమర** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **ఉత్తరం** : రోడ్డుకు ఎదురుగా లిఫ్ట్ మరియు ఓపెన్ స్పేస్.

**(సేల్ డీడ్ నెం.5028/2017, తేది.02.08.2017, విశాఖపట్నం ఎస్ఆర్ఓ ప్రకారం)**

తేది: 10-11-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## అగ్ని ప్రమాదంలో హోటల్ దగ్ధం



ఆనందపురం, నవంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని వేములవలస జంక్షన్ లో ఉన్న ఓ హోటల్ మంగళవారం రాత్రి అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. ఈ మేరకు సుమారు 1.5 లక్షలు ఆస్తినష్టం జరిగినట్టు ప్రాథమికంగా అధికారులు అంచనా వేశారు. దివి బసవయ్య అనే వ్యక్తి చాలా ఏళ్ళు క్రితం కుటుంబంతో వలస వచ్చి జీవనోపాధి కోసం కమ్మల పాకలో హోటల్ నడుపుకుంటున్నాడు. కాగా మంగళవారం రాత్రి హోటలలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ సంఘటనను చూసిన స్థానికులను మంటలను ఆర్పడానికి ప్రయిత్నించగా ఫలితం లేకుండా పోయింది. దీంతో హోటలలో ఉన్న మిక్షీ , గ్రైండర్, పాత్రలు, సరుకులు మొత్తం కాలిపోయాయి. ఈ మేరకు అగ్ని మాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని నష్టాన్ని అంచనా వేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూటర్ వలన ప్రమాదం సంబవించినట్టు అగ్నిమాపక శాఖ ఎస్ ఐ శ్రీనివాసరాజు చెప్పారు. కాగా కేవలం హోటల్ ఆదాయం పైనే కుటుంభం ఆధారపడి ఉంది. హోటల్ కాలి పోవడంతో ఉపాధి కోల్పోయిన ఆ కుటుంభం రోడ్డున పడింది. ఆదుకునే వారి కోసం ఎదురు చూస్తోంది.

## రేపటి నుంచి గ్రంధాలయ వారోత్సవాలు

ఆనందపురం, నవంబర్ 12, ప్రభాతవార్త




ఆనందపురం శాఖా గ్రంథాలయంలో శుక్ర వారం నుంచి 58వ వారోత్స వాలు నిర్వహించనున్నట్టు లైబ్రేరియన్ బీవిఎస్ అప్పారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న జాతీయ పతకావిష్కరణ, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంధాలయ రంగం లో విశిష్ఠ సేవలు అందించిన ప్రముఖులను స్మరించుట, 17న కవి సమ్మేళనం, 18న విద్యార్థులకు వివిధా అంశాలలో పోటీలు, 19న మహిళా దినోత్స వం, 20న ముగింపు కార్యక్రమం ఉంటుందని అప్పారావు ఈ సందర్భంగా చెప్పారు.

## పాలవలస పాఠశాలకు మొక్కలు వితరణ



ఆనందపురం, నవంబర్ 12, ప్రభాతవార్త

ఆనందపురం మండలం పాలవలస ప్రభుత్వ పాఠశాలకు ఏక్యూజె కళాశాల సిబ్బంది బుధ వారం మొక్కలను అందజేశారు. జాతీయ సేవా పథకంలో భాగంగా విద్యార్థులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. సేవా శిబిరంలో భాగంగా దత్తత గ్రామమైన పాలవలసలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో పవన్, ఎంపీయూపి స్కూల్ హెచ్ ఎం.సన్యాసిరావు పాల్గొన్నారు.

## 14 నుండి అడివివరంలో 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

సింహాచలం, నవంబర్ 13, ప్రభాతవార్త

జాతీయ గ్రంధాలయాల వారోత్స వాలలో భాగంగా ఈనెల 14 నుండి 20 వరకు అడివివరం శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయ వారోత్స వాలను నిర్వహిస్తున్నట్టు లైబ్రేరియన్ ఎన్వి నరసింహం తెలిపారు. ఇందులో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఈనెల 14న వారోత్స వాలు ప్రారంభం సందర్భంగా బాలల దినోత్స వం భారత మాజీ ప్రధాని నెహ్రూ జయంతి నిర్వహిస్తామని, అలాగే రెండో రోజు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనతో పాటు సభ్యత్వాల ధరావత్తు సేకరణ చేస్తామని 16న గ్రంథాలయ ఉద్యమ నేతల సంస్మరణ దినోత్స వం, 17న యువజన సదస్సుతో పాటు పాఠశాల విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే 18న సాంస్కృతిక సమావేశం, రచయితల సమ్మేళనం, 19న అంతర్జాతీయ మహిళా దినోత్స వం, నిర్వహిస్తామని తెలిపారు. 20న వారోత్స వాలు ముగింపు సందర్భంగా పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేస్తామని అడివివరం శాఖ గ్రంథాలయ లైబ్రేరియన్ ఎన్ వి నరసింహం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వాహనదారులు నిబంధనలు తప్పకుండా పాటించాలి

మాధవదార, నవంబర్ 13, ప్రభాతవార్త



ఆటోరిక్షాలో పరిమితికి మించి ప్రయాణికుల ను ఎక్కించకూడదని, స్కూల్ పిల్లలను ఆరుగురికి మించి తీసుకెళ్లకూడదని ఉప రవాణా కమీషనర్ ఆర్.సి.హెచ్ శ్రీనివాస్ బుధవారం తెలిపారు.సీసీ బస్సుల్లో, టూరిస్ట్ బస్సులలో అత్యవసర ద్వారానికి అడ్డంగా టైర్లు, లగేజిలు ఉంచకూడదన్నారు. నిషేధించిన వస్తువులు ఆటోరిక్షా, ప్రజా రవాణా వాహనాలలో తీసుకెళ్ళరాదన్నారు. విశాఖలో పార్టనర్ షిప్ సమ్మిట్ జరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలిగించ కుండా వాహనాలను నడపాలని సూచించారు. పోలీస్, రవాణాశాఖ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ రహదారి నియమ నిబంధనలు పాటించా లాని, మద్యం, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపరాదన్నారు.వాహనాలకు సంబంధించిన ఇన్సురెన్సు,పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్,టాక్స్,పర్మిట్ తప్పకుండా ఉండాలని సూచించారు.

## మరో కిడ్నీ రాకెట్ గుట్టు రట్టు

**విశాఖ నుంచి నెట్వర్కింగ్.. మదనపల్లిలో విశాఖ మహిళలకు కిడ్నీల తొలగింపు..**

**మహిళ మృతితో బయటపడిన వ్యవహారం**

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)




కిడ్నీ రాకెట్ మాఫియా చాపకింద నీరులా విస్తరి స్తోంది. ఆశతో కొందరు, తమ కష్టాలకు చెక్ పెట్టాలని మరి కొందరు, కష్ట పడకుండా సొమ్ము చేసుకునేందుకు మధ్య వర్తులుగా ఇంకొందరు ఈ దందాలో భాగస్వా ములవుతున్నారు. ఈ క్రమం లో ఎందరో అమాయకులు ప్రాణాలు కోల్పో వడం, సహ నష్టపోవడమో లేకపోలేదు. దీన్ని అరికట్టేందుకు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ చాటుమాటు వ్యవహారాలను కట్టడి చెయ్యలేక పోతున్నారు. అధికారులు. కిడ్నీ విక్రయానికి సన్నద్ధమై ఆపరేషన్ చేస్తున్న సమయంలో దొరక చనిపోయిన ఘటన కలకలం రేపుతుంది.తాజాగా అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కిడ్నీ రాకెట్ బయట పడగా ఈ నెట్వర్క్ మొత్తం విశాఖ కేంద్రంగా జరిపారు. పేదల ఆర్థిక అవసరాలే ఆసరాగా చేసుకుని కిడ్నీలు తీసుకుంటున్నారు. విశాఖలో పాగా వేసి రూ.లక్షలు ఆశ చూపి కిడ్నీలు అమ్మే ముఠా గుట్టు రట్టయింది... అసలేం జరిగిందో తెలుసుకుందాం...విశాఖపట్నానికి చెందిన సూరిబాబు భార్య యమున (29) కిడ్నీని గోవాకు చెందిన రంజనాయక్‌కు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. ఇందులో విశాఖపట్నం వాసులు పద్మ, సత్య మధ్యవర్తులుగా వ్యవహరించారు. ఇందుకు యమునకు రూ.8 లక్షలు ఇచ్చేలా ఒప్పందం కుదిర్చారు. ఈ నేపథ్యంలో మదనపల్లెలోని గ్లోబల్ ఆసుపత్రిలో కిడ్నీ సేకరించి గోవాలో ఉన్న వ్యక్తికి పంపించేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ నెల 9న శస్త్రచికిత్స చేస్తుం డగా మూర్ఛ రావడంతో యమున మృతి చెందింది. ఈ విషయాన్ని విశాఖపట్నంలో ఉన్న ఆమె భర్త సూరిబాబుకు చెప్పడంతో ఆయన బయలుదేరి తిరుపతికి చేరుకున్నారు.అయితే అప్పటికే మదనపల్లె నుంచి మృతదేహాన్ని అంబులెన్స్‌లో రహస్య ప్రాంతానికి తరలించారు.మరోవైపు, మంగళవారం తిరుపతికి చేరుకున్నసూరిబాబు ను మధ్యవర్తులైన సత్య, పద్మ కలిసిజరిగిన విషయాన్ని చెప్పారు. ఆయన తన భార్యమృతదేహాన్ని చూపించాలని పట్టుబట్టారు. దీంతోముగ్గురి మధ్య గొడవ జరిగింది. సూరిబాబు తిరుపతి నుంచే 112కు ఫిర్యాదు చేశారు. తిరుపతితూర్పు పోలీసులు అక్కడకు వచ్చి ముగ్గురినీస్టేషన్కు తీసుకెళ్లి విచారించారు. తర్వాత వారినిమదనపల్లెకు తీసుకెళ్లి అక్కడి రెండో పట్టణపోలీసులకు అప్పగించారు.



విచారించిన స్థానిపోలీసులు మదనపల్లెలోని గ్లోబల్ ఆసుపత్రిలోఘటన జరిగినట్లు తేల్చారు. ఆ ఆసుపత్రిలోనిపలువురు సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు.మృతి చెందిన యమున మృతదేహం ఎక్కఉందన్న విషయం బయటకు తెలియడం లేదు. ఇదిలా ఉండగా... దీనికి ముందు యమున ఈ నెల 6న అరకువిహారయాత్రకు వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుంచిబయల్దేరారు. ఆమె మంగళవారం ఉదయం చనిపోయినట్లు ఫోన్ రావడంతో కుటుంబసభ్యులు మదనపల్లెకు చేరుకున్నారు. అరకు వెళ్తానని చెప్పియమున మదనపల్లెకు ఎందుకు వచ్చిందో తెలియదని బాధిత కుటుంబం తెలిపింది. కుమార్తె మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షి ంచాలని యమున కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో నిందితులు పద్మ,సత్యసూరిబాబు, మదనపల్లెకు చెందిడయాలసిస్ కేంద్రం ఇన్చార్జ్ బాల రంగడునుపోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

## సింహాద్రినాధుని హుండీ ఆదాయం ఒక కోటి 95 లక్షలు

సింహాచలం, నవంబర్ 13, ప్రభాతవార్త



భారతదేశంలో ప్రధాన దేవాలయంలో ఒక్కటి అయన శ్రీ వరాహ లక్ష్మి ృ నృసింహ స్వామి హుండీ ఆదాయం ఈ.ఓ. సుజాత ఆధ్వర్యంలో బుధవారం లెక్కింపు కార్యక్రమం జరిగింది. 28 రోజులు గాను ఒక కోటి 95 లక్షల 27 వేల నాలుగు వందల నలభై రెండు రూపాయలు సమాకూరుంది. అదేవిదంగా కరెన్సీ రూపంలో యూఎస్ఏ డాలర్స్ 192, ఒమాన్ 100 పైసా, యూరో 140 డాలర్స్, యూఏఈ 13030 దిరాస్, మలేషయా 7 రింగ్ గెట్స్, సింగపూర్ 7 డాలర్స్, టర్కీ 20, కోరియా 10 డాలర్స్ రూపంలో స్వామి హుండీ ద్వారా సమాకూరుంది అని ఈ.ఓ.సుజాత తెలియపరిచారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజిల ప్రైవేటికరణను వ్యతిరేకిస్తూ బైక్ ర్యాలీ



గాజువాక, నవంబర్ 12, ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కాలేజిల ప్రైవేటికరణను వ్యతిరేకిస్తూ బైక్ ర్యాలీ ని నిర్వహించారు. గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆధ్వర్యంలో జరిగింది. ఈ బైక్ ర్యాలీ పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ ఎదురుగా ఉన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ కార్యాలయం నుండి ప్రారంభమై, బీసీ రోడ్డు, కొత్త గాజు వాక, పాత గాజువాక, చినగంట్యాడ మీదుగా ఎమ్మార్వో కార్యాలయం వరకు కొనసాగింది.మాజీ తిప్పల నాగిరెడ్డి, శ్నియోజకవర్గం పరిశీలుకులు తైనాల విజయకుమార్, నాయకులు ఉరుకుటి అప్పారావులు కలిసి గాజువాక ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం హయాంలో నిర్మాణం చేపట్టిన ప్రభుత్వం మెడికల్ కాలేజిలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయాలని చూస్తుందని,ఇది దారుణం అని అన్నారు. ప్రభుత్వం అధీనంలోనే కొనసాగేలా కూటమి ప్రభుత్వం చూడాలని లేని యెడల పోరాటాన్ని ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని వైకాపా రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మొహమ్మద్ ఇమ్రాన్, ఉరుకుటి చందు, గుడివాడ లతీష్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు.

## వైద్య విద్యపై కూటమి నిర్ణయాలకు వ్యతిరేకంగా వై.ఎస్.ఆర్.సి.పి. పోరాటం ఉద్ధృతం..భారీ ర్యాలీ

గాజువాక, నవంబర్ 12, ప్రభాతవార్త



వైద్య విద్యపై కూటమి నిర్ణయాలకు వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం"లో భాగంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైకాపా ఆధ్వ ర్యంలో బుధవారం మల్కాపురం గాజువాక డిపో నుంచి ములగాడ ఎమ్మార్వో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గం పరిశీలకులు,మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య కార్పొరేటర్లుతో కలిపి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే,పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త డా.మళ్ళ విజయ ప్రసాద్మాట్లాడుతూ...మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి హయాంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గేదాకా వై.ఎస్.ఆర్.సి.పి. పోరాడుతుందని అన్నారు. కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులతో కలిసి ఉద్యమిస్తాం అని అన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా భవిష్యత్తు తరాలు ఏవిధంగా నష్టపోతున్నాయో ప్రజలకు తెలియజేస్తామన్నారు.ఇప్పటికే నియోజకవర్గంలో కోటి సంతకాల ఉద్యమం మొదలవగా, ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకొచ్చి మద్దతు ప్రకటిస్తున్నారన్నారు. ఇది రాజకీయాలకు సంబంధించిన విషయం కాదు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకి సంబంధించిన అంశం. అని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ వార్డ్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగాల సభ్యులు, వార్డు కమిటీ సభ్యులు, మహిళా పార్టీ ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేక ర్యాలీకి తరలివెళ్లిన వైసీపీ నాయకులు




పద్మనాభం, నవంబరు 12, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గ వైసీపీ ఇనచార్జి మజ్జి చిన్నశ్రీను బుధవారం భీమిలిలో చేపట్టిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేక ర్యాలీకి పద్మనాభం నుండి ఎంపీపీ కె.రాంబాబు, పార్టీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావుల ఆధ్వర్యంలో వందలాది మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. పద్మనాభంలో లక్ష్మణరావు ప్రారంభించిన ర్యాలీలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు నినాదాలు చేస్తూ బైకలపై భీమిలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ,శివరామకృష్ణ, పద్దు, ఈశ్వరరావు, సన్యాసినాయుడు, అప్పలరాజు, బి. శ్రీను, గోవింద్,చైతన్య, మురళీరాజు, ఎం అప్పారావు,పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేసిన కూటమి ప్రభుత్వం

గాజువాక, నవంబర్ 12, ప్రభాతవార్త



ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) పథకం ద్వారా గాజువాకలో 1343 మంది లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవడానికి ఒక్కొక్కరికి రెండున్నర లక్షల రూపాయల విలువ చేసే ప్రొసీడింగ్స్ పత్రాలను బుధవారం లబ్ధిదారు లకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్, గాజువాక ఇంచార్జ్ కరణం రెడ్డి నరసింగరావులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సంక్షేమంతో పాటు, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ,సియం చంద్రబాబు ,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ , ఐటి మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలో రాష్ట్రంలో ఇల్లు లేని పేదలకు ఇళ్ల మంజూరు చేయడం జరిగుతున్నదని అన్నారు. కేఎన్ఆర్ మాట్లాడుతూ పియం ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో వున్న నాలుగు కోట్ల మంది పేదలకు ఇల్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రెండు లక్షల యాభై వేల రూపాయల సబ్సిడీ వస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ న్యూమోనియా దినోత్సవం

ఆరిలోవ, నవంబర్ 12,ప్రభాతవార్త

ప్రతి ఏడాది నవంబర్ 12న దేశవ్యాప్తంగా ప్రపంచం న్యూమోనియా దినోత్స వం జరుపు కుంటారని, న్యూమోనియా ఒక సాధారణమై నదే అయినా నిరక్ష ్యంగా వదిలేస్తే ప్రాణాపాయ పరిస్థితులకు దారి తీస్తుందని మెడికవర్ శ్వాసకోస వైద్యుల నిపుణులు డాక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. న్యూమోనియా అనేది ఊపిరితిత్తులలో బ్యాక్టీ రియా, వైరస్ లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల కలిగే శ్వాస కోస వ్యాధి ని, ఇది ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి ప్రాణాపాయంగా మారే అవకాశం ఉంటుందని, అధిక జ్వరం, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది చాతిలో నొప్పి, అలసట న్యూమోనియా లక్షణాలని తెలిపారు. ఈ లక్షణాలను ప్రారంభ దశలో గుర్తించడం సమయా నికి వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత ముఖ్యమైనదని సాధారణంగా ఈ వ్యాధి వ్యాక్సినేషన్ శుభ్రమైన వాతావరణం సరైన పోషకాహారం శ్రద్ధతో నివారించవచ్చునని తెలిపారు.

## అపోలోలో చెక్ ఓలేట్ కార్యక్రమం ప్రారంభం

ఆరిలోవ, నవంబర్ 12, ప్రభాతవార్త

అపోలో క్యాన్సర్ సెంటర్స్‌లో రొమ్ము క్యాన్సర్ అవగాహన కోసం చెక్ ఓలేట్ అనే నూతన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చెక్ ఓలేట్ అనేది ఆనందం అవగాహనలో మిళితం చేస్తుం దని మహిళలు స్వయ సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వమని ప్రోత్స హిస్తుందని తెలిపారు. భారతీయ మహిళల్లో కొత్త క్యాన్సర్ కేసుల్లో భారతీయ మహిళల్లో కొత్త క్యాన్సర్ కేసుల్లో 13.5 మొత్తం క్యాన్సర్ మరణాలలో 10.6 రొమ్ము క్యాన్సర్ కారణంగా సంభవిస్తున్నాయని, 3069 సంవత్సరాల వయసు గల మహిళల్లో 1.6 మంది మాత్రమే క్లీనింగ్ చేయించుకుంటున్నారని తెలిపారు. అపోలో క్యాన్సర్ సెంటర్స్ వారి చెక్ ఓలేట్ అనే కార్యక్రమం ద్వారా స్వయ సంరక్షణను మహిళలు రొమ్ము స్వయ పరీక్షను నెలవారి అలవాటుగా మార్చుకునేలా అవగాహన కల్పించడం లక్ష ్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ చెక్ ఓలేట్ ఉద్యమంలో చేరమని క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి దశల వారీగా, నెల వారీ రొమ్ము శ్రియ పరీక్షను అలవాటుగా చేసుకోవాలని చెప్తుందని, మరింత సమాచారం కోసం అపోలో క్యాన్సర్ సెంటర్‌ని సంప్రదించమని తెలియజేస్తుందన్నారు.క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ రాకేష్ రెడ్డి బోయ, డా.సుమన్‌దాస్, డా.ఎం.పి.ఎస్.చంద్రకళ్యాణ్, డాక్టర్ ప్రదీప్ వెంట్ర పాటి, డాక్టర్ ఆదిత్య నారాయణన్, డాక్టర్ జయశ్రీ కూణ, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ పాలవలస నిరంజన్, డాక్టర్ కృష్ణ ప్రసాద్, డా.బాలకృష్ణ వేధుల, డా.సంతోషి మాధురి పాల్గొన్నారు.

## విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో వెన్నా శ్రీరామమూర్తికి ఘన స్వాగతం

విశాఖపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త



విదేశీ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసి స్వదేశానికి తిరిగి వచ్చిన వెన్నా శ్రీరామమూర్తికి బుధవారం విశాఖ ఎయిర్ పోర్ట్‌లో కుటుంబ సభ్యులు, అభిమానులు, స్నేహితులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వెన్నా శ్రీరామమూర్తి మాట్లా డుతూ విదేశీ పర్యటనలో తను పొందిన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విజ్జపురెడ్డి పట్టాభిరామయ్య, మాదారపు బ్రహ్మాజీరావు, సుంకర శ్రీనివాసరావు, నారాయణరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ర్యాలీ

విశాఖపట్నం, నవంబర్ 12,ప్రభాతవార్త



వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా బుధవారం గురుద్వార్ జంక్షన్ వద్ద నుండి సీతమ్మదార ఎంఆర్ఓ కార్యాల యం వరకు"ప్రజా ఉద్యమం ర్యాలీ" విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ కి జీవీఎంసీ 46వ వార్డు నుంచి అనేక మంది ర్యాలీలో పాల్గొన్నారు. ఈ మేరకు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 46 వ వార్డు వైసిపి అధ్యక్షులు బలివాడ గోవింద్ ఆధ్వర్యంలో సుమారు 200 బైక్‌లపై ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ మాట్లాడుతూ 1947 నుంచి 2022 వరకు కేవలం రాష్ట్రంలో 11మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని, ముఖ్యమంత్రి హోదాలో జగన్ మోహన్ రెడ్డి ఒకే సారి 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం ఒక చరిత్రగా అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రవేటి కరణ కారణంగా పెద, మధ్య తరగతి కుటుంబాలు డాక్టర్ పోస్ట్ పర్మినెంట్ కు దూరం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చెశారు. ఈ కార్యక్రమంలో చిన్న, బొట్టా రాజు, కృష్ణ, ఈశ్వరరావు, శ్రీను, రమణారావు, సీతయ్య రెడ్డి, ఎంవి రమణ, అప్పల రెడ్డి, రమణా రెడ్డి, కోట రామారావు, ఉత్తరనియోజకవర్గం ఐ టి వింగ్ అధ్యక్షులు అనిల్, గాబారపు అప్పారావు, శ్యామ్ కుమార్, డానియల్, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదో వార్డులో కొనసాగుతున్న కోటి సంతకాల సేకరణ



ఆరిలోవ నవంబర్ 12 ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక పదో వార్డ్ రవీంద్ర నగర్‌లో బుధవారం వార్డ్ అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ దిగ్విజయంగా కొనసాగు తుంది. పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వదిలేసి. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రవటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ చేసారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ విభాగం అధ్యక్షులు అబ్దుల్ సయ్యద్ రావుఫ్‌తో పాటు స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజిల ప్రైవేటికరణ నిరసిస్తూ ఎంఆర్ఓకు వినతి

గాజువాక, నవంబర్ 12,ప్రభాతవార్త



ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం"లో భాగంగా బుధ వారం పెదగంట్యాడ ఎమ్మార్వో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ,అనంతరం పెద గంట్యాడ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గాజువాక వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిప్పలదేవన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వెనక్కి తగ్గేదాకా వై.ఎస్.ఆర్.సి.పి. పోరాడుతుందని అన్నారు. అన్ని ప్రజా సంఘాలు, మేధావులు, రాజకీయ పార్టీలు, ఉద్యమ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మారిటిపూడి పరదేశి, 75వ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి), పల్లా చిన్న తల్లి, ములకలపల్లి వెంకటేష్, పిట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి



విశాఖపట్నం, నవంబర్ 12,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నాయకత్వంలో టిడిపిని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని 29వ వార్డు టీడీపీ నూతన అధ్యక్షుడు కండిపల్లి సతీష్ కుమార్ తెలియజేశారు. బుధవారం ఉదయం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం పార్టీ ఇంచార్జి సీతంరాజు సుధాకర్ వార్డు అధ్యక్షునిగా సతీష్ కుమార్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా వార్డులో క్రియశీలక రాజకీయాల్లో పాల్గొంటున్నానని రెండుసార్లు వార్డు టీడీపీ యువత అధ్యక్షునిగా పని చేసానని, రెండుసార్లు కార్పొరేషన్ ఎన్నికల్లో చురుకైన పాత్ర పోషించానని అన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జి సీతంరాజు సుధాకర్,వార్డు కార్పొరేటర్ ఉరుకూటి నారా యణరావు ఇతర పార్టీ పెద్దల సహకారంతో వార్డులోని ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా పాటుపడతానని కండిపల్లి సతీష్‌కుమార్ తెలియజేశారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు వృత్తి విద్యా కోర్సులు దోహత పడతాయి..విశాఖ ఎంపి ఎం శ్రీభరత్

విశాఖపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త




క్రూజ్ కలనరీ అకాడమీ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ అండ్ టూరిజం (సిసిఎ) ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశం కలగడం స్వాగతించ దగిన విషయమని విశాఖ ఎంపి శ్రీ భరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ కొనియాడారు. క్రూజ్ కలనరీ అకాడమీ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ అండ్ టూరిజం సీసీఎ ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఆరంభ్ 2025 పేరిట బీచ్ రోడ్డు నవోటల్ హోటల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిదులుగా విశాఖ ఎంపి శ్రీ భరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఊర్రుతలుగించ్చాయి. అనంతరం శ్రీ భరత్, పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో విద్యార్థుల భవితకు భరోసా కల్పించే దిశగా అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన క్రూజ్ షిప్పులలో హోటల్ మేనేజర్మెంట్ ప్లేస్మెంట్ చేస్తున్న సీసీఎను అభినందించక తప్పదన్నారు. వృత్తి విద్యా కోర్సులలో రాణించేందుకు ఈ కోర్సులు ఎంతగానో దోహత పడతాయన్నారు. గత 10 సంవత్సరాలుగా సీసీఎ ద్వారా దాదాపు 5వేల మంది యువతకు ఉద్యోగావకాశం కల్పించడం శుభపరిణామం అన్నారు. రానున్న రోజుల్లో సిసిఎ ద్వారా మరిన్ని ఉద్యోగావకాశలు లభించాలని అక్కక్షించారు. అనంతరం సంస్థ చైర్మన్ అండ్ మేనేజంగ్ డైరెక్టర్ టెకీ ప్రభాకర్, డైరెక్టర్ అదిబా రూహి సయద్ మాట్లాడుతూ అకాడమీ స్థాపన ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. సిసిఎ ద్వారా విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట వెయ్యడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్డీఎఫ్సి వైస్ ప్రెసిడెంట్ సంధిప్ పట్నాయక్, దొండపర్తి బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, అకాడమీ ప్రిన్సిపల్ ఉమా మహేశ్వరరావు, ప్లేస్మెంట్ ట్రైనింగ్ మేనేజర్ నమ్మి నితీష్ కుమార్, అడ్మిన్స్ట్రటివ్ ఆఫీసర్ లోకేశ్వరి కలగాని పాల్గొన్నారు.

## పేదవారి సొంత ఇంటి కళ నెరవేర్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

పద్మనాభం, నవంబరు 12, ప్రభాతవార్త



రాష్ట్రంలో పేదవారి సొంత ఇంటి కళ నెరవేర్చడమే రాష్ట్ర కూటమి ప్రభుత్వం లక్ష్యమని విశాఖపట్నం జిల్లా ఇనచార్జి మంత్రి దోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. రెడ్డపల్లి గ్రామంలో పూర్తయిన ఎన్.టి.ఆర్. గృహ ప్రవేశాల మహోత్సవాలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. ముందుగా లబ్దిదారులతో మంత్రి వీరాంజనేయ స్వామి, ఎం.పి. శ్రీభరత్, గంటా శ్రీనివాసరావు గృహప్రవేశాలు చేసి, వారికి ప్రభుత్వం తరుపున కొత్త బట్టలను పెట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారిగా పేదవారికి కాలనీలు ఇచ్చిన ఘనత స్వర్గీయ ఎన్టి రామారావుకే దక్కుతుందని అన్నారు.గత ప్రభుత్వం పేదవారికిచ్చిన కాలనీలో అంతులేని అవినీతి జరిగిందని వారు ఆరోపించారు.అలాగే ఇల్లుల పేరుచెప్పి సేకరించిన భూములలో గత పాలకులు వేల కోట్ల రూపాయల కొల్లగొట్టారని వారు దుయ్యబట్టారు. అందుకే వైసీపీని ప్రజలు 11 సీట్లుకే పరిమితం చేసారని వారు విమర్శించారు. పరిపాలనలో అపారమైన అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు గత ప్రభుత్వం చేసిన అప్పులను తీరిస్తూ సంక్షేమాన్ని, అభివృద్ధిని పరుగుల పెట్టిస్తున్నారని వారు అన్నారు. మెడికల కళాశాలల ప్రైవేటీకరణపై వైసీపీ ర్యాలీలు చేయడం సిగ్గుచేటని అన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు రమణ,హౌసింగ్ ఈఈ కె.సూరిబాబు, పిడి సత్తిబాబు, నాయకులు దామోదరరావు, వెంకటప్పుడు,నందీష్ లీలావతి, లక్ష్మి, నందిని, మహేష, ఎర్రిబాబు, ఎర్రినాయుడు, అచ్చుంనాయుడు, ఎఎంసి చైర్మెన్లు గణేష్, బాణాల శ్రీను, శ్రీరాములు, టీడీపీ మహిళా అధ్యక్షరాలు పావని పాల్గొన్నారు.

Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/12/2025 10:02 PM Page 1






## పోలవరం ప్రాజెక్ట్ ముంపు ఇళ్ళ నష్టపరిహారం చెల్లించండి

వి.ఆర్.పురం,నవంబర్ 12,ప్రభాతవార్త



వి.ఆర్.పురం మండలం, వడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని పోలవరం ప్రాజెక్ట్ ముంపు నివాస గృహాల నష్టపరిహారాన్ని త్వరగా చెల్లించాలని, అఖిల పక్షం నాయకులు పోలవరం వి.ఆర్.పురం యూనిట్ ఎస్పిసి ఆంజనేయులు ను కోరారు. ఈ మేరకు బుధవారం చింతూరు సిటిడీఏ లో జరిగిన ప్రజా దర్బార్లో వారు ఎస్పిసి ఆంజనేయులు కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రాన్ని పరిశీలించిన ఎస్పిసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి, ఆమేరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అఖిల పక్షం నాయకులు, వి.ఆర్.పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా.నరేష్ కుమార్ మాట్లాడారు. ప్రతీ ఏటా పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ కారణంగా తమ ఇళ్ళు రోజుల తరబడి ముంపుకు గురౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరదల అనంతరం ఇళ్ళ శుభ్రం చేసుకోలేక ప్రజలు విసిగి వేసారిపోతున్నారన్నారు. ప్రభుత్వం ముందుగా ఇళ్ళ నష్టపరిహారం చెల్లిస్తే, నిర్వాసిత ప్రజలు గ్రామాలు ఖాళీ చేసి పోయే వరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లైనా చేసుకుంటారని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వడ్డిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ సోడె.నరసమ్మ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ముంటాల.సాయికృష్ణ, వైసిపి నాయకులు బొడ్డు.సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షులు ముత్యాల.రాంబాబు, అఖిల పక్షం నాయకులు ముత్యాల.సిద్దార్థ, బావుల.అంజన్ రావు, ఆదినారాయణ, బొర్రా.సూరి, ముత్యాల.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 16న బిర్సాముండా విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి

పాడేరు,నవంబర్12, ప్రభాతవార్త



ఈ నెల 16 న పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద జరిగే జనజాతి (గిరిజన) గౌరవ దివాస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒడిశా రాష్ట్ర ముఖ్య మంత్రి మోహన్ చరణ్ మాంఝీ హాజరువుతున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి అన్నారు, బుధవారం చింతల వీధి జంక్షన్ వద్ద ప్రతిష్టించ నున్న భగవాన్ బిర్సా ముండా విగ్రహ ప్రతిష్ట స్థలం లో భగవాన్ బిర్సా ముండా ఉత్సవ సమితి సభ్యులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈనెల 16 న పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద జనజాతి గౌరవ దివాస్ కార్యక్రమం నిర్వహించబోతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులు గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీ ఎన్ మాధవ్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, రాష్ట్ర వైద్య ఆరోగ్యం, వైద్య విద్య శాఖమంత్రి వై సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు, కావున గిరిజన ప్రజానీకం పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో భగవాన్ బిర్సా ముండా ఉత్సవ సమితి సభ్యులు సూర్యనారాయణ నాయుడు, అబ్బాయి దొర, పెనుమాక రవి కుమార్, కుడుముల వెంకటరమణ, మినుముల గోపాల పాత్రుడు, పాంగి మత్స్య కొండ బాబు, తాంగుల సత్యవతి, కేజీయ రాణి, గుడిపాటి సుబ్బరాజు, అంగనైని ఆనంద్, ఉప్పర అశోక్ కుమార్, కొండ పల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 588 ఇళ్లలో సామూహిక గృహప్రవేశాలు

హుకుంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త



పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమంలో భాగంగా, హుకుంపేట మండలంలోనూ బుధవారం సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి సర్కారు నిర్ణయించిన 3 లక్షల గృహప్రవేశాల పరంపరలో భాగంగా మండలంలో మొత్తం 588 గృహాలు నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. నిర్ణీత ముహూర్తానికి లబ్ధిదారులు తమ నూతన గృహాల్లో అడుగుపెట్టారు. ముఖ్యంగా, దుర్గం పంచాయతీ పరిధిలోని సంపంగిపుట్టు గ్రామంలో పూర్తయిన 14 ఇళ్లకు ఒకే వేదికపై పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు జరిపారు. లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, నూతన గృహాల్లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఇంటి వద్ద పచ్చతోరణాలు, రంగురంగుల ముగ్గులు వేసి పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి హౌసింగ్ ఏఈ ఎ. దేవానందం విచ్చేసి, గృహప్రవేశం చేసిన కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. గృహనిర్మాణాల నాణ్యత పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, కూటమికి చెందిన ఇతర ముఖ్య నాయకులు, అలాగే క్షేత్రస్థాయిలో పనిచేసిన సచివాలయ సిబ్బంది ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. పేదలకు ఇల్లు అదించాలన్న ప్రభుత్వ సంకల్పం నెరవేరడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ, తమకు నివాసం ఏర్పరచినందుకు ముఖ్యమంత్రికి మరియు స్థానిక నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కేజీబీవీలో రుద్రమ కరాటే శిక్షణ ప్రారంభం

హుకుంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త



బాలికల భద్రత, ఆత్మరక్షణ సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో బుధవారం రుద్రమ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ తరగతులు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షణా కార్యక్రమం కింద జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు దీనిపీ దీది, దీవీ సంపూర్ణ సహకారం అందించారు. రుద్రమదేవి అకాడమీ ఫౌండర్ల లక్ష్మి రవి (ఫౌండర్, ఎగ్జామినర్) పర్యవేక్షణలో ఈ శిక్షణ మొదలైంది. ముఖ్య అతిథులుగా హాజరైన ఉమ్మడి జిల్లా తైక్వాండో జాయింట్ సెక్రటరీ కె. సూర్యారావు, టి. చిట్టిబాబు మాట్లాడుతూ "విద్యతో పాటు ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవడం నేటితరం బాలికలకు తప్పనిసరి అవుతుందని అలాగే కరాటే శిక్షణ ద్వారా లభించే శారీరక, మానసిక బలం వారి ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందని, ఇది సామాజిక జీవితంలో ధైర్యంగా ముందుకు సాగేలా చేస్తుందని పేర్కొన్నారు. ఈ శిక్షణలో ప్రత్యేకంగా ఎస్కేప్ టెక్నిక్స్, ప్రెషర్ పాయింట్ మువ్స్ వంటి రక్షణ పద్ధతులను నేర్పుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలోకేజీబీవీ ప్రిన్సిపాల్ అనిత, మండల తైక్వాండో కోచ్లు టి. గోపాల్ రావు, బి. అప్పన్న బాబు, అలాగే అకాడమీ కోఆర్డినేటర్లు ఎస్. రాజేష్, సిహెచ్ చంటి తదితరులు పాల్గొన్నారు.

## మాక్ పార్లమెంట్ పాల్గొన్న ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులు

కొయ్యూరు నవంబర్ 12 ప్రభాతవార్త



మండలంలోని కొమ్మిక, పెదమాకవరం, వైఎన్ పాకలు, రావణాపల్లి, రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలకు సంబంధించి మండలంలోని రావణా పల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమంలో భాగంగా మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సే రైటింగ్, స్టోరీ టెల్లింగ్, స్పోర్ట్స్ మీట్, మాక్ ఎలక్షన్, కల్చరల్ ఆక్టివిటీస్ లపై మాక్ పార్లమెంటు నిర్వహించారు. ఈ మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను హెచ్ఎంలు ఉపాధ్యాయులు అభినందించారు. ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా ఈ కార్యక్రమములో పాల్గొన్న అన్ని బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో 11598 గృహప్రవేశాలు

- పాల్గొన్న జిల్లా కలెక్టర్,పీఓ హౌసింగ్ అధికారులు

పాడేరు,నవంబర్12, ప్రభాతవార్త





అట్టహాసంగా రాష్ట్రంలో నేడు 3.0 లక్షల గృహ ప్రవేశాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా రాయచోటిలో ప్రారంభించారు దానిలో భాగంగా ప్రతి నియోజక వర్గ స్థాయిలో కార్యక్రమాలు జరిగాయి.అల్లూరి సీతారామ రాజు జిల్లా పరిధిలో మూడు నియోజక వర్గాలలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ ) మరియు పీఎం జన్మన్ పథకంలో పథకంలో పూర్తి చేసిన 11598 ఇండ్లు గృహ ప్రవేశాలు జరిగాయి.అరకువాలీ నియోజక వర్గంలో 3221 ఇండ్లు నియోజకవర్గం స్థాయిలో అరకువాలీ మండలం కొత్తబల్లుగూడ పంచాయితీ సిమిలిగూడలో ఐటీడీఎ ప్రాజెక్ట్ అధికారిని తిరుమల శ్రీపూజ, ఆర్డీఓ / నియోజక వర్గ ప్రత్యేక అధికారి లోకేష్ ముఖ్య అతిథిగా ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్ను దొర పాల్గొన్నారు తహసీల్దార్, ఎంపీడీఓ మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు, పాడేరు నియోజక వర్గంలో 5033 ఇండ్లకు నియోజకవర్గంలో పాడేరు మండలంలో వంతాడ పల్లి పంచాయితీ సప్పిపుట్టులో కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్,మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి హౌసింగ్ పిడి బి.బాబు తహసీల్దార్, ఎంపీడీఓ ఎంపీపీ, సర్పంచ్ మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు రంపచోడవరం నియోజకవర్గం వర్గంలో 3344 ఇండ్లు నియోజకవర్గం స్థాయిలో రంపచోడవరం మండలం మండలం రంపచోడవరం లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి ప్రాజెక్టు అధికారి పాల్గొని గృహ ప్రవేశాలు చేశారు అంతే కాకుండా జిల్లాలో 22 మండలాల్లో కూడా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలను వినియోగించుకోవాలని గృహ నిర్మాణం ప్రభుత్వం విధించిన గడువులోగా నిర్మించుకోవాలని ఇదే కాకుండా పీ ఏం ఎ వై 2.0 పథకంలో ఇదివరకు 56503 మంది అర్హుల గుర్తింపు సర్వే జరిగింది ఇంకా మిగిలన అర్హులైన వారి ఎంపిక కొరకు ఈ నెలాఖరువరకు సమయముందని అర్హులైన అందరు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ /సర్వేయరు ద్వారా సర్వే చేయించుకోవాలని సర్వే పూర్తయిన అనంతరం అందరికి పూర్తి స్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో అమలు జరిగే పిఎం గ్రామీణ పథకంలో ఇండ్లు మంజూరు అవుతుందని తెలిపారు. నిర్మించిన ఇండ్లను పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ, ఆర్డీవో/మండల ప్రత్యేక అధికారి లోకేష్, తెలుగు దేశం పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ సియ్యారి దొన్ను దొర సర్పంచ్ కొర్ర రాధిక గృహ ప్రవేశాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహ నిర్మాణ పథకం అందరు సద్వినియోగం చేసుకోవాలని నిర్ణిత సమయంలో నిర్మించుకొవాలని సూచించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో ఇండ్లు మంజూరుకు అర్హులైన అందరు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ తేజ్ రతన్, హౌసింగ్ డిఈఈ రాజుబాబు, ఎఈ ఈశ్వరరావు,సచివాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై లబ్దిదారులకు ఇంటి తాళాలు అందించారు.

## ప్రపంచ న్యూమోనియా దినోత్సవ ర్యాలీ

పాడేరు,నవంబర్12, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు అల్లూరి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ న్యూమోనియా దినోత్సవ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జండా ఊపి ప్రారంభించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి కృష్ణమూర్తి నాయక్ తెలియజేసారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ శీతాకాలంలో ఈ వ్యాధి తీవ్రంగా వ్యాప్తిచెందే అవకాసం ఉన్నదని, కావున అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లల్లోను, వృద్ధులలో మరియు రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో వ్యాధి వ్యాప్తిచెందే అవకాసం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిన వివరాల ప్రకారం ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు వ్యాధి బారినపడి అధిక సంఖ్యలో మృతిచెందడం జరుగుచున్నదని తెలిపారు. చిన్నారుల్లో పెరుగుతున్న న్యూమోనియా కేసుల దృష్ట్యా ముందుగానే అవగాహన కలిగి తగు జాగ్రత్త తీసుకున్నట్లయితే వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చు అన్నారు. న్యూమోనియా వ్యాధి ముఖ్య లక్షణాలు జ్వరం, దగ్గు, శ్వాసలో ఇబ్బంది, ఆయాసం, ఛాతీ నొప్పి, శరీరం నీలం రంగులోకి మారడం, పిల్లలలో మగత, ఆకలి లేకపోవడం వంటి మున్నగు వ్యాధి లక్షణాలు ఉంటాయని తెలిపారు. అల్లూరి జిల్లా 64 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామ స్థాయి నుండి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో ప్రజలకు, చిన్నారులకు అవగాహన కలిపించేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలియజేసారు.ఈ నెల 22 నుంచి28 వ తేదీ వరకు పి.హెచ్.సిల పరిధి వైద్య సిబ్బంది, ప్రభుత్వ ఇతర శాఖల సిబ్బంది, అంగన్వాడి మరియు ప్రభుత్వేతర సంస్థల సమన్వయంతో న్యూమోనియా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఇప్పటికే వైద్యాదికారులకు ఆదేశించడం జరిగిందని అన్నారు. ఈ కార్యాక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా. సి హెచ్ కమల కుమారి, జిల్లా డిప్యూటి డెమో పి.సింహాచలం, జిల్లా స్టాటిస్టికల్ అధికారి జే. కైలాస్, డి.పి.హెచ్.ఎన్.ఓ భూలోకమ్మ, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం మినుములూరు వైద్య సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన ఇంటర్ విద్యార్థి పాడివెంకట వరప్రసాద్

పాడేరు,నవంబర్12, ప్రభాతవార్త



అల్లూరిజిల్లాలో పాడేరు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్లో ఈ నెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 విభాగంలో 69వ రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో,పాడేరు జూనియర్ కాలేజ్ లో ద్వితీయ సంవత్సరం బైపీసీ చదువుతున్న పాడి.వెంకట వరప్రసాద్ గోల్డ్ మెడల్ సాధించి డిసెంబర్లో మణిపూర్ లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా కోచ్ గెమ్మెలి బైరాగి నాయుడు అభినందించారు. క్రీడాకారుడిని అభినందిస్తూ పల్లుల ప్రసాద్ రావు ఆర్థిక సాయం చెయ్యటం జరిగింది.ప్రతి క్రీడల్లో నైపుణ్యత ప్రదర్శించి పట్టుదలతో విజయం సాధించి ఈ ప్రాంతానికి ఖ్యాతి తీసుకురావాలని కోచ్ గెమ్మెలి బైరాగి నాయుడు పిలుపు నిచ్చారు.

## అనాధ బాలికకు హెల్పింగ్ హాండ్స్ సాయం..!

కొయ్యూరు నవంబరు 12, ప్రభాతవార్త

### వార్త ప్రభావం



ఎంతో దయనీయం, మరెంతో దురదృష్టకరం.. అనే శీర్షికన కుటుంబ సభ్యులంతా మృతి చెందడంతో అనాధగా మారిన బాలిక దయనీయస్థితిపై వార్తలు ప్రచురితమైన కథనానికి హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు స్పందించారు. బుధవారం కొండసంత గ్రామానికి వెళ్లిన హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు అనాధ బాలిక మనోజి అనిత లక్ష్మికి బట్టలు, రగ్గు, 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు, అలాగే ఖర్చులు నిమిత్తం రూ.1000లు సాయంగా అందించారు. గ్రామస్తులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమం లో హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి టి. మల్లేష్, సభ్యులు విష్ణు, రంజిత్, శివ, గాసి పాల్గొన్నారు. కాగా హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధుల స్పందనకు కొండసంత గ్రామస్తులు అభినందనలు తెలియజేస్తున్నారు.

## ప్రపంచ న్యూమోనియా దినోత్సవ ర్యాలీ..

ఏటపాక, నవంబర్ 12, ప్రభాతవార్త



మండల పరిధిలోని నెల్లి పాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న రాజు పేట గ్రామంలో బుధవారం న్యూమోనియా దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 12 వ తారీకు నుండి 18 వ తారీకు వరకు అంగన్వాడి ప్రభుత్వ ఇతర సంస్థల ద్వారా న్యూమోనియా కలిగి ఉండే విధంగా ఈ యొక్క ర్యాలీ చేయడం ఈ దినోత్సవ ద్వారా అవగాహన పెంపొందించడం నిరోధక చర్యలు తీసుకోవడం సమయానికి చికిత్స అందించడం లక్ష్యంగా ఈ యొక్క కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. న్యూమోనియా ఒక తీవ్రమైన శ్వాస సంబంధ వ్యాధి ఇది ముఖ్యంగా ఐదు సంవత్సరాలు పిల్లల్లో వృద్ధులల్లో మరియు రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్న వారిలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సత్యవాణి లలిత, అన్నపూర్ణ తిరుపతమ్మ పార్వతీ, గంగరాజు ఆశవర్కర్లు పార్వతీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళకు సహాయాన్ని అందించిన పోలీసులు ఔదార్యం

రాజవొమ్మంగి, నవంబరు 12, ప్రభాతవార్త



కోలుకోలేని కష్టంలో ఉన్న గిరిజన మహిళకు జడ్డంగి ఎస్.ఐ చినబాబు తమవంతు సహాయాన్ని అందించి ఔధార్యం చూపించారు. లాటీ పట్టే చేతులతో బాసటగా మేమున్నామని చేయూతను అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మిరియాలవీధికి చెందిన కుంజం సత్యవతి భర్త మరణించడంతో బాటు నివాసం ఉన్న ఇల్లు కూడా అదే రోజు కాలిపోవడంతో కట్టుబట్టలతో సత్యవతి మిగిలింది. బుధవారం సాయంత్రం జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు బియ్యం, నిత్యావసర వస్తువులను సత్యవతికి అందించారు. భర్తను నివాసం ఉన్న ఇంటిని కోల్పోయి తీవ్ర ఆవేదంలో ఉన్న ఆదివాసి మహిళను ఆదుకుని మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచారు. ట్రైనీ ఎస్.ఐ సాయి, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## గుల్లేటివాడలో లాంఛనంగా సామూహిక గృహప్రవేశాలు

వి.ఆర్.పురం,నవంబర్ 12,ప్రభాతవార్త



ప్రధాన మంత్రి జన్మన్ పథకం (ఆదివాసీ న్యాయ మహాయాన్ పిటిజిఎస్ అభివృద్ధి) పథకంలో భాగంగా, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కుందులూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గుల్లేటివాడ గ్రామంలో బుధవారం లాంఛనంగా సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి కారం. లక్ష్మీ, స్థానిక సర్పంచ్ బంధం.జయ, ఎంపిటిసి మిడియం.రమాదేవి, తహసీల్దార్ సరస్వతి చేతుల మీదుగా, సాంప్రదాయ బద్దంగా ఈ గృహ ప్రవేశాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మొత్తం 16 మంది కొండరెడ్లకు ఈ పథకం కింద ఇళ్లు మంజూరు కాగా, వాటిలో 5 ఇళ్ళు పూర్తయ్యాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల సామూహిక గృహ ప్రవేశాలను పురస్కరించుకొని, అధికారులు గృహ ప్రవేశాలు నిర్వహించి, లబ్ధిదారులకు గృహాలను అందించారు.

## ప్రతిభావంతులు మన గిరిజన బాలికలు..

గూడెం కొత్తవీధి, నవంబర్ 12, ప్రభాతవార్త



గూడెం కొత్తవీధి మండలం రింతాడ గ్రామం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సాహించి ఉద్దేశంతో భారత ప్రభుత్వం జ్ఞాన భారతి ద్వారా నిర్వహించిన "విద్యార్థినుల విజ్ఞాన్ మతాన్" పరీక్ష లెవెల్ 1 లో పాల్గొని ప్రతిభ చూపించారు. ఈ పోటీ పరీక్షలకు కూడెం కొత్త వీధి మండలం నుండి రింతాడ బాలికల పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు సాగిన తేజస్విని 10 తరగతి, బిసు దొర శ్రీవల్లి 10 వ తరగతి, వంతల అఖిల 9వ తరగతి కి చెందిన ముగ్గురు జాతీయస్థాయిలో అర్హత సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండవసారి జరిగే జాతీయస్థాయి లెవెల్ టు పరీక్షల్లో ప్రతిభ కనబరిచి భారత ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ కు ఎంపిక అయ్యి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర, వార్డెన్ గంగాభవాని, ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించారు.

## సీలేరు కాంప్లెక్స్‌లో హైడెల్ డైరెక్టర్ పర్యటన

మోతుగూడెం, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా చింతూరు మండలం ఏపీ జెన్కో సీలేరు కాంప్లెక్స్లో విజయవాడ విద్యుత్ సౌదా హైడల్ డైరెక్టర్ సృజయ్ కుమార్ పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా సీలేరు కాంప్లెక్స్ లోని పోల్లూరు జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించి ఏపీ జెన్కో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 230 మెగావాట్ల 5 6 యూనిట్ల జల విద్యుత్ కేంద్రం పనులను పరిశీలించారు. యూనిట్ల పనులకు సంబంధించి బటర్ఫ్లై వాల్ కన్స్ట్రక్షన్ పనులను అడిగి తెలుసుకున్నారు అలాగే ఐదు ఆరు యూనిట్ల పెన్ స్టాక్ పైప్లైన్ పనులను పరిశీలించి సివిల్ వర్క్ పనుల గురించి ప్లాంట్ మేనేజర్ భీమవరపు బాలకృష్ణని అడిగి తెలుసుకున్నారు న్యూస్ టుడే కి వివరణ ఇస్తూ ఐదు ఆరు యూనిట్లకు సంబంధించి సివిల్ మెకానికల్ పనులు సంతృప్తికరంగా జరుగుతున్నాయని సాధ్యమైనంత తొందరగా 5 6 యూనిట్ల పనులను పూర్తి చేసి ఇప్పుడున్న 460 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి తోడు మరో 230 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి మొత్తంగా 690 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఈ జలవిద్యుత్ కేంద్రం నుంచి ఉత్పత్తి అవుతుందని పేర్కొన్నారు.అనంతరం ఎత్తిపోతల పనులకు సంబంధించి అప్పర్ సీలేరు జలవిద్యుత్ కేంద్రానికి బయలుదేరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట చీఫ్ ఇంజనీర్ వెంకట రాజారావు ఎస్సీ చిన్నకామేశ్వరరావు టెక్నికల్ డి ఈ వరప్రసాద్ సివిల్ ఎస్సీ చంద్రశేఖర్ రెడ్డి, సివిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగ శ్రీనివాస్ సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ వరప్రసాద్ ఏడిఈ కొండబాబు అసిస్టెంట్ ఇంజనీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాతలు ముందుకు రావాలి

### : కలెక్టర్ దినేష్ కుమార్ పిలుపు..

పాడేరు,నవంబర్12, ప్రభాతవార్త




అల్లూరి జిల్లాలో ప్రభుత్వశాఖల ఆయా అధికారులు ఉద్యోగులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. పాడేరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అనేకమంది రక్తహీనతతో బాధపడుతున్నారని గర్భిణులు బాలింతలకు అత్యవసర సమయంలో సస్త్ర చికిత్సలు నిర్వహించడం కోసం రక్తం అవసరం ఉంటుందని దీనిపై ప్రత్యేక దృష్టి సాధించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విరివిగా రక్తదాన శిబిరాలునిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా పాడేరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని ఇలా అన్ని శాఖల ఉద్యోగులు అధికారులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కలెక్టర్ కోరారు. నెలవారి క్యాలెండర్ తయారు చేసి ఆయా శాఖలను సమన్వయపరచుకొని రక్తదాన శిబిరాలు నిర్వహించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బృందానికి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసిన తర్వాత విస్తృతంగా రక్తదాన శిబిరాలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ అభినందించారు. జిల్లాలోని రక్తపు నిలువలు పెంచేందుకు అన్ని శాఖల అధికారులు ఉద్యోగులు మండలాల వారీగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.బ్లడ్ బ్యాంక్ లో సిబ్బంది కొరతను అధిగమించేందుకు జిజిహెచ్, డిఎం అండ్ హెచ్ ఓ ను సమన్వయ పరుచుకుని రక్తదాన శిబిరాలకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణ మూర్తి నాయక్, యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ జితేంద్ర శర్మ, లీడ్ బ్యాంకు మేనేజర్ మాత నాయుడు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ భానుచందర్, నారాయణరావు,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధిఎస్.గంగరాజు, కార్యదర్శి జి.గౌరీ శంకర్రావు, కోశాధికారి పి.సూర్యారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్రా నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.జయలక్ష్మి, సుబ్రహ్మణ్యం,రవి,శ్రీనివాస్, ప్రసాద్ నాయుడు,సంజీవరావు యూనియన్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/12/2025 10:01 PM Page 1






## వైభవ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న హోం మంత్రి "అనిత"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరంలోని శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత స్వామివారిని దర్శించు కోవడానికి వచ్చిన ఆమెకు ఆలయ నిర్వాహకులు స్వాగతం పలికారు. మంత్రి అనిత స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వేదపండితులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం మంత్రి భక్తులతో మాట్లాడారు. ఆమె తో పాటు దర్శించుకున్న వారిలో మండల పార్టీ అధ్యక్షులు అమలుకంటి అబద్దం బొల్లి శెట్టి గోవింద దంపతులు ఉన్నారు.

## అయ్యన్న చొరవతో వాక రోడ్డుకి నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు

**మాకవరపాలెం నవంబర్ 12 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలం రాచపల్లి రెవిన్యూ పరిధిలోని ఎరకన్నపాలెం పెద్దపల్లి రోడ్డుకు మహార్దశ పట్టింది. ఈమేరకు మాకవరపాలెం మండలం ఎలమంచిలి మండలం పెద్దపల్లి వరకు చిరకాల వాంఛగా మిగిలిన వాకరోడ్డు నిర్మాణానికి శుభం కార్డు పడింది. రాచపల్లి రెవిన్యూ పరిధిలోని 737లో ఎస్ ఎం ఎస్ ఇ పాపు శంకుస్థాపనకు విచ్చేసిన అయ్యన్నపాత్రుడు వాక రోడ్డు నిర్మాణానికి ఐదు కోట్లు మంజూరు చేస్తున్నట్లు సభలో ప్రకటించారు. అక్కడే ఉన్న ఇంజనీరింగ్ అధికారులను వెంటనే దీనికి సంబంధించి ప్రక్రియ ప్రారంభించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. మంగళవారం 737 సర్వేనెంబర్ లో 150ఎకరాల్లో దాస్కో కంపెనీకి అయ్యన్నపాత్రుడు చేతుల మీదగా శంకుస్థాపన చేశారు. మాకవరపాలెం మండలంలోని ఎలమంచిలి రైల్వే స్టేషన్ కు 18అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం జరుగుతుందని అయ్యన్న ప్రకటించిన విషయం తెలిసిందే. వాక రోడ్డు నిర్మాణం పూర్తయితే మాకవరపాలెం మండల చుట్టుపక్కల మండలాలకు రైల్వే స్టేషన్, జాతీయ రహదారులు అందుబాటులోకి వస్తాయన్నారు. వాకరోడ్డు నిర్మించాలని తనవంతు ప్రయత్నం చేసిన శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, బి.బి.పాలెం సర్పంచ్ రుత్తల నందకిశోర్ ను మండల ప్రజలు అభినందిస్తున్నారు.వాకరోడ్డు నిర్మాణంతో మాకవరపాలెం మండల ముఖచిత్రం మారాబోతుందని పలువురు అభిప్రాయం వ్యక్త పరుస్తున్నారు.

## 2029 నాటికి ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు అందిస్తాం
### : ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర

**అనకాపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త**



ప్రతి పేదవానికి 2029 నాటికి పక్కా ఇళ్లు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. 24వ వార్డులో జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి తో కలిసి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను పేదవారికి అందించడం శుభపరిణామమని, గత ఐదేళ్ల ఇళ్ల పట్టాల పేరుతో జగన్ రెడ్డి పేదలను దగా చేశారని అన్నారు. గతంలో సెంటున్నర స్థలాన్ని జగన్ రెడ్డి సెంటుకి కుదించారని, కూటమి రాగానే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లలో ఇల్లు నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 3 లక్షల ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించడం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరి సొంతింటి కలను సాకారం చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే 3 లక్షల మందికి సొంత ఇంటికల సాకారం చేయడం పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో స్థలం కొరత కారణంగా జి ప్లస్ త్రీ విధానంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి పేదలకు అందిస్తున్నామని, సొంత స్థలం ఉన్నవారికి ప్రభుత్వం రెండున్నర లక్షల ఆర్థిక సాయం అందించి ఇళ్ల నిర్మాణం చేపట్టమని తెలిపారు. గత పాలకులు విశాఖ ఉక్కును నాశనం చేయాలని ప్రయత్నిస్తే కూటమి ప్రభుత్వం రూ.11 వేల కోట్ల నిధులు తీసుకొచ్చాం. గూగుల్ రాకతో విశాఖను ప్రపంచ పటంపై నిలబెట్టాం. ఆర్సెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా అనకాపల్లి ముఖచిత్రాన్ని మార్చబోతున్నామని అన్నారు.

## చిన్నదొడ్డి గల్లులో ఉచిత వైద్య శిబిరం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామంలో బుధవారం ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దీప్తి ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం లో డిగ్రీ చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ప్రతి వీధిలో ప్రతి ఇంటికి వెళ్లి రోగులను గుర్తించి వారిని వైద్య శిబిరాన్ని తీసుకొచ్చి వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి మందులు ఉచితముగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రావణ సంధ్య రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముందుగా విద్యార్థులు గ్రామములో ఉన్న అంబేద్కర్ కాలనీకి వెళ్లి వీధులను పరిశుభ్రంగా తయారు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు విద్యార్థులు అందరూ వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ప్లాస్టిక్ సంచులు వాడకూడదని ప్లాస్టిక్ వినియోగము వల్ల జరిగే నష్టాలను, క్లాత్ సంచులు వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంప్ ముఖ్య రిసోర్స్ పర్సన్ పి రాజేంద్ర, కే .శివ పార్వతి, వైస్ ప్రిన్సిపాల్ జి. మన్యయ్య, ఎన్ఎస్ఎస్ పి ఓ కె. త్రిమూర్తులు, డి దుర్గాభావని, పీఏవో ఎస్ త్రిమూర్తులు, సిహెచ్ జ్యోతి, సామాజిక సేవ కార్యకర్త, నక్కపల్లి మండలం బిజెపి ఉపాధ్యక్షులు జి సన్యాసిరావు (నానాజీ) కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గొడిచెర్ల పాఠశాలను సందర్శించిన బిగ్ హెల్ప్ ఛైర్మన్ చాంద్ పాషా

**నక్కపల్లి, ప్రభాతవార్త**



తల్లిదండ్రులు లేని పిల్లలతో పాటు పేదరికంలో ఏ ఒక్క విద్యార్థి చదువు ఆగిపోకూడదనే ఆలోచనతో పాఠశాలలో 15మంది విద్యార్థులను దత్తత తీసుకుని వారికి అవసరమైన వస్తువులను, సేవలను ఛైర్మన్ చాంద్ పాషా అందిస్తూ ఉన్నారు. పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు ప్రతి తరగతి నుండి పదిమంది చొప్పున 50 మంది విద్యార్థులకు గోల్డెన్ స్టార్ అవార్డులను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో బిగ్ హెల్ప్ జోనల్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, పాఠశాల హెడ్ మాస్టర్ సత్యకుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ లోవకృష్ణ,అవార్డ్స్ డైరెక్టర్ నాగార్జున, పీసీసీ ఛైర్మన్ రాము, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారు పతకాలు సాధించిన ఇద్దరు మహిళా బాక్సర్లు

**నర్సీపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త**



ఈ నెల 11న ఆంధ్ర యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ బాక్సింగ్ సెలక్షన్స్ లో, నర్సీపట్నంకు చెందిన ఇద్దరు మహిళా బాక్సర్లు గోల్డ్ మెడల్స్ సాధించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న బొంతు మౌనిక (74కేజీలు), ఏబిఎం డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న ఏడిద లక్ష్మీ తేజస్విని (81 కేజీలు) విభాగంలో వీరు పతకాలు సాధించారు. ఈ మేరకు వచ్చే నెల పంజాబ్లో జరుగనున్న ఆల్ ఇండియా యూనివర్సిటీలో బాక్సింగ్ టోర్నమెంట్ కు సెలెక్ట్ అయ్యారు. వీరిని ద్రోణాచార్య అవార్డు, ఏపీ బాక్సింగ్ ప్రెసిడెంట్ ఐ.వెంకటేశ్వరరావు, శాప్ కోచ్ అప్పలనాయుడు అభినందించారు. అడవివరం నిజాం అకాడమీ డైరెక్టర్ సుతాపల్లి శ్రీకాంత్ బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు అభినందించి అకాడమీ తరపున ట్రాక్ సూట్స్ అందజేస్తామని తెలిపారు.

# రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం









- రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత
- 3 కిలోమీటర్ల పొడవునా అభ్యుదయం ర్యాలీలో సైకిల్ తొక్కిన అనిత
- విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన హోం మంత్రి అనిత
- పాల్గొన్న డిఐజి గోపీనాథ్ జెట్టి, జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా

**పాయకరావుపేట నవంబర్ 12, ప్రభాతవార్త**

మాదకద్రవ్యాలు వద్దు జీవితమే ముద్దు నినాదంతో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అధిక సంఖ్యలో హాజరైన విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విశాఖ పట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి,అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ప్రభృతుల ఆధ్వర్యంలో పట్టణంలోని గౌతమి థియేటర్ కూడలి నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు 500 కిలోమీటర్ల పొడవునా బుధవారం చేపట్టిన అభ్యుదయ సైకిల్ ర్యాలీ కార్యక్రమం లో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అని తముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ప్రభృతులు విద్యార్థులు సహా సభికులకు ప్రతిజ్ఞ పాఠవాలను చదివి వినిపించారు. ఇందులో భాగంగా రాష్ట్ర హోం మంత్రి అనిత నిర్వహించిన ఫ్లాష్ మాబ్ సబికులను అలవించింది. ఇందులో భాగంగా ఆమె మాదక ద్రవ్యాలు వద్దు జీవితమే ముద్దు పేరుతో ముద్రించిన పాకెట్ బ్యాడ్జిలను ఇక్కడకు హాజరైన అధిక శాతం విద్యార్థుల చొక్కాలకు అతికించడం పలువురిని ఆకట్టు కొన్నది. ఇందులో భాగంగా ఆమె విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలన చేపట్టాలని ప్రతిజ్ఞ చేయించారు. పాయకరావుపేట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అప్పన్న ఆధ్వర్యంలో జరిగిన అభ్యుదయ సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ (నేర విభాగం) ఎల్.మోహన రావు, అనకాపల్లి, నర్సీపట్నం డిఎస్పీలు శ్రావణి,పి.శ్రీనివాసరావు, పాయకరావుపేట ఎక్సైజ్ సిఐ జి. శ్రీనివాస్,పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం, జిల్లాలోని పోలీసు ఉన్నతాధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు,సిబ్బంది ర్యాలీ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్,పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు,ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్,జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్ల విలియం కేరి,ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు సహా పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, నవంబర్ 12, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న పేదలందరికీ ఇల్లు సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం ప్రారంభించి లబ్ధిదారులకు ఇల్లు తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు అందరూ ఓట్లు వేసి గెలిపించారని మీ అందరికీ ఎప్పుడు అందుబాటులో ఉంటానని మీకు ఏ కష్టం వచ్చినా న్యాయం జరిగే వరకూ కృషి చేస్తానన్నారు. ప్రధానంగా పేద ప్రజలకు వారు ఉండడానికి ప్రధానంగా ఇల్లు అవసరమని ఇల్లు లేని పేద ప్రజలకు ఈ ప్రభుత్వం తక్షణమే ఇల్లు మంజూరు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, గంధం శివ, ఠాగూర్, గొర్లె బాబురావు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పట్టణములోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే సుందర విజయకుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణాపురం గ్రామానికి చెందిన కె అమ్మాజీ కి మూడు లక్షల చెక్కు పంపిణీ చేశారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించడమే జగన్ స్కెచ్

**అనకాపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త**



రాష్ట్రానికి పెట్టుబడుదారులు సమావేశాలు ప్రభుత్వం నిర్వహించినప్పుడు జగన్ రెడ్డి వైసీపీ శ్రేణులకు ఆందోళన చెయ్యమని రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా సైకో జగన్ రెడ్డికి ఆలోచన చేస్తున్నట్లుగా ఉందని మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. ఈనెల 14, 15 తేదీల్లో సమ్మెట్ నిర్వహించడానికి అనేక దేశాల నుండి పెట్టుబడిదారులు రావడానికి సిద్ధమవుతున్న సమయంలో ఈ నెల 12వ తేదీన ఫీజు రీయింబర్స్మెంట్ పై వైసిపి విద్యార్థి విభాగానికి పిలుపునివ్వడం పెట్టుబడిదారులను బెదిరించడానికి వ్యూహ రచన చేసారని అన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ 3000 కోట్లు బకాయిలు పద్దారని, బీటెక్ ఎంటెక్ చదువుకునే విద్యార్థులు పై చదువులకు వెళ్లలేని పరిస్థితి కల్పించారని, ఐదు సంవత్సరాలు కాలంలో 44 లక్షల ఉద్యోగాలు కల్పించానని, ఉత్తర కుమారునిలా ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ, ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు, సాలాపు నాయుడు, పిళ్ళా తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**







మండలం లోని సారిపల్లిపాలెం గ్రామ సమీపంలో ఉన్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత స్వగృహం వద్ద మంగళవారం రాత్రి అయ్యప్ప స్వామి మహా పడి పూజ కన్నుల పండుగగా వేద పండితులు నిర్వహించారు. హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పూజా కార్యక్రమం నిర్వహించారు. సుమారు 15 వందలమంది అయ్యప్ప స్వాములు ఈ పూజలో పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణలు, భజన కార్యక్రమాల నడుమ పడి పూజ ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా పడిపూజలో పాల్గొన్నారు. చంటి గురుస్వామి సమక్షంలో ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలని హోం మంత్రి అనిత ఆకాంక్షించారు.

## ఘనంగా యూనియన్ బ్యాంక్ వ్యవస్థాపన దినోత్సవం

**అనకాపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త**



స్థానిక మెయిన్ రోడ్‌లో యూనియన్ బ్యాంకులో బ్యాంకు 107 వ. వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు సీనియర్ ఖాతాదారులైన వంకాయల ఈశ్వర్ రావు, ముప్పన సుబ్రహ్మణ్యం ని బ్యాంకు సీనియర్ బ్రాంచ్ మేనేజరు శోభనాద్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ మెయిన్ బ్రాంచ్ ఖాతాదారులకు మంచి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఉద్యోగులు నానాజీ, రవి కృష్ణ, ఏ వి జె రాజు, హరికృష్ణ, శిరీష, భవానికుమారి, మాలతి, రాము, కృష్ణ, రావు, హారిక తదితరులు పాల్గొన్నారు.

## పిపిపిని వ్యతిరేకిస్తూ వైయస్సార్సీపి ఆధ్వర్యంలో ర్యాలీ..

**ఎలమంచిలి, నవంబర్ 12, ప్రభాతవార్త**




పేదలకు వైద్యం అందే విధంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాలని అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు పేద విద్యార్థులు అందుబాటులో ఉండేందుకు 17 మెడికల్ కళాశాలలను నిర్మించేందుకు కృషి చేశారు. ఏడు కళాశాలలో పూర్తి అయ్యి క్లాసులు నిర్వహించడం జరుగుతుందన్నారు. పది కళాశాలలో ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిర్మాణ దశలోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆ కార్యక్రమాన్ని వైయస్సార్ పార్టీ ప్రజా ఉద్యమం చేపట్టి జి ఓ రద్దు చేయాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులకు వైద్యరంగంలో స్థానం కల్పిస్తే ఆంధ్రప్రదేశ్లో పూర్తిస్థాయిలో వైద్యం అందుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు వైద్య కళాశాలను అప్పగించేందుకే జీవో తీసుకొచ్చారన్నారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రదేశ్ లో కోటి మంది సంతకాలు చేయించి గవర్నర్ కి అందజేస్తామని తెలిపారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణ ప్రభుత్వ విరమించుకునే వరకు తీవ్రస్థాయిలో ప్రజా ఉద్యమం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు బోదేపు గోవిందు. మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా ,కోన సంధ్య లచ్చన్న నాయుడు, గొట్టుముక్కల శిరీష శీను బాబు, జడ్పీటీసీలు సేనాపతి సంధ్యారాం. నరమాల నిర్మల్ కుమార్. సోము సత్యనారాయణ. ధూళి నాగరాజు. మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు బొద్దాపు ఎర్రయ్య దొర. మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధరావు. కిషోర్ రాజు. దేశంశెట్టి శంకర్రావు. గణపతి అచ్చినాయుడు, కౌన్సిలర్లు.,సర్పంచులు, ఎంపిటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవాని కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి, నవంబర్ 12, ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో జనవాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని లబ్ధిదారులు నుండి తమ వినతలను స్వీకరించారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సమక్షంలో కొన్ని వినతలను అక్కడే పరిష్కరించి మరి కొన్ని వినతులను పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండకుండా వారికి ఏదైనా సమస్యలు ఉన్నచో వారికి న్యాయం చేసేందుకు వారంలోని ప్రతి బుధవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే విజయకుమార్ అన్నారు .ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, పిఎసిఎస్ చైర్మన్ గోపీనాథ్, చిట్టిబాబు,ప్రభుత్వ అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఈనెల 14 నుండి 58వ గ్రంథాలయ వారోత్సవాలు

**గొలుగొండ నవంబర్ 12, ప్రభాతవార్త**

నవంబర్ 14 నుండి58వ గ్రంథాలయ వారోత్సవాలు గొలుగొండ శాఖా గ్రంథాలయంలో ప్రారంభ మవుతున్నాయని గ్రంథాలయ అధికారిని వరలక్ష్మీ తెలిపారు. ఈనెల 14 నుండి 20 వరకు నిర్వ హించే వారోత్సవాల్లో ప్రతిరోజు విద్యార్థినీ విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తామని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాచారచన పోటీలు, రంగవల్లుల పోటీలు నిర్వహిస్తామన్నారు.

# తాండవ రిజర్వాయర్లో 10 లక్షల చేప పిల్లల విడుదల

- తాండవ రిజర్వాయకన్ను అన్ని విధానా అభివృద్ధి చేస్తాం

**నర్సీపట్నం,నవంబర్ 12,ప్రభాతవార్త**



మత్స్యశాఖ ఆధ్వర్యులతో తాండవ రిజర్వాయర్ చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమం బుధవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. తెబుత గంగమ్మ, అమ్మవారికి పూజలు నిర్వహించి, అనంతరం స్పీకర్ అయ్యన్న, కలెక్షన్ విజయకృష్ణన్ కలిసి తాండవ నిటిలో 10 లక్షల చేపపిల్లలను (వింగరింగ్స్) వదిలారు.ఈ సందర్భంగా స్పీకర్ సంతకాయలు అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, తాండవ రిజర్వాయర్ను అన్ని విధాలా అభివృద్ధి చేసి, రైతులు మరియు మత్సకారులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.మన పూర్వీకులు ఎంతో దూరదృష్టితో నిర్మించిన ఈ రిజర్వాయర్ ద్వారా సుమారు 53 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గంలో పాటు కలపాడు, కోటవురట్ల. కోటనందూరు, తుని వరకు వైదొలగ ఈ రిజర్వాయర్ పై ఆధారపడి ఉందన్నారు. గత ఐదేళ్ల ప్రభుత్వ హయాలలో బధ్యాయన్. నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేశాడని, కనీసం కేట్లకు పడిన కన్నాన్ని కూడా పూడ్చలేని దుస్థితిలో గత పాలన సాగిందని ఆయన విమర్శించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఎన్నికైన రిజర్వాయర్. కమిటీ సభ్యులు (324 మంది) రిజర్వాయర్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందించారు. నాతవరం నుండి తాండవ జంక్షన్ వరకు ఉన్న ఇరిగేషన్ గోడ్డును గతంలో పట్టించుకోలేదన్నారు. తాను ప్రత్యేక న తీసుకుని రోడ్డును ఆర్ ఆండ్ బీ శాఖకు బదిలీ చేయించానని, రూ.6.36 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఒకటి రెండు నెలల్లో విధులు మంజూరు వేయించి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే, బండ్లన్ నుండి ప్రాజెక్ట్ స్ప్రేవే వరకు ఉన్న రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్లు అవసరమని అధికారులు చెప్పారని, ఈ నిధులను సీఎస్ఆర్ గ్రాండ్లుట్ల ద్వారా సమీప ఫ్యాక్టరీల నుండి సేకరించి, రోడ్ల నిర్మాణం పూర్తి చేయడానికి సంపూర్ణంగా కృషి చేస్తానని స్పీకర్ తెలిపారు. రిజర్వాయరీపై ఆధారపడి 14 గ్రామాల సుత్స్యకారులు జీవిస్తున్నారని, వారికి లబ్ది చేకూర్చేందుకే 10 లక్షల చేప పిల్లలను వదిలామన్నారు. ప్రభుత్వం మత్స్యకారులకు 60 ఏళ్ల నుండి 50 వీళ్లకే పెన్షన్ అందిస్తుందని ఈ ప్రాంతంలో ఇప్పటికి 62 మంది లబ్దిదారులు ఈ పెన్షన్ పొందుతున్నారని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ టిడిపి పార్టీ మండల అధ్యక్షులు సందిపల్లి వెంకటరమణ, తాండవ డి ఈ అనురావు. ఎఫ్.డి.ఓ నాగమణి, నాతవరం ఇన్ఛార్జ్ ఎమ్మార్వో మహేష్ ఉమ్మడి విశాఖ జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు ఏ.. లక్ష్మణరావు అవనాపల్లి జిల్లా మతశాఖ అధికారి విజయ, స్థానిక నాయకులు, అధికారులు, రిజర్వాయర్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు మరియు మత్స్యకారులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 11/12/2025 10:02 PM Page 1



## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నర్సీపట్నంలో నిరసన కార్యక్రమం

**నర్సీపట్నం, నవంబర్ 12, ప్రభాతవార్త**




మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా ఎన్టీఆర్ స్టేడియంలో గాంధీ విగ్రహానికి, అబీద్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గణేష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ను కూటమి ప్రభుత్వం అన్యాయంగా ప్రైవేటుకరణ చేస్తూ నర్సీపట్నం ప్రజలకు పేదలకు ఉచిత వైద్యం ఉచిత విద్య అందుకుండా చేస్తుందని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. నర్సీపట్నం ప్రభుత్వం మెడికల్ కాలేజీకి అనుమతులు లేవని తప్పుడు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి అన్యాయం చేస్తున్నారని చెప్పారు. గతంలో 2021 లో వైసీపీ ప్రభుత్వంలో జీవో నెంబర్ 39 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రభుత్వం మెడికల్ కాలేజీలను మంజూరు చేయడం జరిగిందని, అందులో అనకాపల్లి జిల్లాకు ప్రభుత్వం మెడికల్ కాలేజ్ను మంజూరు చేయడం జరిగింది. 2022 సంవత్సరంలో జీవో నెంబర్ 204 ను తీసుకొస్తూ అనకాపల్లి జిల్లాకు వచ్చిన ప్రభుత్వం మెడికల్ కాలేజ్ను నర్సీపట్నం వరకు మారుస్తూ 2022 అనకాపల్లి జిల్లాకు వచ్చిన ప్రభుత్వం మెడికల్ కాలేజ్ను నర్సీపట్నంనకు మారుస్తూ 204వ జీవోను తీసుకురావడం జరిగిందని వివరించారు. 2023లో నాబార్డ్ ద్వారా నర్సీపట్నం ప్రభుత్వం మెడికల్ కాలేజ్కు 500 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నర్సీపట్నం ప్రభుత్వం మెడికల్ కాలేజ్కు అనుమతులు లేవని అవగాహన లేకుండా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతున్నారన్నారు. ఎన్ఎంసి అనుమతులు ఇవ్వడానికి ప్రభుత్వం హస్పటల్ మెడికల్ కాలేజ్ సంబంధించిన కాలేజీను నర్సింగ్ కాలేజ్ ను, హాస్టల్ ను, లైబ్రరీను మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఎన్ఎంసికి సిఫార్సు చేస్తుందని అని అవగాహన లేకుండా ఒక ఉన్నతమైన పదవిలో ఉన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విమరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు నిరసనగా చోడవరంలో భారీ ఎత్తున నిరసన

**చోడవరం, నవంబర్ 12, ప్రభాతవార్త**




వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చోడవరంలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. చోడవరం గవర్నమెంట్ కాలేజీ నుండి రెవెన్యూ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొత్తూరు జంక్షన్ లో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, చోడవరం సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఎండగట్టారు. పేద ప్రజల ప్రయోజనం కోసం పేద విద్యార్థుల సౌలభ్యం కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు నిర్మించి వాటి ద్వారా పేద విద్యార్థులకు ఉచిత వైద్య వైద్యను అందించాలని తలపెట్టారన్నారు కానీ కూటమి ప్రభుత్వం వాటిని కాదని మెడికల్ కాలేజీ లను ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేయాలని ప్రయత్నిస్తుందన్నారు. ఇది ప్రజా వ్యతిరేక చర్యని ఈ విధానాన్ని విరమించుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రజాపక్షాన్న నిలబెడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఏడవక సత్యారావు, దేవరపల్లి సత్య, పుల్లటి వెంకట్రావు, ఒరుగంటి నెహ్రూ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పుల్లెట్ వెంకటేష్ నియోజకవర్గంలో గల పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డిని సత్కరించిన "కొప్పిశెట్టి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర హోం విపత్తుల శాఖ మంత్రివర్యులు వంగల పూడి అనిత ఆశీస్సులతో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన పెద్దిరెడ్డి చిట్టి బాబుని పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో నక్కపల్లి పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్ల విలియం కేరి, మండల టీడీపీ అధక్షలు గింజల లక్ష్మణరావు, పాయకరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, నూకరాజు, వెలగ శ్రీనివాస్ రావు, దార్ల కృష్ణ పెద బోధికళ్ళం సర్పంచ్ మున్నిసా బేగం, వేదుర్ల పాలెం సర్పంచ్ రెడ్డి వరహాలు, సీనియర్ టీడీపీ నాయకులు అయినంపూడి అప్పలరాజు, సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## గంజాయి సమాచారం టోల్ ఫ్రీ నంబర్ 1972కి అందజేయండి

**- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**- కఠిన చర్యలతో గంజాయి నియంత్రణ: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త**



గంజాయి కి సంబంధించిన ఏవైనా సమాచారం తెలిసినట్లయితే టోల్ ఫ్రీ నంబర్ 1972కు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా సమక్షంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమిటీలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గంజాయి రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు. విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్‌లను ఏర్పాటు చేసి, విద్యార్థుల వద్ద అవగాహన పెంచాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని, గంజాయి వినియోగం లేదా విక్రయాలపై వెంటనే సమాచారం అందించాలని చెప్పారు. టోల్ ఫ్రీ నంబర్ 1972ను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, గంజాయి రవాణా నిరోధానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో తనిఖీలు చేపట్టి రోజువారీగా కేసులు నమోదు చేస్తున్నాయని తెలిపారు. ప్రధానంగా తాటిపర్తి, కోనాం, డౌనూరు, భీమవరం, శ్రీరాంపురం ప్రాంతాల్లో శాశ్వత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, 38 వాహన తనిఖీ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైల్వే మార్గాల ద్వారా గంజాయి రవాణా అధికంగా జరుగుతున్నందున, రైళ్ల పై ప్రత్యేక నిఘా ఉంచి అనుమానితులను తనిఖీ చేయాలని సూచించారు. అదనంగా, ఎన్.టి.ఆర్. జిల్లా ఆసుపత్రిలో 15 పడకల డిఅడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 116 కేసులు నమోదై, 382 మందిని అరెస్ట్ చేసి, 8504 కేజీల గంజాయి, 109 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలకు మెగా ఫోన్ బహూకరణ

**రాజవొమ్మంగి, నవంబరు 12, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా డియస్సి 2025లో విధుల్లోకి చేరిన ఆంగ్ల ఉపాధ్యాయురాలు షెహనాజ్ ఖాదిర్ రూ.7వేల విలువైన మెగా ఫోన్ పాఠశాలకు విరాళంగా బుధవారం అందజేశారు. పాఠశాలలలో జరిగే సమావేశాలు, అసెంబ్లీ నిర్వహణకు ఈ మెగాఫోన్ ఉపయోగపడుతుందని పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ మరిసర్ల శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు ఆరుమిల్లి ఆదిలక్ష్మి అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకృష్ణ, హరిచంద్రప్రసాద్, శాంతి ప్రియ, పార్వతిదేవి, ఉదయ్, పాల్ బాబు, బొజ్జయ్య, సేహనాజ్ ఖాదిరి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో వైకాపా ప్రజాఉద్యమం ప్రధాన రహదారి మీదుగా భారీ ర్యాలీ

**అరకులోయ, నవంబర్ 12, ప్రభాతవార్త**




అరకులోయలో బుధవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో విశాఖ ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర తో కలిసి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ సి పి ప్రజా ఉద్యమం కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా అరకులోయ ప్రధాన రహదారి మీదుగా వైయస్సార్సీపి శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, మండల తహసీల్దార్ కు మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడానికి కుట్ర చేసిందని, దీనిని వ్యతిరేకిస్తూ వైసిపి అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అరకులోయ లో ప్రజా ఉద్యమంలో భాగంగా ర్యాలీ కార్యక్రమంలో చేపట్టడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ పరంగా ఒక్కొక్క మెడికల్ కాలేజీకి సుమారు 500 కోట్లు రూపాయలు వెచ్చించి గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మించడం జరిగిందని, దానిని నేడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ప్రైవేటీకరణ చేయడానికి కుట్ర పన్నిందని దీనిని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. దేశ చరిత్రలో మెడికల్ కాలేజీలు తమకొద్దని చెప్పిన చరిత్ర చంద్రబాబు దన్నారు. పులివెందుల వైద్యకళాశాలకు ఎన్ఎంసీ అనుమతులు ఇచ్చినప్పటికీ తమకు వద్దంటూ కూటమి సర్కారు లేఖ రాసిందని, ఎట్టకేలకు పాడేరులో మెడికల్ కాలేజీ ప్రారంభమైనా 150 సీట్లుకు కేవలం 50 సీట్లు మాత్రమే వచ్చాయని గుర్తు చేశారు. కూటమి సర్కారు క క్షపూరిత విధానాలు వలన రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో మెడికల్ సీట్లు కోల్పోవడం జరిగిందని చెప్పారు. గత ఏడాది 750 ఎం బి బి ఎస్ సీట్లు సమకూర్చాల్సి ఉన్నప్పటికీ చంద్రబాబు నిరంకుశ విధానాలతో 700 సీట్లు కోల్పోయామన్నారు. 2450 మంది ఏపీ విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యారని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య, ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు, అరకు వ్యాలీ,డుంబ్రి గూడ మండలాల జడ్పిటిసి సభ్యురాలు శెట్టి రోషిణి, చటారి జానకమ్మ, డుంబ్రిగూడ మండలం ఎంపీపీ బాకా ఈశ్వరి, వైసీపీ అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిరి రవి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు, వైసీపీ అరకు నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ పాంగి విజయ్, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి అశోక్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ భూషణ్, నాయకులు కొండబాబు, వార్డ్ సభ్యులు కిరణ్, స్వాభీ రామ్మూర్తి, పాంగి పరశురాం, మజ్జి చంద్రు బాబు,కొర్ర సూర్య నారాయణ, పాంగి అనిల్, వైస్ ఎంపీపీలు కొర్ర సుమంజలి, కిల్లో రామన్న, శెట్టి ఆనంద్, లలిత, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పి.ఎం జన్మన్ లబ్ధిదారులకు గృహప్రవేశాలు

**గూడెం కొత్తవీధి నవంబర్ 12, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయితీ గొడుగు మామిడి గ్రామంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీ.ఎం జన్మన్ గృహాలను బుధవారం గృహ నిర్మాణ శాఖ ఏ.ఈ పసుపులేటి లక్ష్మీ విమల పర్యవేక్షణలో స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఎం.పీ.డీ.వో బి.హెచ్వి రమణబాబు గృహ లబ్ధిదారుల చేతులమీదుగా గృహప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మరియు ఎం.పీ.డీ.వో మాట్లాడుతూ పీ.ఎం జాన్మన్, గృహాలను వేగావంతంగా నిర్మించుకోవాలని అలాగే వెనుకబడిన పి.వి.టి.జి గిరిజనులందరికి గృహాలు ఏర్పాటు చేసుకోవడానికి కృషి చేసినటువంటి రాష్ట్రపతి ద్రౌపతి మూర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రుణపడి ఉండాలని సర్పంచ్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్లు సెగ్గే సూరిబాబు, పసుపులేటి చిట్టి పడాల్, పేసా కమిటీ ప్రధాన కార్యదర్శి మాధురి చంటిబాబు, రాజు బాబు, గౌరీ, రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు సతీష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరో ప్లాంట్ ను ప్రారంభించిన పిఓ తిరుమణి శ్రీ పూజ

**అరకు రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త**



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ జితేంద్ర శర్మ, ఆధ్వర్యంలో పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ ఆరో ప్లాంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆరో ప్లాంట్ ద్వారా లభించే నీటిని ప్రతిరోజు త్రాగాలని, దీనివలన విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండగలరని తెలియజేయడం జరిగింది. అలాగే ఆరో ప్లాంట్ ను శాంక్షన్ చేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఐటీడీఏ పిఓ తిరుమణి శ్రీ పూజ కు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సభ్యులందరికీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తరఫున, విద్యార్థుల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన గృహాలను ప్రారంభించిన ఇన్ చార్జి సబ్ కలెక్టర్

**రాజవొమ్మంగి, నవంబరు 12, ప్రభాతవార్త**



జడ్డంగి పంచాయితీ చిన్నయ్యపాలెం గ్రామంలో బుధవారం ప్రభుత్వ సహకారం నిర్మించుకున్న గృహప్రవేశ కార్యక్రమం అధికారులు, కూటమి పార్టీ నేతలు సమక్షంలో ఘనంగా జరిగింది. రంపచోడవరం ఇన్ ఛార్జి సబ్ కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ ప్రారంభించారు. లబ్ధిదారులతో అయన మాట్లాడారు. సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, హోసింగ్ ఎ. ఇ అడపా శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జడ్డంగి ఉపసర్పంచ్ లోతా దుర్గ, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, మండల తెలుగు యువత అధ్యక్షులు బారంగి అనుదీప్, మండల బిజెపి అధ్యక్షులు లోసుల రాజబాబు, మాజీ సొసైటీ చైర్మన్ గణజాల తాతారావు, వాసంశెట్టి గంగాధర్, కోపూరి రత్నం,సాగిన చిన్నమ్ములు, చెక్కా పండు, జెట్టి మధు, నాయకులు, పాల్గొన్నారు.

## పల్లెల్లో సందడి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పలు గ్రామాల్లో గతంలో మధ్యలో నిలిచిపోయి తిరిగి నిర్మాణం చేపట్టిన గృహాలకు రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు టిడిపి నాయకులు బుధవారం ఆయా గ్రామాల్లో వేదమంత్రాలు నడుమ గృహప్రవేశాలు నిర్వహించారు. మండలంలోని వేంపాడు, నెల్లిపూడి గ్రామాల్లో టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, ఎంపీడీవో చైతన్య ల చేతుల మీదుగా గృహప్రవేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ, అదనపు ఎంపీడీవో కే. చలపతిరావు, మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ ,మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, సర్పంచులు మున్నిషా బేగం ,కొలుకులూరి సురేష్ వర్మ, పిఎసిఎస్ అధ్యక్షులు వెలగా శ్రీనివాసరావు, కొప్పిశెట్టి బుజ్జి, టిడిపి నాయకులు కురుందాసు నూకరాజు, అయినంపూడి అప్పలరాజు, రవిరాజు, పళ్ళ రాంబాబు, నాగరాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు కమ్మెళ్ళ శివరామకృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

## బాలల దినోత్సవం రోజున పరీక్ష రద్దుచేయాలి

**అరకులోయ, నవంబర్ 12, ప్రభాతవార్త**



బాలల దినోత్సవం రోజున పిల్లలకు పరీక్షలు రద్దు చేయాలని గిరి బాల నేస్తం జిల్లా కన్వీనర్ వి విజయ అన్నారు. బుధవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ బాలల దినోత్సవం అనేది పిల్లల హక్కులను కాపాడుతూ, వారి సృజనాత్మకతను, చైతన్యాన్ని గుర్తించే రోజన్నారు. దేశవ్యాప్తంగా పిల్లలలో సామాజిక అవగాహన, సృజనాత్మకత, సాంస్కృతిక వ్యక్తీకరణను ప్రోత్సహించే అనేక కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. అయితే దినోత్సవం రోజున పాఠశాలల్లో ఎస్ ఎ 1 పరీక్షలు నిర్వహించడం చాలా విచారకరమని అన్నారు. ఇది బాలల హక్కుల పట్ల నిర్లక్ష్యాన్ని మరియు వారిపై మానసిక ఒత్తిడిని ప్రతిబింబిస్తుందని చెప్పారు.

## గిరిజన మహిళకు సహాయం అందించి ఆదుకోరూ..

**రాజవొమ్మంగి, నవంబరు 12, ప్రభాతవార్త**



కోలుకోలేని కష్టం ఆగిరిజన మహిళకు కలిగింది. భర్త మరణించిన రోజే నివాసం ఉన్న తాటాకు ఇల్లు సర్వం కాలిపోయి కట్టుబట్టలతో ఆగిరిజన మహిళ మిగిలింది. చేరుకుంపాలెం పంచాయితీ మిరియాలవీధి గ్రామానికి చెందిన కుంజం పెదకాపు 11 తేదీన ఇంటి వద్దే మరణించాడు. దహన సంస్కారాలు అయ్యాయి. ఆరోజు అర్ధరాత్రి నిద్రలో ఉండగా ఒక్కసారి మంటలు వేడి ఒక్కసారిగా రావడంతో సత్యవతి బయటకు వచ్చే లోపు సర్వం కాలిపోయింది. తక్షణ ప్రభుత్వం సహాయంలో భాగంగా 25 కిలోల బియ్యం, పంచదార, నూనె, సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన ఎంపిటిసి మీనవల్లి సుబ్బారావు కూటమి నాయకులు సత్యవతి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు ఎంపిటిసి మీనవల్లి సుబ్బారావు, గట్టు మాణిక్యం, వీఆర్వో నాగేశ్వరరావు, పంచాయితీ సెక్రటరీ వరప్రసాద్, అగ్రికల్చర్ అసిస్టెంట్ నవీన్, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మండల సి.పి.ఎం కార్యదర్శిగా ఎస్. చిట్టిబాబు ఎన్నిక

**పాడేరు, నవంబర్ 12, ప్రభాతవార్త**



పాడేరు మండల సి.పి.ఎం పార్టీ కార్యదర్శిగా సోమేలి చిట్టిబాబు ఎన్నికయ్యారు. పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. బి పోతురాజు సమక్షంలో పార్టీ పాడేరు మండల కమిటీ బుదవారం జరిగింది. పార్టీ మండల నాయకత్వం కామ్రేడ్ సోమేలి చిట్టిబాబు కు బాధ్యతలు అప్పగించడం జరిగింది. పార్టీ మండల కార్యదర్శి గా ఉన్న ఎల్. సుందరరావు ప్రవేశపెట్టిన ప్రతి పాదనలను పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి.లక్కు బలపరించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన చిట్టిబాబు మాట్లాడుతూ "ప్రజా పోరాటాల ద్వారా పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను.ఆదివాసీ, రైతులు, కార్మికులు, ఆదివాసీల సమస్యలకు గట్టిగా పోరాడి, మండలంలో సి.పి.ఎం ప్రభావాన్ని మరింత బలోపేతం చేస్తాను" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి. లక్కు, సుందర్రావు, దాస్, కుమారి, సత్యనారాయణ, మర్రి చిట్టిబాబు, బొజ్జన్న, శ్రీను పాల్గొన్నారు.

## నిరుపేద గిరిజనులకు గృహాలు మంజూరు: ఎమ్మెల్యే శిరీష

**రంపచోడవరం, నవంబర్ 12, ప్రభాతవార్త**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గృహాలు లేని నిరుపేదలకు గృహాలు గృహాలు మంజూరు చేయడం జరిగిందని రంపచోడవరం శాసనసభ్యులు, లెజిస్టేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం మండలం చిన గెద్దాడ గ్రామంలో ముర్ల. జ్యోతి భర్త గంగిరెడ్డి పీఎం జన్మన్ పథకం, గ్రామీణ పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు మంజూరు చేసి గృహాలు పూర్తయిన వాటిని గృహప్రవేశాలకు రంపచోడవరం శాసన సభ్యురాలు శ్రీమతి మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ ముఖ్య అతిథులుగా హాజరై గృహప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం శాసన సభ్యురాలు, లెజిస్టేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి ప్రభుత్వం ఏజెన్సీలో గృహాలు లేని నిరుపేదలను గుర్తించి నిరుపేదలకు గృహాలు మంజూరు చేయడం జరిగిందని ఆమె అన్నారు. రంపచోడవరం డివిజన్లోని ఏడు మండలాల్లో 3344 మంజూరు చేసి పూర్తయిన గృహాలు ఈరోజు గృహప్రవేశాలు చేయడం చాలా గొప్ప సంతోషంగా ఉందని ఆమె అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గృహాలు లేని నిరుపేదలకు గృహాలు ఏర్పాటుకు పెద్దపీట వేయడం జరిగిందని ఆమె అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్వరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో గృహాలు లేని నిరుపేదలను గుర్తించి గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పీఎం జన్మన్, గ్రామీణ పథకాల ద్వారా మంజూరైన గృహాలు పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గృహాలు లేని నిరుపేదలకు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

## ప్రపంచ న్యూమోనియా దినోత్సవ ర్యాలీ

**రాజవొమ్మంగి, నవంబరు 12, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామంలో బుధవారం జడ్డంగి పి. హెచ్. సి డా. పావని ఆధ్వర్యంలో ప్రపంచ న్యూమోనియా దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా డా. పావని మాట్లాడుతూ ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ ఏర్పడి గాలిసంచులు వాపుకు గురవుతాయని అన్నారు. చిన్నారులు సంరక్షణలో భాగంగా ఆరు నెలలు వరకూ తల్లిపాలను ప్రత్యేకంగా ఇవ్వాలన్నారు. తగిన పోషకాహారం, టీకా షెడ్యూల్ పూర్తి అవ్వాలన్నారు. ఇంటిలోపల కాలుష్యం రాకుండా చూసుకోవాలన్నారు. వ్యాధిపై సమగ్రంగా ప్రజలకు డా. పావని అవగాహనను కల్పించారు. ఈకార్యక్రమంలో డా. పావని, ఆయుర్వేద వైద్యులు డా. ప్రమీల, హెచ్. వి నీలాద్రి లక్ష్మి, యంపి హెచ్ ఇ ఓ గొడుగు నాగవాసు, యం. ఎల్. హెచ్. పి. మురళి, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, సింగిరెడ్డి పద్ధరాజు పద్ధరాజు, ఎల్. టి. తమ్మారావు, ఏ. ఎన్. యం దాసరి మంగరాజు, పార్మాసిస్ట్ దుర్గ, పాప, సిబ్బంది, ఆశ అరుణకుమారి, వసంతకుమారి, అంగన్వాడీ వర్కర్ ముంగారి చిన్నమ్ములు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అనంతబాబు ఆధ్వర్యంలో వైకాపా ప్రజా అభిప్రాయం

**రంపచోడవరం, నవంబర్ 12, ప్రభాతవార్త**



మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ రంపచోడవరంలో వైసిపి పార్టీ భారీ ర్యాలీ చేపట్టింది. పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లు ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల ప్రజా ఉద్యమం మరియు పార్టీ సంస్థాగత గ్రామస్థాయి కమిటీలు నిర్మాణం కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌ల ప్రైవేటీకరణ నిరసన ఉద్యమ కార్యాచరణలో భాగంగా బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రంపచోడవరంలో ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే మరియు రంపచోడవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఎల్లవరం నుండి ర్యాలీగా బయలుదేరి నిరసన తెలియజేశారు. అనంతరం రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతూ వైసిపి కోటి సంతకాల సేకరణకు ప్రతి ఒక్కరు మద్దతు పలకాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పీపీపీ విధానాన్ని కూటమి ప్రభుత్వం విరమించుకోవాలి

**- పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు**

**పాడేరు, నవంబర్ 12, ప్రభాతవార్త**




వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పాడేరు ఎమ్మెల్యే ,వైసిపి అల్లూరు జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో బుదవారం పాడేరు జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు నిరాకరిస్తూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అరకు ఎంపీ డా"గుమ్మ తనూజ రాణి, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు మాజీ శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి , అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,వివిధ మండలాల ఎంపీపీ లు, జడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ, మండలాల వివిధ అనుబంధ విభాగాల నాయకులు,సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరకు ఏరియా ఆసుపత్రిలో రోగుల సెల్ ఫోన్లు చోరీ

**అరకులోయ, నవంబర్ 12, ప్రభాతవార్త**

అరకులోయ ఏరియా ఆసుపత్రిలో అర్ధరాత్రి సమయంలో గాఢ నిద్రలో ఉన్న రోగులుకు సంబంధించిన సెల్ ఫోన్ లను ఓ అగంతకుడు చోరీ చేశాడు. ఈ ఘటన సి సి కెమెరాలో రికార్డు అయ్యింది. అరకు ఏరియా ఆసుపత్రి లో 25 వ నెంబర్ వార్డు లో ఈ సంఘటన చోటుచేసుకుంది. అర్ధరాత్రి సమయంలో ఓ అగంతకుడు రోగి బంధువు అని చెప్పి వార్డ్‌లో ప్రవేశించి, గాఢ నిద్రలో ఉన్న రోగులకు సంబంధించిన రెండు సెల్ ఫోన్ లను గుట్టు చప్పుడు కాకుండా చోరీ చేశాడు. ఈ ఘటన అరకులోయ లో తీవ్ర సంచలనం సృష్టించింది.

## ప్రతి ఒక్కరూ ఏం తినాలో ఏం తినకూడదో తెలుసుకోవాలి : నాబార్డ్ డీడీఎం దినేష్ కుమార్ రెడ్డి



తోటపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త

నాబార్డ్ సహకారంతో జట్టు ట్రస్టు నిర్వహణలో అమలు చేస్తున్న జీవా కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ సాగుదారులకు పోషకాహారంపై రెండురోజుల శిక్షణ కార్యక్రమం తోటపల్లిలోని అన్నపూర్ణ శ్రీ గిరిశక్తి సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాబార్డ్ డీడీఎం సాదు దినేష్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ మానవ శరీర అవసరాలకు కావలసిన పోషకాలు విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజాలు, కార్బో హైడ్రేట్లు, కొవ్వులు మొదలైనవి ఆహారం ద్వారా మాత్రమే పొందాలని అలా కాకుండా మందుల ద్వారా పొందాలనుకుంటే వారు అనారోగ్యంతో ఉన్నారని తెలుస్తుందని దీని వల్ల ఆరోగ్యం కోసం వెచ్చించే ఖర్చు పెరుగుతుందని తెలిపారు. ఒక మనిషి ఏయే ఆహార పదార్థాలు తినాలో ఏవేవి తినకూడదో తప్పనిసరిగా తెలుసుకోవాలని అన్నారు. జట్టు ట్రస్టు వ్యవస్థాపకులు, రైతు సాధికార సంస్థ సీనియర్ సలహాదారు డా.డి.పారినాయుడు మాట్లాడుతూమానవ శరీరానికి ముఖ్యంగా 3 లక్షణాలు అందించే ఆహారం కావాలని అందులో శక్తి నివ్వని, పెరుగుదలకు సహకరించేవి, రోగనిరోధకతను కల్పించేవి ఉండాలని అన్నారు. జట్టు ట్రస్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సరోజ్ ప్రహరాజ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ప్రభోదు, రైతు సాధికార సంస్థ నాబార్డ్ ఫార్మింగ్ న్యూట్రిషన్ అసోసియేటీలు ప్రసన్న, రామలత, అనుచారదరిలు ఉమా మహేశ్వరి, హరిక 12 గ్రామాల నుండి 55 మంది ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## దుర్మార్గపు ఆలోచన మానుకో చంద్రబాబు : శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స

చీపురుపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త



ప్రజలకు ఉచితంగా అందజేస్తున్న వైద్యం విద్య రెండింటిని ప్రైవేటుపరం చేసి కాసులు గుంజుకోవాలన్న దుర్మార్గపు ఆలోచన మానుకో చంద్రబాబు అంటూ వైఎస్సార్సీపీ ప్రతిపక్ష నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ హెచ్చరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు వైద్య కళాశాలు ప్రైవేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు పార్టీ కార్యకర్తలు అభిమానులతో పాటు సామాన్య ప్రజలు సైతం బుధవారం చీపురుపల్లి నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో భారీ నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమం గరివిడి నుండి ద్విచక్ర వాహన ర్యాలీతో ప్రారంభమై చీపురుపల్లి తాశిల్దార్ కార్యాలయం వద్ద వినతిపత్రాన్ని అందజేస్తూ నిరసన ర్యాలీని ముగించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల గొంతుకను గవర్నర్కు తెలియజేయాలన్న లక్ష ంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని సైతం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకముగా పోలీసులు సహకారాన్ని తీసుకొని ఎక్కడికక్కడ అడ్డుకులు కలగజేస్తూ ప్రజాస్వామ్య గొంతుకలు నొక్కడం సరికాదన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మండల పార్టీ నాయకులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు, ఇప్పిలి అనంతం, మీసాల వరహాల నాయుడు, చీపురుపల్లి గరివిడి మెరకముడిదాం గొర్ల మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గొల్లల ములగాంలో పొదుపు సంఘాల ర్యాలీ



చీపురుపల్లి నవంబర్ 12, ప్రభాతవార్త

స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు ఆదేశాల మేరకు బుధవారం చీపురుపల్లి మండలం గొల్లల ములగాం గ్రామంలో బుధవారం మహిళా సంఘాల ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. డ్వాక్రా మహిళా సంఘాలు (గ్రూప్ సభ్యులు) ఆర్థిక సాధికారత కోసం నిర్వహించిన ఈ ర్యాలీలో సంఘాల ద్వారా పొదుపు విధానం ఎలా జరపాలి అనే అంశం పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గొల్లలములగాం తెలుగుదేశం ప్రెసిడెంట్ గడే సన్యాసప్పలనాయుడు, ఆ పార్టీ నాయకులు గంట్యాడ సత్యనారాయణ, అలమండ నరసింహమూర్తి, గడే సత్యనారాయణ, గొర్లె బోగియ్య, గొర్లె వెంకినాయుడు డ్వాక్రా మహిళా సంఘాలు (గ్రూప్ సభ్యులు) తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత నివ్వాలి : డీఎల్‌డీపీ హేమసుందర్

చీపురుపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త

గ్రామాల వారీగా వీధుల వారీగా ఎక్కడ చెత్త నిల్వలు లేకుండా పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత నివ్వాలని చీపురుపల్లి డీఎల్పీఓ హేమసుందర్ అన్నారు. బుధవారం చీపురుపల్లి పట్టణ పరిధిలోని వంగపల్లి పేట రామాంజనేయ కాలనీ అంజనేయపురం ప్రాంతాలలో పర్యటించి చెత్త నిల్వలను తొలగించడానికి చర్యలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ అంటూ రోగాలు ప్రబలకుండా ముందస్తు చర్యలో భాగంగా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా గృహాల వారీగా తడి చెత్త పొడి చెత్త నిల్వలను సేకరించి వాటి ద్వారా ప్రభుత్వాన్ని బంధనల మేరకు అవసరమైనచో డంపింగ్ యార్డుకు తరలించాలని ఆయన సూచించారు. అనంతరం చీపురుపల్లి పట్టణ పరిధిలోని 3వ సచివాలయాన్ని సందర్శించి ఇంటి పన్నుల వసూళ్లు, జీఎస్‌డబ్ల్యూఎస్ సర్వేలపైన పూర్తిగా దృష్టి సారించి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ ఎన్ రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు... భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు : మాజీ ఎమ్మెల్యే 'బొత్స' హెచ్చరిక

గజపతినగరం, నవంబర్ 12, ప్రభాతవార్త



ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని చంద్రబాబు వెనక్కి తీసుకోకపోతే, భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని మాజీ ఎమ్మెల్యే, వైకాపా నేత బొత్స అప్పల నరసయ్య హెచ్చరించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బొత్స అప్పలనరసయ్య ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు, సిపిఐ, విద్యార్థి సంఘాలు బుధవారం గజపతినగరంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. దీంతో గజపతినగరం దద్దరిల్లింది. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ప్రారంభమైన ప్రజా ఉద్యమ ర్యాలీ జాతీయ రహదారి, సిమెంట్ రోడ్, బజార్ వీధిల గుండా తాసిల్దార్ కార్యాలయంకి చేరుకుంది. ర్యాలీ ఆద్యంతం ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తింది. ఈ సందర్భంగా అప్పల నరసయ్య మాట్లాడుతూ, చంద్రబాబు అనాలోచిత నిర్ణయాల కారణంగా పేద విద్యార్థులు వైద్య విద్యకు, ప్రభుత్వ వైద్యానికి దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పిరు బండి జైహింద్ కుమార్, ఎంపీపీలు బెల్లాన జ్ఞాన దీపిక, సింహాద్రి అప్పలనాయుడు, చల్ల చల్లనాయుడు, జడ్పిటిసిలు గార తౌడు, రౌతు రాజేశ్వరి, మాజీ ఎంపీపీ కంది తిరుపతి నాయుడు, మాజీ జడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, బెల్లాన త్రినాధరావు మండల సురేష్ గేదెల జగదీష్ కర్నాల ఆదినారాయణ సిపిఐ నాయకులు బుగత అప్పారావు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ పేద విద్యార్థులకు అన్యాయమే..



**మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎంఎల్‌సి డా.సురేష్ బాబు**

నెల్లిమర్ల, నవంబర్ 12, ప్రభాతవార్త

వైద్య కళాశాల ప్రైవేటీకరణ పేద విద్యార్థులకు అన్యాయమేనని మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పేర్కొన్నారు. వైద్య కళాశాల విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అన్నారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా వైసిపి అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు నెల్లిమర్లలో బుధవారం మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఎంఎల్సీ డా.పివి సూర్య నారాయణ రాజు (సురేష్‌బాబు) ఆధ్వర్యంలో స్థానిక రామతీర్థం జంక్షన్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ స్థాయిలో ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీని బడ్డుకొండ అప్పలనాయుడు లాంఛనంగా ప్రారంభించారు. అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని పార్టీ జెండాలు చేతబట్టి నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ వివేక్ జగన్నాథరావుకు అప్పలనాయుడు డాక్టర్ సురేష్ బాబు వినతిపత్రం అందజేశారు. అప్పలనాయుడు డా.సురేష్ బాబులతోపాటు పార్టీ నాయకులు అంబల్ల సుధారాణి, చిక్కాల సాంబశివరావు, సముద్రపు రామారావు, పతివాడ సత్యనారాయణ, కరుకొండ వెంకటకృష్ణ రావు, సారిక వైకుంఠం నాయుడు, ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, మత్స సత్యనారాయణ, రేగాన శ్రీనివాసరావు, పిన్నింటి తమ్మి నాయుడు, అప్పలనాయుడు, మద్దిల వాసు, మొయిద లక్ష్మణరావు, నడిపేన సత్యం, కనకల హైమావతి, నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.


## అవంతీస్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం..ఆరోగ్యంపై విద్యార్థుల్లో అప్రమత్తత అవసరం

గరివిడి, నవంబర్ 12, ప్రభాతవార్త



గ్తరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం గరివిడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో పిహెచ్‌సి వైద్యాధికారి డా.కే.రాజ్యలక్ష్మి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు. హిమోగ్లోబిన్ తక్కువ, సీజనల్ వ్యాధులు, శరీర నొప్పులు ఇతర వ్యక్తిగత సమస్యలతో విద్యార్థినులు బాధపడుతుం టారని, ఆహార సమతుల్యత పాటించాలని సూచించారు. వైద్య శిబిరంలో కళాశాల ప్రిన్సిపాల్ జె.బాలభాస్కరరావు, వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, కళాశాల పరిపాలనాధికారి గరికిపాటి అనీల్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.శివ ప్రసాద్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు...మాజీ ఎమ్మెల్యే హైమావతి



శృంగవరపుకోట, నవంబర్12, ప్రభాతవార్త

మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసి విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసేందుకు కూటమి ప్రభుత్వం పూనుకుందని మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి ఆరోపించారు. బుధవారం ఎస్.కోటలో మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయొద్దంటూ ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 16నెలల్లో రాష్ట్రంలో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. అనంతరం తహశీల్దార్ శ్రీను వాసరావుకు వినతిపత్రం అందజేశారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి నెక్కల నాయుడు బాబు, నియోజకవర్గ జడ్పీటీసీ, ఎంపీపీలు, నాయకులు, సర్పంచ్, ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చెర్లవలస గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



రామభద్రపురం, నవంబర్ 12, ప్రభాతవార్త

మండలం ముచ్చెర్లవలస గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బొబ్బిలి సబడివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.మధుసధనరావు మాటలాడుతూ రబి పెసర, మినుమ పంటలో తీసుకోవలసిన కలుపు యాజమాన్యం, సస్యరక్షణ, పోషకాల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి అమరా శివ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం అమ్ముటకు కావాల్సిన నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ కె.శంకరావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ వారు చెప్పే పద్ధతులు పాటించాలి అని రైతులకు తెలియజేసారు. ఉప సర్పంచ్, రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పి.వెంకటరమణ, బి.రాజశేఖర్ పాల్గొన్నారు.

## పేదలకు సెంటు స్థలం... జగన్‌కు మాత్రం ప్యాలస్లు ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

పార్వతీపురం, నవంబర్ 12, ప్రభాతవార్త



గత వైసీపీ ప్రభుత్వంలో పేదలకు ఇల్లు కోసం సెంటు స్థలం మాత్రమే ఇచ్చారని అది ఎటుకి చాలక లబ్ధిదారులు ఇబ్బం దులు పడ్డారని జగన్మోహన్ రెడ్డి మాత్రం ప్యాలస్‌లమీద ప్యాలెస్ కట్టుకున్నారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. బుధవారం జగన్నాథపురంలో గృహప్రవేశాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కలెక్టర్ ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 340 మంది పట్టణ పేదలకు ఇల్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎర్ర కంచమ్మ సాక్షి గా ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు వెళుతుందన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయం మేరకు ప్రతి పేదవానికి కూడు గూడు ఉండాలనే లక్ష ్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రోడ్ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు, టిడిపినాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో జి.భాస్కరరావు



మెరకముడిదాం, నవంబర్ 12, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వ్యక్తిగత పనులకు ప్రభుత్వం ప్రోత్స హిస్తుందని, పనులు గుర్తించి పనులను వేగవంతం చేయాల్సిందిగా బుధవారం సిబ్బందిని సూచించారు. ఈ సందర్భంగా మెరకముడుదాం పంచాయతీలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. హార్టికల్చర్, ఫారం పాండ్లు, భూమి అభివృద్ధి పనులు, కంపోస్టు పిట్స్ (వ్యవసాయ వ్యర్థాల గుంతలు), సోక్ పిట్స్(మురుగు నీటి గుంతలు)మొదలైన పనులను గుర్తించి పనులను వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది. ప్రసార మాధ్యమాల ద్వారా కూడా రైతులు, ఇతర లబ్దిదారులలో అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీరోజూ ఉపాధి హామీ పథకంలో భాగంగా జరుగుతున్న పనులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షి స్తున్నారు.

## సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల రుణ దరఖాస్తులకు 20 తుది గడువు

**ఎస్‌సి కార్పొరేషన్ ఇడి వెంకటేశ్వరరావు**

గరివిడి, నవంబర్ 12, ప్రభాతవార్త

జిల్లాలోని సఫాయి కర్మచారి వృత్తిలో వున్న నిరుద్యోగ యువకులు సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలు సబ్సిడీపై పొందేందుకు గాను దరఖాస్తు చేసేందుకు ఈ నెల 20 తుది గడవని జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంస్థ కార్యనిర్వాహక సంచాలకులు డి.వెంకటేశ్వర రావు తెలిపారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనం యూనిట్ విలువ రూ.31,67,326లని, ఇందులో సబ్సిడీ రూ.14,16,831లు, ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి. ఋణము రూ.17,50,495లుగా నిర్ణయించారని ఆయన తెలిపారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ పథకం విలువలో సబ్సిడీ పోను ఋణమును 6 శాతము వడ్డీతో 72 నెలసరి వాయిదాలలో, ఒక్కొక్క వాయిదా నెలకు రూ.33,064ల చొప్పున క్రమం తప్పకుండా ఎస్.సి. కార్పోరేషన్‌కి చెల్లించాలన్నారు. ఒక వాహనంనకు 5 గురు అభ్యర్థులు గల గ్రూపుగా ఏర్పడిన వారికి మాత్రమే ఋణం మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆశక్తి గల, అనుభవం, అర్హతలు గల అభ్యర్థులు నేరుగా, కార్యనిర్వాహక సంచాలకులు, జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంస్థకు ఈ నెల 20వ తేదిలోగా ధరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మరింత సమాచారానికి 9030014742 నెంబరుకి సంప్రదించాలన్నారు.

## మన డబ్బులు మన లెక్కలు ప్రతి సభ్యురాలు తెలుసుకోవాలి : ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస పాణి

చీపురుపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త

మన డబ్బులు మన లెక్కల కొరకు పొదుపు సంఘంలో గల ప్రతి ఒక సభ్యురాలు తెలుసుకోవాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస పాని అన్నారు. బుధవారం చీపురుపల్లి మండల సమైక్య కార్యా లయంలో మండల సమైక్య కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు ముఖ్యమైన విశాల పై దిశ నిర్దేశం చేయడం అవసరమన్నారు.ప్రతి నెల జరిగే మండల సమాఖ్య కార్యవర్గ సమావేశానికి అన్ని గ్రామ సంఘాల నుండి అధ్యక్షులు హాజరుకావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఏపిఎం ఎన్.అప్పల నాయుడు, ఎల్‌సి దుర్గాప్రసాద్, సీసీలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ మానుకోవాలి.. వైయస్సార్సీపి

బొబ్బిలి, నవంబర్ 12, ప్రభాతవార్త



రాష్ట్రంలో వైయస్సార్సీపి హయాంలో ప్రారంభించిన పది మెడికల్ కళాశాలలు తీపి పద్ధతిని మానుకోవాలని వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. రాష్ట్ర పార్టీ ఆఫీస్ పిలుపుమేరకు బొబ్బిలిలో వైఎస్సార్ సీపీ ఆఫీస్ నుంచి తాసిల్దార్ కార్యాలయంకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ వినతి పత్రం అందజేశారు. మెడికల్ కాలేజ్ ప్రైవేట్ పరం చేయకుండా పూర్తి స్థాయిలో నిర్మించి ప్రభుత్వమే నిర్వహించాలని వారు నినాదాలు చేస్తూ బయలుదేరారు. డి.ఎస్.పి భవ్య రెడ్డి రూరల్ సీఐ నారాయణరావు ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో భారీ పోలీసులు మోహరించారు. ఆఫీస్ ముందే అడ్డుకున్న ప్రయత్నం చేస్తే మాజీ ఎమ్మెల్యే మేము ప్రత్యేకమైన కార్యక్రమాలు ఏం చేయమని తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తమే తప్ప అని పోలీసులకు తెలియజేశారు. నియోజకవర్గ స్థాయిలో ఉన్న ఎంపీటీసీలు జడ్పిటిసిలు ఎంపీపీలు జిల్లా వైయస్సార్సీపి కార్యదర్శి ఎస్ వేణుగోపాల్ నాయుడు. మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు ఇంటి గోపాలరావు చోడిగంజి రమేష్ నాయుడు. కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

## వై జంక్షన్‌లో రాత్రిప్రయాణం యమపురికి సుగమం..!



సాలూరు నవంబర్ 12 ప్రభాతవార్త

అప్పుడు ఒక సామెత వాడుకలో ఉండేది "ఆవుని కొని కన్నె మర్చిపోయినట్టు" అదేపరిస్థితి జీగిరాం జ్యూట్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న వై జంక్షన్ వద్ద నెల్కొంది. అసలు విషయంలోకి వెలితే సాలూరు పట్టణ బైపాస్ రోడ్డుకోసం ఎన్నోకోట్లు ఖర్చుచేసిన అక్కడ ఫ్లడ్ లైట్లు లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రయాణించే వాహనాలకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పలుఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే ప్రతీ రోజు ఈ బైపాస్ రోడ్డులో అనేక వాహనాలు వచ్చిపోతుంటాయి. సంబంధిత అధికారులు ఈ ప్రదేశంలో ఫ్లడ్ లైట్లు అమర్చే విధంగా వెంటనే యాక్షన్ తీసుకోవాలని జనాలు కోరుతన్నారు. అలాగే ఇంతకు ముందు ఈ బైపాస్ రోడ్‌లో వాహన దారుల ఎన్నో ఆక్సిడెంట్లు అయ్యి ఎందరో ప్రాణాలు పోగొట్టుకుని యమపురికి సుగమం (సులభంగా) వెళ్లిపోయిన విషయం అందరికీ విధేయతమే.

## మధ్యతరగతి విద్యార్థులకు అందని ద్రాక్షగా వైద్య విద్య : డిసి ఎం పుష్పశ్రీవాణి

కురుపాం, నవంబర్12 ప్రభాతవార్త



మెడికల్ విద్యను ప్రైవేటు పరం చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందని ద్రాక్షగా మార్చడమే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. బుధవారం నియోజక వర్గ కేంద్రంలో వైసిపి జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షి త్ రాజుతో కలిసి పెట్రోల్ బంకు నుండి రావాడ జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం తహిసిల్దార్ కార్యాలయంకు వెళ్లి తహిసిల్దార్ కె. జయకు వినతి పత్రం అందించారు. వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎం. బాపూజీ నాయుడు, ఎంపీపీలు శెట్టి పద్మావతి, కె. దినమయ్య, ఎస్. శ్యామల, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ నిసార్, ఐదు మండలాల జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ నిల్వలను తనిఖీ చేసినరెవెన్యూ అధికారులు



పాచిపెంట, నవంబర్12 ప్రభాతవార్త

గురువు నాయుడుపేటకు, కూత వేటు దూరంలో నిల్వచేసిన ఇసుక అక్రమ నిల్వలను మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దలాయి రమణా రావు వీఆర్వో బిఆర్ కె శ్రీనివాసరావులు బుధవారం తనిఖీ చేశారు. పాంచాలి వట్టిగడ్డలో కొంతమంది వ్యాపారులు ఇష్టానురాజ్యంగా జెసిబి ట్రాక్టర్ల సహాయంతో ఇసుక తవ్వకాలు అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గత రెండు మూడు నెలలుగా గుట్టు చప్పుడుగా ఈ వ్యవహారం కొనసాగుతోంది ఎటువంటి అనుమతులు లేకపోయినా గ్రీన్ ఫీల్డ్ రోడ్డు పేరుతో కొంతమేరకు ఇసుక తరలించడమే కాకుండా ఇతర మండలాలకు కూడా తరలించి వ్యాపారులు లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారు. అయితే ఇష్టానురాజ్యంగా ఇసుక తవ్వకాలు చేపట్టడం వలన నది పరివాహక ప్రాంతాలు దెబ్బ తినడంతో పాటు భూగర్భ జలాలు నశించిపోతాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు పత్రికలలో వచ్చిన కథనాలపై స్పందించిన రెవెన్యూ అధికారులు ఇసుక నిలవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ సుమారు 40 ట్రాక్టర్ల ఇసుక నిల్వలను గుర్తించామని ఇసుక అక్రమ తరలింపులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో కాలయాపన

**కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి రైతులు ఎదురుచూపులు.. పలు గ్రామాల్లో ముమ్మరంగా వరి కోతలు ప్రారంభం..మిషన్లతో కోతలు చేపట్టిన రైతులు..సిద్ధం చేసిన ధాన్యం**

గరుగుబిల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త

ప్రస్తుతం రైతులు మిషనరీలతో ముమ్మరంగా వరి పంట కోతలు చేపట్టి ధాన్యము సిద్ధం చేస్తుండగా ఇంకోవైపు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చాల్సిన అధికారులు కాలయాపన చేస్తున్నారు. దీంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభిస్తారో అని రైతులు ఎదురు చూస్తున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వరి పంట కోతలు ప్రారంభమయ్యాయి. వరి ఎదలు వేసిన గరుగుబిల్లి, హిక్కిం వలస, పెద్దూరు, గొట్టివలస, తులసిరామి నాయుడువలస, గొల్లవానివలస, ఉల్లిభద్ర, బురదవెంకటాపురం తదితర గ్రామాలలో వరిపంట కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చాలని జిల్లా అధికారులు మండల వ్యవసాయ శాఖ అధికా రులు, మండల తహసిల్దార్ కార్యాలయం అధికారులకు ఇప్పటికే ఆదేశించడం జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టకపోవడంతో మిషనరీతో వరి నూర్పులు చేపట్టిన రైతులు ధాన్యం బస్తాలను ఒకచోట వేసి టార్పాలిన్లను కప్పుతున్నారు. జిల్లా అధికారులు పట్టిం చుకుని తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## అవగాహన ర్యాలి....



కొత్తవలస, నవంబర్ 12, ప్రభాతవార్త

కొత్తవలస మండల సమాఖ్యలో "మన డబ్బులు మన లెక్కలపై గ్రామ సంఘాలలో ప్రత్యేక ర్యాలిలు ఏర్పాటు చేసిరి. ఇందులో భాగంగా భూదవరం పాత సుంకరపాలెం, గవరపాలెం, గులివిందాడ, దెందేరు, ఒడ్డుపేట, సీతంపేట, కొత్తూరు, కంటకాపల్లి, గ్రామ సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామ సంఘంలో ఉన్న మహిళాసంఘాల సభ్యులకు అవగాహనా కల్పించి, ర్యాలీలు నిర్వహించి పెద్ద ఎత్తున మన డబ్బులు మన లెక్కలు నినాదాలతో ప్రజలకు అవగాహనా కల్పిన్చిరి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సిసిలు భారతి, అప్పలనాయుడు, అప్పలస్వామి, పద్మావతి, విఓఏలు, ఈ నారీలు పాల్గొన్నారు.

## దుకాణదారులకు నోటీసులు.. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు: ఎంపీడీవో



మక్కువ నవంబర్ 12 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం మక్కువ గ్రామ పంచాయితీలో బుధవారం షాపులకు ఎంపీడీవో అర్జునరావు నోటీసులు ఇవ్వడం జరిగింది. అన్ని షాప్‌లు నిర్వాహకులకు సానిటేషన్ పై అవగాహన కల్పించడం జరిగింది. అందరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, షాప్‌ల ముందు వాడి పడేసిన చెత్త ఉండరాదని తడి, పొడి చెత్త డస్ట్ బిన్‌లు వాడాలని ఎంపీడీఓ ఎన్. అర్జున రావు ఆదేశించారు. మొదటి సారికి 200 జరిమానా, రెండవసారికి 500, మూడవసారి ఇంకా అలానే ఉంటే షాప్ లైసెన్స్ రద్దు చేయబడునని తెలియజేసారు. ఈరోజు కార్యక్రమంలో ఎంపిడిఓ ఎన్.సూర్యనారాయణ, పంచాయితీ ఈఓ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి, విలాస్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ అనురాధ కుటుంబాన్ని పరామర్శించిన గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి

పాచిపెంట, నవంబర్ 12 ప్రభాతవార్త



మండలంలో గురువు నాయుడు పేట మాజీ ఎంపిటిసి అనురాధ భర్త తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు ఇది బిల్లి తిరుపతిరావు మృతి చెందిన విషయం తెలుసుకున్న గిరిజన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి బుధవారం వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. కొద్దిసేపు కుటుంబ సభ్యులతో ఉంటూ పిల్లలను ఓదార్చారు. దేశం పార్టీకి తిరుపతిరావు మృతి పార్టీకి తీరనీ లోటని ఏమన్నారు. మండల టిడిపి అధ్యక్షులు జి.యుగంధర్ సాలూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్‌పర్సన్ ముఖి సూర్యనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ

కురుపాం, నవంబర్12ప్రభాతవార్త

కురుపాం గురుకుల పాఠశాలలో విద్యార్థుల మృతిపై ఢిల్లీ నుండి వచ్చిన జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ దర్యాప్తు బుధవారం సమగ్రంగా విచారణ జరిపింది. కమిటీ సభ్యులు ఉదయం పాఠశాలకు చేరుకుని, అక్కడి వసతి గృహాలు, భోజనశాల, తరగతి గదులు, ఆరోగ్య సదుపాయాలు తదితర విభాగాలను అణువణువుగా పరిశీలించి ప్రిన్సిపాల్ విజయలక్ష్మికి, సిబ్బందికి విద్యార్థుల మరణానికి దారితీసిన పరిస్థితులపై పాఠశాల విద్యార్థులు, వైద్య అధికారులు నుండి వివరాలు సేకరించారు. అనంతరం కమిటీ సభ్యులు మరణించిన విద్యార్థుల కుటుంబాలను వ్యక్తిగతంగా కలసి, తల్లిదండ్రుల నుండి వివరాలు తెలుసుకుని పూర్తి సమాచారం అడిగారు. విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు మానుకోండి..దమ్ముంటే డిబేట్‌కి రండి : మంత్రి కొండపల్లి సవాల్



గజపతినగరం, నవంబర్12ప్రభాతవార్త

వైసిపి నాయకులు తమ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు మానుకోవాలని, ఏదైనా అంశంపై దమ్ముంటే డిబేట్‌కి రావాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సవాల్ విసిరారు. బుధవారం సాయంత్రం స్థానిక బెల్లాన కన్వెన్షన్ హాల్లో గజపతినగరం, బోండపల్లి, దత్తిరాజేరు, జామి, గంట్యాడ మండలాల నూతన మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, బూత్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై వైసీపీ నాయకులు ప్రజలను అబద్ధపు ప్రచారాలతో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అంతకుముందు నూతన మండల పార్టీ అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, చప్ప చంద్రశేఖర్, కొండపల్లి భాస్కర్ రావు, రాపాక అచ్చం నాయుడు, కే. స్వామినాయుడులతో మంత్రి కొండపల్లి స్వయంగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు కోటీశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ పి.వి.వి గోపాలరాజు, మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, మాజీ జడ్పిటిసిలు మక్కువ శ్రీధర్, బండారు బాలాజీ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని విరమించాలి

పార్వతీపురం, నవంబర్12, ప్రభాతవార్త



పీపీపీ పేరుతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని విరమించాలి అని మాజీ వైసిపి ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. బుధవారం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జోగవరం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ ర్యాలీని స్థానిక వైఎస్ఆర్ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్కు, ఆర్డీవోకు ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగినది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు కూడా పూర్తి చేసి, ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలి అని అన్నారు. ప్రభుత్వమే నిర్వహించాలని వైయస్సార్‌సీపీ డిమాండ్ చేస్తోంది అన్నారు. వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## వివిధ కేసుల్లో సీజ్ చేసిన 5 ద్విచక్ర వాహనాలకు నవంబర్ 17 వేలం : ఎల్.కోట ఎస్ఐ

లక్కవరపు కోట నవంబర్ 11 ప్రభాతవార్త

మండలంలో వివిధ కేసులు సందర్భంగా సీజ్ చేసిన 5 ద్విచక్ర వాహనాలకు మండల మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలో 17 సోమవారం రోజు ఎల్ కోట పోలీస్ స్టేషన్ వద్ద వేలం వేయడం జరుగుతుంది అని ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ విలేకర్లకీ బుధవారం తెలిపారు. సోమవారం 2 గంటలకు ఈ వేలం పాట మొదలు అవుతుంది అని ఆసక్తి వున్నా వారు వేలం పాటలో పాల్గొనవచ్చని ఎస్ఐ తెలిపారు

## పోలీసులు, వైకాపా నాయకులు మధ్యతోపులాట..

**వాగ్వివాదం ఉద్రిక్తత వాతావరణం మధ్య వైకాపా బైకు ర్యాలీ**

గరివిడి, నవంబర్ 11 ప్రభాతవార్త



ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు నిరశనగా వైకాపా చేపట్టిన కోటిసంతకాలు నిరసన ర్యాలీలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. గరివిడి వంతెన ముఖ ద్వారం వద్ద పోలీసులు పెట్టిన బారికేడ్లు వద్ద పోలీసులకి వైకాపా నాయకులు మధ్య తోపులాట జరిగింది. బారికేడ్లు తోసుకుని వెళ్లేందుకు ప్రయత్నించిన వైకాపా నాయకుల పై పోలీసులు దురుసుగా ప్రవర్తించడంతో నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలు మార్మోగాయి. ఉద్రిక్తత ఉత్పన్న మయ్యే పరిస్థితుల్లో మేరక ముడిదాం మండల వైకాపా నాయకుడు, గరివిడికి చెందిన ఒక నాయకునిపై పోలీసులు చేయి చేసుకునే పరిస్థితి ఏర్పడటంతో మాజీ ఎంపీ, ఇతర వైకాపా నాయ కులు బారికేడ్లు తోసుకుని దూసుకు పోయారు. ఒక పోలీసు అధికారిని కూడా వైకాపా నాయకులు తోసుకుని వెళ్లడంతో వాతావరణం వేడెక్కింది. శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగమనంతో వాతావరణం చల్లబడింది.

# అర్హత కలిగిన ప్రతి ఒక్క కుటుంబానికి గృహాలు మంజూరు చేస్తాం

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం, నవంబర్ 12 ప్రభాతవార్త: రాష్ట్రంలోని నిరుపేదలందరికీ నూతన గృహాలు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. బుధవారం పాతపట్నం మండలం తిడ్డిమి గ్రామంలో నూతన గృహ ప్రవేశాలు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయచోటిలో బుధవారం ప్రకటించడం అభినందనీయమని అన్నారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇల్లు లేని నిరుపేదలందరికీ నూతన గృహాలు మంజూరు చేస్తామని, స్థలాలు ఉన్నవారికి ఆ స్థలంలోనే ఇల్లు నిర్మించి ఇవ్వడం, ఇళ్ల స్థలాలు లేని వారిని గుర్తించి ప్రభుత్వ స్థలాలలో ఇల్లు నిర్మించే కార్యక్రమాన్ని కూడా త్వరలో చేపడతామని ఎమ్మెల్యే వెల్లడించారు. గత ప్రభుత్వం లబ్ధిదారులను మోసం చేసిందని, ఇళ్ల నిర్మాణా లకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను పక్కదారి పట్టించడంతో కొన్ని గృహాలు మధ్యలో నిలిచిపోయాయని, వాటిని గుర్తించి మరో 50 వేల రూపాయలు మంజూరు చేసి పూర్తి చేయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని ఆయన అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలోని నిజమైన లబ్ధిదారులను గుర్తించి త్వరలోనే ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని తెలియజేశారు. జిల్లా కార్యనిర్వహణ అధికారి డి.సత్యనారాయణ, ఆర్డీవో కృష్ణమూర్తి, మండల అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ



టెక్కలి, నవంబర్ 12 ప్రభాతవార్త: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు టెక్కలి నియోజక వర్గం సమన్వయకర్త పేరాడ తిలక్ అధ్యర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా టెక్కలిలో వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహం నుండి అంబేద్కర్ జంక్షన్ వరకూ భారీ నిరసన ర్యాలీ చేస్తూ, నియోజకవర్గ పరిశీలకు లు శ్యామ్ ప్రసాద్ రెడ్డితో కలిసి టెక్కలి తహసీల్దార్, ఆర్డిఓ కార్యాలయ సిబ్బందికి మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ ప్రక్రియను విరమించుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల జెడ్పీటీసీలు దువ్వాడ వాణి, పాల వసంతరెడ్డి, దుబ్బ వెంకటరావు, ఎంపీపీలు రోణంకి ఉమా మల్లయ్య, నడుపురు శ్రీరామ్మూర్తి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు, జిల్లా అధికార ప్రతినిధి సత్తారు సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి కూరమన బాలకృష్ణ, టెక్కలి మేజర్ పంచాయతీ సర్పంచ్ గొండెల సుజాత, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గురునాథ్ యాదవ్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఉపాధ్యక్షులు నూక సత్యరాజు, రాష్ట్ర ఐటి విభాగం కార్యదర్శి కిల్లి అజయ్, యువజన విభాగం కార్యదర్శి కోత సతీష్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు అశోక చక్రవర్తి, నాయకులు హనుమంతు వెంకటేశ్వరరావు, సంపతిరావు హేమసుందర్ రాజు, బుడ్డ మోహన్ రెడ్డి, తమెరి రాజు, చిన్ని జోగారావు, ఆట్ల రాహుల్, బాగతి దివాకర్, జనార్దన్ రెడ్డి, కవిటి రామరాజు, బొడ్డు వెంకట రమణ, కర్ణిక జీవన్, బడ్డ రాజేష్, బర్ల కార్తీక్, నాలుగు మండలాల సర్పంచ్లు ఎంపీటీసీలు, నియోజక వర్గ, మండల, గ్రామ స్థాయి అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం : పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస, నవంబర్ 12 ప్రభాతవార్త: వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన టిడిపి క్లస్టర్, బూత్ కన్వీనర్, మండల కన్వీనర్లతో బుధవారం ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలాస నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చౌదరి బాబ్జి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే, మంత్రులు ముఖ్యమంత్రి వరకు శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు వస్తున్నాయని, యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయన్నారు. పలాస నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అందుకు సహాకారం అందిస్తున్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపు నా గొప్ప తనం కాదని నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు నా గెలుపు కోసం కృషి చేసిన టిడిపి నాయకులు కార్యకర్తకు పాదాభివందనాలు తెలుపుతున్నామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో శత శాతం టిడిపి నాయకులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నాయకులకు వేధించడం, కేసులు పెట్టడం టిడిపి నైజాం కాదన్నారు. టీడీపీ నాయకులు కార్యకర్తలను కక్ష కట్టి కేసులు పెట్టడం, ఇబ్బందులకు గురి చేసినా ధైర్యంగా ఉంటూ పార్టీని నమ్ముకుంటూ ముందుకు నడిపించారని కొనియాడారు. కష్టపడిన వారికి పార్టీ పదవులు ఇస్తుందని, అందుకు ఉదాహరణ ప్రమాణ స్వీకారం కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రైబ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, డొక్కరి శంకర్, కుత్తుం లక్ష్మణ కుమార్, గాలి కృష్ణారావు, పలాస నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రజకులకు ప్రభుత్వం రక్షణ చట్టాన్ని కల్పించాలి..రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రాము




రణస్థలం, నవంబర్ 12 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం రజకులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని కల్పించాలని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రం జేఆర్పురంలో విజయనగరం పార్లమెంటరీ పరిధిలో ఉన్న విజయనగరం రజక సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆదరణ 3 పథకం ద్వారా రజక వృత్తిదారులకు ఆధునిక సాంకేతికతో కూడిన పరికరాలను అందించాలని కోరారు వృత్తిదారులు, బీసీలు కోరకు వెయ్యి కోట్లు బడ్జెట్ ఏర్పాటు చేసిందని ఆదరణ త్రీ పనిముట్లను రజక వృత్తిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శ్రీకాకుళం జిల్లా రజక సంఘం అధ్యక్షులు నౌపడ రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా రజకులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పిస్తామని హామీని అమలు చేసి రజకులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రజకులకు ఇప్పటికే 18 రాష్ట్రాల్లో నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాల్లో రజకులు ఎస్సీ రిజర్వేషన్లో ఉన్నారని ఒకే దేశం ఒకే సామాజిక వర్గం అయిన రజకులకు ఒకటే ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు దమరసింగ్ మహాలక్ష్మి, చిర్రువరం శంకర్, జొన్నాద భాస్కర్, జి.సత్యారావు, కె.సత్యం, ఎం.పైడిరాజు, ఈ.నాగరాజు, టి.రమణ, ఎం.పైడిరాజు, టి.అచ్చన్న, కే.గవరాజు, ఎం.పైడిరాజు వెర్రరి రాము, తామడ తవుడు, ఆర్.ఈశ్వర్, ఎం.రమణ, ఎం.గోవిందకృష్ణ, ఈ.సత్యారావు, ఈ.రమణ, ఈ.బుజ్జి, కే.శంకర్రావు, ఎం.శ్రీనివాసరావు, కే.లక్ష్మి, కె.నాగమణి, వి.రమ్య, షీలా సురేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వరికి బదులుగా చోడి, మొక్కజొన్న పంటలు సాగు చేసుకోవాలి



కోటబొమ్మాళి, నవంబర్ 12 ప్రభాతవార్త: రబీ సీజన్లో రైతులు వరి పంటకు బదులుగా చోడి, మొక్కజొన్న పంటలను సాగు చేసుకోవాలని టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహనరావు అన్నారు. బుధవారం మండలంలోని గంగు గ్రామంలో మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు తో కలిసి పొలం పిలుపుకార్యక్రమం నిర్వహించారు. తక్కువ నీటి ఖర్చు, పెట్టుబడులు కలిగి అధిక లాభాలు ఇస్తున్న చోడి, మొక్క జొన్న పంటలను రైతులు సాగుచేసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ గెలుచుకున్న ఐటిడిఏ విద్యార్థులు



సీతంపేట, నవంబర్ 12 ప్రభాతవార్త: జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సీతంపేట ఐటిడిఏ కు చెందిన బాలికలు వాలీబాల్ విభాగంలో రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్ గెలుచు కున్నారు. ఈ సందర్భంగా గిరిజన క్రీడాకారులను ఐటిడిఏ ఇన్చార్జ్ పీవో పవార్ స్వప్నిల్ అభినందించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు క్రీడల పట్ల అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో ఐటిడిఏ ఇన్చార్జ్ ఏపీవో, వెంకట గణేష్, డిడి, అన్నదొర డిప్యూటీ డిఈవో జి.రామ్మోహనరావు స్పోర్ట్స్ ఇన్చార్జ్ జాకబ్ తదితరులు అభినందించారు.

# 14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు

ఆమదాలవలస, నవంబర్ 12 ప్రభాతవార్త: ఆమదాలవలస పట్టణంలో 18వ వార్డు బొడ్డేపల్లిపేటలో ఉన్న గ్రంథాలయంలో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడునని గ్రంథాలయ అధికారి అన్నెపు కోటేశ్వరరావు బుధవారం తెలిపారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు, క్విజ్ పోటీలు, ముగ్గుల పోటీలు, డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహించి, ఆ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 20వ తేదీన ముగింపు సందర్భంగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వారోత్సవాలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరై విద్యార్థులకు పలు సూచనలు, సలహాలతో పాటు బహుమతులు ప్రదానం చేస్తారని కోటేశ్వరరావు తెలిపారు. ఈ వారోత్సవాలను గ్రంథాలయ పాఠకులు విజయవంతం చేయాలని కోరారు.

# తహశీల్దార్ సెలవు... రెచ్చిపోతున్న ఇసుక మాఫియా!

## ఒడిశాకు అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేదా...? కూటమి నాయకుల ఒత్తిళ్ల వల్లే తహసీల్దార్ సెలవా...?



కొత్తూరు, నవంబర్ 12 ప్రభాతవార్త: కొత్తూరు మండల తహసీల్దార్ సెలవుపై వెళ్లడంతో మండలంలోని అధికార ఇసుక మాఫియా అక్రమ ఇసుక రవాణా మళ్లీ పడగ విప్పింది. గత కొద్ది రోజుల క్రితం అధికారులు ఈ ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి ఏర్పాటు చేసిన ట్రెంచ్‌లను (కందకాలను) సైతం కప్పేసి, రాత్రికి రాత్రే ఇసుకను పొరుగు రాష్ట్రమైన ఒడిశాకు యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఈ అక్రమాలను గతంలో తహసిల్దార్ కె.బాలకృష్ణ అడ్డుకున్నారనే కారణంగా కూటమి నాయకుల ఒత్తిడి కారణంగానే తహసీల్దార్ సెలవు తీసుకున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. గతంలో కడుము, పొన్నుటూరు గ్రామాల్లో నదీ గర్భం నుండి అక్రమంగా ఇసుకను తవ్వి డంపింగ్ చేసిన ఇసుకను రాత్రి వేళల్లో ఒడిశాకు తరలించేవారు. అప్పుడు విధుల్లో ఉన్న తహసీల్దార్‌కు గ్రామస్తుల నుండి ఫిర్యాదులు అందడంతో, ఆయన పోలీస్ శాఖతో కలిసి ఘటన స్థలానికి చేరుకుని ఇసుక అక్రమ రవాణాను ఆపడానికి ట్రెంచ్‌లను తవ్వించారు. దీంతో ఈ అక్రమ రవాణా కొంతకాలం నిలిచిపోయింది. అయితే ప్రస్తుతం తహసీల్దార్ సెలవు పెట్టడంతో ఇదే అదునుగా భావించిన మాఫియా అధికారులు వేసిన ఆ ట్రెంచ్‌లను తిరిగి తవ్వేసి, అక్రమ రవాణాను మళ్ళీ మొదలుపెట్టారు. దీనిని అడ్డుకోవడానికి వెళ్లిన వీఆర్వోపై కూడా దాడికి ప్రయత్నించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. కూటమి నాయకుల రాజకీయ ఒత్తిడి మాఫియాకు అండగా నిలుస్తోంది. ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలి. తహసీల్దార్ తిరిగి విధుల్లో చేరేలా చూడాలి లేదా ప్రత్యామ్నాయంగా మరొక అధికారిని నియమించి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి. అలాగే తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో మండలంలోని పలు పౌర సేవలు నిలిచిపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, మండల ప్రజలకు పౌర సేవలు అందేలా చూడాలని కోరుకుందాం.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిలిపివేయాలి : ఎమ్మెల్సీ 'పాలవలస'



పాతపట్నం, నవంబర్ 12 ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శాసన మండలి సభ్యులు, పాతపట్నం నియోజకవర్గ పరిశీ లకులు పాలవలస విక్రాంత్ అధ్యక్షతన ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బుధవారం పాతపట్నం మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం అక్కడ నుంచి ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయంకు చేరుకుని ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపు మేరకు అధికసంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వివిధ ఆటల పోటీలలో విజేతలు వీరే



వీరఘట్టం, నవంబర్ 12 ప్రభాతవార్త: ఈ నెల 14వ తేదీన చిల్డ్రన్స్ డే సందర్భంగా బుధవారం మండల స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలను మండల విద్యాశాఖ అధికారి ఆర్.ఆనందరావు ప్రకటించారు. డ్యాన్స్ విభాగంలో బిటివాడ హై స్కూల్‌కు చెందిన డి.ధనుశ్రీ టీం ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే కంబరవలస హైస్కూల్‌కు చెందిన కె.నవ్య టీం ద్వితీయ స్థానం సంపాదించింది. అలాగే పాటల విభాగంలో వండువ హైస్కూల్‌కు చెందిన బి.తనుశ్రీ ప్రథమ స్థానం సంపాదించగా, వీరఘట్టం కేజీబీవీకి చెందిన కే.భవ్యశ్రీ ద్వితీయ స్థానం పొందారు. స్కిట్ విభాగంలో నడిమికెళ్ల హైస్కూల్‌కు చెందిన బి.లాస్య టీము ప్రథమ స్థానంలో నిలిచింది. పివీఆర్ పురం పాఠశాలకు చెందిన షర్మిల, చరణ్ టీమ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు మండల విద్యాశాఖ తరుపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రథమ స్థానంలో నిలిచిన వారు గురువారం జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు హాజరు కావలసి ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా కిమ్మి ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యా యులు కె.గౌరునాయుడు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నౌపడలో సైబర్ మోసాలపై కళా జాతర



సంతబొమ్మాళి, నవంబర్ 12 ప్రభాతవార్త: సైబర్ మోసాలపై కళాజాతర కార్యక్రమం మండలంలోని నౌపడ ఎస్‌బిఐ బ్రాంచ్‌లో సైబర్ మోసాలపై కళాజాతర కార్యక్రమం బుధవారం జరిగింది. శ్రీకాకుళం జిల్లా ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం విభూతి బ్రదర్స్ ఈ కళాజాతర నిర్వహించారు. బృందం వారిచే వీధినాటిక, మ్యాజిక్ షో, జానపద గీతాలు ద్వారా ప్రజలకు వివరించారు. అలాగే వివిధ కాలేజీల్లోనూ జడ్పీహెచ్ హైస్కూల్లోనూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజలు తెలియని వారికి ఈకేవైసీ చేస్తామని అడిగినా, ఓటిపి అడిగినా ఎవరికి చెప్పకండి అన్నారు. డిజిటల్ అరెస్టులు నమ్మకండి అని, పార్సిల్‌లో మాదకద్రవ్యాలు ఉన్నాయి డబ్బులు కట్టండి అని ఎవరైనా బెదిరించినా నమ్మకండి అని తెలియజేశారు. అలాగే ఏపీకే ఫైల్స్ ద్వారా బ్లూ రంగులో వచ్చే లింక్‌ని క్లిక్ చేయకండని కళా జాతర ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో నౌపడ స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ జె.అజయ్ కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు నిరసనగా వైసీపీ శ్రేణులు బైక్ ర్యాలీ




రాజాం, నవంబర్ 12 ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం వైయస్సార్ సిపి సమన్వయకర్త డాక్టర్ తలే రాజేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిరసనగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా పాలకొండ రోడ్డు జిఎంఆర్ ఐటి గేట్ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై శ్రీకాకుళం రోడ్‌లో ఉన్న తహసిల్దార్ కార్యాలయం వరకు నిర్వహించి అనంతరం స్థానిక తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. రాజేష్ మాట్లాడుతూ ప్రజల ప్రభుత్వమని, ప్రజా సంక్షేమం కొరకే పాటు పడుతుందని, ప్రజలను మభ్య ధోరణిలో ఉంటూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసే దిశగా వెళ్తున్నారని దువ్వబట్టారు. గత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రజలకు ఉచిత వైద్యం అందించే క్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేట్‌పరం చేయడం దురదృష్టకరమని తెలిపారు. కూటమి నాయకులు వాళ్ల లబ్ధి చేరే విధంగా మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసి పేద ప్రజల విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్ష మాదిరిగా చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాలవలస శ్రీనివాసరావు, సిరిపురపు జగన్ మోహన్‌రావు, జడ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీలో పోలీసులు, వైసీపీ శ్రేణులు మధ్య వాగ్వాదం




రాజాం, నవంబర్ 12 ప్రభాతవార్త: రాజాంలో మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు నిరసనగా వైసీపీ శ్రేణులు తలపెట్టిన బైక్ ర్యాలీలు చేపట్టారు. వైసీపీ శ్రేణులు ముం దుగా అనుమతుల కోసం పోలీసులను సంప్రదించగా బైక్ ర్యాలీలో రెండు వాడి స్పైడర్ సైలెన్సర్లు ఉండడంతో పోలీసులు నిరాకరించారు. దాంతో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వైసిపి నాయకులు, పట్టణ సీఐ అశోక్‌కుమార్ మధ్య వాదోప వాదాలతో వాగ్వాదం చోటుచేసుకుంది. రెండు రోజుల్లో ఆ రెండు సైలెన్సర్లను తొలగించాలని చెప్పగా, వైసీపీ నాయకులు ఒప్పుకోవడంతో విషయం సర్దుమణిగింది.

# 20 కిలోల గంజాయితో ఇద్దరి అరెస్ట్..నిందితులలో ఒకరు మైనర్



ఇచ్ఛాపురం, నవంబర్ 12 ప్రభాతవార్త: స్థానిక రైల్వేస్టేషన్ వద్ద 20.670 కిలోల గంజాయితో ఇద్దరి నిందితులను అరెస్ట్ చేసినట్లు సీఐ ఎం.చిన్నం నాయుడు చెప్పారు. తమిళనాడు రాష్ట్రం తొత్తికుడినకు చెందిన ఈ.సతీష్‌కుమార్ మెళియాపాలెం కు చెందిన గంజాయి వ్యాపారం చేసే హుస్సేన్ అలియాస్ షాకత్ ఆలీకి ఒరిస్సా రాష్ట్రం మోహన్‌బ్లాక్ చంద్రగిరి నుంచి విశాఖ్ బీర వద్ద గంజాయిని తీసుకువెళ్లి అప్పగించేం దుకు తరలిస్తుండగా అరెస్ట్ చేశారు. గతంలో రెండుసార్లు ఇలాగే గంజాయి తరలించినట్లు చెప్పారు. టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు గంజాయిని సీజ్ చేసి నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చినట్లు చెప్పారు. మరో నిందితుడు మైనర్ కావడంతో జువైనల్ కోర్టుకు తరలించినట్లు చెప్పారు.

# మున్సిపాలిటీలో 123 మందికి ఇళ్లు మంజూరు



ఇచ్ఛాపురం, నవంబర్ 12 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి అవాస యోజన 2.0 పథకం కింద సొంత స్థలముండి ఇల్లు నిర్మించుకునే 123 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు అయినట్లు కమిషనర్ ఎన్.రమేష్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి డ్వామా పీడీ వి.సుధాకర్, హౌసింగ్ ఏఈ వి.ఎం.ప్రసాద్, కొండ శంకర్‌రెడ్డి, రెయ్యి జానకిరామ్‌రెడ్డి, వై.లింగరాజు, సుభాష్ రౌళో, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



# మోడల్ స్కూలును కేంద్ర బృందం తనిఖీ



జలుమూరు, నవంబర్ 12 ప్రభాతవార్త: మండలంలోని కరవంజి మోడల్ స్కూల్‌ను ఢిల్లీ నుంచి కేంద్ర బృందం పీఎంశ్రీ నిధులను ఏ విధముగా ఉపయోగ పడుతున్నాయి అనే విషయంపై పరిశీలనకు వచ్చారు. రాష్ట్రంలో 935 పాఠశాలలకు పీఎం శ్రీ నిధులు ప్రభుత్వము అందజేశారు. ముందుగా ఈ బృందంనకు కేజీబీవీ పాఠశాల ఎన్‌సిసి, స్కౌట్ విద్యార్థుల వారికి స్వాగతం పలికారు. తనిఖీలో భాగంగా పాఠశాల రికార్డులను, తరగతి గదిలో విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టించారు. పాఠశాల లేబరేటరీ, లైబ్రరీ తనిఖీలు చేయగా అన్ని విషయాలలో కూడా కేంద్ర బృందం వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీకళ, పి.వేణుగోపాల్, రీజనల్ ఆఫీసర్ రాజేంద్రకుమార్ వర్మ, కన్సల్టెంట్ విజయ సోదరి, ఆర్జెడి బి.విజయభాస్కరరావు, ఎస్.శశిభూషణ్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవిబాబు, జిల్లా ఏపీసీ ఎస్.శశిభూషణ్, మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎంవిఆర్ఎస్ ప్రసాదరావు, ప్రిన్సిపాల్ శివకుమార్ పాల్గొన్నారు.

# ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిన గిరిజన విద్యార్థులు



సీతంపేట, నవంబర్ 12 ప్రభాతవార్త: విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో సీతంపేట ఐటిడిఏ ఆశ్రమం పాఠశాలకు చెందిన గిరిజన విద్యార్థులు అన్ని విభాగాల్లో తన ప్రతిభను కనబరుస్తూ ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించారు. జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సీతంపేట ఐటిడిఏకు చెందిన బాలికలు వాలీబాల్ విభాగంలో రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన క్రీడాకారులను ఐటిడిఏ ఇంచార్జ్ పీవో పవార్ స్వప్నిల్ అభినందించారు. ఆశ్రమం పాఠశాల విద్యార్థులకు క్రీడల పట్ల అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల అభినందించిన వారిలో ఐటిడిఏ ఇన్‌చార్జ్ ఏపీవో వెంకట గణేష్ డిడి, అన్నదొర డిప్యూటీ డిఈవో జి.రామ్మోహన్రావు స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ జాకబ్, తదితరులు అభినందించారు.

# ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



రణస్థలం, నవంబర్ 12 ప్రభాతవార్త: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పైడిభీమవరం పంచాయతీ వరిశాం లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇళ్లను వారు బుధవారం అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అన్నారు. సర్పంచ్ ప్రతినిధి రౌతు శ్రీనివాసరావు, నాయకులు పిషిని జగన్నాథంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధిపై సమీక్ష



వీరఘట్టం, నవంబర్ 12 ప్రభాతవార్త : మండలంలో ఇటీవల జరిగిన అభివృద్ధిపై బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి.వెంకటరమణ సమీక్ష జరిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు సమీక్షించడంతో పాటు ఇంకా మండలంలో అభివృద్ధి జరగాలంటే ఎటువంటి పనులు చేపట్టాలి అనే అంశంపై సమీక్షలో పాల్గొన్న పలు శాఖల అధికారులతో చర్చించారు. మండలాన్ని అభివృద్ధి పథంలో పరిగెత్తించాలని ఇందుకు అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ప్రస్తుతం జరుగుతున్న పనులు ఏ స్థాయిలో ఉన్నాయని సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య ఏపీవో జి.సత్యంనాయుడు, పలు శాఖల అధికారులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



పాతపట్నం, నవంబర్ 12 ప్రభాతవార్త: రబీ డ్రై షోయింగ్ విధానంపై స్థానిక రైతులకు, మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ దుర్గాప్రసాద్ శిక్షణ ఇచ్చారు. బుధవారం మండలంలోని పెద్దలోగిడి గ్రామ ఆర్ఎస్‌కె వద్ద కిట్స్‌ను తయారు చేయించి వాటి ఉపయోగాలను వివరించారు. ముఖ్యంగా రైతులు ఈ రబీ సీజన్లో అపరాలను ప్రధానంగా పొలాల్లో వేస్తుంటారు, కానీ ఒకే పంట కాకుండా, ఒక ప్రధాన పొలంలో అనేక రకాలైన పంటలు వేయటం ద్వారా రైతుకు అదనపు ఆదాయం రావడమే కాకుండా, పంటల వైవిధ్యం క్రాప్ డైవర్సిటీ జరుగునని వివరించారు. ఆర్‌డిఎస్ కిట్‌కు కావలసిన విత్తనాలు కందులు, ఆముదం, ఉలవలు, సజ్జలు, అనుములు, తోటకూర, గోంగూర, పాలకూర, గోరుచిక్కుడు ఈ విత్తనాలను ప్రధాన పంటతో కలిసి కాలిబాటల వద్ద ఈ విత్తనాలను వేసుకోవాలని సూచించారు. ఇలా వేయుట వలన 365 రోజులు పచ్చని పంటలతో భూమిని పట్టి ఉంచవచ్చునని, అదే విధంగా భూమిలో ఉండే సూక్ష్మజీవులకు ఈ పంటలు రక్షణగా ఉండనని ఆయన వివరించారు. ఈ విధానాన్ని అందరూ రైతులు తప్పకుండా ఆచరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డిపిఎం ధనుంజయ్, ఎన్ ఎఫ్ ఏ శివాజీ, ఎంఎంటిఎల్ సువర్ణ రాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# డీజీ పురం పిహెచ్‌సి వైద్యాధికారి విధులకు డుమ్మా




సంతబొమ్మాళి, నవంబర్ 12 ప్రభాతవార్త: మండలంలో దండుగోపాలంపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి విధులకు డుమ్మా కొట్టడంతో కుర్చీ ఖాళీగా ఉంది. వైద్యాధికారి ప్రతిరోజు విధులకు డుమ్మా కొడుతునట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యాధికారి సరైన సమయపాలన పాటించ కుండా విధులకు డుమ్మా కొట్టడంతో ఇక్కడ వైద్య సేవలు అందక ప్రైవేట్ వైద్యులను రోగులు ఆశ్రయిస్తున్న ట్లు తెలుస్తుంది. ఈ పిహెచ్‌సిపై ఉన్నత అధికారులు పర్యావరణ లేకపోవడంతో ఇక్కడ సిబ్బంది పని తీరు సక్రమంగా లేదని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. బుధవారం మీడియా బృందం ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించగా వైద్యాధికారి లేక ఖాళీగా కనిపించడంతో వైద్యాధికారిని ఫోన్‌లో సంప్రదించగా గురువారం నుండి మూడు రోజులు సెలవు పెట్టినట్లు తెలిపారు. అయితే బుధవారం 9 గంటల నుంచి 4 గంటలకు విధులు నిర్వహించాల్సిన వైద్యాధికారి మధ్యాహ్నం రెండు గంటలకే వెళ్లిపోవడం విశేషం. వైద్యాధికారి లేకపోయినా వైద్యాధికారి రూంలో ఏసీ వేసి ల్యాబ్ టెక్నీషియన్ కూర్చోవడం విశేషం. అదే సమయానికి పీహెచ్‌సి వైద్య సిబ్బంది అనారోగ్యానికి గురికావడంతో విధులు నిర్వహిస్తున్న ఫార్మసిస్ట్ వైద్యాధికారిగా మారి ఐరన్ సుక్రోజ్ సెలైన్ పెట్టి వైద్యం అందిస్తున్నారు. పేదలకు వైద్యం అందించాల్సిన వైద్యాధికారులు విధులకు డుమ్మా కొడుతున్న ప్పటికీ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టకపోవడం బాధాకరం. దీనిపై డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వోను మీడియా బృందం వివరణ కోరగా గురువారం నుండి 3 రోజులు సెలవు తీసుకోవడం వాస్తవమేనని బుధవారం అయితే ఎటువంటి సెలవు, అనుమతులు లేవని ఆమె తెలిపారు. అలాగే దండు గోపాల పురం వైద్యాధికారి పనితీరు పరిశీలించి డిఎం అండ్ హెచ్‌ఓ దృష్టిలో పెట్టి చర్యలు చేపడతామన్నారు.

# న్యూమోనియా నివారణ మన చేతుల్లోనే...!




శ్రీకాకుళం, నవంబర్ 12 ప్రభాతవార్త: ప్రతి సంవత్సరం నవంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ న్యూమోనియా దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ దినోత్సవం ఉద్దేశ్యం – న్యూమోనియా వ్యాధి తీవ్రత, నివారణ మరియు ముందస్తు చికిత్స అవసరంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం. న్యూమోనియా అనేది ఊపిరితిత్తులలో బాక్టీరియా, వైరస్ లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల కలిగే శ్వాసకోశ వ్యాధి. ఇది ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి ప్రాణాపాయకరంగా మారే అవకాశం ఉంటుంది. అధిక జ్వరం, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతిలో నొప్పి మరియు అలసట. ఈ లక్షణాలను ప్రారంభ దశలో గుర్తించడం, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత ముఖ్యమైనది. సాధారణంగా ఈ వ్యాధి వ్యాక్సినేషన్, శుభ్రమైన వాతావరణం, సరైన పోషకాహారం మరియు శ్రద్ధతో నివారించ వచ్చు. శ్రీకాకుళం మెడికవర్ హాస్పిటల్స్‌లో ప్రతి సంవత్సరం న్యూమోనియా దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, ఉచిత శ్వాసకోశ పరీక్షలు మరియు వైద్య సలహాలు అందజేయబడుతున్నాయి. మెడికవర్ హాస్పిటల్స్ శ్వాసకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ అల్లా భాగ్యరాజ్ మాట్లాడుతూ "న్యూమోనియా ఒక సాధారణమైనదే అయినా నిర్లక్ష్యంగా వదిలేస్తే ప్రాణాపాయ పరిస్థితులకు దారితీస్తుంది. వ్యాక్సిన్ తీసుకోవడం, శ్వాసకోశ ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం మరియు మొదటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం ఎంతో ముఖ్యం. ఈ ప్రపంచ న్యూమోనియా దినోత్సవం సందర్భంగా మనం మన ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకునే సంకల్పంతో ముందుకు సాగుదామని సూచించారు.